06-04Pg1exHMNWJQEG:Layout 1 4/6/23 12:54 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 65, పేజీలు : 10+6 వెల : 6.50

పెగాసస్‌కు పోటీగా కాగ్నైట్ సాఫ్ట్‌వేర్!

14 విపక్షాల పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు



బుధవారం ఒంటిమిట్టలో వైభవంగా జరిగిన సీతారాముల కల్యాణం దృశ్యం

## వైభవంగా సీతారామ కల్యాణం

**పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పెద్దిరెడ్డి దంపతులు, మంత్రి కొట్టు సత్యనారాయణ**

**భక్తజన సంద్రంగా మారిన ఒంటిమిట్ట**

**ఒంటిమిట్ట ఏప్రిల్5 ప్రభాతవార్త:** సిరి కల్యాణపు బొట్టును బెట్టి మణిబాసికమును నుదుటను గట్టి పెళ్ళి కూతురై వెలసిన సీతమ్మ తల్లికి సంపంగి నూనె కురులను దువ్వి, సోంపుగా కస్తూరి నామము దిద్ది పెళ్లి కోడుకైన రామయ్య తండ్రికి వేద మంత్రాల సాక్షిగా మంగళవాయిద్యాలు, రామనామ సంకీర్త నల నడుమశోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణ చైత్ర మాస శుక్లపక్ష చతుర్ధశి బుధవారం రాత్రి 9.30 గంటలకు హస్తా నక్షత్ర యుక్త శుభలగ్నంలో దరశరధ మహారాజు తనయుడు శ్రీరామచంద్రమూర్తి జనకుని ముద్దుల తనయ నునుసిగ్గులమొలక సీతమ్మను పరిణయమాడాడు. కమనీయం, రమణీయమైన ఈ సుందర దృశ్యాన్ని తిలకించిన ఆశేష భక్తజనం భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. ≫2

# బడుగు ప్రజల అభ్యున్నతే లక్ష్యం



బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్ తదితరులు

## బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### సామాజిక సమానత్వమే జగ్జీవన్ ఆశయం

### జగ్జీవన్ 115వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కులకోసం బాబు జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అన్నారు. ఆయన చేసిన పోరాటాలు, స్వాతంత్ర్యసమర యోధుడుగా, ఉపప్రధానిగా దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయక మన్నారు. ఆయన చూపిన బాటలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

బుధవారం భారత దివంగత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన కార్యా లయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఘన నివాళిని అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు దేశ స్వాతంత్ర్యకోసం పోరాడుతునే మరో వైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరు గని సమరం సాగించిన రాజకీయ. సామాజిక విప్లవయోధుడు జగ్జీవన్ రామ్ అని శ్లాఘించారు. వివక్షను ఎదుర్కొంటూ ఉప ప్రధాని స్థాయికి రావడం జగ్జీవన్ రామ్ అకుంఠితదీక్ష, పట్టుదల, క్రమశిక్షణ అని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన ఘనత ఆయనదన్నారు. దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్టరూపంలో అమలు చేయడానికి జగ్జీవన్‌రామ్ చేసిన కృషి ఎప్పటికి మరిచిపోలేనిదన్నారు. ≫2



## చినజీయర్‌కు పద్మభూషణ్ ప్రదానం

### కీరవాణికి పద్మశ్రీ

**కన్నుల పండువగా రెండో విడత 'పద్మ' పురస్కారాలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** గణతంత్ర దినోత్సవం రోజున దేశంలోని విభిన్న రంగాలకు చెందినప్రముఖులకు కేంద్రంప్రకటించిన పద్మ అవార్డులు ప్రధానోత్సవం రెండో విడత బుధవారం సందడిగా జరిగింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ అవార్డులు ప్రధానం చేసారు. ఈ ఏడాది మొత్తం 106 పద్మపురస్కారాలను ప్రకటించిన కేంద్రం గతనెల 22న తొలివిడతలో 50 మందికిపైగా పద్మ అవార్డులు ప్రధానం చేసింది. తాజాగా బుధవారం సాయంత్రం మిగిలిన అందరికీ పద్మవిభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను అందచేసి గౌరవించారు. తెలుగురాష్ట్రాలనుంచి త్రిదండి చినజీయక: స్వామి పద్మభూషణ్ అందుకోగా సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ≫2

# సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో వినూత్న సంస్కరణలు

### రైతులకు ఉపకరించే రీతిలో సేవలు

### పిఎసిఎస్‌లో నాన్ క్రెడిట్ సేవలు అందుబాటులోకి

### రాష్ట్రంలోజిల్లా కేంద్ర సహకారబ్యాంకుల సమర్థత పెరగాలి: సిఎం జగన్



**విజయవాడ.ఏప్రిల్5, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో ప్రభుత్వం పలు సంస్కరణలను చేపట్టింది. సిఎం వైఎస్ జగన్మో హనరెడ్డి స్పష్టం చేసారు. గతంలో సహకారం సంఘాలు, బ్యాంకులు నష్టాలను ఎదుర్కొనే పరి స్థితికి రావడమే కాకుండా, కొన్ని జిల్లా సహకార బ్యాంకులు మూత పడే పరిస్థితికి చేరుకున్నాయి. గత నాలుగేళ్లకాలం సిఎం జగన్ తీసుకున్న చర్యలు కారణంగా పలు బ్యాంకులు క్రమంగా పూర్వస్థితికి చేరుకుంటున్నాయి. గ్రామీణ సహకార వ్యవస్థ బాగుంటే రైతుకు మరింత సంక్షేమం అందు బాటులో ఉంటుందని సిఎం జగన్ భావించారు. అందుకే గ్రామాల్లో వ్యవసాయ తరుణాల్లో పంట రుణాలకు మాత్రమే పరిమితయ్యే స్థితి నుంచి అన్ని రకాల అడ్వాన్సులు ఇచ్చే దిశకు తీసుకుని సహకార బ్యాంకులు రావాలనే దిశలో రావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. సమాచార,పౌర సంబం ధాల శాఖద్వారా లభించిన వివరాలను అనుస రించి సిఎం జగన్ అధికారులతో సహకార వ్యవస్ధ పటిష్టంగా ఉంటే గ్రామీణ ఆర్ధిక వ్యవస్ధ పటిష్టంగా ఉంటుందన్నారు. ఆ దిశలో ఆయన అధికారులకు కీలకాదేశాలు ఇచ్చారు. సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్, డిసిసిబిలనుంచి పిఎసిఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు. మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. సహకార రంగం పునర్ వ్యవస్థీకరణపైన, పాలవెల్లువ, రైతుభరోసా కేంద్రాల పరిధిలో మల్టీపర్పస్ కేంద్రాలపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. నిర్వీర్యదశలో కడప, కర్నూలు, అనంత పురం, ఏలూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వ్యవహారంలో గతంలో లైసెన్సులు కుడా రద్దయ్యే అవకాశం ఉందని అధికారులు ఇచ్చిన సమాచా రాన్ని అనుగుణంగా వాటి పూర్వ అభివృద్ధి జరుగు తున్న కృషిని గురించి సిఎం జగన్ అధికారులను ఆరా తీసారు. నష్టాల్లో ఉన్న సహకార సంఘాలు, బ్యాంకులకు పూర్వస్థితి రావాలన్నారు.

ప్రతి మండలానికి డిసిసిబి బ్రాంచ్ నెట్‌వర్క్ అనుసంధానం ఉండాలన్నారు. ఈ దిశలో పురోగ తిని అధికారులు ఎప్పటికప్పుడు తనకు అందిం చాలన్నారు. సహకారబ్యాంకుల్లో తక్కువగా రుణాలు ఇవ్వడంతో పాటు మోసాలు అధికంగా జరిగే పరిస్థితుల్లో మార్పులు ఎంత మేరకు తీసుకుని వచ్చింది రైతులకు వివరించాలన్నారు.. సహకార బ్యాంకులు కేవలం పంట రుణాలకే కాకుండా అన్ని రకాల రుణాలతో పాటు వ్యవసాయంలో యంత్రపరికరాలకు రాయితీపై లోన్లు ఇస్తున్న విషయం తెలియాలన్నారు. సహకార బ్యాంకుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం వినియోగించు కోవడం అనే అంశంలో మార్పు రావాలన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన సహకార రంగ వ్యవస్థ ఇంత దారుణమైన స్థితిలో ఉండటం సరికాదన్నారు,. ఈ వ్యవస్థను పరిపుష్టం చేసి, సహకార వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులుతీసుకుని వచ్చేదిశలో ప్రభుత్వం ≫13

# వైఎస్సార్సీ నేతల బాహాబాహీ

### జాతీయ రహదారిపై రాస్తారోకో

### కన్నీరు పెట్టిన ఎంపిపి రత్నం

### వీసం వర్గీయులు... పోలీసు స్టేషన్ వద్ద బైఠాయింపు

**నక్కపల్లి (అనకాపల్లి), ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** వేదికపై ప్రొటోకాల్ పాటించాలని ప్రోటోకాల్ లేనివారు వేదికపైకి ఎందుకని ప్రశ్నించడంతో ఎమ్మెల్యే గొల్లబాబూరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరె క్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీ లకులు వీసం రామకృష్ణ వర్గీయులు సాక్షాత్తు బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేదిక వద్ద ఒకరికి ఒకరు ఘర్షణకు పాల్పడిన సంఘటన. మండల కేంద్రమైన నక్కపల్లి ఎస్‌సి కాలనీ వద్ద ఉన్న డా.బాబూ జగజ్జీవన్ జయంతి సంద ర్భంగా సభను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ సభకు ఎమ్మెల్యే గొల్లబాబూరావు, వీసం, ఎంపిపి రత్నం, వైస్ ఎంపిపిలు వెలగా ఈశ్వం రావు, జెడ్పీటీసీ గోసల కాసులమ్మలతో పాటు వార్డు సభ్యులు, సర్పంచ్ నేతల జయరత్న కుమారిలు హాజరయ్యారు. వీరిని వేదికపైకి పిలుస్తుండగా నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు క్రిందినే ఉన్న ఎంపిపి రత్నంను ప్రక్కకు నెట్టి ఎక్కుతుండగా ఒక్క సారిగా వేదికపై పరిస్థితి మారిపోయి వీసం వర్గీయులు, ఎమ్మెల్యే వర్గీయులు ఎమ్మెల్యే ఎదు టనే బాహాబాహీకి దిగారు.

పరిస్థితి శృతి మించడంతో ఎమ్మెల్యే బాబూ రావును పోలీసులు, పార్టీ కార్యకర్తలు బయటకు తీసుకువెళ్లారు. అంతే ఒక్కసారిగా ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ వైకాపా వీసం వర్గీయులు, దళిత సంఘాలు నినాదాలు చేస్తూ ఎంపిపి ఏనుగుపల్లి రత్నంపై దాడికి పాల్పడిన వారిపై చర్య తీసుకో వాలంటూ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఆ సమ ≫2



బుధవారం విశాఖలో జరిగిన టిడిపి జోన్-1 సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

# తెలంగాణ బిజెపి చీఫ్ బండి సంజయ్ అరెస్టు

### టెన్త్ ప్రశ్నపత్రాల ఔట్ వ్యవహారం

**ప్రభాతవార్త, న్యూస్ నెట్‌వర్క్:** పదో తరగతి పరీక్షల హిందీ ప్రశ్నాపత్రం మంగళవారం లీకైన వ్యవహారం రాజకీయ రచ్చకు దారి తీసింది. ఈ వ్యవహారంలో బిజెపి తెలంగాణ చీఫ్ బండి సంజయ్‌కు సంబంధాలు ఉన్నాయని పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకోవడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ కేసులో ప్రధాన నిందితునిగా బండి సంజయ్‌ను చేర్చిన పోలీసులు మంగళవారం రాత్రి కరీంనగర్‌లోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. అనుచరుల ఆందోళనల నడుమ సంజయ్‌ను యాదాద్రి జిల్లా బొమ్మలరామారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కమలాపూర్ పోలీసులు ఆయనపై సెక్షన్ 120, సెక్షన్ 420, సెక్షన్ 447, సెక్షన్ 505 1 బి, సెక్షన్ - 4, సెక్షన్ 6, ఐటీ యాక్ట్ 66 డి సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. తర్వాత కోర్టులో హాజరు పర్చడానికి రూపొందించిన రిమాండ్ రిపోర్టులో సెక్షన్ 120ని కూడా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కరీంనగర్ నివాసంలో బండి సంజయ్ అరెస్టు నుండి హన్మకొండలో రిమాండ్ వరకు అడుగడుగునా బిజెపి శ్రేణులు భారీ స్థాయిలో ఆందోళనలకు దిగడంతో బుధవారం వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా బొమ్మల రామారంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు, నాంపల్లిలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రాజాసింగ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. బండి సంజయ్‌కు కోర్టులో హాజరుపర్చడానికి ముందు ఆయనకు పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం పేపర్లతో వాహనాల అద్దాలను మూసి బండి సంజయ్‌ను ఆ వాహనాలలో హన్మకొండలోని మెజిస్ట్రేట్ ఇంటికి తరలించారు. మెజిస్ట్రేట్ ఎదుట సంజయ్‌ను పోలీసులు ప్రవేశపెట్టగా ఈ నెల 19వరకు న్యాయమూర్తి రిమాండ్ విధించారు. తర్వాత బండి సంజయ్‌ను గట్టి భద్రతమధ్య కరీంనగర్ జైలుకు తరలించారు.



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

## 7 నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

**విజయనగరం, ఏప్రిల్5 (ప్రభాతవార్త) :** ఈనెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. ఈ నాలుగేళ్ల పాలనలో తమ ప్రభుత్వం చేపట్టిన ≫2

### వచ్చే ఎన్నికల్లో టిడిపి

# గెలుపు ఖాయం

### విజయం సాధించి మళ్లీ అధికారంలోకి వస్తాం

### ఎమ్మెల్సీ గెలుపుతో పార్టీకి పెద్ద జోష్: చంద్రబాబు

**విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం పార్టీయేనని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చింది శాంపల్ గెలుపు మాత్రమేనని, వచ్చే ఎన్నికల్లో టిడిపికి పెద్ద విజయం ఖాయమని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేర్కొ న్నారు. విశాఖలో జరిగిన టిడిపి పార్టీ జోన్-1 సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 రోజుల ముందు ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించినా ప్రజలు మద్దతు పలికి గెలిపించారని, ఒక గెలుపు విజయం ఇస్తుంది. ఒక గెలుపు కుంగదీస్తుందని, ఎమ్మెల్సీ గెలుపు పార్టీకి పెద్దజోష్‌నిచ్చిందన్నారు. వైఎస్సార్సీ అంటున్నట్టు వైనాట్-175 కాదు, ఇప్పుడు చెపుతున్నా వై నాట్ పులివెందుల ఎప్పుడు కూడా మనిషి అనేవాడు భూమిమీద నడవాలి కానీ, జగన్ ఆకాశంలో నడిచాడు. నాకు అడ్డం లేదు అనుకు న్నాడు. అడ్డదారులు తొక్కాడని కాని బొక్క బోర్ల పడ్డాడు అని ఎద్దేవాచేశారు. ≫13

# పిఆర్సీ పేస్కేళ్లు బయటపెట్టాలి

**● పెండింగ్ డిఎలు, పిఆర్‌సి అరియర్స్ విడుదల చేయాలి ● ఈ నెల 29 వరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు ● ఎపిజెఎసి అమరావతి నాయకులు బొప్పరాజు, పలిశెట్టి**

**సచివాలయం. ఏప్రిల్ 5. ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రిటైర్డు, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారంకోసం చిత్తశుద్ధితో పోరాటం చేస్తున్న ఎపి జెఎసి అమరావతి నాయకత్వానికి ఉద్యోగులందరి మద్దతు ఉందని ఎపిజెఎసి అమరావతి స్టేట్ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు తెలిపారు. నాడు జీతం పెరిగితేనే సంతోష పడే వాళ్లం.. నేడు జీతం పడితే సంతోషించే స్థాయికి వచ్చాం..ఇది చాలా బాదాకరమన్నారు. బుదవారం విజయవాడ రెవిన్యూభవన్‌లో ఎపిజెఎసి అమరాతి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన పలు ప్రధాన డిమాండ్లు పరిష్కారం కోసం పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ ప్రధానంగా ఉద్యోగులకు, పెన్షనర్లకు 1వ తేదిన జీతాలు, పెన్షన్లు చెల్లించాలి, 11వ పిఆర్‌సి ప్రతిపాదించిన పే స్కేల్స్ బయటపెట్టాలి, పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎల అరియర్స్ చెల్లించాలి, 12వ పే రివిజన్ కమిషన్‌ను వెంటనే నియమించాలి, పెండింగ్‌లో ఉన్న మూడు కొత్త డిఎలను వెంటనే విడుదల చెయ్యాలి, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయ్యాలి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచాలి, ఈహెచ్‌ఎస్ ద్వారా క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అమలు జరపాలి, కొత్త జిల్లాల కేంద్రాలన్నిటిలోను 16 శాతం హెచ్‌ఆర్‌ఏ ఇవ్వా లన్నారు. వీటితో పాటు ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలని సిఎస్‌కిఇచ్చిన 50పేజీల మెమోరాండంలోఉన్న డిమాండ్‌లను తక్షణమే ≫2



సీతారామ కల్యాణానికి పట్టువస్త్రాలను తీసుకువెళుతున్న మంత్రి పెద్దిరెడ్డి దంపతులు. చిత్రంలో మంత్రి కొట్టు సత్యనారాయణ, వైవి సుబ్బారెడ్డి దంపతులు

# వైభవంగా సీతారామ కల్యాణం

≫లోక కల్యాణార్థం జగమేలే వైకుంఠధామిని జగత్ కల్యాణం అందా అయోధ్య ఒంటిమిట్ట రామయ్య దివ్యక్షేత్రంలో తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా జరిగింది. కోదండరామయ్య సీతమ్మ వారిని పరిణయమాడిన వేళ శిల్పకళ శోభితమైన కల్యాణ మండపం వైకుంఠాన్ని తలపించింది. ఒంటిమిట్ట కోదండరాముని కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరుపున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు మరియు డిప్యూటీ సి.ఎం. దేవాదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణ పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను సంప్రదాయం ప్రకారం స్వామి వారికి సమర్పిస్తారు. ఒంటిమిట్టలోని కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద బుధవారం రాత్రి 7 గంటలకు సీతారామచంద్రులకు నిర్వహించిన ఎదుర్కోలు ఉత్సవం సంప్రదాయం బద్ధంగా సాగింది. తొలుత శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ మూర్తులకు నూతన పట్టు వస్త్రాలు తిరుమల తిరుపతి దేవస్థానం సమర్పించిన బంగారు కిరీటాలు, ఆభరణాలు వివిధ పుష్పాలతో శోభాయమానంగా అలంకరణలు చేశారు. ఉత్సవ విగ్రహాలను పల్లకీపై కొలువు దీర్చి ప్రధాన ఆలయం నుంచి మంగళవాయిద్యాల మధ్య భక్తుల జయజయ ధ్వానాలతో శోభాయాత్రగా బయలు దేరి శిల్ప కళ శోభితమైన కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చారు. వేదికపైన రజిత సింహాసనంపై కళ్యాణ మూర్తులను ఆశీనులను చేశారు. అనంతరం పూజా కార్యక్రమాలు సంప్రోక్షణ జరిపి ఎలాంటి విఘ్నాలు తలెత్తకుండా విశ్వక్సేన పూజ నిర్వహించారు. కర్మణ్యే పుణ్యాహవచనం అనేమంత్రంతో మంటప శుద్ధి జరిపి కళ్యాణ తంతుకు శ్రీకారం చుట్టారు. ముంజకటి ప్రధమం అనే మంత్రం జపిస్తే వేద పండితులు స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపించారు. మెళ్ళాబంధనం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణం చేశారు. అనంతరం ఆశీర్వచనం పాదా ప్రక్షలన పుష్పోదకస్నానం నిర్వహించి వరపూజచేశారు. ఈ సమయంలో టిటిడికి చెందినప్రముఖ సంస్కృతిక పండితులు కోదండరామాలయ విశిష్టత వైకుంఠరాముని ప్రాముఖ్యం సీతారామకల్యాణ వైభోగాలను వ్యాఖ్యాన రూపంలో భక్తులకు వివరించారు. బంగారు ఆభరణాలను సీతారాములకు అలంకరించి సకలోపచారాలు చేశారు. మధుపర్కోపానం అనంతరం పెరుగు తేనె, కలిపిన మిశ్రమాన్ని స్వామివారికి నివేదించారు నునుసిగ్గుల మొలక ఆయిన సీతమ్మ నొసటన కళ్యాణ బొట్టును బుగ్గన కాంచుకదిద్దే చుక్క పెట్టకుని ప్రభుత్వం తరుపున తరుపున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు మరియు డిప్యూటీ సి.ఎం. దేవాదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణ సమర్పించిన పట్టు వస్త్రాలు ధరించి పెళ్లి కూతురును ముస్తాబైంది. ఆమెకు ఏమాత్రం తీసిపోని విధంగా హరివిల్లు విరిచిన రామయ్య కూడా అదే రీతిలో సర్వాభరణ భూషితుడై సీతమ్మ ఎదుట కూర్చున్నారు. మంగళవాయిద్యాలు వేదపండితుల చతుర్వేద మంత్రోచ్ఛారణ భక్తుల జయజయధ్వానాల మధ్య శుభముహూర్తం ఆభిజిత్ లగ్నము ప్రవేశించగానే సీతరాముల శిరస్సులపై జిలకరా బెల్లం విశ్రమాన్ని ఉంచారు. ఆనంతరం గౌరీదేవి, సరస్వతి, మహాలక్ష్మి ఆమ్మవార్లను ఆవాహన చేసి సకల మంగళాలకు ఆలవాలమైన మంగళసూత్రానికి పూజ చేశారు. ప్రదాన ఆర్చకుల వీణరాఘవాచార్యులు ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర వేద పండితులు మంగళ సూత్రిని భక్తులకు చూపించి సాక్షాత్తు లక్ష్మీనారాయణుడైన శ్రీరామచంద్రమూర్తి చేత శ్రీ మహాలక్ష్మి స్వరూపిణి సీతామహాదేవికి శాస్త్రోక్తంగా మంగళ సూత్రదారణ నిర్వహించారు.

# బడుగు ప్రజల అభ్యున్నతే లక్ష్యం

≫బాబు జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ముందుకు అడుగులు వేస్తోందన్నారు. దళిత, బహుజనవర్గాల కోసం ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా కమీషన్లు ఏర్పాటు చేసిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ వ్యవస్థలో పునర్విభజనను తీసుకుని వచ్చిందన్నారు. మాల, మాదిగ, రెల్లి ఇతర ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో పాటుగా ఆయా కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందన్నారు. 56 బిసి కార్పోరేషన్లు బిసి సామాజిక వర్గాల వారిగా ఏర్పాటు చేసిందన్నారు.. తద్వారా 132 వరకు ఉన్న బిసి సామాజిక వర్గాల ప్రయోజనానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో వారికి అత్యధిక ప్రాధాన్యతను కల్పించడంతో పాటుగా, స్థానిక సంస్థల్లోను పూర్తి స్థాయి ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు. ఈ సామాజికవర్గాలు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు వీలుగా జగనన్న చేయూత, ఆసరా. జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. విద్యా, ఉపాధి రంగాల్లో పూర్తిస్థాయి ప్రయోజనాన్ని కల్పిస్తున్నామన్నారు. నివేశన స్థలాల కేటాయింపు, ఇళ్ళ నిర్మాణంలో అత్యధిక ప్రాధాన్యతను కల్పించినట్లు వివరించారు. తమ ప్రభుత్వం బడుగు వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం కావాలన్నారు. బాబు జగ్జీవన్ స్ఫూర్తిని తీసుకుని అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పారదర్శకత తీసుకుని వచ్చే విధంగా నాలుగేళ్ల పాలన సాగిందన్నారు. ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు 98.5శాతం అమలు చేసామన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీని చూడకుండా పథకాలు అమలు చేసామన్నారు. అందరికి మంచి చేసామన్నారు. విలువలు, విశ్వసనీయతే పునాదులుగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఇది తాను మనస్ఫూర్తిగా చెప్పగలుగుతున్నానన్నారు. లంచాలకు, అవినీతికి తావులేకుండా నేరుగా లబ్దిదారులకు మేలు జరుగుతందన్నారు, నిన్నటి కంటే నేడు, నేటి కంటే రేపు బాగున్నప్పుడే అభివృద్ధి అన్నారు. డిబిటి ద్వారా రూ. రెండుకోట్లుకు పైగా లబ్దిదారులకు అందించామన్నారు. పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యను అందిస్తున్నామన్నారు. డిబిటీ ద్వారా నేరుగా లబ్దిదారులకే నగదు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిమండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులోఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు. విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ. 9,249 కోట్లు చెల్లించామన్నారు. ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ. 3,366కోట్లు పంపిణీ చేసామన్నారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు జగనన్న విదేశీవిద్యాదీవెనలో ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. చదువు మాత్రమే సామాజిక రుగ్మతలను, అసమానతలను తొలిగిస్తుందని స్పష్టం చేసారు. ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నామన్నారు, తాజా ఆర్థిక ప్రణాళికలో షెడ్యూల్ కులాల కాంపోనెంట్ కోసం రూ. 20,005కోట్లు, షెడ్యూల్ తెగల కంపోనెంట్ కోసం రూ. 6,929 కోట్లు, వెనుబడిన తరగతుల కాంపోనెంట్ కోసం రూ. 38,605 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం రూ. 4,202 కోట్లు కేటాయించామన్నారు. పేదలందరికి ఇళ్ల కోసం 5,600 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించామన్నారు. గడప, గడపు వెళ్లి మేం చేసిన మంచిని చెప్తున్నామన్నారు. చేసాం కాబట్టి చెప్పగలుగుతున్నాం, ఇంకా చేయాల్సి న, కావాల్సి నవి అడుగుతున్నామన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ వంటి దళిత. సకల జన సంక్షేమాభిలాషుల ఆశయాలకనుగుణంగా పేదరికాన్ని అదుపు చేసే దిశలో తమ పాలన సాగుతుందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మేరుగ నాగార్జున, శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, బాపట్ల ఎంపి నందిగం సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'జగనన్నే మా భవిష్యత్తు'

≫అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి.. వారి అభిప్రాయాలను తెలుసుకుంటామన్నారు. ప్రజలకు ఇంకేమైనా అవసరాలను తీర్చాల్సి ఉందా? అన్న విషయాలను కూడా గుర్తిస్తామని తెలిపారు. బుధవారం విజయనగరంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ 14 రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ తరఫున నియమతులైన గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు ఇందులో భాగస్వామ్యమవుతారని వివరించారు. గత ప్రభుత్వాలకు, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. పేద ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, ఇతర కనీస అవసరాలు తీర్చేందుకు ఏ ప్రభుత్వమైనా సంక్షేమ పథకాల కోసం కొంత మొత్తాన్ని వెచ్చిస్తుందని చెప్పారు. ఆనాడు దివంగత వైఎస్, చంద్రబాబు హయంలోనూ ఇవి జరిగాయని, జగన్ ప్రభుత్వం ఒక్కటే కొత్తగా పెట్టినదేమీ కాదని తెలిపారు. నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని, అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే లబ్ధిని అందజేస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వంపై పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకే తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్రం దివాలా తీస్తోందని, శ్రీలంక మాదిరి అయిపోతుందని వారి అనుకూల మీడియా ద్వారా దుష్ప్రచారాలు చేస్తూ, ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, లంచగొండితనాన్ని అదుపు చేశామని, మౌలిక సదుపాయాలు కల్పించామని.. అందుకే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నామని చెప్పారు.



బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# బాబూ జగ్జీవన్‌రామ్‌కు గవర్నర్ ఘన నివాళి

**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త ప్రతినిధి :** బాబూ జగ్జీవన్‌రామ్ 115వ జయంతిని పురస్కరించుకుని బుధవారం రాజ్‌భవన్ దర్బార్ హాల్లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ మాననీయ జస్టిస్ అబ్దుల్ నజీర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ గొప్ప జాతీయభావాలు కలిగిన నాయకుడని కొనియాడారు.

స్వాతంత్ర్య సమరయోధుని గానే కాక సామాజిక న్యాయ పోరాట యోధునిగా అణగారిన వర్గాల కోసం పోరాడారన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ అద్భుతమైన పార్లమెంటేరియన్ అని, దేశ రాజకీయాల్లో అర్థ శతాబ్దానికి పైగా పని చేశారని, ముప్పై ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిబద్ధత, అంకితభావంతో పనిచేసిన నిజమైన ప్రజాస్వామ్య వాది అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో బాబూ జగ్జీవన్‌రామ్ చురుకైన పాత్ర పోషించారని, మహాత్మాగాంధీజీ స్ఫూర్తితో శాసనోల్లంఘన ఉద్యమం, సత్యాగ్రహంలో పాల్గొన్నారని గవర్నర్ అబ్దుల్ నశీర్ అన్నారు.

# బాహో బాహీ

≫ యంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలిసిన వెంటనే సిఐలు నారాయణరావు, అప్పలరాజు, ఎస్ఐలు ప్రసాదు, జి. శిరీష, నర్సింగరావు, జోగారావులు చేరుకుని రాస్తారోకో చేస్తున్న వారిని నిలుపుదల చేశారు. ఎంపిపి రత్నంపైన, మా నాయకులపై అమానుషంగా వ్యవహరించిన వారిపైన చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలని, డిమాండ్ చేస్తూ ఎంపిపి రత్నం, వీసం రామకృష్ణ, వీసం నానీజీల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ర్యాలీగా స్టేషన్‌కు వెళ్లి అక్కడ బైఠాయించారు. ముందుగా వేదిక వద్ద చోటు చేసుకున్న పరిస్థితుల్లో మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, మాజీ డిసిఎం ఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, దళిత సంఘానికి చెందిన ప్రసాదులు గాయపడటంతో దారుణం దాడికి ఎమ్మెల్యే వర్గీయులపై చర్యలు తీసుకోవాలని, దళిత మహిళలని చూడకుండా తనపై దారుణం దాడికి ఎమ్మెల్యే వర్గీయులపై చర్యలు తీసుకోవాలని, దళిత మహిళలని చూడకుండా తనకు దాడికి పాల్పడ్డారని, ఇది ఎంత వరకు న్యాయం మంటూ ఎంపిపి రత్నం ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఎంపిపికి జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని, లేకపోతే ఆందోళనకు సిద్ధమేనని వీసం రామకృష్ణ హెచ్చరించారు. ఈ మేరకు ఎంపీపీ రత్నం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, జెడ్పీటీసీ జి. కాసులమ్మ, సర్పంచ్ నేతల జయరత్న కుమారిలతోపాటు పలువురు సంఘ నాయకులు సమక్షంలో తనను మహిళనీ చూడకుండా ప్రక్కకు తోసేశారని తక్షణమే శీరం నర్సింహమూర్తి, కొర్నిరాజారమేష్, యలమంచిలి తాతబాబులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు బుధవారం మధ్యాహ్నం చేశారు. కేసు నమోదు చేస్తామని చెప్పడంతో నిష్క్రమించిన వీసం రామకృష్ణ వర్గీయులు మళ్లే ఎఫ్ఐఆర్ నమోదైతేనే కదులుతామని స్టేషన్ ఎదుట బైఠాయించారు. ఈ సంఘటన విషయం తెలియడంతో ఎస్. రాయవరం ఎంపీపీ, జెడ్పీటీసీలతో పాటు నియోజకవర్గానికి చెందిన వీసం అభిమానులు, పలువురు నాయకులు చేరుకుని మద్ధతుగా నిలిచారు. అంతే బుధవారం రాత్రి వరకు ఆందోళన సాగింది. ఆందోళనకారులతో డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ చర్చించినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి చెప్పితేనే కదులుతామని ఎంపీపీ, ఆమెకు మద్ధతుగా మహిళలు బైఠాయించారు. ఎప్పటికి పోలీసులు చెప్పకపోవడం, వీసం రామకృష్ణకు మద్ధతుగా వచ్చిన నియోజకవర్గపు నాయకులు, కార్యకర్తలతో స్టేషన్ అంతా నినాదాలతో గొంతెత్తింది.

**ఇది దారుణం....**

దళిత మహిళఅయిన ఎంపిపి ఏనుగుపల్లి రత్నంను జగజ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో ప్రక్కకకు త్రోసివేయడం, ఎమ్మెల్యే బాబూరావు ఎదుట ఇలా జరగడం దారుణమని వైకాపా నాయకులు, వీసం రాజు, గొడుగుల బంగార్రాజు, కొణతాల శ్రీను, అల్లాడ కొండబాబు, ఎల్లేటి సత్యనారాయణ, మద్ది శ్రీను, వెదుళ్లపాపారావు, కొలుకులూరిసురేష్ శర్మ, కొప్పిశెట్టి హరిబాబులతోపాటుపలువురు. ఉన్నారు. తక్షణమే న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

**కన్నీరు పెట్టిన ఎంపిపి రత్నం....**

మండల ప్రథమ పేరురాలైన తనను జాతీయ నాయకులకు నివాళ్లు అర్పించే సభలో, ఎమ్మెల్యే, పలువురు ప్రజా ప్రతినిధులు సమక్షంలో ప్రక్కకు నెట్టివేయడం, ఎమ్మెల్యే వర్గీయులకు తగదని, ఇది చాలా అన్యాయమని అంటూ పాత్రికేయుల ఎదుట బుధవారం ఉదయం కన్నీరు పర్యాంతమయ్యారు.

## వారం - వర్జ్యం

**6-4-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి

పూర్ణిమ ఉ.09-40; హస్త మ.12-29

వర్జ్యం రా.08-47 ల 10-26

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

# పిఆర్సీ పేస్కేళ్లు బయటపెట్టాలి

≫ పరిష్కారించాలని కోరారు.

**భవిష్యత్ కార్యాచరణ షెడ్యూల్ విడుదల:**

ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యం వల్లనే ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈ నెల 29 వరకు దశల వారిగా ఆందోళన, నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమాలను కొనసాగించడం, ఈ నెల 8న నల్ల కండువాలు ధరించి ముఖ్యమైన కూడళ్లలో ఉద్యోగుల డిమాండ్‌లతో కూడిన పోస్టర్లు విడుదల చేయుట, 10న ఉద్యోగుల డిమాండ్‌లను సమర్థిస్తూ, నల్ల మాస్కులు దరించి గ్రీవెన్స్ (స్పందన) రోజున జిల్లా కలెక్టర్‌కు అన్ని జిల్లాలో మెమోరాండం సమర్పిస్తాం, 11న ఒక్క రోజు సెల్ ఫోన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టడం, 12న 26 జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై ధర్నా చేయడం, 15న మరణించిన మరియు పదవీ విరమణ చేసిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాల ఇళ్లను సందర్శించడం, 18న అన్ని డిపార్టుమెంట్‌లో సిపిఎస్ ఉద్యోగులు మరియు ఉపాధ్యాయుల సమస్యలపై ధర్నా, 20న ఉద్యోగుల జీతాలు 1నరానందున నిరసనగా ఈఎంఐల చెల్లింపులపై ఒత్తిడి తేవద్దని, పెనాల్టీలు వేయవద్దని బ్యాంకుల సందర్శన, 25న జిల్లాల కలెక్టరేట్ వద్ద కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై దర్నాలు, 27న పదవీ విరమణ చేసిన వారికి సకాలంలో పెన్షన్లు రాని రిటైర్డు ఉద్యోగుల ఇళ్లను సందర్శించడం, 29న కలెక్టరేట్ వద్ద గ్రామవార్డు సచివాలయ సిబ్బంది ఉద్యోగుల సమస్యలపై ధర్నాలు చేపడతామని ఏపిజేఏసి అమరావతి స్టేట్ ఛైర్మన్ బొప ్రరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు తెలిపారు. ఈ సమావేశంలో సంఘనాయకులు టి.వి.ఫణిపేర్రాజు, వి.వి.మురళికృష్ణం నాయుడు, యస్.కృష్ణమోహన్, ఆర్.వసంతరాయులు, బి.కిషోర్ కుమార్, యస్.మల్లేశ్వరరావు, జి.శివా రెడ్డి, కె.పి.చంద్రశేఖర్, జి.సులోచనమ్మ, యస్.శ్రీనివాసరావు, ఏ.సాంబశివరావు, ఏ.ఆర్లయ్య, జి.జ్యోతి పాటు ఇతర రాష్ట్ర కమిటినాయకులు, 26 జిల్లాల ఛైర్మన్లు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

# పద్మభూషణ్ ప్రదానం

≫పద్మశ్రీ పురస్కారం రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. దివంగతనేత ములాయంసింగ్‌యాదవ్‌కు కేంద్రంప్రకటించిన పద్మశిభూషణ్‌ను ఆయన తనయుడు యూపి మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్ అందుకున్నారు. అలాగే ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నారాయణమూర్తి సతీమణి సుధామూర్తి పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. వీరితోపాటు మిగతాప్రముఖులు పద్మపురస్కారాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్, ప్రధానిమోడీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, విదేశాంగమంత్రి జైశంకర్ పలువురు మంత్రులు పాల్గొన్నారు. మొత్తం 106 పద్మపురస్కారలు ప్రకటించగా వారిలో ఆరుగరికి పద్మశిభూషణ్, తొమ్మిది మందికి పద్మభూషన్, 91 మందికి పద్మశ్రీలు దక్కాయి. ఈ సారి తెలుగురాష్ట్రాలకు ప్రాధాన్యం లభించింది. రెండురాష్ట్రాలకు కలిపి మొత్తం 12 పద్మ అవార్డులు వరించాయి. ఆధ్యాత్మికరంగంనుంచి చినజీయర్‌స్వామి, కమలేష్ డిపటేల్‌ను పద్మభూషణ్ అవార్డులు వరించగా ఎంఎంకీరణవాణి సహా ఏపిలో ఏడుగురికి, తెలంగాణలో ముగ్గురికి పద్మశ్రీ అవార్డులు వచ్చాయి. ఈ అవార్డుల ప్రధానోత్సవానికి కీరవాణి, రాజమౌళి కుటుంబసభ్యులతోకలిసి హాజరయ్యారు.

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కర్కాటకం:** నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**సింహం:** భాగస్వామ్య వ్యవహారాలు పరిష్కారం. సామాన్య ధన లాభం.

**కన్య:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు. ఉద్యోగంలో ప్రతికూలతలు.

**తుల:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు పూర్తి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**మకరం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. వాహన ప్రాప్తి.

**కుంభం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక ఒత్తిడికి లోనవుతారు.

**మీనం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. వాహన ప్రాప్తి.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:05/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 345270
2nd Prize Rs.7000/- 16986
3rd Prize Rs.3500/-
08259 25315 31145 44062 46674
49678 61723 81669 91186 92347
4th Prize Rs.200/-
1765 4269 5925 5949 6675 6957 7145
7446 9651 9878
5th Prize Rs.100/-
0066 0486 3961 4602 5125 5543 7205
7428 7836 8638
6th Prize Rs.50/-
0000 2305 4021 5233 7644 8447 9347
0034 2383 4057 5234 7649 8455 9417
0198 2408 4140 5321 7721 8480 9496
0290 2590 4204 5389 7727 8546 9540
0708 2602 4363 5493 7737 8579 9630
0753 2867 4394 5728 7745 8739 9642
0763 2875 4417 5867 7754 8823 9825
0785 2883 4530 5882 8000 8846 9830
1065 2898 4663 5911 8219 8889 9854
1601 2979 4784 6910 8245 8928 9976
1607 3308 4804 6966 8268 8961
1868 3388 4857 7012 8269 9025
2033 3404 5072 7094 8272 9099
2236 3512 5147 7098 8345 9228
2299 3795 5196 7408 8400 9343

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 247285
2nd Prize Rs.7000/- 40246
3rd Prize Rs.3500/-
01285 08831 22835 32497 43741
46443 51783 86766 91714 99909
4th Prize Rs.200/-
0229 1576 2217 4430 4785 5649 5816
6564 8040 8832
5th Prize Rs.100/-
0198 2555 3435 3780 4802 5216 5294
5589 9185 9360
6th Prize Rs.50/-
0139 1448 2716 4509 5789 7811 9115
0215 1577 2734 4568 5970 7828 9163
0237 1651 2973 4760 6008 8004 9295
0482 1659 3151 4939 6021 8012 9324
0524 1679 3211 4976 6173 8220 9374
0577 1688 3239 5184 6289 8502 9456
0678 1716 3528 5275 6393 8564 9538
0814 2055 3568 5285 6532 8577 9582
0830 2136 3669 5425 6863 8599 9887
0919 2181 3810 5481 6963 8614 9955
0972 2311 3947 5604 7042 8651
1057 2363 4037 5611 7095 8674
1064 2495 4372 5631 7208 8753
1221 2496 4382 5689 7268 8780
1330 2708 4405 5725 7573 8970

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:05/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 699827
2nd Prize Rs.7000/- 55456
3rd Prize Rs.3500/-
03492 19240 32520 65265 65348
67913 75510 79909 82717 88368
4th Prize Rs.200/-
1336 1936 2316 3042 3151 5794 6665
7193 7530 7548
5th Prize Rs.100/-
0014 0316 1406 4000 5947 6175 6184
7800 9163 9676
6th Prize Rs.50/-
0144 1665 3466 4619 6366 7769 9147
0300 1671 3486 4690 6381 7959 9221
0448 1754 3541 4949 6516 7991 9352
0491 1946 3706 4980 6522 8034 9363
0721 1956 3758 5292 6826 8073 9401
0738 2194 3797 5493 6992 8205 9484
0931 2333 3862 5627 7012 8302 9617
0999 2371 3951 5687 7102 8551 9651
1051 2393 3982 5753 7120 8634 9790
1056 2557 4185 5903 7225 8738 9834
1075 2794 4189 5909 7287 8818
1115 2842 4255 5987 7440 8882
1153 3167 4344 6176 7625 9049
1155 3253 4399 6201 7634 9112
1621 3438 4453 6358 7739 9145

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 968732
2nd Prize Rs.7000/- 25617
3rd Prize Rs.3500/-
06425 07406 12450 18841 25616
45418 55745 74773 86544 99854
4th Prize Rs.200/-
1426 1517 3834 5220 5664 5691 6096
6763 7130 9711
5th Prize Rs.100/-
0184 0355 0684 2771 4110 6099 6819
8488 8557 9262
6th Prize Rs.50/-
0071 2549 3847 4955 6250 7440 9094
0170 2622 3865 4963 6291 7466 9196
0191 2642 3956 5093 6323 7714 9239
0203 2736 3959 5264 6405 7886 9252
0260 2875 4010 5525 6444 8027 9402
0410 2975 4207 5699 6522 8317 9492
0770 3021 4260 5703 6577 8329 9755
0860 3099 4271 5712 6610 8373 9756
1050 3163 4303 5787 6834 8443 9894
1341 3271 4410 5820 6922 8550 9937
1746 3326 4469 5830 7013 8611
2162 3359 4495 5942 7085 8850
2333 3423 4544 6078 7091 8877
2360 3532 4663 6146 7400 8979
2468 3710 4916 6237 7426 8982

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:05/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 176194
2nd Prize Rs.7000/- 58507
3rd Prize Rs.3500/-
06936 10966 12860 23930 26596
28905 38854 42385 47068 93633
4th Prize Rs.200/-
0172 1063 2673 3375 5318 5511 5864
7299 8187 8386
5th Prize Rs.100/-
0288 0386 1820 2671 2703 3940 5537
6337 8070 8502
6th Prize Rs.50/-
0055 1612 3527 4625 6115 7955 9139
0078 1629 3572 4672 6173 8018 9169
0111 1744 3609 4736 6215 8135 9224
0230 1914 3771 4796 6447 8188 9284
0311 1952 3864 4823 6469 8216 9496
0365 2066 3879 5114 6518 8381 9777
0402 2135 3991 5279 6695 8385 9778
0713 2423 4048 5295 6727 8391 9834
0984 2727 4134 5378 6946 8494 9967
1019 2728 4215 5410 6970 8506 9999
1165 2769 4241 5621 7129 8653
1278 2789 4324 5643 7208 8656
1395 2948 4438 5676 7393 8707
1421 3136 4526 5760 7407 8892
1563 3229 4567 5826 7799 9029

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 432363
2nd Prize Rs.7000/- 41745
3rd Prize Rs.3500/-
03552 24949 31856 35180 53351
57373 57862 63477 66728 82172
4th Prize Rs.200/-
0399 2328 3254 5085 6862 6940 6947
6994 8855 9501
5th Prize Rs.100/-
0488 1548 1576 1911 2927 4576 4612
5458 6003 6492
6th Prize Rs.50/-
0088 1624 3114 4810 6266 7265 8982
0230 1737 3196 4851 6293 7494 9057
0331 1782 3566 4889 6375 7636 9102
0396 1912 4005 5023 6403 7921 9165
0497 1949 4015 5054 6476 8025 9222
0756 1986 4096 5066 6576 8058 9272
0854 2037 4254 5097 6641 8080 9496
0883 2449 4274 5147 6727 8150 9671
1040 2527 4306 5201 6734 8192 9792
1213 2567 4369 5480 6826 8239 9871
1214 2583 4426 5532 7050 8343
1349 2802 4460 5557 7110 8493
1358 2854 4610 5662 7231 8495
1367 3038 4700 5969 7240 8759
1544 3075 4792 6019 7241 8943

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:05/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 783871
2nd Prize Rs.7000/- 94944
3rd Prize Rs.3500/-
02855 11211 13181 25957 26037
28014 34725 53397 75523 97399
4th Prize Rs.200/-
1542 2024 2248 2463 3390 3907 5448
7217 7959 8680
5th Prize Rs.100/-
0813 0887 1004 1527 1572 1628 2661
3519 6747 7371
6th Prize Rs.50/-
0056 1501 2897 5134 6077 7913 9244
0274 1591 2946 5169 6367 8024 9300
0416 1699 3148 5171 6412 8128 9396
0464 1703 3297 5191 6446 8174 9447
0534 1738 3454 5281 6456 8221 9534
0582 1944 3574 5330 6660 8267 9626
0632 2140 3913 5372 6866 8273 9763
0634 2195 4052 5643 6906 8352 9791
0651 2401 4194 5690 7052 8459 9827
0657 2455 4427 5738 7223 8552 9870
0820 2499 4614 5771 7443 8682
0910 2526 4840 5960 7503 8697
1178 2602 4847 5982 7557 8775
1349 2838 4864 6006 7758 8896
1390 2889 4870 6066 7891 9084

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 136949
2nd Prize Rs.7000/- 90224
3rd Prize Rs.3500/-
05329 10894 12369 43661 44597
56128 58154 60499 71306 94174
4th Prize Rs.200/-
1240 1573 1953 2754 4513 5561 6526
6755 9535 9964
5th Prize Rs.100/-
0726 1178 1429 3098 3359 3424 6338
6416 6475 7325
6th Prize Rs.50/-
0124 2284 3799 5492 6451 8128 8976
0748 2348 3953 5505 6748 8169 9115
0780 2470 3969 5560 6764 8241 9333
1098 2480 3999 5573 6913 8257 9335
1108 2521 4070 5668 7011 8308 9555
1181 2565 4285 5780 7053 8342 9609
1308 2983 4296 5887 7093 8527 9640
1335 3065 4773 5954 7279 8570 9758
1599 3143 4872 6210 7365 8587 9821
1677 3167 5056 6241 7385 8670 9969
1793 3281 5069 6292 7747 8737
1818 3441 5146 6306 7831 8765
1884 3604 5229 6368 7870 8771
1980 3617 5303 6393 7903 8819
2115 3788 5469 6429 8049 8948

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:05/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 329834
2nd Prize Rs.7000/- 49221
3rd Prize Rs.3500/-
15616 16617 28245 53219 54166
57279 59421 76202 76313 93998
4th Prize Rs.200/-
0116 0755 1373 1770 1837 4835 6083
8196 8994 9429
5th Prize Rs.100/-
0300 0343 0498 0794 1081 4808 5488
5795 8203 8297
6th Prize Rs.50/-
0008 1781 3455 4464 6182 7226 8849
0113 2010 3477 4540 6609 7257 9188
0151 2165 3550 4747 6724 7540 9218
0252 2201 3621 4759 6792 7549 9328
0280 2303 3652 4767 6826 7754 9362
0289 2327 3686 5065 6842 7909 9424
0565 2462 3729 5249 6845 7935 9538
0593 2492 3758 5574 6893 7936 9677
0611 2576 3825 5637 6948 8135 9689
0705 2582 4007 5658 6967 8165 9810
0773 2619 4097 5680 7005 8214
0866 2693 4107 5790 7029 8314
0990 2942 4223 5797 7035 8405
1583 3007 4325 6075 7056 8778
1635 3010 4442 6089 7193 8842

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 562543
2nd Prize Rs.7000/- 63927
3rd Prize Rs.3500/-
10464 13908 24451 24869 49605
75267 76755 79456 94373 99790
4th Prize Rs.200/-
1351 1529 3148 5882 6207 6709 6894
7613 7820 8446
5th Prize Rs.100/-
1924 2463 3289 3457 5347 5950 7010
7497 8117 9188
6th Prize Rs.50/-
0046 1166 2226 3804 5658 6918 8966
0060 1230 2376 3837 5681 6987 8969
0356 1315 2788 4062 5782 7245 9051
0465 1330 2875 4122 5871 7300 9061
0525 1398 3004 4141 5916 7363 9162
0574 1408 3051 4376 5960 7489 9343
0604 1633 3237 4647 5969 7631 9347
0652 1728 3309 4673 6103 7678 9530
0733 1786 3314 4844 6262 8141 9686
0836 1837 3468 5011 6270 8280 9785
0840 1904 3551 5037 6420 8291
0881 1967 3580 5039 6610 8348
0883 1997 3610 5263 6648 8410
0928 2022 3618 5365 6699 8463
0982 2170 3635 5595 6795 8722

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:05/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 468865
2nd Prize Rs.7000/- 81398
3rd Prize Rs.3500/-
18566 24945 38540 46842 58893
68523 73869 74517 84639 91736
4th Prize Rs.200/-
0474 1222 1496 2348 3179 5158 6886
7335 7950 9918
5th Prize Rs.100/-
0076 0151 0365 1925 3681 4679 5047
5535 6437 7729
6th Prize Rs.50/-
0411 2095 4629 5658 6688 7820 8780
0464 2332 4727 5676 6765 7825 8819
0526 2393 4858 5755 6993 7965 8884
0529 2403 4863 5995 7002 8010 8920
1052 2728 4909 6067 7022 8074 9187
1068 2762 5042 6088 7160 8085 9312
1371 2764 5061 6094 7204 8142 9356
1417 2765 5089 6095 7251 8290 9468
1447 2828 5222 6309 7280 8435 9775
1677 3202 5310 6310 7371 8565 9807
1708 3644 5338 6438 7455 8571
1944 3922 5391 6516 7475 8581
1950 4106 5519 6553 7605 8585
1997 4265 5614 6559 7667 8636
2056 4320 5638 6608 7694 8672

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 891872
2nd Prize Rs.7000/- 12525
3rd Prize Rs.3500/-
14894 24832 36589 43686 49845
51275 68453 74693 84860 93585
4th Prize Rs.200/-
1773 2342 3218 4338 5327 5871 7279
8838 9102 9693
5th Prize Rs.100/-
0639 1186 1533 2046 3706 5120 5632
6360 6474 6703
6th Prize Rs.50/-
0002 1532 2592 4571 6467 8163 9467
0075 1568 2618 4713 6564 8165 9553
0231 1729 2899 4818 6632 8170 9655
0375 1741 3002 5101 6668 8197 9761
0560 1823 3088 5286 6702 8262 9820
0617 1859 3140 5296 6757 8525 9862
0807 1929 3293 5360 6951 8851 9903
0814 1948 3581 5508 7336 8858 9916
0835 1991 3647 5545 7348 9062 9970
1027 2019 3791 5574 7365 9119 9982
1137 2028 3898 5576 7377 9124
1237 2430 3904 5832 7680 9133
1290 2477 4045 5847 7972 9174
1386 2488 4510 6193 8052 9306
1395 2507 4539 6446 8091 9396




### ప్రజల సంక్షేమం, అభివృద్ధే

# జగనన్న లక్ష్యం

### రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా సిఎం జగన్ పని చేస్తున్నారని వైఎస్సార్సీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నా రు. బుధవారం లక్కిరెడ్డిపల్లెలో మండలంలోని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి అధ్య క్షతన స్వయం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా మూడో విడత సదస్సులో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతు అలుపెరగని పాద యాత్రలో అక్క చెల్లెమ్మలకు జగనన్న ఇచ్చిన హామీ నేడు మూడు విడతలకు కార్యరూపం దాల్చింద న్నారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలను లక్షాదికారులుగా చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. అందులో భాగంగా మహిళల్లో మార్పు చెందాలని వైఎస్ఆర్ చేయూత ద్వారా రూ.18,750 ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ప్రతి మహిళా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసు కొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాం క్షించారు. కుట్టుమిషన్ తదితరరంగాలలో శిక్షణ పొందాలనిసూచించారు. అనంతరంరూ.3.8 కోట్లు విలువ చేసే మెగా చెక్‌ను లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

## సిఎం జగన్ ఒంటిమిట్ట పర్యటన రద్దు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం వైఎస్ జగన్ నేటి ఒంటిమిట్ట రద్దు అయింది.కాలి నొప్పి కారణంగా, వైద్యుల సూచనను అనుసరించి ఆయన పర్యటనను రద్దు చేసుకున్నారు. శ్రీరామ నవమిని పురస్కరించుకుని వైఎస్సార్ కడప జిల్లాలోని ఒంటిమిట కొదండ రామస్వామి బ్రహ్మో త్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఒంటిమిట్ట కోదండ రామస్వామి కల్యాణం నేడు జరుగుతుంది.ఈ వేడుకకు సిఎం జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు.తలంబ్రాలు సమర్పించాల్సి ఉంది.అయితే ఆయన నిన్న వ్యాయమం చేస్తుండగా కాలు బెణికింది.ఈ నొప్పి నేటికి అధిక కావడంతో వైద్యులు సూచన మేరకు ఆయన తన ఒంటిమిట్ట పర్యటనను రద్దు చేసుకు న్నారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువ స్త్రాలు అందించేందకు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేసారు.

## 'తరతమ భేదాలు లేకుండా సేవలందించిన అజాతశత్రువు డాక్టర్ జగజ్జీవన్‌రామ్'

**తిరుమల, ఏప్రిల్ 5, ప్రభాతవార్తప్రతినిధి:** ఐదు దశాబ్ధాలకు పైగా రాజకీయ ప్రస్థానంలో తరతమ భేదాలు లేకుండా అందరికీ విశేషంగా సేవలందిం చిన అజాతశత్రువు డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ అని హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం లా డీన్ ఫ్యాకల్టీ ఆచార్య గాలివినోద్‌కుమార్ తెలిపారు. పాఠశాలవయసులోనే రెండుకుండల విధానాన్ని వ్యతిరేకించారని, రిజర్వేషన్‌లో వచ్చే స్కాలర్‌షిప్ కాదని మెరిట్ స్కాలర్‌షిప్ పొందిన మేధావి జగజ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కేంద్రవ్యవసాయ మంత్రిగా దేశంలో హరిత విప్లవం తీసుకొచ్చి దిగుబడులు పెంచిన ఘనత వారికే దక్కుతుందన్నారు. జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు బుధవారం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి.

# కొరవడిన పర్యవేక్షణ!



### అన్నప్రసాదం కోసం పిఎసి-4వద్ద భక్తుల పడిగాపులు

### ఆకలికి ఫాస్ట్‌ఫుడ్స్‌వైపు పరుగులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఓ వైపు రోజురోజుకూ పెరిగిపోతున్న వెంకన్న భక్తుల సంఖ్య....మరోవైపు ఏఒక్క భక్తుడు ఆకలితో అలమటించకూడదని తిరు మల తిరుపతి దేవస్థానం పలుచోట్ల అన్నప్రసాద వితరణశాలలు, అన్నప్రసాద కౌంటర్లు నిర్వహిస్తోంది. తిరుమలలో ప్రధాన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద వితరణశాలలో భక్తుల తాకిడి అధికంగా ఉందనే కారణంతో ఐదు నెలల క్రిందట కల్యాణకట్ట సమీపంలోని పిఎసి 4కేంద్రంలో మినీ అన్నప్రసాద వితరణశాలను టిటిడి ప్రారంభించింది. ఇక్కడకూడా ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలను భక్తులకు వడ్డి స్తుంటారు. అయితే పిఎసి 4లోని మినీ అన్నప్రసాద వితరణశాలను భక్తుల తాకి డికి అనుగుణంగా నిర్వహించడంలో టిటిడి అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీనికితోడు ఇక్కడ భక్తుల రద్దీకూడా పెరగడంతో అన్నప్రసాదానికి లోపలకు వెళ్ల డానికి క్యూలైన్లు నిర్వహించడంలో కొంత విఫలమయ్యారు. భక్తులను దాదాపు అర్ధగంటకుపైగానే నిరీక్షింపజేస్తున్నారని పలువురు భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ఇక్కడ గేట్ల నిర్వహణ కూడా పూర్తిగా శ్రీవారిసేవకులకే బాధ్యతలు అప్పగించేశారనే విమర్శలు లేకపోలేదు. సెక్యూరిటీ సిబ్బంది కూడా స్థానికంగా ఉంటున్న ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, హోటళ్ల యాజమాన్యానికి సహకరించేలా ఈ అన్నప్రసాద వితరణశాల వద్ద గంటలతరబడి గేట్లు మూసేస్తున్నారనేది భక్తుల ఆరోపణలు. తిరుమలకు రోజువారీగా లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. వీరందరికీ భగవంతుని అన్నప్రసాదం రుచిగా శుచిగా అందించాలనే సంకల్పంతో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి అనేకచోట్ల మినీ అన్నప్రసాద వితరణ శాలలను ఏర్పాటుచేయిస్తున్నారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు, తిరిగి సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మినీ అన్నప్రసాద వితరణ శాలలు పనిచేసేలా చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద వితరణశాల మాత్రం ఉదయం 11గంటల నుంచి అర్ధరాత్రి వరకు భక్తులకు అన్నప్రసాదాలు వడ్డిస్తారు. అయితే ఇందుకు భిన్నంగా పిఎసి 4 అన్నప్రసాద మినీవితరణశాల మాత్రం నడుస్తోందని భక్తుల ఫిర్యాదు. ఈ నేపధ్యంలో చాలావరకు భక్తులు క్యూలైన్లలో అర్ధగంట నిరీక్షించలేక పక్కపక్కనే ఉన్న ప్రైవేట్ ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడ భక్తులు అడిగిన వెంటనే వారికి దోసె,పూరీ, వెజిటేబుల్ ఫ్రైడ్ రైస్, గోబీ ఫ్రైడ్ రైస్, రకరకాల ఆహారపదార్థాలు తయారుగా ఉంచి విక్రయిస్తున్నారు. ఇక్కడ ఏర్పాటుచేసిన లక్ష్యం నీరుగారి పోతోందనేది భక్తుల నుంచి వినిపిస్తున్న విమర్శలు. టిటిడి అధికారులు పిఎసి 4 మినీ అన్నప్రసాద వితరణశాల నిర్వహణపై తనిఖీలు చేసి భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉంది.

# మహిళా సాధికారతే లక్ష్యం



### పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

**విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మహిళా సాధికారాతే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమాన్ని పశ్చిమ నియోజకవర్గంలో బుధవారం 90వ వార్డు అధ్యక్షుడు చుక్క ప్రసాద్‌రెడ్డి నమ్మి శ్రీను ఆధ్వర్యంలో భారీ బహిరంగ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమం మహిళల ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా వైఎస్సార్ ఆసరా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా సుమారు 79 లక్షల డ్వాక్రా సంఘాలకు రూ. 6400 కోట్లను మూడు విడతలగా వారి ఖాతాల్లో జమచేయనున్నట్లు వివరించారు. దీనిలో భాగంగానే పశ్చిమ నియోజకవర్గంలో సుమారు రూ. 34.45 కోట్లు డ్వాక్రా మహిళలకు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాలను చంద్రబాబు నిర్వీర్యం చేసి ఎన్నికల సమయాల్లో మాత్రమే డ్వాక్రా సంఘాలకు పసుపు కుంకుమ వంటివి పథకాలు ప్రవేశపెట్టి మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు డ్వాక్రా సంఘాల అక్కచెల్లెళ్ల సహాయంతో రానున్న ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా మాజీ ప్రధాని డాక్టర్ బాబూ జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కృతజ్ఞతగా ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా ఆసరా పథకంలో లబ్దిపొందిన మహిళలు తాంక్యూ సిఎం సర్ అంటూ ప్లకార్డులు చూపిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

# ఆకట్టుకున్న పోతురాజు ముగ్గు



### ముత్యాలమ్మ జాతర సంబరాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు కన్నులపండువగా నిర్వహిస్తున్నారు.. ఆదివారం రాత్రి చాటింపులతో ప్రారంభమైన జాతర సంబరాలు బుధవారం ఉదయంనుంచి ముత్యాలమ్మగుడి వీధిలో నివా శస్థులు మొక్కలు తీర్చుకొనుటకు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇళ్ల వద్ద అంబలి ప్రసాదాల్ని పంపిణీ చేశారు. ఆలయాన్ని చక్కగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో కన్నులు మిరుమిట్లు గొల్లునట్లు ముస్తాబులు చేశారు. బుధవారం ఆల యంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. పోతురాజుముగ్గు వేసి చక్కగా కొలుపు గంగపెట్టిపూజ, జరిపించారు. అనంతరం రేణుకా దేవి ముగ్గు, కొలుపు రాత్రి అమ్మవారికి మహా కుంభనైవేద్యం, అలంకరణ చేపట్టారు. ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో ఉత్సవాల్ని కన్నుల పండువగా నిర్వహించటంలో ఆలయ పర్యవేక్షకులు లక్ష్మయ్య, ఎఇఒ లోకేష్‌రెడ్డి, మునిరెడ్డిలులు చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. రెండేళ్ల తరువాత ఉత్సవాల్లో భక్తుల సందడి కనబడుతుంది. జాతర సందర్భంగా ముత్యాలమ్మగుడి వీధిని పెండ్లి మండపం నుంచి నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా ముస్తాబు చేసారు. ఓ వైపు అరటి చెట్ల కనువిందు మరోవైపు మామిడి తోరణాలు,వీధంతా పసుపు నీళ్ళతో శుభ్రం చేయటం కనబడింది. జాతరకు సంబంధించి ధర్మ కర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివా సులు సభ్యులు ఇఒతో సమన్వయంతో పర్యవేక్షిస్తూ కార్యక్రమాలు నిర్వహించారు.

**సారె అందించిన శాసనసభ్యుడు:**

శ్రీకాళహస్తీశ్వరాయానికి అనుబంధంగా నిర్వహి స్తున్న ముత్యాలమ్మ జాతరకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. ఆలయ పరిసరాలు మహిళా భక్తులతో కిటకిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో బుధవారం స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి ముత్యాలమ్మకు సారె సమర్పించారు. ఆయనకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. మేళతాళా లుడప్పుల మోతతో కన్నుల పండువగాభక్తి శ్రద్ద లతో సారెను సమర్పించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏను చైర్మెన్ ఆలయం తరఫున దుశ్శాలువతోసత్కరించి శేషవస్త్రాలను అందించారు.ఈ కార్య క్రమాల్లో ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత,రమాప్రభ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## శివధనుర్భంగాకారంలో రాముల వారి రాజసం

**ఒంటిమిట్ట, ఏప్రిల్5, ప్రబాతవార్త:** ఒంటిమిట్టలోని కోదండరామస్వామి బ్రహ్మోత్సల్లో భాగంగా 6వ రోజు బుధవారం ఉదయం శివధనుర్భంగాలం కారంలో స్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు ముగ్ధమనోహారంగా దర్శనం ఇచ్చారు. ఉదయం 8 గంటలనుండి స్వామివారి ఊరేగింపు వైభవంగాజరిగింది. భక్తజన బృందాలు కేరళ వాయిద్యాలు, చక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహాలంగా జరి గింది. భక్తులు ఆడుగడుగునా కర్పూర హారతులు సమర్పించిస్వామివారిని దర్శించుకున్నరు. స్వయం వరం సమయంలో శ్రీరాముడు శివుని విల్లును విరిచి సీతమ్మవారిని వివాహమాడే ఘట్టాన్ని గుర్తు చేసేది శివధనుర్భంగాలంకారంలో సీతరాముల కల్యాణం రోజున ఉదయం ఈ ఆలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఉదయం 7గంటల నుండి12 గంటల వరకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు,పేరుగు,తేనె,చందనం తోస్వామి ఆమ్మవార్లకు ఆభిషేకం చేశారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటలవరకు ఊంజల్‌సేవ వైభ వంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు,ప్రత్యేక ఆదికారి విజయ లక్ష్మి, ఎఇఒ గోపాలరావు, వెంకటేశ్వయ్య, సుబ్రమణ్యం, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు తక్కువే



### ఆర్థిక మంత్రి బుగ్గన

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం భారీగా అప్పులు చేస్తుందని,చేబదుళ్లు తీసుకుంటుందని టిడిపి దుష్ప్రచారం చేస్తుందని ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ వ్యాఖ్యా నించారు. టిడిపి హయంలోన విచ్చలవిడిగా అప్పులుచేసి, దుర్వినియోగం చేసారన్నారు. ఆర్థిక మంత్రి కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయంలో చేసిన అప్పులతొ పోల్చుకుంటే తమ ప్రభుత్వం తక్కువగా రుణాలు తీసుకుందని బుగ్గన తెలిపారు. తమ ప్రభుత్వం చేసిన అప్పుల గురించి టిడిపి నాయకులు యనమల రామకృష్ణుడు,చంద్రబాబులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారన్నారు. యనమల ప్రభుత్వం అప్పు రూ.12.50 లక్షలు ఉంటుందని, చంద్రబాబు రూ.10.50లక్షలని విష ప్రచారం చేస్తున్నారన్నారు.రాష్ట్రం మరో శ్రీలంకలా, నైజీరియాలా, జింబాబ్వేలాగా మారుతుందంటూ ఇష్టవచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.తమకు తోచింది చెబుతూ ప్రజలను గందరగోళంలో పెట్టాలని చూస్తున్నారన్నారు. నాలుగేళ్లలో తమ ప్రభుత్వం రూ.1,64,725 కోట్లు మాత్రమే అప్పు చేసిందన్నారు.కేంద్రం అప్పులతోను,గత ప్రభుత్వం అయిదేళ్ళలో చేసిన అప్పులతో పొల్చుకుంటే తమ ప్రభుత్వం చేసిన అప్పులు తక్కువన్నారు. 2018-19 ఆర్థికసంవత్సరంలో టిడిపి ప్రభుత్వం రూ.59,729 కోట్లు వేస్అండ్‌మీన్ (చేబదుళ్లు) పొంది అందులో రూ.139 కోట్లు తీర్చకుండా వెళ్లి పోయిన మాట వాస్తవంకాదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వంపై ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.



## ఒకే వేదికపై ఉత్సవమూర్తులకు విశేష స్నపనం

**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు...ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు వేసవికాలంలో ఎండవేడి నుంచి ఉపశమనం కల్పించడానికి మూడురోజులు నిర్వ హించిన వసంతోత్సవాల్లో చివరగా బుధవారం మధ్యాహ్నం ముగ్గురు ఉత్సవమూర్తులకు విశేష స్నపనతిరుమంజనంతో వైభవంగా ముగిశాయి. చివరిరోజు బుధవారం మధ్యాహ్నం శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి,సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి,రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవ మూర్తులను ఆలయంలోపల నుంచి ఛత్ర చామర మంగళవాయిద్యాల నడుమ వసంతోత్సవ మండపానికి తీసుకువచ్చారు. ఇక్కడ ఒకే వేదికపై ముగ్గురు ఉత్సవమూర్తులను కొలువుదీర్చి విశ్వక్సే నారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజో పచారం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో స్నపనం నిర్వహించారు. వీటిలో శంఖదార,చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను వైఖానసాగ మోక్తంగా అర్చకులు జరిపించారు. అనంతరం సాయంత్రం ముగ్గురు ఉత్సవమూర్తులు వేర్వేరు పల్లకీల్లో మాఢవీధుల్లో ఊరేగుతూ ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మా రెడ్డి దంపతులు,టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలత రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ ఏవిఎస్ఒ అల్లం సురేంద్ర, అర్చకులు, గృహస్థ భక్తులు పాల్గొన్నారు.

# అనంతమైన పరమాత్మని ఆరాధించి మోక్షమొందాలి!



శుకబ్రహ్మాశ్రమంలో దేశ నలుమూల నుంచి వచ్చిన పీఠాధిపతులకు యతి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

### కాషాయంతో కళ కళ లాడిన శుకబ్రహ్మాశ్రమం

### దేశ నలుమూలల నుంచి పీఠాధిపతులు రాక

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** అనంతమైన పరమాత్మని ఆరాధించి మోక్షం మొందాలని గుంటూరు నంబూరాద్రి ఆశ్రమం పీఠాధిపతి యోగినిచంద్రకాళీమాతాజీ పిలుపు నిచ్చారు. తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న జీవనది స్వర్ణముఖి వద్దున వెలసిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో బుధవారం ఆశ్రమ 73వ వార్షికోత్సవం ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యా ప్రకాశానందస్వామి 110వ జన్మదిన వేడుకలు,25వ ఆరాధనోత్సవాలకు దేశ నలు మూలల నుంచి మఠాధి పతులు, పీఠాధిపతులు కదలివచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఆశ్రమంవరకు కాషా యంతో శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం కళకళ లాడింది. ఆశ్రమ పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి పర్యవేక్షణలో ఆరాధనోత్సవాల కార్యక్రమాలు సాగు తున్నాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు విస్తృత స్థాయి ఏర్పాట్లు చేసినట్లు పీఠాధిపతి వివరించారు.

**మాజీ పీఠాధిపతి స్వాగతం:**

శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమం వద్ద విచ్చేసిన పీఠాధిపతులు,మఠాధిపతులు,రాజకీయ నాయ కులు, భక్తులకు ఆశ్రమంలో ఇటీవలే బాధ్యతలు అప్పగించిన విద్యాస్వరూపానందగిరి స్వామి సాదరంగా స్వాగతం పలికారు. కాషాయం కండు వాలతో సత్కరించారు. ఇక్కడి కార్యక్రమాలకు దేశ నలుమూలల నుంచి పాతికమంది పీఠాధిపతులు రాగా శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఆర్‌డిఒ కె.యస్ రామారావులు హాజర య్యారు. వారికి విద్యాస్వరూపానందగిరి స్వామి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాప్రకాశానందగిరి స్వామి లేకుండా పాతికేళ్లుగా ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. గీతా మకరందం ప్రపంచానికి అందించి పండిత పామరులను తన ప్రసంగాలతో ఆకట్టు కున్న విద్యాప్రకాశానందగిరి స్వామి ఆశయసాధనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆశ్రమం బాధ్యతను పరిపూర్ణానందగిరి స్వామి పర్యవేక్షిస్తు న్నారని వివరించారు.

**యతి పూజలో దేశ నలుమూలల నుంచి పీఠాధిపతులు:**

శుకబ్రహ్మాశ్రమంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవాలకు దేశ నలుమూలల నుంచి పాతికమంది పీఠాధి పతులు హాజరయ్యారు. వారికి యతి పూజలు నిర్వహించారు. కాళ్ళు కడిగి సంప్రదాయం మేరకు పాదసేవ చేసారు.తరువాత వారి నుంచి ఆశీర్వదాలు అందుకున్నారు. ఈ పూజలను ఆర్‌డిఒ కెయస్ రామారావు సతీసమేతంగా నిర్వహించారు. పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి వ్యాఖ్యాతగా పాదపూజలు జరిగాయి. పాల్గొన్న పీఠాధిపతుల్లో తెనాలి అష్టలక్ష్మి పీఠాధిపతి దండి నిర్మలానందగిరి స్వామి, కాశీ రాజేశ్వరి మఠం పీఠాదిపతి దివ్యచైతన్య స్వామి, కాశీగంగామహల్ పీఠాదిపతి దేవానందగిరి స్వామి,రుషికేశ్ కార్తీకేయ ఆశ్రమంకు చెందిన సుందరానందసర్వస్వతి స్వామి, ఉరవ కొండ గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రజేంద్ర మహాస్వామి, తిరుపతి రామకృష్ణమిషన్ పీఠాధిపతి సుకృతానందస్వామి, శ్రీనివాస మంగాపురం వసిష్టాశ్రమం పీఠాధిపతి స్వస్వరూపా నందగిరి స్వామి,హైదరాబాదు పరశురామాశ్రమా నికి చెందిన పరిశుద్ధానందగిరి స్వామి, ఇనమడుగు సత్యానందాశ్రామాధిపతి హరితీర్థ స్వామి, కరీంనగర్ మలయాళస్వామి గీతామందిర పీఠాధిపతి విష్ణుసేవానందగిరి స్వామి,లత్తవరం ఉమామహేశ్వర పీఠాధిపతి ప్రణవానందగిరి స్వామి, యాదగిరి గుట్ట బుచ్చిదాస గీతాశ్రమాధి పతి శంకరానందగిరిస్వామి, పెనుగొండ వాసవి క్షేత్రాధిపతులు కృష్ణానందగిరిస్వామి, గండిపాళెం ఆనందాశ్రమాధిపతి ప్రసన్నానందగిరి స్వామి శ్రీకాళహస్తి చిన్మయామిషన్‌కు చెందిన స్వప్రకాశా నంద సరస్వతి స్వామి హైదరాబాద్ అర్షవిద్యా పీఠానికి చెందిన ప్రణవాత్మానంద సరస్వతి, శ్రీకాళ హస్తి శుకబ్రహ్మాశ్రమానికి చెందిన సర్వాత్మానందగిరి స్వామి రాచపాళెంకు జగన్మాతాశ్రమాధిపతి శివా నందగిరి స్వామి, గండిక్షేత్రంలోని భూమానందా శ్రమాధిపతి ప్రతిభానందగిరి స్వామి నంబూరు కాళీవనాశ్రమాధిపతి యోగిని చంద్రకాళిమాతాదేవి, యాచారం యజ్ఞవల్క్యాశ్రమాధిపతులు పరావిద్యా నందగిరి స్వామి తాడేపల్లి చైతన్య తపోవనా ధిపతులు శివానందసరస్వతి మాతాజీ, కొక్కరచేడు శంకరానందగిరి గురు ఆశ్రమాధిపతి గురుచరనా నందగిరి స్వామి, కామవరం అమ్మవడి కుటీరానికి చెందిన అనంతానందగిరిస్వామిలు విచ్చేసారు. వారికి భారి ఎత్తున పాదపూజలుజరిపారు.

### మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చిన

# అబ్బులు సేవలు అభినందనీయం

### స్పోర్ట్స్ అథారిటీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలుచోట్ల ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణా కార్యక్రమా లను ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు ఆరోగ్యం, ఆత్మరక్షణపై అవగాహన కలిగిస్తున్న టైక్వాండో మాస్టర్ టి అబ్బులను ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథా రిటీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అభినందిం చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కొత్తపేట నియోజకవర్గం ఆల మూరులో ఆగి అబ్బులు వద్ద శిక్షణ పొందిన విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తింపు పొందిన టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు ఆరోగ్యానికి, ఆత్మరక్షణకే కాకుండా క్రీడల్లో పాల్గొని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటా యని, క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచి మన రాష్ట్రా నికి మన దేశానికి మంచిపేరు తేవాలని విద్యార్థు లకు సూచనలు ఇచ్చారు. మార్షల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రావు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ నార్గని చంద్రకుమార్, తాతపూడి సందీప్ కిరణ్, మెరిపి సత్యకాంత్, ఖండవల్లి సత్యనారాయణ, టైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం

నిట్ నం.లు 296 నుండి 304/2022-23 **టెండరు ప్రకటన** తేది: 31.03.2023

శ్రీకాకుళం PIU డివిజన్ కార్యాలయంలో వివిధ గ్రాంట్‌ల క్రింద రూ.63.40 లక్షల అంచనా ధరతో 09 పనులకు టెండర్‌లు కోరబడుతున్నవి. కాగోరు బిడ్డర్లు బిడ్స్ ఇ-ప్లాట్‌ఫాంపై 09.04.2023 తరువాత డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. తదుపరి వివరాలు క్రింది చిరునామాలోని కార్యాలయం పని వేళలలో పొందవచ్చును. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, PIU డివిజన్ శ్రీకాకుళం-ZP కాంపౌండ్-శ్రీకాకుళం.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PIU-శ్రీకాకుళం.

DIPR.No. 9057/CL/Advt/1/1/2022-23 తేదీ: 5.04.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ

లేఖ సంఖ్య: 215/2021/ఎ6, **టెండరు/వేలం నోటీసు** తేది: 29.03.2023

శ్రీకాకుళం జిల్లా అటవీ డివిజన్‌లో ఉన్న పాతపట్నం మరియు కాశిబుగ్గ అటవీ పరిధుల యందున్న తిత్లీ తుఫాను కారణంగా పడిపోయిన టేకు మరియు ఇతర కలపను అమ్ముటకు బహిరంగంగా వేలము నిర్వహించబడును. వేలం వేయు తేదీలు (ఉదయం 11.00 గం.ల నుండి): పాతపట్నం-ప్రతినెలా 12వ తేదీ, కాశిబుగ్గ-ప్రతినెలా 20వ తేది. తదుపరి వివరాలకు ఈ కార్యాలయములో సంప్రదించగలరు. ఫోన్ నెం.8919524202, 9440615470.

సం/- జిల్లా అటవీశాఖాధికారి, శ్రీకాకుళం

DIPR.No.9061/CL/Advt/1/1/2022-23, తేదీ: 05.04.2023

6-4Pg4 :Layout 1 4/6/23 12:57 AM Page 1



వార్త

ప్రతిభ పుట్టుకతో వస్తుందే కానీ బోధన ద్వారా అలవడదు.

-డ్రైడెన్

# ట్రంప్ మరో రికార్డు!


అమెరికా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఆ దేశమాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అగ్రనేత డొనాల్డ్‌ట్రంప్ అరెస్టు కావడం ప్రపంచవ్యాప్తంగా చర్చకు తెరలేపింది. ప్రధానంగా అమెరికా రాజకీయాల్లో ఈ సంఘటన సంచలనం సృష్టిస్తున్నది. 2016లో హష్ మనీ చెల్లింపుల కేసులో ఆయన అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ప్రపంచమంతటి దృష్టిని ఆకర్షించిన ఈ సంచలనాత్మక కేసులో న్యూయార్క్ మన్‌హటన్‌లోని కోర్టు ముందు అమెరికా కాలమాన ప్రకారం మంగళవారం మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో న్యాయమూర్తి మెర్చన్ ఎదుట న్యాయవాదులతో కలిసి హాజరయ్యారు. ఆయనపై నమోదైన నేర అభియోగాలను న్యాయమూర్తి చదివి వినిపించగా ఆ మొత్తం ముప్పైనాలుగు అభియోగాలన్నింటిలోనూ తాను దోషిని కాదని, న్యాయమూర్తికి ట్రంప్ విన్నవించారు. దాదాపు ఒకటిన్నర గంట సమయంలోనే ట్రంప్ టవర్ నుంచి భారీ కార్ల ర్యాలీతో ఆయన చేరుకోగానే పోలీసులు అరెస్టు చేసి అటార్నీ కార్యాలయంలోకి తరలించారు. ఫింగర్‌ప్రింట్ ఫొటోలను తీసుకొని ఆ తర్వాత కోర్టు హాలులోకి తరలించారు. సాధారణంగా ఇలాంటి విచారణలో నిందితులకు సంకెళ్లు వేసి కోర్టుకు తరలిస్తారు. అయితే మాజీ దేశాధ్యక్షుడు విషయంలో ఈ నిబంధనలకు సడలింపు ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో ట్రంప్ అరెస్టు అవుతున్నట్లు దృష్ట్యా న్యూయార్క్‌లో హైఅలర్ట్ ప్రకటించడమేకాక మన్‌హటన్‌లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అనేక కీలక ప్రాంతాల్లో బారికేడ్‌లను ఏర్పాటు చేసి రాకపోకలను స్తంభింపచేశారు. మరోవైపు రిపబ్లికన్లు భారీ ఎత్తున కోర్టు సమీపంలో పార్కు వద్దకు చేరుకొని ట్రంప్‌కు మద్దతుగా నినాదాలు ర్యాలీలు నిర్వహించారు. ఈ కేసుకు ఒకటిన్నర దశాబ్దంపైగా చరిత్రఉందని చెప్పొచ్చు. 2006లో నెవెడాలో సెలబ్రెటీగోల్ఫ్ టోర్న మెంట్ సందర్భంగా శృంగార తార స్టార్మి డేనియల్స్ ట్రంప్‌ను మొదటిసారిగా కలుసుకుంది. ఆ పరిచయాన్ని పురస్కరించుకొని 2007లో టివీషోలో పాత్రకోసం లాస్‌ఎంజిల్స్‌లోని తన బేవర్లీహిల్స్ ఇంట్లోకలవాలని ట్రంప్ కోరినట్లు 2011లో ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డేనియల్ వెల్లడించింది. అయితే ఈ అక్రమ సంబంధాన్ని బయట పెట్టకుండా ఉండేందుకు ట్రంప్ ఒక న్యాయవాది ద్వారా లక్షాముప్పైవేల డాలర్లు డేనియల్‌కు చెల్లించి ఒప్పందం చేసుకున్నారు. 2016లో అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన తర్వాత ఈ విషయం కొంతమేరకు వెలుగుచూసింది. 2018 ఫిబ్రవరిలో డేనియల్‌కు తన సొంత డబ్బు చెల్లించినట్లు ఇందులో ట్రంప్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆ న్యాయవాది ప్రకటించారు. కానీ ఆ తర్వాత మన్‌హటన్ ఫెడరల్ కోర్టులో ఈ న్యాయవాది నేరాన్ని అంగీకరించడంతో ఆయనకు మూడేళ్ల జైలుశిక్ష పడింది. 2023లో గ్రాండ్‌జూరీ ఎదుట ట్రంప్ అనైతిక ఒప్పందాలపై ఆధారాలు సమర్పించారు. మార్చిలో తమ ఎదుట హాజరు కావాలని గ్రాండ్‌జూరీ ఇచ్చిన ఆదేశాలను ట్రంప్ తిరస్కరించడంతో ప్రస్తుతం కోర్టులో లొంగిపోయి అరెస్టు అయ్యారు. ఆతర్వాత విడుదల అయ్యారు. మొత్తం మీద ఈ కేసు వ్యవహారం అటు ట్రంప్‌కే కాక రిపబ్లికన్ పార్టీకి కూడా కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పొచ్చు. ఇప్పుడే కాదు ఆయన అధ్యక్షుడు అయినప్పటి నుంచి రకరకాల నిర్ణయాలు, విచిత్రవిన్యాసాలతో ఆయన ఎన్నోసార్లు వివాదాల్లోకెక్కారు. ఆయన అధ్యక్ష కాలం మరో ఐదురోజుల్లో ముగుస్తుందన్న తరుణంలో ఆ దేశపు చట్టసభ ఆయనపై అభిశంసన తీర్మానానికి ఆమోదించింది. ఆ తర్వాత 2021 నవంబరులో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పరాజయంపాలయ్యారు. అయితే ఎన్నికల ద్వారా జరిగిన ఈ ప్రక్రియను తోసిపుచ్చుతూ తానే విజయం సాధించినట్లు ట్రంప్ తనకుతానుగా ప్రకటించుకున్నారు. ఓట్లు లెక్కింపు సమయంలో కూడా అనేక ఆటంకాలు సృష్టించాడు. అవన్నీ విఫలమై కొత్త అధ్యక్షుడి ఎన్ని కను లాంఛనప్రాయంగా ప్రకటించడానికి ఆదేశ ప్రజాప్రతి నిధుల సభ సమావేశమైనప్పుడు అరాచకాన్ని ప్రోత్సహించారు. అమెరికన్ చట్టసభల భవనం క్యాపిటల్ హిల్‌లోకి వేలసంఖ్యలో ట్రంప్ అభిమానులు చొరబడి బీభత్సం సృష్టించడంతో ట్రంప్‌కు తలవంపులు తెచ్చాయని చెప్పొచ్చు. అందులో ఈయనే ప్రోత్సహించారనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ దుశ్చర్యను ఎందుకోఏమోకానీ ఎంతో క్రమశిక్షణ, మరెంతో సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక ఆయుధాలతో సుశిక్షితులు అనుకున్న అమెరికన్ రక్షణ దళాలు కూడా నిరాయుధమైన ఆందోళనకారులని నిలువరించలేక చేతులెత్తడం ట్రంప్‌పై వస్తున్న ఆరోపణలకు బలంచేకూర్చాయి. అంతేకాదు నాగరికత గురించి పౌరుల క్రమశిక్షణ గురించి పాలనా వ్యవస్థలో పారదర్శకత గురించి యావత్ ప్రపంచానికి పాఠాలు చెప్తున్నామని విర్రవీగే అగ్రదేశంలోనే చట్టసభలో భవనంలోకి అరాచకశక్తులు ప్రవేశించి దాడిచేసి గౌరవ సభ్యులు అందరూ భయాందోళనలతో తలదాచుకోవాల్సిన దుస్థితి పట్టడం అత్యంత దురదృష్టకరం. ఇదేకాదు ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమెరికన్ రాజకీయాల్లో విలువలు అడుగంటాయనే ఆరోపణలను కూడా తోసిపుచ్చలేం. అనిశ్చితమైన విధానాలతో రోజుకో నిర్ణయాలతో ఆయన సాగించిన పాలన ముఖ్యంగా అమెరికాకు వలస వచ్చి ఉద్యోగాలు చేసుకునేవారిని అనిశ్చిత పరిస్థితిలోకి నెట్టివేశాయి. వీటన్నింటికంటే మించి కరోనా సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ఆయనకే కాదు ఆ పార్టీని కూడా అప్రతిష్టపాలు చేశాయనే చెప్పొచ్చు. మొత్తం మీద మాజీ అధ్యక్షుడుగా అరెస్టు అయి ట్రంప్ రికార్డు సృష్టించారు.

పరిపాలనను అతికొద్దిమంది చేతులలోను, శాసన నిర్మాణాన్ని అతి ఎక్కువ మంది చేతుల్లోను ఉంచరాదు.



చార్లెస్ ఇ. హ్యూబ్స్

ప్రజలు మంచి పనులు చేయడానికి సులభంగానూ, చెడు పనులు చేయడానికి క్లిష్టంగానూ ఉండేదే మంచి ప్రభుత్వం.



గ్లాడ్‌స్టన్

## ప్రజావాక్కు



### మంత్రి అసత్య ప్రచారం!

**ధరలు** మన రాష్ట్రంలోనే కాదు దేశమంతా పెరిగాయని మంత్రి ధర్మాన చెప్పడం ప్రజలను మోసంచేయడమే. మన రాష్ట్రంలో పన్నుల భారం భారీగా పెంచారు. తత్ఫలితంగా ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో మరింత పెరిగాయి. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌లపై వాట్ భారీగాపెంచడంతో పక్కరాష్ట్రాల కంటే అధికంగా ఉన్నాయి. అలాగే బస్, విద్యుత్ ఛార్జీలు కూడా భారీగా పెంచారు. పెట్రోల్, డీజిల్‌పై రాజధాని రోడ్, సెస్ విధించి వసూలు చేస్తున్న సుంకాలు కూడా దారిమళ్లిస్తున్నారు. ఇసుక, మద్యం ధరలు గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మంత్రి గ్రామీణ ప్రజలకు వాస్తవాలు తెలియవని మభ్యపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గం. ఇలా రాజధాని నుంచి ప్రతి విషయంలో మోసపు మాటలు చెప్పే అధికారం కైవసం చేసుకున్నారు. ప్రజలు ప్రశ్నించడం మొదలెట్టేసరికి బెదిరింపులకు దిగారు. రానున్న ఎన్నికల్లో ప్రజలచేతిలో భంగపాటు తప్పదు.

-జి.భారతీయదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### పక్షుల దాహం తీర్చుదాం

**ఈ వేసవి** కాలంలో ఎండలు ముదిరి విపరీత స్థాయిలో ఎండలు కొడుతున్నాయి. ఫలితంగా భూమి మీద అనేక జీవరాసులు దాహానికి ఆహారానికి తల్లడిల్లుతున్నాయి. ఈ క్రమంలో సంఘజీవిగా మనిషి పక్షులదాహం, ఆకలి తీర్చేందుకు తన వంతు బాధ్యతను నెరవేర్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికేఎనేకరకాల పక్షులు అంతరించిపోయాయి. ఎవరి ఇంటి దగ్గర వారు పక్షుల కోసం నీటి పాత్రల్ని ఏర్పాటు చేసి తిండి గింజల్ని చల్లివాటి దాహం, ఆకలితీర్చండి. పక్షుల్ని కాపాడండి.

-ముక్కుపల్లిసాగర్, సిద్ధిపేటజిల్లా

### పనులు పూర్తి చేయాలి

**తెలంగాణ** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మన ఊరు-మనబడి కార్యక్రమంలో చాలాపాఠశాలలను ఎంపిక చేసి నిధులు మంజూరు చేసింది. స్కూళ్లలో చేపట్టాల్సిన పనులుమాత్రం అక్కడక్కడ పూర్తిగా ఇప్పటివరకూ ప్రారంభించలేదు. కొన్నిచోట్ల మొదలు పెట్టినా త్వరితగతిన పూర్తి చేయడం లేదు. ఈపనుల్లో జాప్యం జరగకుండా వచ్చే వేసవికల్లా రాష్ట్రవ్యాప్తంగా పూర్తయ్యేలా విద్యాశాఖ చర్యలుతీసుకోవాలి. అదేవిధంగా ప్రతి పాఠశాలలో విద్యార్థుల కోసం డైనింగ్‌హాల్‌ను నిర్మించడం మంచిదే. అయితే చాలా పాఠశాలల్లో బాలికలకు సరైన మరుగుదొడ్ల లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధునాతన టాయిలెట్లు నిర్మించాలి. పారిశుధ్యానికి పెద్దపీట వేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### మందుల ధరలను తగ్గించాలి

**కొవిడ్** తర్వాత నిత్యావసర ధరలు ఆకాశానట్టేలా పెరిగి, పేద, మధ్యతరగతి ప్రజల బతుకులుదుర్భరమవుతున్నాయి. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన ఏప్రిల్ నుంచి మందుల ధరలు ఏకంగా 12.12శాతం పెరుగుతుండడం మరింత బాధాకరం. ఏకంగా 800 మందుల ధరలు పెరిగాయి. కరోనా సమయంలో మందులకు డిమాండ్ పెరిగిందని, ఉచిత వ్యాక్సినేషన్ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చయ్యాయన్న కారణంతో కిందటి సంవత్సరం మందుల ధరలను 10.76శాతం పెంచిన జాతీయ ఔషధ మండలి ఈసారి ఏకంగా 12.12 శాతం వడ్డించింది. జాతీయ ఔషధ ధరల నిర్ణాయక మండలి చరిత్రలో ఔషధ ధరలపై ఈ స్థాయిలో పెంపుదల ఇదే మొదటిసారి. ఈ పెంపు సామాన్య మానవులజీవితాలపై పెను ప్రభావంచూపే నేపథ్యం లోఅత్యవసరమందులధరలపెంపును ఉపసంహరించుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వక్రభాష్యం తగదు!

**ఎమ్మెల్సీ** ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసి, ఓటమిపై సమీక్షించుకుంటామంటూనేటిడిపి దిబలుపుకాదు, వాపు. రెండో ప్రాధాన్యత ఓట్లతోనే గెలిచిందంటూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం విడ్డూరంగాఉంది. వాస్తవానికి అధికార పార్టీ అన్ని రకాల అక్రమాలకు తెరలేపి రానున్న ఎన్నికలకు రిఫరెండం అని ఎన్నికల బరిలోకి దిగారు. వలంటర్లీ జోక్యాన్ని ఎన్నికల సంఘం అభ్యంతరం చెప్పినా బేఖాతర్ చేసి దొంగోట్లు చేర్పించడం దగ్గరనుంచి ఆరోక్లాస్, ఏడోక్లాస్ చదివిన మహిళల చేత దొంగ ఓట్లు వేయించారు. బెదిరింపులు, ప్రలోభాలకు లెక్కలేదు. ఇంత అధికారదుర్వినియోగానికి పాల్పడినా అటుకుప్పంలోనూ, ఇటు పులివెందులలో తెలుగుదేశం పార్టీ భారీ ఆధిక్యం లభించిందంటే అధికారపక్షంపై ప్రజల్లో ఏ మేరకు వ్యతిరేకత ఉందో సామాన్యుడికి సైతం అవగతమవుతోంది.

-జి.రామకృష్ణ, ఏలూరుజిల్లా

### పదవుల గౌరవం పోతుంది!

**రాష్ట్రంలో** మంత్రులు మాట్లాడుతున్న భాష రాయడానికి, ఉచ్చరించడానికి కూడా అనువుగా లేదు. వీరికి సభ్య సమాజం మన గురించి ఏమనుకుంటారో అన్న ఇంగితజ్ఞానం పూర్తిగా లోపించింది. టివిలు వీక్షించాలన్నా, పత్రికలు చదవాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన దుస్థితి నెలకొంది. విద్యావంతులు కుసంస్కారులు ప్రజాప్రతినిధు లు కాకుండా అప్రమత్తం చేయాలి.

# వెంటాడుతున్న వైద్య నిపుణుల కొరత!

***ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు అన్నారు. కానీ మనదేశంలో నేడు 140కోట్లు పైబడి జనాభా ఉండగా, వీరిలో దాదాపు 126 కోట్ల మంది ఏదోఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. చాలాబాధాకరం. డయాబిటిస్, థైరాయిడ్, గుండె వ్యాధులు, నీటి, దోమ సంబంధమైన వ్యాధులతో ముఖ్యంగా ఇంకా కరోనా వైరస్‌తో దేశ ప్రజలు అల్లాడుతున్నవేళ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యరంగంపై పెద్దఎత్తున దృష్టిసాధించాలి. భవిష్యత్తు భారత్‌కు ఆరోగ్యవంతమైన ప్రజలను అందించడమే ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు బాధ్యత అనిగ్రహించాలి.***



ఐ.ప్రసాదరావు

ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948 ఏప్రిల్ 7వ తేదీన ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం డబ్ల్యూహెచ్‌ఓలో సభ్యత్వం కలిగిన సుమారు 150 దేశాలు జరుపుకుంటాయి. అయితే, ప్రపంచ ఆరోగ్య సంస్థ చేపట్టే అన్ని కార్యక్రమాలు అభివృద్ధి చెందిన దేశాలు అందించే ఆర్థిక సహాయంపై ఆధారపడి ఉంటుంది. కరోనా మూలంగా ప్రపంచ ఆరోగ్యసంస్థపై అసంతృప్తిగా ఉన్న అమెరికా నిధులు సరిగ్గా ఇవ్వకపోవడంతో ఈ డబ్ల్యూహెచ్‌ఓ కార్యక్రమాలు మందగించడం వలన అనేక ఆఫ్రికా, వెనుకబడిన దేశాలకు ఆరోగ్య సేవలు, టీకాలు అందక ఇబ్బంది పడుతున్నాయి. ఈ సంవత్సరం 75 సంవత్సరాల ఉత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రతి దేశం ఆయా దేశాల ప్రజల ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, కార్యక్రమాలు రూపొందించుకుని ముందుకు సాగుతాయి. ఐక్యరాజ్యసమితి రూపొందించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2030 నాటికి అందరికీ ఆరోగ్యం అందిపుచ్చుకుని కదలాలి. అందులో భాగంగా ఈ సంవత్సరం హెల్త్‌ఫర్ ఆల్ అనే థీమ్‌తో ప్రపంచం అంతా జరుపుకుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గైడెన్స్ ప్రకారం ప్రతీ వెయ్యి మంది జనాభాకు ఒక వైద్యుడు ఉండాలి. అయితే మనదేశంలో ప్రతీ 1511 మందికి ఒక వైద్యుడు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా నార్వే, స్వీడన్ వంటి దేశాల్లో ప్రతి వెయ్యి మందికి నలుగురికిపైబడి డాక్టర్లు ఉంటే, మనదేశంలో కేరళ, ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు, గోవా వంటి రాష్ట్రాల్లో నలుగురు డాక్టర్లు మించి ఉండుట శుభపరిణామం. అయితే దేశ వ్యాప్తంగా చూస్తే సామాన్య డాక్టర్లతోపాటు వివిధ రోగనిపుణులు, సర్జన్స్, సదుపాయాలు, బడ్జెట్ కేటాయింపులు, ఆస్పత్రులు, వైద్య కళాశాలల కొరత వెంటాడుతున్నది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వైద్యరంగానికి అతి తక్కువ నిధులు కేటాయిస్తుంది. ఈ 2023 కేంద్ర బడ్జెట్‌లోకేవలం 88,956 కోట్లు మాత్రమే కేటాయించింది. దేశ జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించవలసి ఉండగా కేవలం 2.1శాతం కేటాయించడం గమనార్హం. ప్రతి వ్యక్తిపై కేవలం 2,100 రూపాయలు కేటాయించి చేతులు దులుపుకున్నారు. అదే సమయంలో కేరళలో 9871 రూపాయలు, ఆంధ్రప్రదేశ్‌లో 4967, తెలంగాణలో 4130 రూపాయలు తమ తమ బడ్జెట్లో కేటాయించడం ఆహ్వానించదగినది. 2030 నాటికి మనదేశానికి కావలసిన డాక్టర్లు రెండు మిలియన్ల మంది అని గ్రహించాలి. ఆ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యులను తయారు చేసేపనిలో పడాలి. ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ముఖ్యంగా మన దేశాన్ని వెంటాడుతున్న ప్రధానసమస్యలు అవయవదానం కొరత. వివిధ నిపుణులు, సదుపాయాలు కొరత, దేశవ్యాప్తంగా ప్రస్తుతం వివిధ అవయవాలు కోసం రిజిస్టర్ చేసుకుని, ఎదురుచూస్తున్న వారి సంఖ్య 3.27లక్షలు. అయితే మనదేశంలో గత సంవత్సరం జరిగిన అవయవ మార్పిడి ఆపరేషన్స్ కేవలం 1500. ఇటువంటి పరిస్థితిలో 1994లో తయారు చేసిన ది ట్రాన్స్‌ప్లంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్‌ను తరువాత 2011లో సవరణ చేసిన ఈ యాక్ట్‌ను గత మార్చిలోకేంద్ర ప్రభుత్వం అనేక సవరణలు చేసి, నిబంధనలు సులభతరం చేయడంద్వారాఇకనైనా ప్రజలు అవయవదానికి ముందుకు వస్తారు అని పేర్కొన్నారు. ఈ సవరణ ద్వారా 18సంవత్సరాలు నిండినవారు, 65 సంవత్సరాలు నిండిన వారు నిర్భయంగా అవయవదానం చేయవచ్చు. అవసరంలో, ప్రాణాపాయంలో ఉన్న వారికి ప్రాణదాతలుగా



మారాలి. ముఖ్యంగా బ్రెయిన్ డెడ్ వారి నుంచి అవయవాలు సేకరించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. వారి కుటుంబ సభ్యులను ఎడ్యుకేట్ చేయాలి. ఒక బ్రెయిన్ డెడ్‌వ్యక్తి ద్వారా సేకరించిన అవయవాలు ద్వారా 20మందికి ప్రాణప్రతిష్ట చేయవచ్చు. ఒక సజీవంగా, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ద్వారా సేకరించిన కిడ్నీ, లివర్, ప్రేవులు వంటివి ద్వారా కేవలం ఐదుగురిని మాత్రమే బతికించగలం అని గ్రహించాలి. అయితే మనదేశంలో అవయవాలు భద్రపరిచే సెంటర్స్ వివిధ అవయవాలు మార్పిడి ఆపరేషన్స్‌చేసే డాక్టర్లు అనగా నెఫ్రాలజిస్టు, కిడ్నీ, హార్ట్ ట్రాన్స్‌ఫ్లర్మిషన్ చేసే నిపుణులైన డాక్టర్లు, ఆస్పత్రులు, ఐసియు సదుపాయాలు నేటికీ అన్ని చోట్ల లేకపోవడం వల్ల విలువైన అవయవాలు దొరక్క లక్షల మంది అకాల మరణం పొందుతున్నారు. ముఖ్యంగా అవయవాలు భద్రపరిచే ఆస్పత్రులు, వైద్యులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో చాలా కొరతగా ఉంది. ప్రస్తుతం ఇటువంటి సదుపాయాలు, అవయవ మార్పిడి ఆపరేషన్స్ నేటికీ నూటికి 80శాతం ప్రైవేట్ ఆస్పత్రుల్లో జరుగుతున్నాయి. ఇవి ధనికులకు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. ప్రస్తుతం కన్ను, కార్నియా మార్పిడి ఆపరేషన్స్ మాత్రమే దేశవ్యాప్తంగా ఎక్కువగా జరుగుతున్నాయి. ముఖ్యంగా నేటికీ మన దేశంలో అవయవదానం పట్ల చాలామందికి పూర్తిగా అవగాహన లేదు అని ప్రముఖ అవయవదాన స్వచ్ఛంద సంస్థ తరచూ చెపుతుంది. ఈ విషయం వాస్తవమే అని అటుప్రభుత్వాలు, ఇటు ప్రజలు ఎంతో తొందరగా గ్రహిస్తే అంతమంచిది. కొన్ని లక్షల మందిని సజీవంగా ఉంచగలం. ముఖ్యంగా ప్రజలు మత మూఢవిశ్వాసాల నుంచి బయటపడాలి. అవయవదానం పట్ల అవగాహన పెంచుకోవాలి. ఈ దిశగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రజలను చైతన్యం చేయాలి. అవయవాలు అవసరం ఉన్న వారికి ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి అవయవాలు అని గ్రహించాలి. ప్రతి సంవత్సరం మనదేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారి సంఖ్య 1,50,000 సకాలంలో వీరి ద్వారా అవయవాలు సేకరించి గ్రీన్ కారిడార్ ద్వారా అవసరమైన వారికి సకాలంలో అందిస్తే కొన్ని లక్షల మంది బతికి బట్టకడతారు అని గ్రహించాలి. అయితే దీనికి అనుగుణంగా ప్రభుత్వాలు ముఖ్యంగా జాతీయ రహదారులు వెంబడి అవయవ సేకరణ కేంద్రాలు, ఐసియు సదుపాయాలు, స్పెషలిస్ట్ డాక్టర్లను ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలి. వేతనాలు ఆకర్షణీయంగా వైద్యులకు ఇవ్వాలి. జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, రీజినల్ కేంద్రాలు ఈ ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా ఇకనైనా అవయవదానంపై దృష్టి కేంద్రీకరించాలి. ప్రభుత్వ రంగంలో వైద్యరంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి. నిధులు కేటాయించాలి. ఖాళీ వైద్యపోస్టులు, కళాశాలల్లో వైద్యసీట్లు త్వరితగతిన పూరించాలి. నూతన వైద్యకళాశాలలు ఏర్పాటు చేయాలి. నర్సింగ్ స్టాఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం ప్రతి 300 మందికి ఒకరు ఉండాలి. కానీ మనదేశంలో ప్రతి 670 మందికి ఒక నర్స్ ఉండుట గమనార్హం. ఇకనైనా ఈ గ్యాప్ పూరించాలి. పేదలకు, మధ్యతరగతి వారు దేశంలో ఎక్కువగా తమ ఆదాయంలో ఎక్కువ శాతం విద్య, వైద్యంపై ఖర్చుపెడుతూ పేదవారిగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఈ రెండు రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. ముఖ్యంగా ఇటీవల మనదేశంలో తయారవుతున్న నకిలీ, నాణ్యత లేని మందులు ఉత్పత్తిపై ఆయా ఫార్మా కంపెనీలపై కఠినచర్యలు తీసుకోవాలి. ప్రజలకు ఆరోగ్య భరోసా ఇవ్వాలి. విదేశాల్లో మన దేశ పరువుపోకుండా చూడాలి. ఇటీవల కాలంలో ఆఫ్రికా దేశాలకు మనదేశం నుంచి ఎగుమతి చేసిన ఐడ్రాప్స్, యూరప్ దేశాలకు పంపిన కొన్ని మందులు నాణ్యత లేవు అని తిరిగి పంపించుట మనకు ఇబ్బందికరమైన అంశంగా సీరియస్‌గానే ప్రభుత్వాలు తీసుకుని, నివారణ చర్యలు చేపట్టాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు అన్నారు. కానీ మనదేశంలో నేడు 140కోట్లు పైబడి జనాభా ఉండగా, వీరిలో దాదాపు 126 కోట్ల మంది ఏదోఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. చాలాబాధాకరం. డయాబిటిస్, థైరాయిడ్, గుండెవ్యాధులు, నీటి, దోమ సంబంధమైన వ్యాధులతో ముఖ్యంగాఇంకా కరోనా వైరస్‌తో దేశ ప్రజలు అల్లాడుతున్నవేళ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యరంగంపై పెద్దఎత్తున దృష్టిసాధించాలి. భవిష్యత్తు భారత్‌కు ఆరోగ్యవంతమైన ప్రజలను అందించడమే ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు బాధ్యత అనిగ్రహించాలి. ●

# మహనీయుల ఆశయాలను కొనసాగించాలి



తండ సదానందం

దేశం కోసం మరణించేవారు ఎల్లప్పుడూ జీవించే ఉంటారు అని కామ్రేడ్ భగత్‌సింగ్ అన్నట్లు దేశ అభ్యున్నతి కోసం ప్రజల సంక్షేమం కోసం తమ జీవితాలను సైతం పణంగా పెట్టి నిరంతరం కృషిచేసిన వారు మహనీయులు అవుతారు. వారు స్వప్రయోజనాలు లేకుండా నిస్వార్థంగా తమ శ్వాస ధ్యాస సమాజ ప్రగతి కోసం, అణగారిన వర్గాల కోసం, వారి హక్కులసాధన కోసం బాధితుల పక్షాన నిలబడి గొంతెత్తి సమన్యాయం సామాజిక న్యాయం జరిగేలా అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్తలు, దేశ జనద్ధారకులలో ముఖ్యులైన వారు బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మజ్యోతిబా పూలే, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్. వీరు ప్రజల ఆకాంక్షల కోసం ప్రజల అభివృద్ధికోసం తపించి సాంఘిక దురాచారాలకు సాంప్రదాయాలు మూఢనమ్మకాలకు, అన్యాయాలకు అక్రమాలకు వ్యతి రేకంగా పోరుసలిపిన మహానుభావులు. వారందరి ఆశయాలు, ఆలోచనలు, ఆకాంక్షలు అంతరాలు లేని సమసమాజం కోసమే. అంతిమంగా ప్రజలందరూ సమాన అవకాశాలు కలిగి సమన్యాయం అందుకోవాలని కోరుకున్నవారు. ఆ క్రమంలో సామాజిక న్యాయం, కుల వివక్షతకు, వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడిన అమూల్యదాత స్వాతంత్ర్య సమరయోధులు దేశ ఉపప్రధాని, తొలి కేబినెట్ కార్మిక శాఖమంత్రి బాబు జగ్జీవన్ రామ్. మధ్యయుగపు చీకటిరోజుల్లోనే విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని ముఖ్యంగా మహిళా విద్యద్వారానే దేశ ప్రగతి పురో గమిస్తుందని, సమాన విద్య కోసం పరితపించిన విద్యాప్రదాత, బాల్యవివాహాలకు అంటరానితనానికి, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచిన నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిబాపూలే. భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, విద్యావేత్త, మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి, స్వేచ్ఛ సమానత్వం సౌభాతృత్వం అన్న సూత్రాల ఆధారంగా సమా జంలోని అట్టడుగు వర్గాల వారికి సామాజిక భద్రత, ఉపాధి విద్య వంటి సమాన అవకాశాలు అందించాలని, దోపిడీ పీడన వివక్ష లేని సమాజాన్ని పునర్నిర్మించాలని, తన జీవితాన్నిత్యాగంచేసిన మేధావి విజ్ఞాని బాబాసాహెబ్అంబేద్కర్. ఈ ముగ్గురు భారతదేశ అణగారిన వర్గాల ప్రతినిధులుగా సమాజం కోసమే జీవించి, సమాజం కోసమే మరణించిన మహనీయులు. కాక తాళీయంగా ఈ మహనీయులు జన్మించిన మాసం ఏప్రిల్. వాస్తవానికి ఏప్రిల్ నెల ఫూల్స్ మంతుగా అభివర్ణించినప్పటికీ ఈ నెల మహనీయుల మాసంగా చరిత్రపుటల్లో చోటు చేసుకోనున్నది. ఆ మహనీయుల ఆశయాలు కొనసాగించవలసిన అవ సరం ఎంతైనా ఉంది. ఏ అంతరాలు లేని సమాజం కోసం ప్రజా స్వామిక సూత్రాల కోసం వివక్షత లేకుండా సమసమాజం కోసం కలలు కన్నారో ఆ కలలు కల్లలుగానే మిగిలిపోయాయి. ఆ మహనీయుల త్యాగాలకు సార్థకత లేకుండాపోయింది. ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నది వారి అభిలాష. కానీ 75 సంవత్సరాల అమృత ఉత్సవాలు జరుపుకుంటున్న భారతంలో ప్రజా సంక్షేమం మచ్చుకైనా లేకుండాపోయింది. సామాన్య ప్రజలు కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ అందని పరిస్థితులలో విలవిల్లాడుతున్నారు. 23 కోట్ల మంది ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారు. 56 శాతం మహిళలు, 80 శాతం పిల్లలు రక్తహీనతతో నకనకలాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం పౌష్టికాహార లోపాలతో ఉన్న పిల్లల్లో మూడోవంతు మనదేశంలోనే ఉన్నారని యూనిసెఫ్ నివేదిక వెల్లడించింది. దేశంలోని 30శాతం కుటుంబాలు పెరుగుతున్న ధరలవల్ల ఆహార వినిమయాన్ని తగ్గించుకోవాల్సి వచ్చిందని, 24శాతం పిల్లలు రోజంతా ఆహారం లేకుండా ఉంటున్నారని సేవ్ దచిల్డ్రన్ ఇంటర్నేషనల్ అనే స్వచ్ఛందసంస్థ జరిపిన సర్వేలో వెల్లడయింది. ఇంట్లో ఈగల మోత వీధిలో పల్లకిలో మోత, మాటలు కోటలు దాటుతున్నాయి. కానీ చేతలు ఒక పూట తిండికూడా పెట్టడంలేదు అనే చందంగా నేటి పాలకుల పరిస్థితిఉంది. 40శాతం సంపద ఒకశాతం ప్రజల చేతిలోనే ఉంది. ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ముందున్నదని డంబికాలు చెబుతున్న వాస్తవపరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం పనిచేయవలసినపాలక ప్రజాస్వామిక ప్రభుత్వాలు, ప్రజాస్వామిక సూత్రాలను మూలాలను, రాజ్యాంగం ప్రసాదించిన లౌకిక విలువలను సమాఖ్య సహకార విధానాన్ని మరిచి కార్పొరేటీకరణలో కార్పొరేట్ల కోసం వారి సంపదను పెంచడం కోసం పనిచేస్తుండడం మహనీయుల ఆశయాల సాధనకు భిన్నంగా పనిచేయడం. ఇప్పటికైనా ప్రజాస్వామిక ప్రభుత్వాలు మహనీ యుల స్ఫూర్తి ఆధారంగా వారి ఆశయాలను కొనసాగించినప్పుడే వారికి ఇచ్చే నిజమైన నివాళి. కానీ వారి జయంతి, వర్ధంతి నాడు ఆడంబరాలతో వారి విగ్రహాలను పూలమాలలతో సత్క రించి, వేదికనేక్కి ఊకదంపుడు ఉపన్యాసాలతో ఉపయోగం ఏముంటుంది. ●

# ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో తెలుగువారి భాగస్వామ్యం



రామ కిష్టయ్య సంగనభట్ల

తొమ్మిది దశాబ్దాల క్రితం 1930 ఏప్రిల్ 6న మహాత్మాగాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించి, వేలాది మందితో నిరసన తెలిపి, లక్షలాది మందిని చైతన్యపరిచిన సంఘటన. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మాగాంధీ 1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్‌లోని దండి వద్ద ఉప్పు తయారు చేసి స్ఫూర్తిని కల్పించిన మరిచిపోలేని నేపథ్యం. భారతదేశ స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా, మహాత్మాగాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యాగ్రహం. అది మహాత్మాగాంధీ ప్రారంభించిబడిన ఒక అహింసా ప్రచారోద్యమం. ఇది బ్రిటిష్ రాజ్‌కు వ్యతిరేకంగా జరిగింది. ఉప్పుపై పన్ను చెల్లించేందుకు నిరాకరించి, మార్చి12, 1930న చేపట్టిన దండి యాత్రనే ఉప్పు సత్యాగ్రహంగా పేర్కొంటున్నారు. సంపూర్ణ స్వరాజ్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల సారమే ఈ ఉప్పు సత్యాగ్రహం. ఈ యాత్ర సబర్మతి ఆశ్రమంనుంచి ఎనభై మందితో ప్రారంభమై గుజరాత్‌లోని సముద్ర తీరంలో ఉన్న పల్లెటూరు దండి వరకూసాగింది. కనుక దీనికి ఉప్పుసత్యాగ్రహకార్యక్రమంగా పేర్కొంటారు. కోట్ల మంది భారతీయులపై బ్రిటిష్ రాజ్‌వేసే ఉప్పు పన్నును వ్యతిరేకించిన మౌన నిరసన కార్యక్రమం అది. దానిని దండి సత్యాగ్రహం అనీ, దండియాత్ర అనీ, దండి మార్చ్ అనీ పిలుస్తారు. 1920-22 నాటి సహాయ నిరాకరణోద్యమం తరువాత ఈ మార్చ్ బ్రిటిష్ అధికారానికి అత్యంత ముఖ్యమైన వ్యవస్థీకృత సవాలు విసిరింది. 1930 జనవరి 26న భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య నినాదం ప్రకటించిన వెంటనే దండి సత్యాగ్రహం మొదలైంది. ఉప్పు పన్ను బ్రిటిష్ వారు పన్ను ఆదాయంలో 8.2 శాతం వరకు ఉంటుంది. పేద భారతీయులకు చాలా భారంగా ఉండే పన్ను ఇది. ఉప్పు తయారీనే నిరసనకు, సత్యాగ్రహానికి తాను ఎందుకు ఎంపిక చేసిందీ వివరిస్తూ గాంధీ 'గాలి, నీరూ ఆ తరువాత బహుశా ఉప్పే జీవితానికి అత్యవసరం' అని పేర్కొన్నారు. ఉప్పు చట్టాలను ధిక్కరించడం ద్వారా గాంధీ



శాసనోల్లంఘనను ప్రారంభిస్తారని ఫిబ్రవరి 5న వార్తా పత్రికలు రాశాయి. ఉప్పు సత్యాగ్రహం మార్చి 12న అహ్మదాబాదులోని సబర్మతి ఆశ్రమంలో ప్రారంభమై ఏప్రిల్ 6న దండిలో ముగుస్తుందని పత్రికలు పేర్కొన్నాయి. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మాగాంధీ 1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్‌లోని దండి వద్ద ఉప్పు తయారు చేశారు. మహాత్మాగాంధీ తన 79 మంది సత్యాగ్రహ వలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సత్యాగ్రహం ప్రారంభానికి కొన్నిరోజులకు ముందే బ్రిటిష్‌వారు గాంధీని మార్చి 5, 1930న అరెస్టు చేశారు. ఈ సత్యాగ్రహం దాదాపు ఒక సంవత్సర కాలం నడిచింది. ఈ సత్యాగ్రహం మూలంగా దాదాపు 80వేలకుపైగా భారతీయులు కారాగారాల పాలయ్యారు. లక్షలకొద్దీ భారతీయులు స్వాతంత్రోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. దండి మార్చిలో మహాత్ముడితోపాటు 79 మంది అనుచరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రాంతం నుంచిదండి మార్చిలో గాంధీతోపాటు నడిచిన ఏకైక తెలుగు వ్యక్తి యెర్నేని సుబ్రహ్మణ్యం. తర్వాత కాలంలో ఆయన గాంధీసిద్ధాంతాలతో కొమరవోలులో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. నెల్లూరులో ఉప్పు సత్యాగ్రహం నిర్వహించిన దండు నారాయణ రాజును నాటి ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టడంతో ఆయన అక్కడే మరణించారు. ఉప్పుసత్యాగ్రహం సమయంలోనే కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి, వీర గంధము తెచ్చినారము వీరులెవ్వరో తెల్పుడి' అనే గేయ కవితను రాశారు. మాక్సింగోర్కీ రాసిన రష్యన్ నవల 'ది మదర్'ను 'అమ్మ' పేరుతో తెలుగులోకి అనువదించిన క్రొవ్విడి లింగరాజు ఈఉద్యమ సమయంలోనే దేశద్రోహం నేరంపై జైలుకెళ్లారు. బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం సీతానగర ఆశ్రమాన్ని స్థాపించారు. దీన్నే 'ఆంధ్రా దండి'గా పిలుస్తారు. ఉప్పు సత్యాగ్రహం సందర్భంలోనే కేంద్ర శాసనసభకు రామదాసు పంతులు, శాసన మండలి సభ్యత్వానికి స్వామి వెంకటా చలం రాజీనామాలు చేశారు. ఉప్పు చట్టాలను ఉల్లంఘించి బులుసు సాంబమూర్తి ఉన్నవ లక్ష్మీనారాయణ, ఖాసా సుబ్బారావు లాఠీ దెబ్బలు తిన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసులోని తన నివాసం వేదవనంలో సత్యాగ్రహ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విశాఖపట్నంలో తెన్నేటి విశ్వనాథం, మచిలీ పట్నంలో అయ్యదేవర కాళేశ్వరరావు, రాయలసీమ పరిధిలో కల్లూరి సుబ్బారావు ఉప్పు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. నెల్లూరులోని మైపాడు బీచ్‌లో బెజవాడ గోపాలరెడ్డి ఉప్పు తయారు చేసి ప్రజలకు అమ్మారు. అలా లక్షలాది మంది తమ సొంత ఉప్పును తయారు చేసుకున్నారు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



## ప్రజలతో మమేకమయ్యే భారీ కార్యక్రమానికి శ్రీకారం

**డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు**



7లో

## అణగార వర్గాల అభ్యుదయానికి బాబు జగ్జీవన్ రామ్ కృషి ఎనలేనిది

**నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి**



విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

అణగార వర్గాల అభ్యుదయానికి బాబూ జగ్జీవన్ రామ్ కృషి ఎనలేనిదని నగర మేయర్ గొలగాని వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె పాంబీచ్ ఎదురుగా ఉన్న బాబూ మిగతా7లో

## యలమంచిలి మండలంలో సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులతో సమావేశం



విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు, వైసీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులతో బుధవారం సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం ఈ సందర్భంగా రొంగలి జగన్నాథం మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ సంక్షేమ పథకాలను ప్రజలు మధ్యకు త్వరతగతిన తీసుకువెళ్లాలని ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలని, చంద్రబాబు ఒక మారీచుడు అని అతనితో జాగ్రత్తగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ తేజ, మున్సిపల్ చైర్మన్ రమణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం పార్టీయే

**టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు**



విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం పార్టీయేనని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చింది శాంపల్ గెలుపు మాత్రమేనని, వచ్చే ఎన్నికల్లో టిడిపికి పెద్ద విజయం ఖాయమని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. విశాఖలో జరిగిన టిడిపి పార్టీ జోన్-1 సమావేశంలో ఆయన మాట్లాడుతూ





20 రోజుల ముందు ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించినా ప్రజలు మద్దతు పలికి గెలిపించారని, ఒక గెలుపు విజయం ఇస్తుంది. ఒక గెలుపు కుంగదీస్తుందని, ఎమ్మెల్సీ గెలుపు పార్టీకి పెద్దజోష్‌నిచ్చిందన్నారు. వైసిపి అంటున్నట్టు వైనాట్-175 కాదు, ఇప్పుడు చెపుతున్నా వై నాట్ పులివెందుల ఎప్పుడు కూడా మనిషి అనేవాడు భూమి మీద నడవాలి కానీ, జగన్ ఆకాశంలో మిగతా7లో

## సీఎంకు సంక్షేమం.. అభివృద్ధి రెండు కళ్ళు అంటున్న అవంతి





7లో

## ఇండియాలో ప్రతి ఏటా పండగల్లా వస్తున్న అసెంబ్లీల ఎన్నికలు

**ఎంపి విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

రెండు తెలుగు రాష్ట్రాలకు సరిహద్దురాష్ట్రమైన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ఈ ఏడాది మే 10న పోలింగ జరుగుతుంది. వచ్చే శీతాకాలం నవంబర్, డిసెంబర్ మాసాల్లో మధ్యప్రదేశ్ చత్తీష్‌గడ్, రాజస్థాన్ రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతాయి. ఐదేళ్ళపదవీకాలం పూర్తయ్యే తెలుగురాష్ట్రం తెలంగాణ శాసనసభకు కూడా అదేకాలంలో ఇండియాలో లోక్‌సభ ఎన్నికలు జరిగాక మరుసటి ఐదేళ్ళకాలంలో ప్రతి సంవత్సరం కనీసం రెండు మూడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎనినకలు జరగడం గత కొనేళ్ళుగా మిగతా7లో

## బాబు జగ్జీవన్‌కు నివాళులర్పించిన బూడి



7లో

# మహిళలకు వైఎస్సార్ ఆసరా వరం

**రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్**



కశింకోట ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మహిళల స్వావలంబన, సాధికరతే లక్ష్యంగా వైసీపి ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో బుధవారం కశింకోట కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు అధ్యక్షతన కశింకోట మండల పరిధిలోని డ్వాక్రా సంఘాలు మహిళలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత



చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీఓ కొంకి అప్పారావు, కార్యలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఘనమైన నివాళి అర్పించారు. మహిళల ఆర్థిక సాధికారత సహా వారి అభ్యుదయం కోసం అనేక పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ మూడో విడత ఆసరా పథకాన్ని ప్రారంభించిన రుణాలు చెల్లింపులో భాగంగా ఆ మొత్తాన్ని మహిళా ఖాతాల్లో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన 14 కోట్ల చెక్కును సభా ముఖంగా ఆయనమిగతా7లో

## నారా చంద్రబాబునాయుడున్ని మర్యాదపూర్వకంగా కలిసిన పీలా, మళ్ల సురేంద్ర

విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని బుధవారం విశాఖ విమానాశ్రయంలో



మరా ్యదపూర్వకంగా అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ల సురేంద్ర లు కలిసి అనకాపల్లి నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాలు గురించి వివరించడం జరిగింది అనంతరం నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ భవిష్యత్తులో మరింతగా కృషిచేసి పార్టీ అధికారంలోకి రావడానికి నియోజకవర్గం నాయకులు అందరూ మరింత గా కృషి చేయాలని ఆదేశించారు.



## ప్రతిష్టాత్మకంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి**





విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం శ్రీకృష్ణ దేవరాయ సచివాలయం ఆఫీసియల్ కాలనీ పరిధిలో 72వ వార్డు ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఏ ఒక్క ఇంటిని ఏ ఒక్క లబ్ధిదారుడిని వదలకుండా అందరినీ కలసి, ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలుకు అర్హులు ఉన్నట్లయితే వారికి కూడా నేను మీకు వున్నాను అని భరోసా ఇస్తూ గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆలోచనలకు అనుగుణంగా మిగతా7లో

## మహిళాభ్యున్నతే వైకాపా లక్ష్యం: ఆడారి ఆనంద్

గోపాలపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించిన నాడే కుటుంబాలు బాగుపడతాయని, తద్వారా రాష్ట్రం కూడా సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రగాఢంగా నమ్ముతారని, ఆ మేరకు పరిపాలన సాగిస్తున్నారని సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్, పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. స్థానిక ఎన్ఎడి కొత్తరోడ్డు వద్ద ఆసరా పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకుని





భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆనంద్ ప్రసంగిస్తూ మహిళాభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జగన్మోహన్‌రెడ్డి ఆసరా పథకం ద్వారా 79 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు 6400 కోట్ల రూపాయలు మూడు విడతలుగా అందజేశారన్నారు. వారి వారి ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయడం ద్వారా దళారీ వ్యవస్థను పూర్తిగా రూపుమాపి జవాబుదారీ వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. పశ్చిమ నియోజకవర్గ మిగతా7లో

## విద్యార్థులపై ఎస్సై దివాకర్ లాఠీ జులుం

**ఎస్సైపై కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల డిమాండ్ -ఎస్సైను సస్పెండ్ చేయాలని దాడి రత్నాకర్ డిమాండ్**



అనకాపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

ఆయన ఒక పోలీస్ తను ఎప్పుడు సినీస్టార్ లాగా వ్యవహరిస్తుంటాడు. ప్రజలకు మేలు చేయాల్సిన పోలీసు నేడు విద్యార్థులపై వీరవిహారం చేయడం సిగ్గుచేటుగా జిల్లాలో నేడు మిగతా7లో

## నక్కపల్లిలో బాహా బాహీకి పాల్పడిన వైకాపా నాయకులు

**ఎమ్మెల్యే వర్సెస్ వీసం వర్గీయులు ఘర్షణ**
**జాతీయ రహదారిపై రాస్తారోకో**
**కన్నీరు పెట్టిన ఎంపీపీ రత్నం -వీసం వర్గీయులు... పోలీసు స్టేషన్ వద్ద బైఠాయింపు**
**-దాడికి పాల్పడిన వారిపై కేసుకు డిమాండ్**
**ఎంపీపీకి న్యాయం జరగాలి**
**వైకాపా నేత వీసం**





నక్కపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

వేదికపై ప్రొటోకాల్ పాటించాలని ప్రోటోకాల్ లేనివారు వేదికపైకి ఎందుకని ప్రశ్నించడంతో ఎమ్మెల్యే గొల్లబాబూరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ వర్గీయులు సాక్షాత్తు బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేదిక వద్ద ఒకరికి ఒకరు మిగతా7లో

## రెవెన్యూ భూమి కబ్జాకే..







7లో

## ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం





గాజువాక, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

పెదగంట్యాడ జంక్షన్ వద్ద డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, గాజువాక వైసీపి మిగతా7లో

## ఈపీడీసీఎల్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను సంస్థ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈపీడీసీఎల్ కార్పొరేటర్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి సంస్థ డైరెక్టర్లు డి చంద్రం ఏ వి వి సూర్యప్రతాప్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్‌లు ఏ రవికుమార్, బి రామచంద్రప్రసాద్, ఎం రామకృష్ణ, ఎం రవీంద్ర జనరల్ మేనేజర్‌లు సంస్థ కార్పొరేట్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## స్వామివారిని దర్శించుకున్న దేవదాయశాఖ మంత్రి

సింహాచలం, ప్రభాతవార్త



సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం దేవాదాయశాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ దేవాదాయ కమిషనర్ హరి జోహార్ లాల్ శ్రీవరహాలక్ష్మీనృసింహ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఈఓ వి.త్రినాద్‌రావు ఆలయ ప్రధాన పురోహితులు పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభముతో ఆహ్వానించారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

పెందుర్తి ప్రభాతవార్త



డా,, బాబు జగ్జీవనరామ్ 116వ జయంతి సందర్భంగా బుధవారము ఉదయం పాతఅడవివరంలో 98వ వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం వైఎస్సాఆర్ పార్టీ అధ్యక్షులు కోలుసు ఈశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పెందుర్తి ప్రాంతంలో టిడిపి నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం నవదళిత యువ సేవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి కేంద్రంను వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లండ.శ్రీనువాసరావు, వైఎస్సాఆర్ నాయకులు ఆదిరెడ్డి, విశ్వహిందూపరిషత్ నాయకులు పూడిపెద్దశర్మ, రవీంద్ర, నవయువత సభ్యులు పాల్గొన్నారు.

## అప్పన్న చందనోత్సవం ఏర్పాట్లు పరిశీలన

### అందరి సహకారంతో ఉత్సవం విజయవంతం

సింహచలం, ప్రభాతవార్త



శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి చందనోత్సవం ఈనెల 23న జరగనున్న నేపధ్యంలో భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలపై బుధవారం జిల్లా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. విశాఖ జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున నగరపోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, జాయింట్ కలెక్టర్ విశ్వనాద్, డిసిపిలు సునీల్ సుమిత్ ఆనంద్‌రెడ్డి ఇతర పోలీసులు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు సింహచలం ఈవో వి.త్రినాద్‌రావుతో కలిసి చందనోత్సవం ఏర్పాట్లు ను పలు ప్రాంతాల్లో పరిశీలించారు. తొలుత వీరంతా కల్యాణ వేదిక వద్దకు చేరుకొని క్యూలైన్లు మార్గాలు, భక్తులు వాహనాలు పార్కింగ్ ఇతర సదుపాయాలు కోసం ఉత్సవ మాస్టర్ ప్లాన్‌ను నిశితంగా పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉచిత దర్శనం 300, 1000, 1500 క్యూలైన్లు చూపించారు. గత ఏడాది ఏర్పాటు చేసిన క్యూలైన్లు లకు ఈ ఏడాది ఏర్పాటు చేసిన వాటికి వ్యత్యాసం అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లు వేగవంతంగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని దేవస్థానం అధికారులకు కలెక్టర్ సూచించారు. భక్తులు ఎక్కువసేపు వేచి చూడకుండా వేగవంతంగా సంతృప్తి కరమైన దర్శనం కల్పించేలా చూడాలని కోరారు. అనంతరం ఆలయ ప్రాంగణంతో పాటు వివిధ మార్గాల రూట్లను పరిశీలించారు. సామాన్య భక్తులతో పాటు వివిపి ప్రోటోకాల్ ప్రముఖులు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామి ను దర్శించుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు చేద్దామని అధికారులు చర్చించారు. అనంతరం కలెక్టర్, పోలీస్ కమిషనర్ సంయుక్తంగా ఏఏ మార్గాల్లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని కాసేపు మాట్లాడుకున్నారు. అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత ఏడాది నిజరూప దర్శనం ఉత్సవం పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందన్నారు. ఉత్సవం ప్రారంభదశలో వర్షం కురవడం వల్ల కొద్దిపాటి ఇబ్బందులు లేకుండా అందరి సహకారముతో చందనోత్సవం విజయవంతం చేద్దామని కలెక్టర్ మల్లికార్జున అన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో పక్కాగా చేసుకోవాలి అన్నారు. అనంతరం వారు సింహాద్రినాధుడును దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు వీరి పేరిట నిర్వహించారు. ఆలయ ఈఓ త్రినాద్‌రావు తీర్థ ప్రసాదలు అందజేశారు. అప్పన్న దర్మకర్తల మండలి సభ్యులు గంట్ల.శ్రీనుబాబు, దినేష్‌రాజ్, సంపంగి శ్రీను, వివిధ విభాగాలు అధికారలు పాల్గొన్నారు

## ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదు : ఎస్ఐ షరీఫ్

రాజవొమ్మంగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ఆత్యహత్యలు సమస్యకు పరిష్కారం కాదని రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ అన్నారు. బుధవారం చికిలింత గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ సమస్యలపై ఆందోళనకు గురికాకుండా ఆలోచిస్తే ఆత్యహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి రాదన్నారు. తదుపరి ఆన్‌లైన్ రుణాలుతో మోసాలుపై ఎస్ఐ అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలను యువకులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు. సాయంత్రం జెడ్డంగి సెంటర్ వద్ద ఎస్ఐ షరీఫ్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ దుర్గ, ఎపియస్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు రోజులు బ్యాంక్‌లకు సెలవులే.. ప్రభుత్వ కార్యాలయాలు కూడా

రాజవొమ్మంగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

ఈనెల 7,8,9 తేదీలల్లో మూడు రోజులు పాటు బ్యాంక్‌లకు సెలవులను జెడ్డంగి బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ జి.వి.రమణ, రాజవొమ్మంగి యూనియన్ బ్యాంక్ మేనేజర్ మహేష్‌రెడ్డి ఖాతాదారులకు తెలియజేస్తున్నారు. 7 తేదీ గుడ్‌ఫ్రైడే, 8 తేదీ రెండో శనివారం, 9తేదీ ఆదివారం అని అన్నారు. ఈమూడు రోజులు కూడా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు అని అధికారులు తెలిపారు.

**10, 900 పశువులుకు వ్యాధినిరోదక టీకాలు : డా.చైతన్య**

రాజవొమ్మంగి మండలంలో గల 11, 100 పశువులుకు ఎఫ్ అండ్ యమ్ వ్యాధినిరోదక టీకాలు వేయాల్సి ఉండగా 10, 900 పశువులకు వ్యాక్సిన్‌ను వేయడం పూర్తి అయ్యిందని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్ తెలిపారు. నోటి పూత, కాళ్ళకు గాళ్ళు వ్యాధులకు గురికాకుండా వ్యాక్సిన్ వేస్తున్నామన్నారు. ఇంకా మిగతా తెలుపు, నల్లజాతి పశువులకు వ్యాక్సిన్ వేస్తామన్నారు.

## సుబ్బంపాడులో సమగ్ర భూసర్వే గ్రామసభ మూడో గ్రామసభ

రాజవొమ్మంగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము పంచాయతీ సుబ్బంపాడు గ్రామంలో సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి ఆధ్వర్యంలో బుధవారం సమగ్ర భూసర్వే మూడో గ్రామసభ జరిగింది. గ్రామంలో 120 మంది రైతులకు చెందిన 316.36 ఎకరాల భూమి సర్వే జరిగిందని, అభ్యంతరాలు ఉంటే తెలుపాలని విఆర్వో గొర్లె సూర్యాకాంతం అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, విఆర్వో గొర్లె సూర్యాకాంతం, పంచాయతీ వైసిపి ఇన్‌చార్జి మంతెన ముసలయ్య, సర్వేయరు వడుగుల రాంబాబు, వైసిపి నాయకులు కనిగిరి రాజబాబు, కలవలపల్లి రాంబాబు, పాశెం నూకరాజు, రైతులు పాల్గొన్నారు.

## ఆందోళన విరమించిన వీసం

నక్కపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



ఎంపీపీ ఏనుగుపల్లి రత్నంపై జరిగిన సంఘటన దురదృష్టకరమైన సంఘటన అని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. జరిగిన సంఘటనపై వీసం రామకృష్ణకు మద్దతుగా ఎంపీపీ రత్నంకు అండగా బుధవారం రాత్రి వరకు బాధ్యులపై చర్య తీసుకోవాలని చేసిన ఆందోళన బాధ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో విరమించారు. ఎంపీపీకి మద్దతుగా ఎవరెవరు అండగా నిలిచారో 2024లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసేందుకు కష్టపడాలని వీసం రామకృష్ణ పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో పనిచేయాలని, ఎప్పుడు మీకు అండగా ఉంటామని, మీకు సేవ చేస్తామన్నారు.

**ఎమ్మెల్యే వర్గీయులపై కేసు నమోదు**

నక్కపల్లి ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సభలో వేదిక వద్ద ప్రక్కకు నెట్టిన విషయంపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం రాత్రి ముగ్గురుపై కేసు నమోదు చేశామని ఎస్ఐ జి.శిరీష తెలిపారు. ఆ సభలో ఎంపీపీ రత్నం నక్కపల్లి మండలం సారిపల్లివారిపాలెంకి చెందిన శీరం నర్సింహామూర్తి యలమంచిలి తాతాబాబు, కొర్ని రాజారమేష్‌లు ప్రక్కకు నెట్టి వేసి అవమానపర్చారని ఫిర్యాదులో పేర్కొన్న మేరకు వారిపై ఎస్సి, ఎస్టీ కేసుతో పాటు 323, 502, 506, 34(ఐపిసి) 3(1), 31(5), 3(2)(వి), సెక్షన్ల నమోదు చేశామని ఆమె తెలిపారు.

## స్వామియే శరణం అయ్యప్ప

### ఘనంగా కాకతీయ జంక్షన్లో అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం

### వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం

గాజువాక, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



గాజువాక బీసీ రోడ్డు కూడలి కాకతీయ జంక్షన్ నందు హరి హరి పుత్ర శబరి పీఠం(కేరళ గురుస్వామి) సభ్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారి జన్మదినోత్సవం శుభ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వేలాది మంది భక్తులకు అన్నసామారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, 65వ వార్డు సీనియర్ నాయకులు మద్దాల అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ పీఠం సభ్యులు నిర్వహించిన ఈ జన్మదిన కార్యక్రమానికి నన్ను పిలవడం నా చేతుల మీదుగా అన్నసమారాధన ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆలీ, బూపిల్లి త్రినాథ్, టైగర్ శ్రీను, గూన శ్రీను, ముప్పిరెడ్డి నాయుడు, రాజేష్, శివ శంకర్, శ్రీను, బాలు, కుమార్ తదితర పీఠం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మణికంఠుని జన్మదినోత్సవాలు

### 3వేల మంది భక్తులకు అన్నదానం

### ముఖ్యఅతిధిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి

గాజువాక, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



షీలానగర్ అయ్యప్ప ఆలయంలో బుధవారం మణికంఠుని జన్మదినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి స్వామి వారిని దర్శించుకునేందుకు పరిసర ప్రాంత భక్తులు క్యూలు కట్టారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకమైన పూలతో సుందరంగా అలంకరించారు. శ్రీ మణికంఠ జ్యోతి భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి హాజరయి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత రెండు రోజులుగా విద్యార్థులకు జరిగిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో తనను భాగస్వామిని చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు చరపాక నాగార్జునరాజు, నంబాబరు రాజు, శీలంశెట్టి విశ్వేశ్వరరావు, బొడ్డు చినఅప్పలస్వామి, టి.నూకునాయుడు, పి.అప్పలరాజు, టి.భద్రాచలం, మారడాని శ్రీనివాసరావు, జాక్క కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోనగర్ వద్ద అదుపుతప్పిన లారీ

### తీవ్ర ట్రాఫిక్‌కు అంతరాయం-ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా సీఐ చర్యలు

గాజువాక, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ఆటోనగర్ కూడలి జాతీయ రహదారి పైన బుధవారం భారీ లోడుతో గాజువాక నుండి షీలానగర్ వైపు వెళ్తున్న ఒక లారీ బ్రేకులు ఫెయిల్ అవ్వడం వలన అదుపుతప్పి డివైడర్ పైకి వెళ్లిపోయింది. దీంతో అటుగా వస్తున్న వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న గాజువాక ట్రాఫిక్ సీఐ ఆర్.సత్యనారాయణరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని త్వరితగతిన ఆ లారీని తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు అవ్వకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## 68వ వార్డులో జగనే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

గాజువాక, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డు మింది, అక్కిరెడ్డిపాలెం, గుడివాడ అప్పన్నకాలనీ, రామ్‌నగర్, కాళికానగర్ గ్రామాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గృహసారధులు, కన్వీనర్లుతో జగనే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాల పై 68వ వార్డు పరిశీలకులైన మహ్మద్ గౌస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వార్డులో ఎప్రిల్ 7వ తేదీ నుండి 17వ తేదీ వరుకు ప్రతీ ఇంటికి వెళ్లి ఈ కార్యక్రమం జయప్రదం చేయవల్సిందిగా కోరారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తునికి ఆర్థిక చేయూత

గాజువాక, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



గాజువాక ప్రాంతానికి చెందిన బలివాడ విజయకుమారి గత కొద్ది రోజులుగా కిడ్నీ సంభందిత అనారోగ్య కారణాల వల్ల తీవ్ర ఆర్ధిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయం తులసుకొని గాజువాక శిష్టకర్ణాల సంఘం కార్యవర్గ సభ్యులు బుధవారం ఆమె ఇంటికి వెళ్లి 20వేల రుపాయల నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి సహాయం అయిన తాము చేయడానికి సిద్దంగా ఉన్నామని అధైర్యపడకుండా వైద్యం చేయించుకోవాలని సూచించారు. త్వరలోనే మిగతా దాతల సహాకారంతో మరింత నగదు సహాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, కరకవలస గౌరీప్రసాద్‌రావు, నామంత్రి వెంకటేశ్వరరావు, డబ్బీరు శ్రీకాంత్, ముంగండ సుబ్రమణ్యప్రసాద్, కరకవలస ప్రసాద్, విజయలక్ష్మీ, మణిపాత్రుని సత్యనారాయణ, శివ్వం రమేష్, ప్రతాపరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఇది అన్యాయం...


నక్కపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త





బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సభ వద్ద జరిగిన సంఘటన దారుణమని, ఇంత అన్యాయమా అంటూ వీసం వర్గీయులు, దళిత సంఘాలు, ఆవేదన వ్యక్తం చేశారు. మా నాయకుడు వీసం రామకృష్ణ లేకపోతే మా పరిస్థితి ఏంటి అంటూ ఉద్దేశ్య పూర్వకంగా ఈ విధంగా చేశారంటూ జగజ్జీవన్ రామ్ కమిటీ సభ్యులు పాత్రికేయులకు తెలిపారు. ప్రసాదు అనే వ్యక్తి చెయ్యికి గాయమైందని, ఈ తోపు లాటలో సాక్షాత్తు పార్టీ మండల శాఖ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజులు గాయపడ్డారని, ఇది అన్యాయమన్నారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


**వీసంకు పార్టీ పెద్దలు ఫోన్లు**



నక్కపల్లిలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు వర్గీయులు మధ్య జరిగిన తోపులాటలు, ఘర్షణ విషయమై రాష్ట్ర పార్టీ పెద్దలు, రాష్ట్ర మంత్రులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వైవి సుబ్బారెడ్డి, బూడి ముత్యాల నాయుడు, గుడివాడ అమర్‌నాథ్, కరణం ధర్మశ్రీలతో పాటు పలువురు ఫోన్లు చేశారు. పార్టీ పెద్దలు చూసుకుంటారు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని చెప్పినట్లు తెలిసింది. అవసరమైతే పార్టీ ఏమి చేసినా ఫర్వాలేదు తగ్గేది లేదని, ఎంపీపీపై జరిగిన సంఘటన బాధ్యులపై చర్య తీసుకోవాలని, అప్పటి వరకు ఆగనని చెప్పినట్లు, వీసం అంగీకరించకపోవడం, నా కార్యకర్తలకు అండగా ఉంటానని చెప్పడంతో ఏమి చెయ్యాలో తోచని స్థితిలో ఉండిపోయారు.

## జాతీయ రహదారిపై రాత్రి ఆందోళన

నక్కపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



ఎంపీపీ ఏనుగుపల్లి రత్నంకు అన్యాయం జరిగింది తనపై దాడికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను బుధవారం మధ్యాహ్నం కోరగా రాత్రి వరకు నమోదు చేయకపోవడంతో వీసం రామకృష్ణ వర్గీయులు కాంప్లెక్స్ వద్ద రాస్తారోకోకు దిగారు. జాతీయ రహదారిపై పడుకొని న్యాయం చేయాలని, ఎఫ్ఐఆర్ నమోదు విషయం చెప్పాలని లేకపోతే కదిలేది లేదని వీసం నానాజీ, రాజు, దళిత మహిళలు, ఎంపీపీ రత్నంలతోపాటు పలువురు బైఠాయించారు.

## భారతతొలి దళిత ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్

### దళితశ్రేణులు పెదపాటి మేఘరంజన్

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



పాయకరావుపేట మెయిన్‌రోడ్‌వద్ద బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్‌కటింగ్ చేశారు. ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దళితశ్రేణులు పెదపాటిమేఘరంజన్, గారా ప్రసాద్, రాయిరమేష్ వీరంతా కేక్‌కట్‌చేసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. బాబూ జగజ్జీవన్‌రామ్ భారత దళితతొలి ఉపప్రధానిగా దళితనాయకులు పెదపాటి మేఘరంజన్ తెలిపారు. బాబాసాహెబ్ అంబేధ్కర్ రూపొందించిన రాజ్యాగంలో రిజర్వేషన్లను ఉపప్రధానిగా అమలుచేయడం జరిగిందన్నారు. దళితులకు అంబేద్కర్ తరువాత బాబూ జగజ్జీవన్‌రామ్ కార్యక్రమాలను దళితులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గఇంచార్జి గంపల చినరాజు మాట్లాడుతూ ప్రతిఏటా జరిగే కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని నిరుపేదలకు చీరలు అలాగే మజ్జిగపంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసిలంకసూరిబాబు, దళిత నాయకులు నెలపర్తి అర్జునరావు, తుమ్మలపల్లి సతీష్, తుమ్మలపల్లిలక్ష్మణరావు, సలికేవెంకటరమణ, సలికేగోవిందు, బోడపాటిశ్రీను, సలికేఅచ్చియ్య, ఒడిగేటిచంటిబాబు, గంపల వీరబాబు, తుమ్మలపల్లిమహేష్, ఆరుగుల కొండబాబు, బంగారిలక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మంగవరంలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం మంగవారం గ్రామంలో బుధవారం బిజెఆర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ జగతాశ్రీను పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పురస్కరించుకుని బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి వందనసమర్పణ గావించారు. బాబూ జగజ్జీవన్‌రామ్ చేసిన సేవలను వీరంతా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కట్టాదొర, కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఎం.సింహాచలం, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సుకు అర్హత గత అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

### పాడేరు జిఎంఆర్ పాలిటెక్నికల్ ప్రిన్స్‌పాల్ సుజాత

పాడేరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ప్రధానమంత్రి కౌసల్ వికాస్ యోజర వారి ఆధ్వర్యంలో జిఎంఆర్ పాలిటెక్నికల్ పాడేరు స్కిల్ హబ్ నందు అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సులో మరియు ఉపాధి నందు ఆశక్తి కలిగిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు జిఎంఆర్ పాలిటెక్నికల్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ కె.సుజాత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇందుకు గాను 10వ తరగతి మరియు ఆపై బడిన విద్యార్హత కలిగి 18 నుండి 35 సంవత్సరాలు లోపు వారు అర్హులన్నారు.ఆసక్తి కలగిన విద్యార్థులు వారి యొక్క ఆధార్,బ్యాకు ఎకౌంట్ మరియు విద్యార్హత ధృవపత్రాలతో పాటు 3 పాస్ ఫోటోలతో జిఎంఆర్ పాలిటెక్నిక్ పాడేరు నందు స్కిల్ హబ్ కో ఆర్డానేటర్ వారికి సమర్పించాలని ప్రిన్స్‌పాల్ సుజాత తెలిపారు. మరిన్ని వివరాలు కొరకు 6302636174,9493638405 సెల్ నెంబర్లను సంప్రదించాలని ప్రిన్స్‌పాల్ సూచించారు.

## 8న పాడేరులో రన్‌ఫర్ జీసస్.. శాంతి ర్యాలీ

పాడేరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త

గుడ్‌ఫ్రైడే,ఈస్టర్ పండగల సందర్భంగా ఈనెల 8వ తేదీన పాడేరులో రన్‌ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు దైవకృప బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.8వ తేదీ ఉదయం పాడేరు ఆర్టీసిగ కాంప్లెక్సు నుంచి సుంద్రుపుట్టు వరకూ రన్‌ఫర్ జీసస్ శాంతి ర్యాలీ నిర్వహించున్నామని కావునా దైవజనులు,క్రైస్తవ సంఘాలు విధిగా హాజరై విజయవంతం చేయాలని దైవకృప కోరారు.

## మహిళాభ్యున్నతే వైసిపి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

### 'ఆసరా'తో మహిళలకు ఆర్థికభరోసా - చంద్రబాబు, లోకేష్‌లది సొంతడబ్బా

### బోయవాల్మీకిల చేర్పుకు వ్యక్తిగతంగా వ్యతిరేకిని - ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

కొయ్యూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మహిళాభ్యున్నతే సిఎంజగన్ నేతృత్వంలోని వైసిపిప్రభుత్వ ప్రధానధ్యేయమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి స్పష్టంచేసారు. బుధవారం మండలకేంద్రంలో అల్లూరిసీతారామరాజు కళామందిరం వేదికగా 'వైఎస్ఆర్ ఆసరా' 3వ విడత ప్రారంభకార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె ఆసరాసొమ్ము చెక్కును మహిళలకు అందించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-మండలంలోని 679గ్రూపులకు మహిళలకు రూ.3కోట్ల,20లక్షల రుణమాఫీయచేసిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. ఇటువంటి చరిత్ర సృష్టించిన నేతలు రాజకీయాల్లో అరుదుగా ఉంటారని కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని నిలబెట్టుకున్న ఘనత సిఎంజగన్‌దేనన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఏమి జరిగినా అది తమవల్లే జరిగిందని చెప్పుకోవడం మాజీముఖ్యమంత్రి చంద్రబాబుకు అలవాటేనన్నారు. కంప్యూటర్‌ను తానే కనుగొన్నానని, ఇంఫర్మేషన్ టెక్నాలజీని తానే కనుకొన్నానని, పివిసింధు తనవల్లే పతకాలు సాధించిందని చెప్పుకోవడం చంద్రబాబు నైజమన్నారు. ఇక లోకేష్ కూడా తండ్రిబాటలోనే నడుస్తున్నారన్నారు. చంద్రబాబు అబద్ధమైతే, జగన్ నిజమన్నారు. ఇద్దరి మద్య అంతటి వ్యత్యాసముందని, దీనిని ప్రజలు గుర్తించాలన్నారు. సంక్షేమపధకాలను, అభివృద్ధి సమపాళ్లలో అందిస్తున్న దమ్మున్ననేత సిఎం జగన్ అన్నారు. ప్రతిపేదవాటికి సంక్షేమం అందించడమే వైసిపిలక్ష్యమన్నారు. అటుపై విలేకరులతో మాట్లాడుతూ-బోయవాల్మీకిలను ఎస్టీజాబితాలో చేర్చడానికి వ్యక్తిగతంగా తాను వ్యతిరేకినని, ఈ విషయాన్ని ఈనెల3న తాను సిఎందృష్టికి తీసుకెళ్లానని, గిరిజనులకు ఎటువంటి నష్టం జరక్కుండా చూస్తానని సిఎం హామీఇచ్చారని భాగ్యలక్ష్మి వివరించారు. ఈనెల 7నుండి 20వరకు జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమాన్ని గ్రామాల్లో నిర్వహించాల్సిన బాధ్యత మండలప్రజాప్రతినిధులు, నేతలదేనన్నారు. ప్రతిఇంటికివెళ్లి ప్రజలనుండి సూచనలు,సలహాలు తీసుకోవాలన్నారు. మా నమ్మకం నువ్వేజగన్ స్టిక్కర్లను ప్రతిఇంటి గడపలో అంటించాలన్నారు. అలాగే కార్యక్రమంలో పలువురు మండలప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, వైసిపి మండలాధ్యక్షులు జల్లిబాబులు, వెలుగు ఎపిఎం శ్రీనివాస్, మార్కెట్‌కమిటిచైర్మన్ జైతిరాజులమ్మ, బిసిసెల్ డైరెక్టర్ గాడినాగమణి, పిఎసిఎస్‌చైర్మన్ అప్పనగజ్జయదొర, సీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, నేతలు సుమర్లసూరిబాబు, సర్పంచులఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, పి.పోతురాజు, సద్దాసావిత్రి, ఎంపిటిసి బిడిజన అప్పారావు, ధోనిబాబ్జీ, పలువురు సర్పంచులు సోమన్నదొర, నేమానినూకాలమ్మ, రాజేశ్వరి, శేఖర్, పి.శ్రీను, కె.రాజు, గాడిఅచ్చిరాజు, రీమెలగంగాధర్, ఎంపిటిసి మల్లేశ్వరి, సర్పంచ్ ఆర్.భవాని, పలువురు నేతలు, సీనియర్ కార్యకర్తలు, పెద్దఎత్తున డ్వాక్రామహిళలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

### పాఠశాల ప్రిన్సిపాల్ గనివాడ శ్రీనివాసరావు వెల్లడి

కొయ్యూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



2023-24విద్యాసంత్సరానికి సంభందించి కొయ్యూరు గిరిజనసంక్షేమ గురుకులపాఠశాలలో ఐదో తరగతి (ఇంగ్లీషుమీడియం)లో ప్రవేశానికిగాను అర్హులైన విద్యార్థులనుండి ధరఖాస్తులు కోరుతున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ గనివాడ శ్రీనివాసరావు బుధవారం ఒకప్రకటనలో తెలిపారు.ఐదోతరగతిలో మొత్తం 80 సీట్లు ఉండగా ఇందులో 60సీట్లు ఎస్టీలకు, 10సీట్లు ఎస్సీలకు,బిసిలకు 4సీట్లు, ఒసిలకు 2సీట్లు, ఎయిక్యూలకు 2సీట్లు, పిహెచ్‌సి(ఎస్టీ)లకు 2సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నాలుగోతరగతి చదువుతున్న ఎస్టీ,ఎస్సీ విద్యార్థులు 2012జూన్1నుండి 2014 మే 31 మద్యలో జన్మించి, తల్లిదండ్రుల వార్షికాదాయం ఒకలక్షకు మించనివారు అర్హులని వివరించారు. కులధృవీకరణపత్రం తప్పక సమర్పించాలన్నారు. అలాగే 6,7,8,9తరగతుల్లో బ్యాక్‌లాగ్‌ఖాళీలు ఎస్టీలకు మాత్రమే ఉన్నాయన్నారు. 5నుండి 9తరగతుల్లో ప్రవేశానికి ధరఖాస్తుచేసుకోదలిచిన ఆసక్తిగలవారు ఈనెల30వ తేదీలోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తుచేసుకోవాలన్నారు. ధరఖాస్తులో అభ్యర్థులు కోరుకున్న సెంటర్‌లో వచ్చేనెల7న ప్రవేశపరీక్ష నిర్వహించబడునని వివరించారు. ధరఖాస్తుచేసుకునుటకు పూర్తి వివరాలకు గురుకులం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎపిటిడబ్ల్యుగురుకులం.ఎపి.జిఒవి.ఇన్ నందు చూడగలరని ప్రిన్సిపాల్ వివరించారు.

## అణగార వర్గాల అభ్యుదయానికి బాబూ జగ్జీవన్ రామ్ కృషి ఎనలేనిది

5వపేజీ తరువాయి...

జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్, ఇతర ప్రభుత్వ అధికారులు పలువురు నాయకులుతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ అణగారా వర్గాల అభ్యుదయానికి బాబూ జగ్జీవన్ రామ్ కృషి ఎనలేనిదని అంతేకాకుండా స్వాతంత్ర్య సమరయోధులు సంఘ సంస్కర్త రాజకీయవేత్త బీహార్లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి ఈ దేశానికి ఎన్నో సేవలను అందించారని తెలిపారు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారని 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమై ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యి ఆ తర్వాత గ్రామిణ కార్మిక ఉద్యమాన్ని నడిపారని తెలిపారు. 1946లో జవహర్‌లాల్ నెహ్రూ తాత్కానిక ప్రభుత్వంలో బాధ్యతలు చేపట్టి భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా నియమితులై సేవలందించారన్నారు. ఆయన భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు ముఖ్యంగా 1971 ఇండో పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారతరక్షణ మంత్రిగా కూడా ఈ దేశానికి సేవలు అందిచారని దాని ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు స్ఫూర్తి ప్రదాతులయ్యారన్నారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునికరించడంలో వారు అందించిన సేవలు సహకారం ఎనలేనిదని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పరిపాలన అందించడంలో అందులో మేమందరం భాగస్వాములవ్వడం మాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సేవ పేదవారి అభ్యుదయానికి ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్ అని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పేద ప్రజలకు సేవలందించాలని తెలిపారు. 116వ జయింతి సందర్భంగా ఇటువంటి మహోన్నతి వ్యక్తిని ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా ఉంటారన్నారు.

## రానున్న ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం పార్టీయే

5వ పేజీ తరువాయి

నడిచాడు. నాకు అడ్డం లేదు అనుకున్నాడు. అడ్డదారులు తొక్కాడని కాని బొక్క బోర్ల పడ్డాడు అని ఎద్దేవా చేశారు. తెలుగుదేశంతో పెట్టుకున్న జగన్‌ను చిత్తు చిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలుపుతారు పార్టీ ఎమ్మెల్యేలను జగన్ నిన్నటి వరకు హీనంగా చూశాడు. ఇప్పుడు వారికి గౌరవం ఇస్తాను అంటున్నాడు. మనకు గత ఎన్నికలలో 23 సీట్లు వస్తే ఇది దేవుడి స్క్రిప్ట్ అని హేళన చేశాడు. అందుకప దేవుడి ఆ స్క్రిప్ట్ తిరగరాశాడు. 23వ సంవత్సరం..23వ తేదీ. 23 ఓట్లతో మన ఎమ్మెల్సీ గెలిచారు. ఇదీ దేవుడి స్రీ క్రిప్ట్ రాజకీయ పార్టీలపై కేసులు పెట్టడం శుక్రవారం వస్తే ప్రజల ఆస్తుల మీదకు ప్రొక్లైనర్లు పంపడం చేశాడు తప్పుడు పనులు చేసిన జగన్‌కు మొన్నటి ఎన్నికలు గుణపాఠం అని తెలిపారు. మొన్నటి వరకు 80 మంది ఎలమ్మెలను తీసేస్తానను అన్నాడు...ఇప్పుడు బాబ్బాబు అంటున్నాడు జగన్‌కు వెన్నెముకలో వణుకు పుట్టిందన్నారు. మనల్ని అవహేళన చేసిన వారికి మైండ్ బ్లాక్ అయ్యింది మొన్న జరిగిన ఎన్నికల్లో వచ్చిన తీర్పుకు కూడా జగన్ వక్రభాష్యం చెప్పాడు అని అన్నారు. ఓటమిని ఒప్పుకోదని మనస్తత్వం ఉన్న వ్యక్తి ఆయన అని అన్నారు. ప్రజలను బటన్ బ్యాచ్ అని జగన్ ప్రజలను అవమానించారు. ప్రజల డబ్బులు ప్రజలకు పంచి లబ్దిదారులను బటన్ బ్యాచ్ అని అన్నారు. బాదుడే బాదుడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంతో ప్రజల్లో చైతన్యం తెచ్చాం అని తెలిపారు. జగన్ ఇక ఏ ఎన్నికల్లో గెలవడు.. ప్రజా జీవితానికి జగన్ అనర్హుడు తెలుగుదేశం దేశంలో చక్రం తిప్పిన పార్టీ నాడు దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన ఘనత ఉన్న పార్టీ టీడీపీ ఒక ప్రాంతీయ పార్టీ సాధించిన ఘనత అది తెలుగుదేశం పార్టీ లేకుండా చేయడం నీవల్ల కాదు నాయానా అని హెచ్చరించారు. ఒంటిమిట్ట శ్రీరాముడి పెళ్లికి ముఖ్యమంత్రి ఎందుకు వెళ్లలేదు? అని ప్రశ్నించారు. నాకు నచ్చిన నగరం విశాఖపట్నం నీతి నిజాయితీ ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్ర ఇప్పుడు ఆ ఉత్తరాంధ్ర ప్రజలే ఎన్నికల్లో కర్ర కాల్చి జగన్‌కు వాత పెట్టారు అని అన్నారు. హుద్‌హుద్ వచ్చినప్పుడు ఇక్కడే మాకం వేసి సాయం అందేలా చేశా. తిత్లీ వస్తే ఆ ప్రాంతం కోలుకున్న తరువాతనే అక్కడ నుంచి వెళ్లాను నాలుగేళ్లు అయ్యింది ఈ జగన్ ఉత్తరాంధ్రకు ఏం చేశాడు చెప్పగలడా? ఒక పని చేయని జగన్‌ను ఉత్తరా ంధ్ర ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించాలి, వంశధార, నాగావళి అనుసంధానం పూర్తి అయ్యి ఉంటే ఈ మూడు జిల్లాల్లో నీటి ఎద్దడి లేకుండా ఉండేది అని వివరించారు. ఉత్తరాంధ్ర ఇరిగేషన్‌పై 1600 కోట్లు ఖర్చు పెడితే ఈ ప్రభుత్వం కనీసం 400 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. నాడు తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ ఇప్పుడు దేశంలో పర్ క్యాపిటా ఇన్ కంలో టాప్‌లో చేరింది. తెలంగాణ అలా ముందుకు వెళుతుంటే ఏపిలో మాత్రం అప్పుల్లో మునిగిపోయిందన్నారు. జగన్ ప్రభుత్వం ఎడ్యుకేషన్ వ్యవస్థను కూడా నాశనం చేసింది. రాష్ట్రానికే తమానికం అయిన గీతం విద్యాసంస్థను కూల్చడానికి జగన్ ప్రొక్లెయిన్ తీసుకుని వెళ్లాడు విశాఖలో ఐఐఎం పెట్టాం, ట్రైబల్ యూనివర్సిటీ కేటాయించాం కానీ ఈ సీఎం రంగులు వేసుకోవడం తప్ప ఏమి చేయడం లేదన్నారు. మనం నాటిన చెట్లకు రంగులువేసుకున్న చీప్ నేతలు వైసీపీ నేతలు రిషికొండ కు గుండు కొట్టేశారు. ఈ వైసీపీ నేతలు రుషికొండ మనం వెళతాం అని ప్రభుత్వం భయపడుతుంది మనం వెళ్లకుండా అడ్డుపడుతుంది. నాడు భోగాపురం, విమాశ్రయం కోసం 97శాతం భూసేకరణ పూర్తి చేశాం నాలుగేళ్లు అయి ్యంది. నాడు విశాఖలో మెడ్ టెక్ జోన్ తీసుకువచ్చాం ఫ్రాంక్లిన్ టెంపులు టన్ కంపెనీ నీ తెస్తే దాన్ని ఈ ప్రభుత్వం తరిమేసింది. విశాఖ రాజధానిగా, ఐటీ హబ్‌గా చేయాలని ప్రయత్నం చేశాంఅని అన్నారు. విశాఖలో 5 ఏళ్లలో మూడు సార్లు సీఐఐ సదస్సులు పెట్టాం, 16 లక్షల కోట్ల పెట్టుబడులు ఒప్పందాలు చేసుకున్నాం. పోలవరం ముంపు బాధితులకు డబ్బులు ఇవ్వలేదు. మహేంద్ర తనయ ఆఫ్ షోర్ ప్రాజెక్టులను జగన్ పూర్తి చేయ్యలేదు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ద్వారా స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు అనే ఉత్తర్వు ఇప్పుడు పోయింది. దీనిపై వచ్చిన న్యాయపరమైన సమస్యల్లో ప్రభుత్వం పోరాడ లేదు. నాడు గిరిజన ప్రాంతాల్లో బైక్ అంబులెన్స్‌లు కూడా పెట్టాం ఇప్పుడు అవన్నీ అందుబాటులో లేకుండా పోయాయి. దీంతో అడవిలోనే కాన్పులు జరగుతున్నాయి. రాష్ట్రంలో మద్యపాన నిషేదం చేస్తానని చెప్పిన జగన్ ఇప్పుడు ఏం చేస్తున్నాడు. రాష్ట్రంలో నాణ్యత లేని మద్యం నెంబర్ 2 మద్యం అమ్మకాలు జరగుతున్నాయి. జగన్ ది నోరా...లేక ...ఏమనాలి? వివేకా హత్య జరిగితే నారాసుర రక్త చరిత్ర అని మనపై ఆరోపణలు చేశాడు. ఇప్పుడు గూగుల్ టేకవుట్ ద్వారా మొత్తం బండారం బయట పడిందన్నారు. జిల్లాకు నెలకు రూ. 25 కోట్లు టార్గెట్ పెట్టి ఇసుకపై అవినీతికి పాల్పడుతున్నారు. బెదిరించి గన్ పెట్టి ప్రజల ఆస్తులను రాయించుకున్నారు. కార్తీకవనం ఏమయ్యింది. ప్రేమ సమాజం భూములు ఏమయ్యాయి. దసపల్లా భూములు ఏమయ్యి.... హైగ్రీవ భూములు ఏమయ్యాయి.జగన్ రెడ్డి నీ బంధువు అనీల్ రెడ్డికి విశాఖలో ఏంపని...ఇక్కడ ఒవ్యక్తికి చెందిన 50 ఎకరాల భూమి కొట్టేశాడు. ధరా ్మన ప్రసాదరావు బొత్స ఏం మాట్లాడుతారో అర్థం అవుతుందా మన దగ్గర కార్పొరేటర్‌గాపని చేసిన ఒకాయన ఏం మాట్లాడుతాడు పెట్టుబడులు అంటే కోడిగుడ్డు అంటారు. రాష్ట్రంలో నేడు గంజాయి కల్చర్ గన్ కల్చర్ వచ్చింది. అంటే మనం సిగ్గు పడాలి టీడీపీ పార్టీ వెన్నెముక బిసిలు, అలాంటి బిసిలు ఉండే ప్రాంతం ఉత్తరాంధ్ర. రాష్ట్రంలో నిత్యావసరాలు పెరిగాయి. అన్ని పనులు పెరిగాయి విద్యుత్ చార్జీలు పదే పదే పెంచుతున్నారు. దీనిపై చేపట్టిన నిరసనలను విజయవంతం చేయండి పెట్రోల్ డీజిల్ ధరలు అన్ని రాష్ట్రాల కంటే ఏపీలోనే ఎక్కువ అని అన్నారు. ఆర్టీసీ రేట్లు ఇంటిపన్నులు పెంచారు. చెత్త మీద పన్ను వేసిన చెత్త ప్రభుత్వం ఈ జగన్ ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రంలో కొత్త తరహా మద్యం బ్రాండ్స్ వచ్చాయి. ఇవన్నీ ఏంటో తెలీదు నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ఆరోగ్యాలు నాశనం చేస్తున్నారు. రాష్ట్రంలో 10లక్ష కోట్ల అప్పులు చేశారు. పన్నులు చేశారు. ఒక్క రోడ్డు వేయలేదు ఒక్క ప్రాజెక్ట్ కట్టలేదు ఒక్క పరిశ్రమ తేలేదు. మరి ఆ నిధులు అన్నీ ఏమాయ్య రోజుకు రూ. 475 కోట్ల అప్పులు చేస్తున్న ప్రభుత్వం ఈ జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలో జగన్ రాష్ట్రంలో నాలుగు ఇళ్లు కట్టాడు మనం కట్టిన టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు చేరేది ఎప్పుడు అని ప్రశ్నించారు. విశాఖలో జరిగిన పార్టీ జోన్ 1 సమావేశంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, పొలిట్ బ్యూరో సభ్యులు సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నియోజకవర్గం ఇంచార్జులు ఈ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

## మహిళాభ్యున్నతే వైకాపా లక్ష్యం: ఆడారి ఆనంద్

5వ పేజీ తరువాయి

పరిధిలో ఇప్పటికే 34.45 కోట్ల రూపాయలు ఆసరా పథకం ద్వారా అందజేస్తున్నామన్నారు. గత తెలుగుదేశం పాలనలో చంద్రబాబు కేవలం ఎన్నికల సమయంలోనే మహిళల ఓట్ల కోసం పసుపు కుంకుమ వంటి పథకాలను అమలు చేసి ఆనక దగా చేసేవారని విమర్శించారు. ముందుగా మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆనక ఆసరా పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జివిఎంసి కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, రీజనల్ జోఏడిఎస్ కన్వీనరు హర్షవర్ధన్‌రెడ్డి పశ్చిమ నియోజకవర్గం పార్టీ పరిశీలకుడు ఎస్ఎ రహ్మాన్, కార్పొరేటర్లు ముర్రువాణి, పివి సురేష్, 90 వార్డు పార్టీ అధ్యక్షులు చుక్కా ప్రసాదరెడ్డి, నమ్మి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ఠాత్మకంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

5వ పేజీ తరువాయి

ముందుకు సాగుతోంది. ఈకార్యక్రమంలో వార్డు నాయకులు, మధుసూధన్‌రెడ్డి వాసవి నాయుడు, మధు, రామిరెడ్డి, ఫరీదుల శ్రీనివాస్, శివ, మన్మధరావు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు వైఎస్సార్ ఆసరా వరం

5వ పేజీ తరువాయి...

ఆవిష్కరించారు. మహిళలకు వారు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేందుకు వైఎస్సార్ ఆసరా పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. స్వయం సహాయ బృందాల మహిళల రుణ చెల్లింపుల కోసం ఇప్పటికే రెండు విడతలుగా మహిళలకు చెల్లింపు చేసిన ప్రభుత్వం మూడో విడతగా కూడ నిధులు మంజూరి చేసిందన్నారు. వైఎస్సార్ ఆసరా నిరుపేద మహిళలకు వరం అన్నారు. 2019 ఏప్రిల్ 11 నాటికి ఉన్న అప్పులను నాలుగు విడతల్లో చెల్లిస్తామని ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని ఆయన ముఖ్యమంత్రి అయ్యాక ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకుంటారని తెలిపారు. దీనిలో భాగంగా వైఎస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నారన్నారు. దీనికి సంబంధించి 6,500 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. నాలుగో విడతగా మరో 25 వేల కోట్ల రూపాయలు వచ్చే జనవరి మాసంలో మహిళలకు అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గడిచిన నాలుగు సంవత్సరాల్లో 2లక్షల కోట్ల రూపాయలు సంక్షేమాన్ని ప్రజలకు అందించిందని అమర్ తెలిపారు. వైఎస్సార్ ఆసరా 3వ విడత కింద ఇటీవల కశింకోట మండలంలో 1536 సంఘాలకు 15,798 మంది మహిళలకు 1331 కోట్ల రూపాయలు అందజేసినట్లు మొత్తం మూడు విడతలు కలిపి 3989 కోట్ల విడుదల అయిందని తెలిపారు. గతనెల 25న ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపీ జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, జడ్పీటీసీ దంతులూరి శ్రీధర్‌రాజు,వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిలి శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీలు నమ్మి మీనా, పెంటకోట జ్యోతి, మాజీ మార్కెట్ చైర్మన్ మలసాల కిషోర్,మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రకర సోమునాయుడు,డైరెక్టర్లు నీటిపల్లి లక్ష్మి,తెరపల్లి సంతోష్,నాయకులు పెంటకోట శ్రీనివాసరావు, లగిశెట్టి గణేష్, నమ్మి గణేష్,మండల సమాఖ్య అధ్యక్షురాలు కూండ్రపు అరుణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,అధికారులు ఎంపిడిఓ కొంకి అప్పారావు,తహశీల్దారు సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియాలో ప్రతి ఏటా పండగల్లా వస్తున్న అసెంబ్లీల ఎన్నికలు

5వ పేజీ తరువాయి...

ఒక అనవాయితీగా మారింది. 2024 ఏప్రిల్-మే మాసాల్లో నిర్వహించే 18వ లోక్‌సభ ఎన్నికలు ముందుపైన చెపి ్పన రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు ఫలితాలను 2003 నుంచి గమనిస్తే వాటి తర్వాత జరిగే పార్లమెంటు ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయో అని సూచించేవిగా ప్రతిసారి లోపు ఇలా పార్లమెంటు ఎన్నికల తర్వాత ప్రతి ఏడాది దేశంలో కొన్నిచోట్ల అసెంబ్లీ ఎన్నికలు జరగడం వల్ల కేంద్రప్రభుత్వం పనితీరు సాఫీగా సాగడానికి కాళ్ళ అసౌకర్యంగా ఉందని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం నియమావళివల్ల కేంద్ర సర్కారు అనేక అంశాలపై కీలక నిర్ణాలు తీసుకోవడం కదరదనేది వారి వాదన.అందుకే పార్లమెంటుకు రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకసారి ఎన్నికలు జరిపించాలనే ప్రతిపాదన అప్పుడప్పుడు తెరమీదకు వస్తుంది. ఈ ప్రతిపాదనను ఆచరణలో పెట్టి, అమలు చేయడానికిచట్టపరమైన రాజ్యాంగబద్ధమైన అంశాలు ఎదురయేయ పరిస్థితి ఉంది. ఫలితంగాఈ ఎన్నికలు విషయం చర్చలకే పరిమితమయ్యింది. ఇప్పుడు పార్లమెంట్‌కు,రాష్ట్రాలకు జరిగిన మధ్యంతర ఎన్నికల ప్రస్తుత పరిస్థితికి కారణం: భారతపార్లమెటు దిగువసభలోకి సభకు ఇప్పటివరకు 17 సార్లు ఎన్నికలు జరిగాయి. వాటిలో ఆరు మధ్యంతర లేదా ముందస్తు లేదా ముందస్తు ఎలక్షనన్లు 2004 లోక్‌సభ ఎన్నికలకు ముందు వరుసగా మూడు లోక్‌సభలు 1998, 1999,2004లో పదవీకాలం పూర్తికాకుండానే రద్దయ్యాయి. వరుసగా 2004, 2009,2014 ఎన్నికల తర్వాత ఏర్పడిన లోక్‌సభలో పూర్తికాలం ఉన్నాయి. ఇంకా 2019 ఎన్నికల తర్వాత ఏర్పాటైన 17వ లోక్‌సబ కూడా ఐదేళ్ళు ఉండేలా కనిపిస్తోంది.కాని, దక్షిణాదిన కేరల నుంచి ఉత్తరాదిన ఉత్తరప్రదేశ్ వరకు, పశ్చిమాన గుజరాత్ నుంచి తూర్పున పశ్చిమ బెంగాల్ వరకు దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకుఊ 1957 నుంచి ఏదో ఒక కాలంలో మధ్యంతర ఎన్నికలు జరిగాయి. , జరుగుతున్నాయి. కొన్ని దశాబ్దాలపాటు దేశాన్ని, అత్యధిక రాష్ట్రాలను పరిపాలించిన భారత జాతీయకాంగ్రెస్ బలహీనమయ్యేకొద్ది దేశంలో 1967 నుంచి అనేక రాష్ట్రాల అసెంబ్లీలు తమ పదవీకాలం పూర్తికాకుండానే రద్దయ్యాయి. ఏటా కొన్ని రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు జరిగే పరిస్థితి 20వ శతాబ్దం నుండి మొదలైంది.వాస్తవానికి ప్రతి ఏడాది కనీసం రెండు నుంచి ఐదు రాష్ట్రాల్లోఅసెంబ్లీ ఎన్నికలు జరగడం వల్ల ప్రజలకు జరుగుతున్న నష్టం చెప్పుకోదగ్గ స్థాయిలో లేదనే చెప్పాలి. జీవితంలో మానవులు తాము కోరుకునే ప్రతిదానికి ఎంతోకొంత మూల్యం చెల్లిస్తారు. అలాగే ఇది జీవితాలకు క్రమపద్దతిలో నడపడానికి అందుబాటులో ఉన్న ఉత్తమ అయిన ఎన్నికల ప్రజాస్వామ్యం విజయవంతంగా సాగడానికి ప్రనజలు స్వల్పమొత్తంలో మూల్యం చెల్లించకతప్పదు. ఎన్నికల నిర్వహణకు అయ్యే వ్యయాన్ని ప్రజలు చెల్లింపు మూల ్యంగా కొందరురాజనీతి శాస్త్రవేత్తలు చెబుతుంటారు. చట్టసభలకు పదవీకాలం ముగియగానే జరిగే సాధారణ ఎన్నికలను ప్రజలపై పడే భారంగా భావిస్తే ప్రజాస్వామ్యం ముందుకుసాగదు.ఎన్నికలకు దేశవా ్యప్తంగా క్రమపద్దతిలో జరిపించడానికి ప్రయత్నించడంలో తప్పేమీ లేదని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. దేశంలో మొదటి మూడు సాధారణ ఎన్నికల్లో మాదిరిగా పార్లమెంట్‌తోపాటు 90 శాతం రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం ఇప్పుడు సాధ్యమయ్యే పనిలా కనిపించడం లేదు.

## విద్యార్థులపై ఎస్సై దివాకర్ లాఠీ జులుం

5వ పేజీ తరువాయి...

హాట్‌టాపిక్‌గా తయారయ్యింది. బాబూ జగజ్జీవన్‌రావు జయంతి సందర్భంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ కార్యక్రమంలో ఒక యువకుడు జై జనసేన అంటే అక్కడ విధులునిర్వహిస్తున్న ఎస్ఐ దివాకర్ పక్కనే ఉన్న డివిఎన్ కళాశాలలోకి చొరబడి విద్యార్థులను విచక్షణారహితంగా విద్యారుథలపై లాటీ చార్జి చేశారు. విద్యార్థులపై లాఠీచార్జి చేయడం పట్ల మండిపడుతున్నాయి.

ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలి : దాడి రత్నార్ డిమాండ్

విద్యార్థులపై లాఠీ ఘులిపించిన ఎస్ఐ దివాకర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని దాడి రత్నాకర్ డిమాండ్ చేసారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కళాశాల ఏర్పాటుచేసి ఇలాంటి ఘటన జరగలేదని ఆయన అన్నారు.పలీసు వ్యవస్థకు సిగ్గుచేటుఅయ్యేలా విధులు నిర్వహించి మచ్చ తెచ్చారని ఎస్సైని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 1993లో కళాశాల ఏర్పాటు చేశామని నేటి వరకు కళాశాలకు మంచి గుర్తింపు,మంచి పేరుందని, ఎవరో దారినపోయే వ్యక్తి జై జనసేన అంటేకళాశలలోకి ప్రవేశించి విద్యార్థులపై చేయిచేసుకోవడం, లాఠీ జులిపించడం సిగ్గుచేటన్నారు. అయినా ప్రిని ్సపాల్‌ను సంప్రదించకుండా విద్యారుథలపట్ల ఇలా వ్యవహరించడం ఎక్కడ జరగలేదని తనున నచ్చినట్టుగా విధులు నిర్వహించడం హేయమైన చర్య అని ఆయనవాపోయారు. ఎస్సైని వెంటనే విదుల నుంచి తొలగించాలని రత్నాకర్ డిమాండ్ చేశారు.

దాడి వీరభద్రరావును కలిసిన డిఎస్పీ, సిఐ

ఇటువంటి ఇబ్బందులు లేకుండా డిఎస్పీపి మల్లమహేష్, సిఐ దాడి మోహన్‌కుమార్ కళాశాలను పరిశీలించి, మాజీ మంత్రి దాడి వీరభద్రరావును కలిసి సంఘటనపై పూర్తి నివేదికను ఎస్పీకి అందచేస్తామని తెలిపారు.ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపడతామని మాజీ మత్రి దాడి వీరభద్రరావుకు హామీ ఇచ్చారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం

5వపేజీ తరువాయి...

ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి విచ్చేశారు. వారి చేతుల మీదుగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం నిరుపేదలైన వంద మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగ్జీవన్‌రామ్ అని ఆ మహనీయుని జయంతి వేడుకలు జరుపుకోవడం తమ అదృష్టమని అన్నారు. గంట్యాడ గురుమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, గొందేశి మహేశ్వరరెడ్డి, వై.మస్తానప్ప, కాకినాడ అప్పారావు, గంట్యాడ పైడిరాజు, ములకలపల్లి గురుమూర్తి, పులి రమణారెడ్డి, మంత్రి శంకర్‌నారాయణ, ఎల్లబిల్లి వెంకటరమణ, ములకలపల్లి వెంకటేశ్, టేకేటి శ్రీను, గంట్యాడ పైడిరాజు, కాకినాడ పెంటారావు, అంజూరి దీపక్, వెంపాడ అప్పారావు, వంగలపూడి శ్రీను, దుర్గారావు, గంట్యాడ పైడికొండ, పెదపూడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బీసీ రోడ్డు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య హాజరయి బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక దళిత కులానికే కాకుండా యావత్ భారతదేశానికే గౌరవం తెచ్చే విధంగా అప్పట్లో కేంద్రంలో ఏడు క్యాబినేట్‌ల్లో పదవులను చేపట్టి ఆ పదవులకి గౌరవం తెచ్చే విధంగా వ్యవహరించారని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి పొందుపరిస్తే అది పార్లమెంట్ సభ్యుడిగా పార్లమెంట్‌లో అమలుపరిచే మహా నాయకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఆ యొక్క రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులన్నీ కూడా అన్ని కులాలకు అన్ని మతాలకు అములు పరిచే విధంగా కృషి చేశారన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, రాజన వెంటకరావు, గంట్యాడ గురుమూర్తి, గొందేశి శ్రీనివాసరెడ్డి, గొందేశి మహేశ్వరరెడ్డి, గంగులూరి రోజారాణి, నక్క వెంకటరమణ, ములకలపల్లి వెంకటేశ్, గొందేశి వెంకటరమణారెడ్డి, పిట్టారెడ్డి, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, కాకినాడ పెంటారావు, పెదపూడి దుర్గారావు, ధనాల ఉమ, గేదెల మధుసూధన్‌రెడ్డి, తిప్పల గోపి, గొందేశి రాము, కనితి శివ తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో బాహా బాహీకి పాల్పడిన వైకాపా నాయకులు

5వ పేజీ తరువాయి



ఘర్షణకు పాల్పడిన సంఘటన. మండల కేంద్రమైన నక్కపల్లి ఎస్‌సి కాలనీ వద్ద ఉన్న డా.బాబూ జగజ్జీవన్ జయంతి సందర్భంగా సభను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ సభకు ఎమ్మెల్యే గొల్లబాబూరావు, వీసం, ఎంపీపీ రత్నం, వైస్ ఎంపీపీలు వెలగా ఈశ్వరరావు, జెడ్పీటీసీ గోసల కాసులమ్మలతో పాటు వార్డు సభ్యులు, సర్పంచ్ నేతల జయరత్నకుమారిలు హాజరయ్యారు. వీరిని వేదికపైకి పిలుస్తుండగా నక్కపల్లి పీఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు క్రిందినే ఉన్న ఎంపీపీ రత్నంను ప్రక్కకు నెట్టి ఎక్కుతుండగా ఒక్కసారిగా వేదికపై పరిస్థితి మారిపోయి వీసం వర్గీయులు, ఎమ్మెల్యే వర్గీయులు ఎమ్మెల్యే ఎదుటనే బాహాబాహీకి దిగారు. పరిస్థితి శృతి మించడంతో ఎమ్మెల్యే బాబూరావును పోలీసులు, పార్టీ కార్యకర్తలు బయటకు తీసుకువెళ్లారు. అంతే ఒక్కసారిగా ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ వైకాపా వీసం వర్గీయులు, దళిత సంఘాలు నినాదాలు చేస్తూ ఎంపీపీ ఏనుగుపల్లి రత్నంపై దాడికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలంటూ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఆ సమయంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలిసిన వెంటనే సిఐలు నారాయణరావు, అప్పలరాజు, ఎస్ఐలు ప్రసాదు, జి.శిరీష, నర్సింగరావు, జోగారావులు చేరుకుని రాస్తారోకో చేస్తున్న వారిని నిలుపుదల చేశారు. ఎంపీపీ రత్నంపైన, మా నాయకులపై అమానుషంగా వ్యవహరించిన వారిపైన చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలని, డిమాండ్ చేస్తూ ఎంపీపీ రత్నం, వీసం రామకృష్ణ, వీసం నానీజీల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ర్యాలీగా స్టేషన్‌కు వెళ్లి అక్కడ బైఠాయించారు. ముందుగా వేదిక వద్ద చోటు చేసుకున్న పరిస్థితుల్లో మండల పార్టీ అధ్యక్షులు పొదగట్ల పాపారావు, మాజీ డిసిఎం ఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, దళిత సంఘానికి చెందిన ప్రసాదులు గాయపడటంతో దారుణం దాడికి ఎమ్మెల్యే వర్గీయులపై చర్యలు తీసుకోవాలని, దళిత మహిళలని చూడకుండా తనపై దారుణం దాడికి ఎమ్మెల్యే వర్గీయులపై చర్యలు తీసుకోవాలని, దళిత మహిళలని చూడకుండా తనకు దాడికి పాల్పడ్డారని, ఇది ఎంత వరకు న్యాయం మంటూ ఎంపీపీ రత్నం ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఎంపీపీ కి జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని, లేకపోతే ఆందోళనకు సిద్ధమేనని వీసం రామకృష్ణ హెచ్చరించారు. ఈ మేరకు ఎంపీపీ రత్నం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, జెడ్పీటీసీ జి.కాసులమ్మ, సర్పంచ్ నేతల జయరత్న కుమారిలతోపాటు పలువురు సంఘ నాయకులు సమక్షంలో తనను మహిళనీ చూడకుండా ప్రక్కకు తోసేశారని తక్షణమే శీరం నర్సింహమూర్తి, కొర్నిరాజారమేష్, యలమంచిలి తాతబాబులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు బుధవారం మధ్యాహ్నం చేశారు. కేసు నమోదు చేస్తామని చెప్పడంతో నిష్క్రమించిన వీసం రామకృష్ణ వర్గీయులు మళ్లే ఎఫ్ఐఆర్ నమోద్దైతేనే కదులుతామని స్టేషన్ ఎదుట బైఠాయించారు. ఈ సంఘటన విషయం తెలియడంతో ఎస్.రాయవరం ఎంపీపీ, జెడ్పీటీసీలతో పాటు నియోజకవర్గానికి చెందిన వీసం అభిమానులు, పలువురు నాయకులు చేరుకుని మద్దతుగా నిలిచారు. అంతే బుధవారం రాత్రి వరకు ఆందోళన సాగింది. ఆందోళన కారులతో డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ చర్చించినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి చెప్పితేనే కదులుతామని ఎంపీపీ, ఆమెకు మద్దతుగా మహిళలు బైఠాయించారు. ఎప్పటికి పోలీసులు చెప్పకపోవడం, వీసం రామకృష్ణకు మద్ధతుగా వచ్చిన నియోజకవర్గపు నాయకులు, కార్యకర్తలతో స్టేషన్ అంతా నినాదాలతో గొంతెత్తింది.



### ఇది దారుణం....

దళిత మహిళ అయిన ఎంపీపీ ఏనుగుపల్లి రత్నంను జగజ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో ప్రక్కకు త్రోసివేయడం, ఎమ్మెల్యే బాబూరావు ఎదుట ఇలా జరగడం దారుణమని వైకాపా నాయకులు, వీసంరాజు, గొడుగుల బంగార్రాజు, కొణతాల శ్రీను, అల్లాడ కొండబాబు, ఎల్లేటి సత్యనారాయణ, మద్దిశ్రీను, వెదుళ్లపాపారావు, కొలుకులూరి సురేష్ శర్మ, కొప్పిశెట్టి హరిబాబులతో పాటు పలువురు. ఉన్నారు. తక్షణమే నా ్యయం జరగాలని డిమాండ్ చేశారు.

### కన్నీరు పెట్టిన ఎంపీపీ రత్నం....

మండల ప్రథమ పేరురాలైన తనను జాతీయ నాయకులకు నివాళ్లు అర్పించే సభలో, ఎమ్మెల్యే, పలువురు ప్రజా ప్రతినిధులు సమక్షంలో ప్రక్కకు నెట్టివేయడం, ఎమ్మెల్యే వర్గీయులకు తగదని, ఇది చాలా అనా ్యయమని అంటూ పాత్రికేయుల ఎదుట బుధవారం ఉదయం కన్నీరు పర్యాంతమయ్యారు. ఆమెకు ధైర్యం చెప్పిన వీసం రామకృష్ణ, నానాజీ, రాజు, శ్రీను, దళిత సంఘాలు, వీసం వర్గీయులు ఆమె వెంట నడిచారు.

## రెవెన్యూ భూమి కబ్జా కే...

గొలుగొండ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

గొలుగొండ మండలం గొలుగొండ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నెం.490లో 3ఎకరాల 67 సెంట్లు భూమి కలదు. ఈ భూమిపై ప్రస్తుతం ఆర్డీవో కోర్టులో వివాదం ఉంది. ఈ భూమికి ఇరువైపుల సర్వే నంబరుకు తూర్పు సర్వే నెంబర్ 489-3లో 9ఎకరాల 30 సెంట్లు భూమి, పడమటి వైపు సర్వే నంబర్ 4 89-2లో 3 ఎకరాలు ఈ భూమి ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలుకు సిద్ధమయ్యారు. నర్సీపట్నంకు చెందిన అధికార పార్టీ నాయకులు ఈ భూమిని 10 లక్షలు అడ్వాన్స్ చెల్లించి పురాణ చేయించుకున్నారని తెలిసింది. దీంతో ఈ భూమి చదును చేస్తుండగా వివాదం బయటకు వచ్చింది. వివాదంలో ఉన్న భూమిని కొనుగోలు అమ్మకాలు చేయకూడదని అనే విషయ అధికారులకు తెలిసినప్పటికీ అధికార పార్టీకి వత్తాసు పలికారని వాదన వినిపిస్తోంది. భూమి చాటింగ్ చేస్తున్న వాహనాలను అదుపులోకి తీసుకోకుండా అట రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు విడిచిపెట్టడం మరిన్ని అనుమానాలకు తావిస్తుంది. ఆర్‌డిఓ కోర్టులో వివాదం నడుస్తున్న భూమిని కొనుగోలు చేసేందుకు అధికారులు కూడా సహకరించడం ఎందుకు రహస్య ఒప్పందం చేసుకున్నారనే వాదన వినిపిస్తుంది. అయితే నర్సీపట్నానికి చెందిన అధికార పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం భూమికి అటూ ఇటూ ఉన్న రెవెన్యూ భూములను కాల్ చేసేందుకే ఈ వివాదాస్పద భూమిని కొనుగోలు ఒప్పందం చేసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. బుధవారం అధికారులు వివాదాస్పద భూమిలో పనులు నిర్వహిస్తున్న వాహనాలను అదుపులోకి తీసుకొని తదుపరి విడిచిపెట్టడం ఈ అనుమానాలకు పూర్తి బలం చేకూరే విధంగా స్థానికులు ప్రచారం చేస్తున్నారు. 1973లోనే ఈ భూమికి హక్కుదారులు గా చేపల వెంకయ్య అమ్మ పేరున రిజిస్ట్రేషన్ ఉందన్నారు.

## బాబుజగ్జీన్‌కు నివాళులర్పించిన బూడి

మాడుగుల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం బాబు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకుని, దళితులకు, బీసీలకు అణచివేత గురైన వర్గాల అభివృద్ధికి హక్కుల సాధనకు నిరంతరం పోరాటాలు, కార్మికుల ఉద్యమాలను ముందుండి నడిపారన్నారు. ఆయన స్ఫూర్తితో పేదలు వెనుకబడిన, గిరిజన, దళిత వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్ సారధ్యంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. తాతారావు, ఎస్.ఐ నాగేంద్ర, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమయ్యే భారీ కార్యక్రమానికి శ్రీకారం : డిప్యూటీ సిఎం

మాడుగుల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మా నమ్మకం నువ్వే జగన్ అన్న ప్రజల నినాదం ఈ నెల 7 నుంచి 20 వరకు జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం 14 రోజులపాటు వైఎస్ఆర్‌సీపీ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, గత ప్రభుత్వాలకు, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా ప్రజలకు కన్వీనర్లు, గృహసారధుల ద్వారా చెబుతామని ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు అన్నారు. బుధవారం సాయంత్రం తారువ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో అనూహ్యమైన మార్పును తెస్తూ, బాధ్యతగా సేవలందించడంలో అందరికంటే మేము ముందున్నమని పార్టీ అజెండా రూపకల్పన దగ్గర్నుంచి మా పార్టీ విధి విధానాలు, సంక్షేమ పథకాలు అమలు తీరు, ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్న క్రమాన్ని అందరూ గుర్తించారన్నారు. ఈ విషయాన్ని మా పార్టీ జనంలోకి వెళ్లినప్పుడు గడపగడపకు మా ప్రభుత్వం కార్యక్రమం పేరిట మేము ఇంటింటికీ తిరిగినప్పుడు సచివాలయాల ద్వారా వాలంటీర్లు క్షేత్రస్థాయి నుంచి తీసుకొస్తున్న సర్వేల ద్వారా పరిశీలిస్తే దాదాపు 80 నుంచి 90 శాతం వరకు సమాజంలో ఒక రియల్ ఛేంజ్ (గుణాత్మకమైన మార్పు) కనిపిస్తుందని నిరూపితమైందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఏదైతే నమ్మకం పెట్టుకున్నామో, దాన్ని ఒకటికి రెండింతలు నిలబెట్టుకున్నారని, అందుకనే జగన్ మోహన్‌రెడ్డిని మేమంతా నమ్ముతున్నామనే మాట ఈరోజు ప్రజలు చెబుతున్నారన్నారు. మా భవిష్యత్తు జగన్ మోహన్‌రెడ్డిలో కనిపిస్తోందని బలంగా ప్రజల మాటల్లో వినిపిస్తోందని, ఇవన్నీ చూశాక ప్రజల నుంచి వచ్చిన మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంగా తీసుకుని, దీన్నే కార్యక్రమం పేరుగా ఎందుకు చేయకూడదని అనుకున్నామని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

## సిఎంకి సంక్షేమం- అభివృద్ధి రెండు కళ్ళు అంటున్న అవంతి

భీమునిపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న 3వ విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం పద్మనాభం మండలంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగజ్జీవన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మహిళలు అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేసి జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించారు. డ్వాక్రా సంఘం వారు ఏర్పాటు చేసిన పలు రకాలైన స్టాల్స్‌ను అవంతి శ్రీనివాసరావు పర్యవేక్షించారు. మహిళలు కోసం వైసిపి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అమలు పాలనపై లబ్దిదారు మహిళలు సంతోషాన్ని మాటల్లో వివరించారు. కార్యక్రమంను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తాం అని చెప్పి ఏమి చేయకుండా ఎలక్షన్‌లో ఓటు కోసం చివరాంతాన పసుపు కుంకుమ అందిస్తే మీ మహిళలు కుంకుమ మీరు తీసుకుని పసుపు పసుపు పార్టీకి రాసి ఇంటికి పంపాలని మహిళలు అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధి బాధ్యతతో పలు సంక్షేమ పథకాలు అమలు చేసి వారికి పదవుల్లో కూడా సుమచిత స్థానం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని గత ప్రభుత్వాలు ఏదైనా పథకం అందించాలంటే పార్టీ కండువాలు మనోడా కాదా అని చూసి వివక్షతతో కూడిన పాలన అందించేవని జగనన్న పాలనలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం తీసుకుంటూ నేరుగా ప్రజలకే అందేలా పాలన అందించి పేదల పట్ల దేవుడైనారని ఇది పేదల ప్రభుత్వం మాటలతో కాక చేతలతో చేసి చూపే పాలన జగనన్నదని మీ మహిళలు అంతా ఆయనను మరల ముఖ్యమంత్రిని చేయడానికి కృషి అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం పద్మనాభం మండలంలో 1186 సంఘాలకు గానూ 12575 లబ్ధిదారులకు 10,99,66,113 కోట్ల చెక్కును అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా లబ్దిదారులకు ఇచ్చారు. ప్రభుత్వ అధికారులు మండలం వైసిపి శ్రేణులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో కమ్యూనిటీ బేసిక్ కార్యక్రమాలు

మాడుగుల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



మాడుగుల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల మాడుగుల చీడికాడ మండలంలో గల అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం కమ్యూనిటీ బేసిక్ కార్యక్రమాలు నిర్వహించారు. సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగా నమోదైన గర్భిణీలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా సేవలు అందించేందుకు వారికి స్వాగతం పలకడం, ఆరు నెలల దాటిన చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వేసవి సమీపించిన నేపథ్యంలో గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా బుధవారం మాడుగుల నాలుగో నెంబర్ అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు పాల్గొని పోషకాహారాన్ని అందించినతో పాటు తాజా గర్భిణీలకు ఆహ్వానం పలికారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగ పరచుకోవాలని వారు సూచించారు. ప్రతి నెల ఒకటి మూడు బుధవారాల్లో ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ శ్రీదేవి తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే రాజుకు చంద్రబాబు పరామర్శ



చోడవరం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజును తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు బుదవారం ఫోన్‌లో పరామర్శించారు. ఆరోగ్యం బాగా చూసుకోవాలని సలహా ఇచ్చారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీరిక లేకుండా తిరగడంతో తీవ్ర అస్వ స్థతకు రాజు గురయ్యారు. విశాఖ లో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జి అయ్యి ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ కారణంతో విశాఖలో జరిగిన తెదేపా ఉత్తరాంధ్ర సదస్సుకు రాజు హాజరు కాలేదు. నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న చంద్రబాబు రాజుకు ఫోన్ చేసి ఆరోగ్యం గురించి వాకబు చేశారు.

## ఘనంగా తోట ఉత్సవం

మాడుగుల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

ఇక్కడ జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజైనా బుధవారం స్వామివారి తోట ఉత్సవము కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం పార్థసారథి స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి తిరువీధి ఉత్సవము అనంతరం స్థానిక దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జరిగిన తోట ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జల్లు లింగన్న, మోహన్, సురేష్‌లు సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. గురువారం స్వామివారి వసంత ఉత్సవం నిర్వహించనున్నారు. సీతారామ స్వామి వారి తోట ఉత్సవం కార్యక్రమం కూడా బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. అనేకమంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.



## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి



పీఎం పాలెం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఏపీజిఈఎఫ్ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబూజీ దేశానికి చేసిన సేవలను వక్తలు కొనియడారు. ఈ కార్యక్రమంలో ఏపిజిఈఎఫ్ నాయకులు పోలాకి శ్రీనివాసు, జిఎం నాయుడు, సుదర్శన్ పట్నాయక్ కరుణ ప్రొ.పుల్లారావు, కదిర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా పెరటి తోటల పెంపకంపై అవగాహన ర్యాలీ



మాడుగుల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నెచ్యురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో బుధవారం మాడుగుల మండలం, చింతలూరు గ్రామంలో ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది మహిళ రైతులందరితో సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటిదగ్గర 365 రోజులు కిచెన్ గార్డెన్‌లు వేసుకోవాలని, ప్రకృతి వనరులతో తయారు చేసిన కషాయలు, ద్రావణాలు ఉపయోగించి పండించకోవడం వలన మంచి ఆరోగ్యకరమైన కూరగాయలు పండించవచ్చని సూచించారు. ఇలా పండించుకోవడం వలన తాజా కూరగాయలు దొరుకుతాయనీ, రోగనిరోధక శక్తి పెరుగి ఖర్చు తగ్గుతుందనీ, ఆదాయం పెరుగుతాదన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటా పెరటి తోటలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాలింగి శకుంతల కళ్యాణ్ రాజు, అదనపు డిపిఎం ఆర్ వి స్వామినాయుడు, ఎంటి రాము, ఎల్‌వన్ జి శ్రీనివాసరావు, ఎల్‌టూలు ఐసిఆర్పీలు, వివో ఏ లక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ద్వారకా నగర్ సమస్యలు పరిష్కరిస్తాం



చోడవరం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

చోడవరం పంచాయితీ పరిధిలో గల ద్వారకా నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. బుధవారం ఆయన ద్వారకా నగర్ కాలనీ వాసులతో సమావేశమై అక్కడ నెలకొన్న సమస్యలపై చర్చించారు. కాలనీవా సులు మాట్లాడుతూ తాము కొన్నేళ్లుగా రహదారులు కాలువలు లేక మురుగు నీరుతో ఇబ్బంది పడుతున్నామని ముందుగా వాటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. తప్పకుండా వీలైనంత త్వరగా ఆ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.

## ఒమ్మలిలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మాడుగుల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మాడుగుల మండలం, ఒమ్మలి గ్రామంలో డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ గూడెపు హరికృష్ణ మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాన మంత్రి అయిన డా.బాబూ జనజ్జీవన్‌రామ్ అతి చిన్న వయస్సులోనే పార్లమెంట్‌లో అడుగు పెట్టి బేబీ మంత్రిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. మాజీ సర్పంచ్ నందారపు సన్యాసిరావు మాట్లాడుతూ 1971లో ఇండియాకి పాకిస్థాన్‌కి మధ్య యుద్ధం జరిగిన సమయంలో భారత దేశానికి రక్షణ శాఖ మంత్రిగా ఉండి కీలక పాత్ర పోషించి భారతదేశం గెలుపునకు కారణం అయ్యారని తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఏలుసూరి గాటీలు మాట్లాడుతూ స్వాతంత్ర్య అనంతరం నెహ్రూ గవర్నమెంట్‌కు ప్రజాస్వామ్య స్థాపనలో యెనలేని కృషి చేశారని తెలియజేశారు. అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ కొండలరావు మాస్టారు, సెక్రెటరీ అప్పారావు వార్డ్ నెంబరు బుజ్జి, స్కూల్ చైర్మన్ అప్పలనాయుడు, సంఘం అధ్యక్షుడు రాజేష్ సెక్రెటరీ ఆనందరావు, మాజీ ప్రెసిడెంట్ శ్రీను, యూత్ రాజేష్, రాము కళ్యాణ్, గణేష్, అప్పారావు గంగాధర్, అప్పారావు, మహిళలు ఈశ్వరమ్మ, అచ్చియ్యమ్మ మాధవి బొజ్జమ్మ, భోగమ్మ, గంగమ్మ పాల్గొన్నారు.

## మరుపురాని వ్యక్తి మామిడి వెంకటరమణ : ఎంఎల్ఏ ధనలక్ష్మి



వి.ఆర్.పురం, ఏప్రిల్ 5,ప్రభాతవార్త

దివంగత నేత వైసిపి సీనియర్ నాయకులు మామిడి వెంకటరమణ మరవలేని, మరుపురాని వ్యక్తి అని రంపచోడవరం ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రం రేఖపల్లిలో ఇటీవల గుండెపోటుతో మరణించిన వైసిపి సీనియర్ నాయకులు మామిడి వెంకటరమణ సంతాప సభ, రమణ ప్రియమిత్రుడు ఎస్‌సిఎస్ రాష్ట్ర నాయకులు, వైసిపి సీనియర్ నేత మాచర్ల గంగయ్య అధ్యక్షతన జరిగింది. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఏ ధనలక్ష్మి మాట్లాడుతూ రమణ తన జీవితకాలంలో ఎందరో పేద గిరిజనులకు సహాయ పడ్డారన్నారు. భద్రాచలం మాజీ ఎంఎల్ఏ కుంజా సత్యవతి మాట్లాడుతూ రమణ విభజనకు ముందు, తాను ఎంఎల్ఏగా పనిచేసిన కాలంలో రమణతో కలిసి పనిచేసిన సందర్భాలను గుర్తు చేశారు. ఎస్టీ కమిషన్ సభ్యులు, చింతూరు జడ్‌పిటిసి చిచ్చిడి మురళి మాట్లాడుతూ రమణ రాజనీతి కలిగిన నిస్వార్థ రాజకీయ నాయకుడన్నారు. ఎస్‌సి రాష్ట్ర నాయకులు గంగయ్య మాట్లాడుతూ రమణ ది తనది నాలుగు దశాబ్దాల స్నేహ ప్రయాణమన్నారు. జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ రమణ ఒక రాజకీయ పార్టీకి చెందిన వాడైనా, అతని వ్యక్తిత్వం రాజకీయాలకు అతీతమైనదన్నారు. మాజీ జడ్‌పిటిసి ముత్యాల రామారావు, టిడిపి నాయకులు బొర్రా నరసింహ రావులు మాట్లాడుతూ రమణ మాకు రాజకీయ ప్రత్యర్థి అయినా వ్యక్తిగత విషయానికి వస్తే, అతడు అందరి శ్రేయోభిలాషి అన్నారు. ఏపి, తెలంగాణాలకు చెందిన రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, బంధు, మిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**పార్టీ అండగా ఉంటుంది అధైర్యపడకండి : ఎంఎల్ఏ**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుంది అధైర్యపడకండటూ ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మి మామిడి వెంకటరమణ భార్య మామిడి అనసూయ, కుమారులు పుల్యశ్వరావు, బాలాజీ గౌడ్, గంగాధర్ గౌడ్, రమణ సోదరులు మామిడి రాము, వెంకటేశ్వరావు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## ఆదివాసీ ప్రజా ప్రతినిధులారా ఎంఎల్ఏ పర్యటనను బహిష్కరించండి



వి.ఆర్.పురం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

ఆదివాసీ ప్రజా ప్రతినిధులారా, గురువారం రేఖపల్లి వెలుగు కార్యాలయ ఆవరణలో జరిగే వైఎస్ఆర్ ఆసరా పథకం కార్యక్రమంలో పాల్గొనటానికి వస్తున్న రంపచోడవరం ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మి కార్యక్రమాన్ని బహిష్కరించండంటూ వి.ఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి గిరిజన ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, మేధావులకు పిలుపు నిచ్చారు. బుధవారం చిన్నమట్టపల్లిలో ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్ అధ్యక్షతన గిరిజన ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘం నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎంపిపి మాట్లాడారు. అప్పటి వరకు బిసి(ఎ)గా ఉన్న బోయ, వాల్మీకి, బెంతు, ఒరియాలను ప్రభుత్వం ఎస్టి జాబితాలో చేర్చుతు అసెంబ్లీలో తీర్మానం చేస్తే, ఏడుగురు గిరిజన ఎంఎల్ఏలు ఆమోదం తెలుపుతూ సంతకాలు చేసి, గిరిజన జాతికి ద్రోహం చేశారన్నారు. జాతి ద్రోహానికి పాల్పడ్డ ఎంఎల్ఏ ధనలక్ష్మి పాల్గొంటున్న కార్యక్రమంలో అధికార పార్టీకి చెందిన గిరిజన ప్రజా ప్రతినిధులు ఎవరు పాల్గొనవద్దని, అలా పాల్గొని మీరు ఆదివాసీ ద్రోహులుగా ముద్ర పడవద్దని ఎంపిపి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా ప్రతినిధులు, సర్పంచులు పూనెం సరోజిని, పులి సంతోష్ కుమార్, రవ్వా బుచ్చమ్మ, గిరిజన సంఘం నాయకులు కుంజా నాగిరెడ్డి, సోయం చిన్నబాబు పాల్గొన్నారు.

## కడుపునొప్పితో చిన్నారి మృతి



హుకుంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూతవేటు దూరంలో బుధవారం మూడు నెలల శిశువు మృత్యువాత పడ్డాడు. బద్దెని నీలకంఠ చిన్నారి దంపతులకు పుట్టిన చిన్నారి తీవ్రమైన కడుపునొప్పి, ఊపిరి సక్రమంగా అందక ఆకస్మికంగా మృతి చెందాడు. అదే కుటుంబానికి చెందిన తన సోదరుడైన బి.సాయి కుటుంబానికి జన్మించిన మరొక శిశువు గత మూడు నెలల కిందట మృత్యువాత పడడం గమనార్హం. మండల పరిధిలో ఐదు రోజుల వ్యవధిలో సుమారు ఐదు మంది పసిపిల్లలు మరణించారు. ఈ శిశు మరణాలపై అప్రమత్తంగా వేసేందుకు కలెక్టర్ సైతం అనేక చర్యలు చేపడుతున్నాని చిన్నారుల మరణాలపై సంబంధిత అధికారులను బాధ్యులు చేస్తూ చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తున్న అవి ప్రకటనలకే పరిమితంగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఎక్కువగా శిశుమరణాలు సంభవిస్తున్నాయని మైదాన ప్రాంతాలలో శిశు మరణాలు ఎందుకు తక్కువగా ఉంటుందని ఇది అధికారుల పర్యవేక్షణ లోపమా లేక కుటుంబ సభ్యులు నిర్లక్ష్యమా అర్థం కావడం లేదు. శిశు మరణాలపై అధికారులు ప్రత్యేక అధ్యయనాలు చేసి శిశు మరణాల అరికట్టేందుకు ప్రత్యేక ఆసుపత్రులు నెలకొల్పి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పశువిజ్ఞాన బడి కార్యక్రమం



హుకుంపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మైదాన ప్రాంతానికి ధీటుగా గిరిజన రైతులు పాల ఉత్పత్తులు సాధించి ఆర్థిక లాభాలు సాధించాలని పశువైద్యాధికారి కే.చరణ్ రైతులను కోరారు. మండలంలో తడిగెడ పంచాయతీ కేంద్రంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో గల పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసి అనంతరం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పశువులపై అజాగ్రత్త లోపం వలన పశువులు అనేక రోగాలు బారిన పడి మృత్యువాత పడుతున్నాయని వాటి వలన పశుసంపద అంతరించి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని రైతులు మెలకువలు పాటించి పశువులకు వ్యాధులకు సంబంధించిన టీకాలు సకాలంలో వేసుకున్నట్లయితే రోగాల నుంచి కాపాడు గలుగుతామన్నారు. సర్పంచ్ రంజిత్ కుమార్ వెటర్నరీ అసిస్టెంట్ ప్రశాంత్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే



నర్సీపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఈ నెల 7వ తేదీ నుంచి జరిగే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 7వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమౌతుందన్నారు. ఇప్పటికే నియోజక వర్గ స్థాయిలో ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. 7 నుంచి 20వ తేదీ వరకు 14 రోజుల పాటు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు రోజుకు సుమారు 15 ఇళ్లకు వెళ్లి ప్రతీ ఇంటి వద్ద 20ని.ల పాటు మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి వారి అభిప్రాయాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం వారి అనుమతితో జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు అతికించే కార్యక్రమం చేపడతారన్నారు. మూడున్నర సంవత్సరాల కాలంలో పార్టీలు చూడకుండా, రాజకీయాలు చూడకుండా అందరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. కావున 7 నుంచి జరిగే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు బాబూ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, ఎంపిపి సుర్ల రాజేశ్వరి, మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, ఎంపిపి సుర్గ రాజేశ్వరి, మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, నర్సీపట్నంమండల వైసిపి అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్ దాటేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించండి

## అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న రైల్వేశాఖ అధికారులు, సిబ్బంది



అరకులోయ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

రైల్వే ట్రాక్ దాటేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, అడ్డదారి విధానం ప్రాణానికి హానికరమని తెలియజేస్తూ అరకులోయ రైల్వే శాఖ సీఐ మహేష్ ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్‌కు సమీపంలో ఉన్న గ్రామాల వద్ద అవగాహన సదస్సులు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా బుధవారం అరకు రైల్వే శాఖ పరిధిలోకి వచ్చే అడపవలస, అరకు, గోరాపూర్ తదితర ప్రాంతాల్లోని రైల్వే ట్రాక్‌కు సమీపంలో ఉన్న గ్రామాల ప్రజల వద్దకు వెళ్లి ప్రమాదాల గురించి వివరించి అప్రమత్తంగా వ్యవహరించాలని సదస్సులు నిర్వహించారు. అడ్డదారి విధానం ప్రాణానికి హానికరమని, అతిక్రమణను నివారించాలని అలాగే తుంటర్లు రైల్వే శాఖకు నష్టం చేకూర్చే పనులు చేయకూడదని, అలా చేస్తే రైల్వే శాఖ తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారని అధికారులు సదస్సుల్లో హెచ్చరించారు. అవగాహన సదస్సుల్లో ఏఎస్ఐలు ఆర్.మోహన్, కె.రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తేదీలోగా ఆధార్ కార్డులు లేని వారి వివరాలు సేకరించండి: ఎంపీడీవో సీతయ్య



చింతపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలలో నివాసం ఉంటున్న గిరిజనులు ఆధార్ కార్డు లేని సచివాలయం పరిధిలో గుర్తించి ఈ నెల 10వ తేదీలోగా సమర్పించాలని ఎంపీడీవో లాలం సీతయ్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు ఈ నెల 10న ఆధార్ కార్డు లేని వ్యక్తుల సమాచారంపై సచివాలయం కార్యదర్శులు, పంచాయితీ కార్యదర్శులతో మండల పరిషత్ సమావేశం మందిరంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరుగుతుందని, గ్రామ వాలంటీర్ల ద్వారా ఆధార్ కార్డులేని వ్యక్తుల వివరాలు సేకరించి సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఆధార్ కార్డు లేని వ్యక్తుల వివరాలు గూగుల్ లింక్, ఎక్సెల్ సీట్‌లో పేర్లు నమోదు చేసి పంపించాలని ఆయన తెలిపారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన కలెక్టర్ సబ్ కలెక్టర్, అధికారులు



పాడేరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

భారతదేశ మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఇన్‌చార్జి పిఓ వి.అభిషేక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం అభ్యున్నతిలోకి తీసుకుని రావడానికి అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. సబ్ కలెక్టర్, ఇన్‌చార్జి పిఓ వి.అభిషేక్ మాట్లాడుతూ ఏపనినైనా దానిమీద గౌరవంతో సక్రమంగా పనిచేస్తే అది మన గౌరవాన్ని పెంచుతుందని బాబూ జగ్జీవన్‌రామ్ అన్నారని, ఆదర్శనీయుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఎల్‌డి ఎం.రవితేజ, పౌర సరఫరాల డిఎం బి.గణేష్, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి.ఎస్. ప్రభాకరరావు, డిఎస్ఓ, ఎల్.అప్పారావు, కలెక్టర్ కార్యాలయం అధికారులు ఐటిడిఏ, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి



యలమంచిలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

స్వతంత్ర పోరాట సమయంలో జాతిపిత గాంధీతో కలిసి స్వతంత్ర సమరంలో పాల్గొన్న వారిలో బాబు జగజ్జీవన్ రామ్ ఏం లేని కృషి చేశారని తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారని యలమంచిలి ఎమ్మెల్యే అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, అనంతరం మాట్లాడుతూ భారతావని కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సి పల్ కమిషనర్ తోట కృష్ణవేణి, తహశీల్దార్ రాణి అమ్మాజీ, ఎంపీపీ గోవిందు, మున్సిపల్ వైస్‌చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎర్రయ్య దొర, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మల్ల కొండబాబు, మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరో 20సం.లు జగన్‌నే ముఖ్యమంత్రి : ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు




యలమంచిలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ కాలనీ సచివాలయం ఎనిమిదవ వార్డులో బుధవారం ఎమ్మెల్యేలు యువి రమణమూర్తి రాజు మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పర్యటించారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు గడపగడపకు పర్యటిస్తూ ఈ నాలుగు సంవత్సరాలలో మొత్తం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి కుటుంబానికి ఎంతవరకు సంక్షేమ పథ కాలు అందాయి వాటి వివరాలను వివరించారు. ఇంకా ఎవరైనా ఉంటే వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. అనంతరం వాటి ఎనిమిదిలో ప్రతి ఇంటికి తిరుగుతూ వారికే ఏమన్నా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా జగనన్న ప్రభుత్వంలో మాకు అన్ని సక్రమంగా ఉన్నాయని నేను ఎంతో సంతోషంగా ఉన్నామని వార్డు ప్రజలు తెలిపారు. ప్రభుత్వ అధికారులు తహశీల్దార్ రాణి అమ్మాజీ మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి మున్సిపల్ డిఈ వీరయ్య మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి అధికారి శ్రీనివాసరావు మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త ఎంపీపీ బోదుపు గోవిందు వార్డు కౌన్సిలర్లు జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ. కొటారు వెంకటేశ్వరరావు (కొండబాబు), ఉప్పలూరు కిరణ్ కుమార్, టౌన్ ఎస్ఐ పాపినాయుడు, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు ఎర్రయ్య దొర, వైఎస్ఆర్సిపి రూరల్ అధ్యక్షులు త్రినాథ్, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూత్ స్వశక్తి కారణ అభియాన్ కార్యక్రమం ద్వారా పది రోజులు కమిటీలు వేయాలని పిలుపు

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు

రంపచోడవరం, మార్చి 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ బీజేపీ బూతు స్వశక్తి కారణ అభియాన్ కార్యాచరణ రంపచోడవరం అసెంబ్లీ కన్వీనర్ ఈక బుల్లి కొండయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిధి బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు సమక్షణ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి మధుకర్, ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రతి నాయకులు, కార్యకర్తల, పార్టీ కార్యాలయం, ప్రధాన కుడిలో పార్టీ జెండాలు ఎగర వేయాలని పిలుపు నిచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, జాతీయ గిరిజన మోర్చా ఉపా ధ్యక్షులు కెవి సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, రాష్ట్ర ఎస్టీ మోర్చా కోశాధికారి బివి భారతీ, సీనియర్ నాయకులు నోములు రామారావు, జిల్లా ప్రధాన కార్య దర్శి కారం వెంకయ్య, జిల్లా కార్యదర్శి, ఉపాధ్యక్షులు శోలో బజ్జురెడ్డి, సప్నాకుమారి, ప్రసాద్, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు అశోక్ కుమార్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి తం గుల సత్యవతి, కుంజ సత్యనారాయణమ్మ, పాపయమ్మ, 11 మండల అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎపిటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి



పాడేరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రావుల జగన్‌మోహన రావు అధ్యక్షతన పాడేరు జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి బాబు జగజ్జీవ రామ్ జయంతి ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తమారాన త్రినాథ్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.వెంకటపతి రాజు (వేణు) పాల్గొని జగజ్జీవన్ రామ్ అట్టడుగు వర్గాల హక్కులు గురించి పోరాటం చేసిన మహనీయుడు అని సామాన్య కుటుంబంలో పుట్టి అతి పిన్న వయసులోనే శాసన సభ్యులు చేరి భారత దేశం తొలి ఉప ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కె.ధనుర్జయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎ.శ్యాంసుందర్, బి.చిన్నారావు, కె.సూర్యకుమారి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.పోతురాజు, జి.ఈశ్వరరావు, జి.ప్రసాద్ దొర, పి.బాబురావు, బి.సొంబాబు, ఎస్.శాంత కుమారి, రాష్ట్ర కార్యదర్శి జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఏకలవ్యలో ప్రవేశాలకు ఆహ్వానం

పాడేరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాల్లో ఉన్నత ప్రమాణాలతో విద్య అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసింది. ఈ విద్యాలయాల్లో నవోదయ పాఠశాల తరహాలో సి.బి.ఎస్.ఈ సిలబస్ బోధిస్తారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ఐటిడిఏ పి.ఓ.ఆర్.గోపాలకృష్ణ బుధవారం పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఆరో తరగతితో పాటు 7,8,9 తరగతుల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే బాలబాలికలు జిల్లాలోని ఏదైనా ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2022-23 విద్యా సంవత్సరంలో అయిదో తరగతి చదివి ఉండాలి. విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్ 4 ప్రకారం ఇంటి వద్దనే అయిదో తరగతి చదివిన వారు కూడా అర్హులే. దీనిపై విద్యార్థి తల్లిదండ్రులు/సంరక్షకులు డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులు సైతం రాత పరీక్షకు అర్హులేనని ఆరో తరగతిలో ప్రవేశాలకు 10 నుంచి 13 ఏళ్ల లోపు వయసు ఉండాలి. ఏడో తరగతికి 11 నుంచి 14, ఎనిమిదికి 12 నుంచి 15, తొమ్మిదికి 13 నుంచి 16 సంవత్సరాలలోపు వయసు ఉండాలి. విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకుల వార్షిక ఆదాయం రూ.లక్షకు మించకూడదు. దరఖాస్తు గడువు ఈనెల 15వరకు, రాత పరీక్ష 30 ఏప్రిల్, మెరిట్ జాబితా 10మే, అర్హుల జాబితా 17మే అని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ పిఓ గోపాలకృష్ణ కోరారు.

## బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు



మాధవధార, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయం నందు బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిటిసి రాజారత్నం మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ ఉన్నతమైన పదవులను చేపట్టారని తెలిపారు. అందరికీ ఆయన స్ఫూర్తిదాయకం అని తెలిపారు. ఆర్.టి.ఓ ఆర్.సి.హెచ్ శ్రీనివాస్, మోటారు వాహన తనిఖీ అధికారులు బాలాజీరావు, సత్యం నాయుడు, రోఖీ మున్నిషా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతంలో హ్యాకథాన్-2023 ప్రారంభం



మాధవధార, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాల, ప్రముఖ వెబ్ డెవలప్‌మెంట్ కంపెనీ బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ సంయుక్తంగా హ్యాకథాన్-2023ను అట్టహాసంగా ప్రారంభించారు. ఇది జాతీయ స్థాయిలో జరిగే టెక్నికల్ సింపోజియం సీతం హ్యాకథాన్-2023 స్మార్ట్ విజయనగరం అనే నేపథ్యంతో జరగనుంది. ఈ కళాశాలలో ప్రతి సంవత్సరం జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం, టెస్లా ఇన్నొవేషన్ ప్రాజెక్ట్ పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ సంవత్సరం హ్యాకథాన్-2023 నిర్వహించబడుతుంది. జె.ఎన్.టి.యు గురజాడ విజయనగరం ఉప కులపతి ఆచార్య డా.వెంకటసుబ్బయ్య, సత్య విద్య సంస్థల సెక్రటరీ, కరెస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మీ ప్రారంభించారు. స్కీమా టెక్ సి.ఇ.ఓ నాయుడు సుంకరి, బ్రెయిన్ ఓ విజన్ సి.ఇ.ఓ గణేష్ నాగ్, ఎందరో నిపుణులు పాల్గొని విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్నారు. కళాశాల డైరెక్టర్ డా.ఎం. శశిభూషణ్ రావు మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి పాల్గొనే విద్యార్థుల మధ్య విన్నూతనమైన ఆలోచనలు, చురుకైన సృజనాత్మక చర్చలు, సమకాలీన ఆలోచనలు విద్యార్థులలో తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ ప్రతి ఏటా సీతం టెక్నికల్ ఫెస్ట్‌లో అనేక జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొని వారి ఆలోచనలను మరింత మెరుగు పర్చుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. ఆచార్య డా.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఎన్నో విభిన్నమైన ఆలోచనలతో సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. గణేష్ నాగ్ మాట్లాడుతూ క్యాంప్ ఫైర్, టంగ్ ట్విస్టర్స్, ధామ్మరస్, బెస్ట్ డైలాగ్ డెలివరి, దుంబ్ చారదేశ్, క్విజ్‌లు, ఆన్‌లైన్ గేమింగ్, గ్రూప్ డిస్కషన్, ఇతర స్పాట్ ఈవెంట్‌లు నిర్వహిస్తామని చెప్పారు. నాయుడు సుంకరి మాట్లాడుతూ విద్యార్థులు సమకాలీన విషయాలు పట్ల అవగాహన ఉండాలని, దానికి తగట్టుగా నూతన సాంకేతిక సంబంధమైన కోర్సులను నేర్చుకోవాలని తెలిపారు. కన్వీనర్‌గా సి.ఎస్.ఇ.విభాగాధిపతి డా.జి.వేణు మాధవ రావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబుని కలిసిన సనపల



మాధవధార, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

టిడిపి జోన్ వన్ సమీక్ష నిమిత్తం హైదరాబాదు నుండి విశాఖపట్నం వచ్చిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని 51వ వార్డు తెలుగు దేశ సీనియర్ నాయకులు సనపల కీర్తి బుధవారం విమానాశ్రయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2024లో విజయం సాధించడానికి ప్రతీ కార్యకర్త శ్రమించాలని కీర్తికి తదితరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ హెూంమంత్రి చిన్న రాజప్ప పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు విశాఖపట్నం నగర అధ్యక్షుడు పల్ల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## భారత అమూల్య రత్న డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి


### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు



మాధవధార, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్‌రామ్‌ను స్మరించడం అంటే దేశ స్వతంత్ర, సామాజిక ఉద్యమాల సమునత ఘట్టాలను గుర్తు చేసుకోవడమే అని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు అన్నారు. గుడ్డి ద్వేషాలు, అంధ విశ్వాసాలు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా సామజిక సంస్కారణోద్యమాలలో ఆయన విశిష్టమైన స్థానాన్ని పదిలపరుచుకున్నారని మూల వెంకట్రావు అన్నారు. జగ్జీవన్ నాయకత్వం, వ్యక్తిత్వం అందించిన సేవలు, భారత ప్రజాస్వామిక వ్యవస్థలలో మహా బలాన్ని చేకూర్చి పెట్టాయని భారత కార్మిక చట్టాలకు జగ్జీవన్‌రామ్‌ను జనకునిగా కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు అన్నారు.

## నేడు కూనవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం



కూనవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

కూనవరంలో గురువారం 6న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రంపచోడవరం శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి ప్రారంభించనున్నారు. నూతనంగా మంజూరైన పీహెచ్సీని పాత ఆసుపత్రి భవనంలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఎడిషనల్ డిఎంహెచ్ఓ డా.పుల్లయ్య తెలిపారు. ఈ పీహెచ్సీలో ఇద్దరు డాక్టర్లతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది ఉంటారని తెలిపారు. సుమారు 15 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు. ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్లు ఉంటారని తెలిపారు. మందుల కొరత ఉండదని, క్రమక్రమంగా అన్ని సర్దుబాటు కాగలవని వివరించారు. ఇదిలా ఉండగా పిహెచ్సి ఏర్పాటు కావడం వలన పలు గ్రామాల ప్రజలకు వైద్యం మరింత అందుబాటులోకి రానుంది.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు



రంపచోడవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నారాయణ గిరిపై వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజులు పాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా తెల్ల వారు జామున స్వామివారికి ఉత్సవారంభ స్నపనం అనంతరం సామూహిక శ్రీ విష్ణు సహస్రనామార్చన అనంతరం శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం మృత్సం గ్రహణం అంకురార్పణ అనంతరం నివేదన తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించారు. మొదటిరోజు పసుపు దంచుట శ్రీ స్వామివారిని పెండ్లి కుమారుని చేయుట అమ్మవారిని పెండ్లి కుమార్తెను చేయుట పందిరిరాట వేశారు. ఆలయంలో తదితర వైదీక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# సంక్షేమ పథకాలే వైకాపాకు రక్షణ కవచం

– ఎమ్మెల్యే కడుబండి



శృంగవరపుకోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : సంక్షేమ పథకాలే వైసీపీకు రక్షణ కవచంగా మారుతాయని రానున్న ఎన్నికల్లో వైసీపీపార్టీ మళ్లీ అధికారం చేపడుతుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో "మానమ్మకం నువ్వే జగన్" కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గృహసారధులకు అవగాహన, కిట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడుబండి పాల్గొని మాట్లాడుతూ సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు మరింత లోతుగా వివరించాలని తెలిపారు. రానున్న ఎన్నికల్లో గృహసారధులే వైసీపీ విజయానికి సారధులుగా ముందుండి నడిపించాలని అందుకు నిరంతరం కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా వెంకటరమణపేట గ్రామంలో కూడా "మానమ్మకం నువ్వే జగన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ఎంపీపీలు ఇందుకూరి సుధారాజు, పినిశెట్టి వెంకటరమణ, వెంకటరమణపేట సర్పంచ్ రామకోటి,పోతనాపల్లి సర్పంచ్ వెంకటరావు,ఎంపీటీసీ రామచంద్రుడు, వైస్ సర్పంచ్ మొపాడ కుమార్, సచివాలయ సిబ్బంది, గృహసారధులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# కొత్తవలస పీఎస్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



కొత్తవలస, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : కొత్తవలస పీఎస్‌ను ఆకస్మికంగా సందర్శించి, స్టేషను ప్రాంగణాన్ని పరిశీలించి, రికార్డులు, సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. అనంతరం, పోలీసు సిబ్బంది, మహిళా సంరక్షణ పోలీసులతో జిల్లా ఎస్పీ మమేకమై, వారి సమస్యలు అడిగి తెలుసు కుని, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. దేశపాత్రునిపాలెం గ్రామ యువతకు కమ్యూనిటీ పోలీసింగులో భాగంగా వాలీబాల్, క్రికెట్ కిట్స్ పంపిణీ చేశారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని, స్టేషన్ వచ్చిన బాధితుల సమస్యలు సావధానంగా విని, వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, న్యాయ స్థానాలు నుంచి త్వరితగతిన సీసి నంబర్ల పొందాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస సిఐ బాల సూర్యారావు, ఎస్ఐలు దేవి, వెంకటేశ్వరరావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు



సాలూరు, ఏప్రిల్5 (ప్రభాతవార్త) : సాలూరు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం డిప్యూటీ సీఎం రాజన్నదొర నివాసం వద్ద ఉన్న క్యాంప్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి అందరూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ చిన్న గ్రామంలో జన్మించారని, చిన్నప్పుడు నుండే నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి అని తెలిపారు. నెహ్రూ ప్రధానమంత్రి హయాంలో తాత్కాలిక క్యాబినెట్ నుండి 30 సంవత్సరాల క్యాబినెట్లో వివిధ శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. 1971లో రెండో పాక్ యుద్ధంలో రక్షణ మంత్రిగా పనిచేసి విజయానికి తోడ్పడిన వ్యక్తి బాబుజగ్జీవన్ అని స్పష్టం చేశారు. కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు జర్జాపు. ఈశ్వరరావు, గిరి రఘు, రాపాక మాధవరావు, పప్పల లక్ష్మణ, పిరిడి రామకృష్ణ, హరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# 870 లీటర్ల నాటు సారా స్వాధీనం


– ద్విచక్ర వాహనం స్వాదీనం, ఒకరు అరెస్టు

– మరో ఐదుగురిపై కేసు నమోదు



పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : మన్యం జిల్లా ఎస్పీ విద్యాసాగర్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర ఆధ్వర్యంలో మండలంలో బొడ్డవలస గ్రామంలో నాటు సారా అమ్ముతున్న పీడిక అప్పన్న అను వ్యక్తిని అదుపులోకి తీసుకుని 510 లీటర్ల నాటు సారాతో పాటు ద్విచక్ర వాహనంను సీజ్ చేసి, విచారణలో అక్రమంగా సారా సరఫరా చేస్తున్న ఒడిషా రాష్ట్రం జగ్గుడా గ్రామానికి చెందిన కద్రక రామన్నపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పార్వతీపురం ఈయస్టీఫ్ టీమ్ మరియు ఏపీయస్పి టీమ్ సంయుక్తంగా పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామ సమీపంలో దాడులు జరిపి 360 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, అదే గ్రామానికి చెందిన బంగారి.వెంకట్, సిరిపురపు. ప్రశాంత్, బంగారి ఆర్జున్, ఎ.తవుడు నాటుసారా సరఫరాదారుడు ఒడిశా రాష్ట్రం చోరిపల్లి గ్రామానికి చెందిన బాలు ఏబల్లులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సబ్ ఇన్‌స్పెక్టర్లు శేఖరం, రమణ, రాజశేఖర్, ఏపీఎస్పి సిబ్బంది, ఎస్ఈబి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి పంచమ వార్షికోత్సవం



దత్తరాజేరు, ఏప్రిల్ 5 ప్రభాతవాకర్త : మండలంలో దత్తి గ్రామంలోని శుక్ర వారం శ్రీదేవి భూదేవి శ్రీవెంకటేశ్వర స్వామి ఐదో పంచమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త పెంకి తిరుపతినాయుడు లక్ష్మీ దంపతులు తెలిపారు. ఆలయ అర్చకులు కంచాడ హరికృష్ణ మాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు 108 కళాశాలతో స్వామి వారికి పంచామృతా అభిషేకం జరుగుతుందని తెలిపారు. అనంతరం పూజలు హోమాలు శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులందరూ పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా స్వామివారిని పల్లకి సేవలో ఊరేగించడం జరుగుతుందన్నారు. ఈ ఆలయంలో మహారాజ గోపుర నిర్మాణం జరుగుతుంది కాబట్టి నిర్మాణానికి భక్తులు ఎవరైనా విరాళాలు ఇచ్చినట్లయితే ఆలయ ధర్మకర్తను సంప్రదించాలని కోరారు.

# 'జగనన్నే మా భవిష్యత్తు'ను విజయవంతం చేయండి

– ఎమ్మెల్యే శంబంగి



తెర్లాం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : జగనన్నే మా భవిష్యత్ ప్రచార కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు,గృహసారధులు స్థానిక నాయకులంతా చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం మండల జేసిఎస్ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు,స్థానిక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఏప్రిల్ 7వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమంపై వైఎస్సార్ నేతలకు, పార్టీ శ్రేణులకు, సచివాలయ కన్వీనర్లకు, గృహసారథులకు, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం కన్వీనర్లు గృహసారథులు, వాలంటీర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి 15 నుంచి 20 నిమిషాల పాటు కేటాయించి వారితో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు,అభివృద్ధి పనులను వివరించాలన్నారు. ఏప్రిల్ 7వ తేదీన ప్రతి సచివాలయ పరిధిలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, స్థానిక నాయకులు కలిసి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చెపేన సత్యనారాయణ,జడ్పిటిసి ప్రతినిధి గర్బాపు రామారావు,నర్సుపల్లి బాబ్జిరావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నేటి తరం మహనీయుల బాటలో పయనించాలి

– బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో కలెక్టర్ ఎ.సూర్యకుమారి



విజయనగరంటౌన్, ఏప్రిల్5 (ప్రభాత వార్త) : నేటి తరం యువత, విద్యార్థులు మహనీయుల జీవిత విశేషాలను తెలుసుకోవాలని.. అర్థం చేసుకోవాలని వారు ఆచరించిన, అనుసరించిన మార్గాల్లో పయనించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ రఘురాజు, జిల్లా రెవెన్యూ అధికారి, ఇతర జిల్లా స్థాయి అధికారులతో కలిసి ఆమె బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల జీవిత పాఠాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వారి మాదిరిగా సమాజానికి సేవ చేయాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహను కలిగి ఉండాలన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ లాంటి మహోన్నతమైన వ్యక్తుల గురించి ప్రసంగాలు కాకుండా ఆయన పాటించిన విధానాలను, పద్ధతులను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సామాజిక చైతన్యం కలిగి ముందుకు సాగాలని సూచించారు.

**చదువే అసలైన ఆయుధం :**

జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నా.. సామాజిక చైతన్యం తీసుకురావాలన్నా చదువే అసలైన ఆయుధమని విశిష్ట అతిథి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల వారికి ఎన్నో రకాల సేవలందించారని, సమన్యాయం పాటించారని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో ఎక్కడా కూడా బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం లేదని ప్రభుత్వం వారు స్థలం కేటాయించినట్లయితే ఆ మహనీయుడి విగ్రహాన్ని సంఘ నాయకులతో కలిసి ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా రఘు రాజు అన్నారు. జయంతి వేడుకల్లో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, జిల్లా పరిషత్ సీఈవో అశోక్ కుమార్, మెప్మా పీడీ సుధాకర్, దళిత సంఘ నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ రఘురాజుతో పాటు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, జడ్పీ సీఈవో అశోక్ కుమార్, మెప్మా పీడీ సుధాకర్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రత్నం, ఆ శాఖ అధికారులు, సిబ్బంది, ఇతర విభాగాల అధికారులు, పలువురు దళిత సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసరా ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి



పార్వతీపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : ఆసరా పథకం ద్వారా మహళలకు ఆర్థిక సహాయం అందించి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడినట్లు ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. బుధవారం ఉదయం జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆసరా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నారని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారునికే అందిస్తున్నట్లు తెలిపారు. మూడు విడతలలో 15కోట్ల 46 లక్షలరూపాయలు చెల్లించినట్లు తెలిపారు. అందులో మొదటి విడతగా 5.91 కోట్లరూపాయలు, రెండవ విడతలో 5.94 కోట్ల రూపాయలు అందజేయగా మూడవ విడతగా 826 సంఘాల 8288 సభ్యులకు 5.94 కోట్ల రూపాయలను అందిస్తున్నట్లు తెలిపారు. బకాయి ఉన్న మిగిలిన మొత్తాన్ని నాలుగో విడతలో చెల్లించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ చైర్మన్ బోను గౌరీశ్వరి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు బహుళ జాతి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని వ్యాపారాభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఆసరా రుణం చెల్లింపు చెక్కును లబ్ధిదారులకు అందించి, ముఖ్యమంత్రి ఫోటోకు పాలాభిషేకం చేశారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం పోస్టర్‌ను లబ్ధిదారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మాజీ శాసనసభ్యురాలు శోభా హైమావతి, మున్సిపల్ కమీషనరు జె.రామప్పలనాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కార్పొరేటర్లు, మెప్మా అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాళికామాత ఆలయానికి లక్ష విరాళం



విజయనగరం, ఏప్రిల్5 (ప్రభాత వార్త) : దాసన్నపేట రింగ్ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ కాళికా మాత ఆలయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిళ్లా విజయకుమార్ బుధవారం లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఆలయ పెద్దలు, కమిటీ సభ్యులు అభ్యర్థన మేరకు విజయ్ కుమార్ ఆలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి విరాళాన్ని అందజేశారు. ఆలయ పెద్దలు, దేవాలయ పూజారులు ఇచ్చిన విరాళానికి హర్షం వ్యక్తం చేసి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట లీలాప్రసాద్, సాధునపల్లి వెంకటరావు, ప్రభాస్ శ్రీను, పంతులు శ్రీను, లక్ష్మణరావు, ఆలయ పూజారి ఆదిత్య పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



బొబ్బిలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబినాయన, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, విద్యుత్ సిజిఎం మషిలామణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, భారత పార్లమెంట్‌లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు చేశారన్నారు. అటువంటి స్వర్గీయ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఆ మహానుబావుడు జ్ఞాపకాలు మననం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆసరాతో అక్కచెల్లమ్మలను ఆదుకుంది జగన్ సర్కారే



గరివిడి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : ఆసరాతో అక్కచెల్లమ్మలను ఆదుకుంది జగనన్నేనని జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. రాబోయే ఎన్నికల్లో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి మహిళాలోకం అండగా నిలిచి ఆశీర్వదించాలని ఆయన కోరారు. బుధవారం గరివిడిలో 13,099 మంది వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులకు 7.91 కోట్ల చెక్కుల పంపిణీ చేసిన ఆయన అనంతరం జరిగిన అశేష మహిళా లోకాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతీ మహిళ జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి, ఆదర్శ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఎగలుపించుకునే గురుతర బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. పేదవాని ఆకలి తీర్చే ప్రభుత్వానికి ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే సిఎంగా నిలిచే జగనన్నను ప్రతీ పౌరుడు గుర్తుంచుకోవాలన్నారు. మహిళా సాధికారతకై పాటుపడే జగన్మోహన్‌రెడ్డిపై ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేయడం విచారకరమన్నారు. నేరుగా మహిళల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి సర్కార్‌పై ప్రతిపక్షాలు విమర్శలు చేయడంపై మజ్జి శ్రీనివాసరావు విరుచుకుపడ్డారు. మూడోవిడత ఆసరా సంబరాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వైకాపా శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. కాగా జాతీయ అంధత్వ, దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వనివారణ సంస్థ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందించే కళ్లద్దాల పంపిణీ జడ్పీఛైర్మన్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పి.డి కల్యాణ చక్రవర్తి, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఎఎంసి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వెస్సార్‌క్రాంతి పథం ఎంపిఎం లోపింటి పద్మ, ఎర్నాయుడు, ఎంపిడిఓ గొర్లె బాస్కరరావు, కృష్ణమూర్తి, కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల కుమారి, వైకాపా నాయకులు కొణిశి కృష్ణంనాయుడు, గేదెల ఆదినారాయణ, ముల్లు రాంబాబు, బమ్మిడి అప్పలస్వామి, లెంక శ్రీరాములునాయుడు, వైస్ ఎంపిపి గుడివాడ వెంకట శ్రీరాములునాయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

25 Glorious years

వార్త

గురువారం, 06 ఏప్రిల్ 2023

# 7 నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'

– డిప్యూటి స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి



విజయనగరం, ఏప్రిల్5 (ప్రభాత వార్త) : ఈనెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. ఈ నాలుగేళ్ల పాలనలో తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి.. వారి అభిప్రాయాలను తెలుసుకుంటామన్నారు. ప్రజలకు ఇంకేమైనా అవసరాలను తీర్చాల్సి ఉందా? అన్న విషయాలను కూడా గుర్తిస్తామని తెలిపారు. బుధవారం విజయనగరంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ 14 రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ తరఫున నియమతులైన గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు ఇందులో భాగస్వామ్యమవుతారని వివరించారు. గత ప్రభుత్వాలకు, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. పేద ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, ఇతర కనీస అవసరాలు తీర్చేందుకు ఏ ప్రభుత్వమైనా సంక్షేమ పథకాల కోసం కొంత మొత్తాన్ని వెచ్చిస్తుందని చెప్పారు. ఆనాడు దివంగత వైఎస్, చంద్రబాబు హయంలోనూ ఇవి జరిగాయని, జగన్ ప్రభుత్వం ఒక్కటే కొత్తగా పెట్టినదేమీ కాదని తెలిపారు. నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని, అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే లబ్ధిని అందజేస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వంపై పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకే తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్రం దివాలా తీస్తోందని, శ్రీలంక మాదిరి అయిపోతుందని వారి అనుకూల మీడియా ద్వారా దుష్ప్రచారాలు చేస్తూ, ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, లంచగొండితనాన్ని అదుపు చేశామని, మౌలిక సదుపాయాలు కల్పించామని.. అందుకే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నామని చెప్పారు.

# 'జగనన్న మా భవిష్యత్' కిట్లు పంపిణీ



గుర్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : మండలంలో పలుగ్రామాల్లో జగనన్న మా భవిషత్తు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, వైసిపి యువ నేత పొట్నూరు సన్యాసి నాయుడు, డీఎల్‌డిఎ చైర్మెన్ బంగారు నాయుడు పాల్గొని మాట్లాడారు. బుధవారం తెట్టంగి, పొలయవలస, పల్లిగండ్రేడు తదితర గ్రామాల్లో పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 7 నుంచి 20వ తేదీ వరకు 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం జరగనున్నదని తెలిపారు. సచివాలయ కన్వీనర్లను ఎప్పటికప్పుడు సమన్వయం చేసి జేసీయస్ మండల ఇన్‌ఛార్జులు సైతం 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో పూర్తిస్థాయిలో భాగస్వాములవుతారు అని అన్నారు. గృహ సారధులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి జగనన్న స్టిక్కర్ను అంటిం చాలని సూచించారు. జగనన్నకు మద్దతు తెలిపే ప్రతి కుటుంబం 8296082960 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చే విధంగా గృహసారథులు కృషి చేయాలని కోరారు.గత ప్రభుత్వం కంటే మన ప్రభుత్వ పాలనలో ప్రజలకు మరింత మంచి జరుగుతుంది అని కరపత్రాన్ని చదివి వివరించి దానిని ఇంటింటికి అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల జేసీ ఎస్ కన్వీనర్ బెల్లాన బంగారు నాయుడు, జడ్పీటీసీ శీర అప్పల నాయుడు ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతి, బోళ్ళ సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యవసాయ డైరెక్టర్ కే%శీ%గువ మధుసూదన్ రావు, మండల నాయకులు స్వామి నాయుడు, మొల్లి అప్పన్న,సర్పంచ్లు, వైస్ సర్పంచులు, ఎంపీటీసీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు...**

# మేయర్... మేనేజర్ తప్ప శాఖాధిపతులు గైర్హాజరు



విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగిన భారతమాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలకు నగరపాలక సంస్థ శాఖాధిపతులు గైర్హాజరయ్యారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి పాల్గొన్న ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాదరావు తప్ప మిగతా శాఖాధిపతులు డుమ్మా కొట్టారు. దీంతో మేయర్ విజయలక్ష్మి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అందరికీ పనులు ఉన్నాయి. నాకే పనులు ఉండవంటూ మండిపడ్డారు. ప్రభుత్వం నిర్వహించిన అధికారిక కార్యక్రమాలకు అధికారులు హాజరు కాకపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించగా నగరపాలక సంస్థ అధికారులు తమకేమీ పట్లనట్లుగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ విజయలక్ష్మి కనీసం ప్రోటోకాల్ ఇవ్వని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనే తీరిక అధికారులకు లేకపోవడం పట్ల విజయలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. బాబుజగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, అకౌంట్స్ అధికారి రోజావెంకట లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చల్లా రాము



నెల్లిమర్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ గ్రామానికి చెందిన వెయిట్ లిఫ్టింగ్ సీనియర్ క్రీడాకారుడు, శిక్షకుడు చల్లా ఎన్నికయ్యారు. ఏలూరులో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలో రాముకు ఈ పదవి లభించింది. రాము రాష్ట్ర కమిటిలో ఎన్నికవడం పట్ల డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి, బి.లక్ష్మి, కోచ్ ఎం.శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ఖాదర్ బాబా దర్బార్‌లో.. రంజాన్ మాస 13వ రోజు ఇఫ్తార్..



విజయనగరం, ఏప్రిల్ 5 (ప్రభాత వార్త) : పవిత్ర రంజాన్ మాస దశమ ఉపవాస దినాన్ని పురస్కరించుకుని హజరత్ ఖాదర్ బాబా ఔలియా దర్గా దర్బార్ షరీఫ్‌లో బుధవారం సాయంత్రం 13వ రోజు 'ఇఫ్తియార్ లంగర్' ఘనంగా జరిగింది. సూఫీ సద్గురు సెహన్‌షా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ ఔలియా బాబా వారి ఛాన్‌కా తేరవీ సందర్భంగా జప్తి చేసుకుంటూ వారి తనయులు, దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డా.ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు) ప్రేమ పూర్వక ఇఫ్తార్ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఖాదర్ బాబా అన్న ప్రసాదాన్ని అందించారు.

### జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో

## అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలి



**దత్తిరాజేరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం వంగర, దత్తిరాజేరు, పెదకాద, ఇంగిలా పల్లి గ్రామంలో జగనన్న చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియ జేయాలని మండలపార్టీ అధ్యక్షుడు కడుబండి రమేష్ నాయుడు, జెసిఎస్ కన్వీనర్ ఫణీంద్ర గ్రామ సచివాలయాలకు వెళ్లి సచివాలయ కన్వీనర్లకు గృహ సారథులకు వాలంటీర్లకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం గురించి వివరించి కిట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రమేష్ మాట్లాడుతూ కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లు ప్రతి గడప వద్దకు వెళ్లి జగన్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, పథకాలు పూర్తిగా ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి గల వ్యత్యాసం తెలియజేసి వారికి క్షుణ్ణంగా చెప్పి మళ్లీ జగన్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే మరింత అభివృద్ధి పథకాలు మీఇంటికి వస్తాయని చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, జిల్లా టెలికం మెంబర్. చిరంజీవి, సర్పంచ్ నారాయణ అప్పలనాయుడు, వైయస్సార్ నాయకులు సామిరెడ్డి ఈశ్వరరావు కుమార్ నాయుడు, మజ్జి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఆశీలు ధరలకు రెక్కలొచ్చాయ్!



**రాజాం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఏ ఒక్క వ్యాపారం తలపెట్టిన ముందుగా ఆశీలు ధరలను గమనించి, ముందుకు రండని చెబుతున్నారు వ్యాపారస్తులు. ఎందుకంటే ఇక్కడ కూరగాయల బుట్టలు నుండి మొదలుకొని తోపుడు బళ్లు, టిఫిన్ దుకాణాలు, వ్యాపారస్తుల నుండి, చివరకు వాహనాలకు దగ్గర నుండి కూడా ఇలా ప్రతి వ్యాపారస్తుల దగ్గర నుండి ఆశీలు రూపంలో భారీగా వసూళ్లు చేస్తున్నారు. ఒకప్పుడు 1.50 నుండి 5 రూపాయలు ఉండేది, 5 రూపాయల నుండి 10 రూపాయలు చేశారు. ఇప్పుడైతే ఏకంగా 20 రూపాయలు చేసేశారు. మాకు వ్యాపారం అవ్వకపోయినా ప్రతిరోజు ముక్కు పిండి 20 రూపాయలు వసూలు చేస్తున్నారని, కట్టకపోతే వ్యాపారం చేయనివ్వట్లేదు ఇదేం కర్మ అంటూ తప్పక కట్టవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు చొరవ చేసుకుని పెంచిన ఆశీలు ధరలను తగ్గించాలని రాజాం వర్తక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## పగడాలమ్మ జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు





**సంతకవిటి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండలంలో జావాం గ్రామంలో వెలసి ఉన్న పగడాలమ్మ జాతరకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ 24 వార్షికోత్సవ పురస్కరించుకొని ఈనెల ఏడు నుంచి తొమ్మిదో తేదీ వరకు అత్యంత వైభవంగా జాతర నిర్వహిస్తున్నట్లు వారన్నారు. కుంకుమ పూజలతో ఈ జాతర మొక్కులు చెల్లింపులతో ముగుస్తుంది. 7 తేదీన ఉదయం ప్రత్యేక పూజలు తర్వాత సాయంత్రం తిరుపతిరావు శివ కుమారులు బృందంతో సారంగదరియా రేలారే రేలా ప్రోగ్రాం, ఎనిమిదో తేదీన ఉదయం పేరంటాల దర్శనం కల్పిస్తారు. అదే రోజు సాయంత్రం విశాఖపట్నం బాలు రైడర్స్ వారి డాన్స్ బేబీ డాన్స్ ఈవెంట్ ఉంటుంది. 9వ తేదీ ఉదయం ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లింపులు ఉంటాయి. రాత్రి 9 గంటలకు సత్యహరిశ్చంద్ర నాటకం ఉంటుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బంది ఉండకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర నేపథ్యంలో ఈనెల 7 నుంచి రెండు రోజులు పాటు ఉత్తరాంధ్ర వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. ఆటల పోటీలకు ఎటువంటి రుసుము లేదని చెప్పారు.

## రోడ్డుపై వ్యాపారం!

### వాహనాల రాకపోకలకు అంతరాయం పట్టించుకోని అధికారులు




**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఎల్విన్‌పేట మెయిన్ రోడ్డులో ఒక జీడిపిక్కలు వ్యాపారి తన వ్యాపారాన్ని రోడ్డుపై పెద్ద ఎత్తున సాగిస్తుండటంతో పై గ్రామల నుంచి గుమ్మలక్ష్మీపురం వైపు రాకపోకలు సాగించిన వాహనాలకు చాలా అంతరాయం కలుగుతుందని ప్రయాణీకులు వ్యక్తం చేస్తున్నారు. అసలే ఇరుకు రోడ్డుపై ఆ వ్యాపారి భారీ వాహనాలు రప్పించి రోడ్డుకి ఇరువైపులా లారీలను పార్కింగ్ చేసి జీడిపక్కలను లోడ్‌చేసి రవాణా చేస్తుండటంతో రోడ్డుకు అడ్డంగా లారీలు ఉండటంతో పార్వతీపురం నుంచి గుమ్మలక్ష్మీపురం బస్సులు, ప్రైవేటు వాహనాలకు ట్రాఫిక్ స్తంభించి పోవడంతో ప్రయాణీకులు స్థానికుల నుంచి అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ నియంత్రించి వాహనాల రాకపోకలను సరిచేయాలని ప్రయాణీకులు గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా జగజ్జీవన్ రామ్ జయంతి



**వేపాడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత జన బాంధవుడు, సమతావాది, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని రాజకీయావేత్త బాబూ జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయనీయుడని ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయా లని డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరాము నాయుడు కోరారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం నీలకంటరాజపురం గ్రామంలో ఆ ప్రజా నాయకుడికి చైర్మన్ వేచలపు, ఎ.ఎం.సి చైర్మన్ మూకల కస్తూరి, స్థానిక సర్పంచ్ గొటివాడదేవి, ఉపసర్పంచ్ కె.పెదనాయుడు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## రక్తదాత వెంకటరమణకు ఘన సత్కారం



**నెల్లిమర్ల ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** నగర పంచాయితీ పరిధిలోని జరజాపు పేటకు చెందిన రక్తదాత, రక్తదాన శిబిరాల నిర్వాహకుడు పసుమర్తి వెంకటరమణకు సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ , జాయిన్ ఫర్ డెవెలప్‌మెంటు ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఘన సత్కారం జరిగింది. 31 సార్లు రక్తదానం చేసిన వెంకటరమణను లెండి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీనారాయణతో పాటు లోక్ సత్తా రాష్ట్ర అద్యక్షుడు భీశెట్టి బాబ్జీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటరమణను కళాశాల సెక్రటరీ శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ రామిరెడ్డి, ఎన్ఎస్ఎస్ పిఓ హరిబాబు, ఎన్‌విఎన్ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ నాగేశ్వరరావు, నగరపంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు,గ్రామ పెద్దలు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, ఎంఎం నాయుడు,మద్దిల శ్రీను, అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, మాత సంధ్య, కనకల హైమావతి, సాధన యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్, సంఘం ప్రతినిధులు తదితరులు అభినందించారు.

## బాబూ జగజ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం



**రాజాం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 115వ జయంతి ఉత్సవాలు రాజాం తెలగావీధిలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలు ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సింహాచలం, కార్యదర్శి తవిటి రావు, సూర్యనారాయణ,కృష్ణమూర్తి, పాపారావు, త్రినాధరావు, సుందర్‌రావు, జగన్నాథం, వెంకట్రావు, రాము, జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

### తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



**విజయనగరం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయనగరం మండలం, గుండాల పేట గ్రామంలో దేశ తొలి కార్మిక శాఖ మంత్రి బాబు జగజీవన్ రామ్ 115వ జయంతిని ఘనంగా జరిపారు. ముఖ్య అతిధి గ్రామ తొలి పౌరురాలు కంది జగదీశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదాడ నాగరాజు ముందుగా జగజీవన్‌రామ్ చిత్రపటానికి పూల వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిధిగా మాట్లాడుతూ కార్మిక మంత్రిగా అనేక మంది ప్రధానమంత్రులతో 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో పెనుమార్పులు తీసుకువచ్చిన ఘనత వారిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు బొడ్డేపల్లి రాకృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మరియమ్మ చర్చి రహదారి

## మెట్లు పనులను ప్రారంభించిన ఎంపీపీ

**వంగర, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** వంగర గ్రామంలో స్థానిక కొండ పైన ఉన్నటువంటి మరియమ్మ చర్చికి 2020 పంచాయతీ ఎన్నికల్లో భాగంగా స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలు కనగల బారతమ్మ, పద్మ, వారి ప్రతి నిధి పారినాయుడు క్రైస్తవ సోదరు లకు ఇచ్చిన హామీకి కట్టుబడి, వారి సొంత నిధులతో మెట్లు పనులను స్థానిక ఎంపీపీ ఉత్తరవల్లి సురేష్ ముఖర్జీ చేతులమీదగా పనులను ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ మా ప్రభుత్వంలో ఉన్నవారు మాటకి కట్టుబడి వుంటారని, ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలు పనులను మొదలు పెట్టారని అన్నారు. చర్చికి అవసరమైన లేఅవుట్‌ని కూడా అధికారులతో మాట్లాడుతానని ఎంపీపీ అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు కొందరు మాట్లాడుతూ మాకు ఇచ్చిన మాట ప్రకారం పనుల్ని చేపట్టడం చాలా ఆనందంగా ఉందని, మీపై మాకు మరింత విశ్వసనీయత ఏర్పడిందని అన్నారు. ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాథర్,సర్పంచ్, ఎంపీటీసీ ప్రతినిధి కనగల పారినాయుడు, మండల మహిళాధ్యక్షురాలు కె.భగవతి, దేవకివడ, రామునాయుడు, బేవర అప్పలనాయుడు,టి.స్వామి నాయుడు, పి. రామారావు, ఎం. రామకృష్ణ, బి.శ్రీనివాసరావు, ఆర్.రామకృష్ణ, తవిటియ్య మాస్టర్, రమేష్, మన్మధ, జయరావు, సోషల్ మీడియా కోర్డినటర్ వై.వాసునాయుడు, వైసీపీ సీనియర్ నేత ఆవు చిన్న అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



**పార్వతీపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** జగ్జీవన్‌రామ్ ఆశయాల సాధనకు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్ గొప్ప పరిపాలనాధ్యక్షులని, నీతి, నిజాయితీలకు మారుపేరుగా నిలిచారన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.సి, ఎస్.టి, అణగారిన వర్గాలకు ప్రత్యేక హక్కులు ఉండాలని పోరాడారని తెలిపారు. అణగారిన వర్గాలకు సహకారం అందించి (అఫిర్మేటివ్ ఏక్షన్) వారి అభివృద్ధికి కృషి చేయాలని పోరాడారని తెలిపారు. జగ్జీవన్ నైపుణ్యాలను గుర్తించి కానిస్టిట్యుషనల్ అసెంబ్లీలో అవకాశం కల్పించారని చెప్పారు. 1946లో మొదటి కేబినెట్ లో కార్మిక శాఖా మంత్రిగా ఆరు సంవత్సరాలు పనిచేశారని అన్నారు. 36 సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలం వివిధ హోదాలలో పనిచేసి రికార్డు నెలకొల్పారన్నారు. ఆహార శాఖా మంత్రిగా పనిచేసిన సమయంలో ఆహార ధాన్యాలు కొరత ఉండేదని దానిని అధిగమించుటకు హరిత విప్లవం తీసుకు వచ్చారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకట రావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, డి.ఎస్.పి ఎ.సుభాష్, ఇన్ ఛార్జ్ జిల్లా సాంఘిక సంక్షేమ,సాధికారిత, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్, జిల్లా గ్రామ పంచాయితీ, జిల్లా పరిశ్రమల, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారులు, ఏపి ఎస్.సి,ఎస్.టి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సామల సింహాచలం, వివిధ సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం జగన్ చేసిన మంచి ప్రజల్లోకి తీసుకు వెళితే

## మళ్లీ వైసీపీ ప్రభుత్వమే వస్తుంది

### - ఎమ్మెల్యే కడుబండి



**లక్కవరపుకోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** గడచిన నాలుగేళ్లలో సీఎం జగన్ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి చేసిన మంచిని మరొక్కసారి ప్రజలోకి తీసుకు వెళితే మళ్లీ వైసీపీ పార్టీనే అధికారం చేపడుతుందని ఎమ్మెల్యే కడుబండి అన్నారు బుధవారం పలు గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమాన్ని ఎల్.కోట మండల వై.యెస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెసిఎస్ మండల ఇన్‌ఛార్జి యడ్ల కిషోర్ కుమార్ల అధ్వర్యంలో నిర్వహించారు. గొల్జాంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా పాల్గొని జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్‌ని ఆవిష్కరించారు. మండలం లోని జమ్మాదేవిపేట కిత్తన్నపేట, మార్లపల్లి గొల్జాం, పోతంపేట, లచ్చంపేట, చందులూరు గ్రామాల కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశాలు నిర్వహించి ప్రచారసామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారదులు స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ ఇతర పార్టీ నాయకులతో కలిసి ఏప్రిల్ 7వ తేదీ నుంచి సచివాలయాల పరిధిలో ఇంటి ఇంటికి జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమంను ప్రతి ఇంటి వద్ద సుమారు 15 నుండి 20 నిమిషాలు పాటు గడిపీ , ప్రచార సందేశాన్ని వివరించి వారి మద్దతు కోరాలన్నారు. గత ప్రభుత్వం కంటే వైసీపీ ప్రభుత్వ పాలనలో రానున్న రోజుల్లో ఇప్పటి కంటే ప్రజలకు మరింత మంచి జరుగుతుందనే కరపత్రాన్ని చదివి, దానిని ఆయా ఇంటి వారికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గడచిన నాలుగేళ్ళ కాలంలో వైసీపీ ప్రభుత్వ అధినేత సీఎం జగన్ రాష్ట్రములోని అన్ని వర్గాలప్రజలను దృష్టిలో పెట్టుకుని అమలు చేసిన సంక్షేమ పథకాలను గడపగడకు తీసుకువెళ్లి ప్రజలకు వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును ప్రతి ఇంటి వారిని అడిగి తెలుసుకొని వారు చెప్పే సమస్యలను వినాలని మొత్తంగా ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల మనసుల్లో నిలిచేలా చూడాలని ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. డోర్ టు డోర్ ప్రచారాన్ని మండల ఇన్‌ఛార్జ్‌లు పర్యవేక్షిస్తారు కాబట్టి ప్రతి ఒక్కరు పార్టీ గెలుపునకు కృషి చెయ్యాలని ఇక నుంచి గెలుపే ధ్యేయంగా పని చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సమైక్యశంఖం పూరిద్ధాం.. తెలగజాతిని కాపాడుదాం!



**విజయనగరం, ఏప్రిల్ 5 (ప్రభాత వార్త) :** ఉత్తరాంధ్రలో ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైన తెలగ జాతిని సమైక్య పరచి ప్రధానమైన బీసీ స్టేటస్, రాజకీయ రంగంలో ఏకాభిప్రాయంతో ముందుకు సాగుదామని జిల్లా తెలగ సంఘ ప్రతినిధులు ప్రతిన పూనారు. మంగళవారం రాత్రి ఇక్కడి రోటరీ కమ్యూనిటీ హాల్లో జిల్లా తెలగ సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు ఎజ్జు మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. కుల ప్రముఖుల జ్యోతి ప్రకాశనంతో ప్రారంభమైన ఈ సభలో వివిధ అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మురళీ కృష్ణ మాట్లాడుతూ ఏడాదిలో సంఘం తరపున గణనీయమైన కార్యక్రమాలు చేపట్టామని, తమ కార్యవర్గ పనితీరును విశ్లేషించాలని కోరారు. ఆమేరకు కార్యవర్గంపై సభికులు సంపూర్ణ విశ్వాసాన్ని, సంతృప్తిని తెలిపారు. రానున్న కాలంలో సమైక్య శంఖారావంతో ముందుకు సాగాలని అభిలషించారు. ఈ సందర్భంగా వేదికపై ఆశీనులైన సంఘ ప్రముఖులు డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, వాదా ప్రసాదరావు, దిమిలి అచ్యుతరావు మాట్లాడుతూ జిల్లా సంఘం ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు చేసిన కృషిని వివరించారు. తెలగ కల్యాణ మండపం నిర్మాణానికి తగు కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. కల్యాణ మండపం నిర్మాణానికి సుమారు కోటి రూపాయిలకు పైగా విలువైన స్థలాన్ని విరాళంగా అందించిన ఆర్.కె.మాస్టారుకు సమావేశం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా తెలగ సంఘ అధ్యక్షులు అజిత్ కుమార్, సంఘ నాయకులు పి.రామకృష్ణ, జగదీష్, కె.మురళీ, పాలుశ్రీను తదితరులు మాట్లాడారు. సంఘ సారధులు మొంగం నారాయణరావు, డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రభృతులు పాల్గొన్నారు. కాగా రాజకీయంగా తెలగ జాతిని గుర్తించే పార్టీకే మద్దతు తెలపాలన్న ప్రతిపాదనపై చర్చించారు. ఇంతవరకు ఉమ్మడి విజయనగరం జిల్లాలో సంఘం తరపున చేపట్టిన కార్యక్రమాల నివేదికను ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ వివరించారు. 2006 నుంచి ఇంతవరకు సంఘానికి సేవలందించిన అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర కార్యవర్గ ప్రముఖుల గురించి శివప్రసాద్ వివరించారు. కార్యక్రమంలో భాగంగా డోపింగ్ కంట్రోల్ ఆఫీసర్ పసుపురెడ్డి శ్రీనివాసరావు, టీబీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ అడపా శ్యామ్ కుమార్, బిసిసిఐ ఆల్ ఇండియా పానెల్ స్కోరర్ తోట విజయ్, బాక్సింగ్ కోచ్ ఊడి సంతోష్ కుమార్, నేషనల్ సబ్ జూనియర్ బాక్సర్ ఊడి జయరాంలను సత్కరించారు. సంఘ ప్రగతికి కృషి చేస్తున్న ముదిలి శ్రీనివాసరావును కార్యవర్గంలోకి తీసుకుంటున్నట్లు అధ్యక్షులు ప్రకటించి సత్కరించారు. సమావేశానికి ముందు గాయత్రి, హేమలత ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

## 30 ఏళ్ల తరువాత విద్యుత్ ఉద్యోగుల కలయిక శుభపరిణామం



**విజయనగరం రూరల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** విద్యుత్ ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలవడం మంచి శుభపరిణామమని ఈపీడీసీఎల్ ఎస్ఈ పి.నాగేశ్వరరావు అన్నారు. 1993 సంవత్సరంలో డైరెక్ట్ రిక్రూట్‌మెంటు ఐటిఐ బ్యాచ్‌కి చెందిన ఉద్యోగులు 30 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం స్థానిక ఎస్.వి.ఎన్.లేక్‌ప్యాలెస్‌లో కుటుంబ సభ్యులతో గేట్ టు గెదర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ఈ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులందరికీ అలభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలవడం ఆనందంగా ఉందన్నారు. పిల్లలు చదువులు, వారి భవిష్యత్ తీర్చిదిద్దాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎస్.కృష్ణమూర్తి, ఎడిఈ ఎల్.సత్యనారాయణ పాల్గొనగా ఎస్.లక్ష్మణ, ఎస్.మురళి, కె.ఎ.వి సత్యనారాయణ, పి.వి.రవికుమార్, ఎం.వి.ఎ సూర్యనారాయణ, జి.రామారావు, ఎ.రవి తదతరులు నాయకత్వం వహించారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**గుర్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని గుర్ల ఎస్ఐ హరిబాబునాయుడు హెచ్చరించారు. గతంలో విజయనగరంలో ట్రాఫిక్ ఎస్ఐ విధులు నిర్వర్తించారు. రెండు రోజులు క్రితం గుర్ల ఎస్ఐగా భాద్యతలు చేపట్టిన ఆయన బుధవారం పోలీస్‌స్టేషన్లో విలేకరులతో ఆయన మట్లాడుతూ చట్టవ్యతిరేకంగా పనులు చేపడితే అటువంటి వారిపై చర్యలు ఉంటాయని తెలియజేశారు. గ్రామాల్లో ఎటువంటి చట్టవ్యతిరేక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్, దొంగతనాలు, మైనర్ డ్రైవింగ్, పేకాట శిబిరాలు తదితర వాటిపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో, విద్యాలయాల్లో పర్యంటించి అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి



**సీతంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలతోనే అభివృద్ధి సాధ్యమని పాలకొండ ఎంఎల్ఎ వి.కళావతి అన్నారు. బుధవాం స్థానిక ఐటిడిఎ కార్యాలయ సమీపంలోనే ఇండోర్ స్టేడియం మైదానంలో వైఎస్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల కోసం రుణ మాఫీ ద్వారా మూడు విడతల్లో ఇప్పటికీ నగదు పంపిణీ కార్యక్రమం చేపట్టారన్నారు. మహిళా సంక్షేమానికి ఆకాంక్షస్తు చేయూత, ఆసరా వంటి పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరడ్డిదని పేర్కొన్నారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు ఆసరా చెక్కులను పంపిణీ చేశారు.

**మహిళల ఆకలి కేకలు :** వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మండలంలోని వివిధ ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు. వీరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన వెలుగు అధికారుల నిర్లక్ష్యం మూలంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎండవేడిమి ఎక్కువగా వుండడం, కూర్చునేందుకు సరిపడ టెంటులు వేయకపోవడంతో ఎండకు తాళలేక కొందరు ఇంటి దారి పట్టారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన భోజన వసతిలో కూడా అరకొర కావడంతో అర్ధాకలి, ఆకలి కేకలతో మహిళలు కార్యక్రమం నుండి వెనుదిరిగారు. కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ నవ్య, ఎంపిపి ఆదినారాయణ, జెడ్పిటిసి లక్ష్మి, ఎంపిడిఓ సత్యం, మండల వైస్ ఎంపిపి సరస్వతి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తాటిపూడిలో ఇక బోటు షికారు లేనట్లేనా?



**శృంగవరపుకోట, ఏప్రిల్5 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో పర్యాటక కేంద్రాలలో విజయనగరం జిల్లాలో ఉన్న తాటిపూడి పర్యాటక కేంద్రం ఒకటి. తాటిపూడి పర్యాటక కేంద్రానికి ఉన్న ప్రత్యేకతను పరిశీలిస్తే అతిపెద్ద జలాశయం(గోస్తనీనది), చుట్టూ కొండలు, అహ్లాదకరమైన వాతావరణంతో ఎపుడూ నిండుగా ఉంటుంది. ప్రతీ ఏటా తాటిపూడి పర్యాటక కేంద్రానికి ఇటు కార్తీకమాసంలో అటు వేసవి కాలంలో జిల్లాతో పాటు రాష్ట్రంలో పలు జిల్లాలో నుంచి అలాగే ఇతర రాష్ట్రాల్లో నుంచి కూడా అత్యధిక సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చి ఇక్కడ అందాలను వీక్షిస్తారు.

ఇక తాటిపూడి పర్యాటక కేంద్రానికి మరోక ప్రత్యేకత ఉంది. ఇక్కడ ఉన్న గోస్తనీనదిలో బోటుషికారు ఏర్పాటు చేశారు. దీంతో ఈపర్యాటక కేంద్రానికి పర్యాటకుల తాకిడి మరింత పెరిగింది. అదేవిధంగా గోస్తనీనదిని ఆనుకుని ఉన్న కొండప్రాంతం(నక్కలవలస గ్రామం)సమీపంలో విజయనగరం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యాటకులు కోసం కాటేజీలను ఏర్పాటు చేశారు. ఇక అక్కడ కాటేజీలను చేరుకోవాలంటే బోటులో వెళ్లాల్సిందే. అటవీశాఖకు సంబంధించి రెండు బోట్లును ఏర్పాటు చేశారు. అలాగే పర్యాటక కేంద్రంకు సంబంధించి నాలుగు బోట్లును ఏర్పాటు చేశారు. దీంతో నిత్యం గోస్తనీనదిలో బోటుషికారులతో పర్యాటకుల సందడి నెలకొంది. మరి ఇంత వరకు అంతా బాగానే ఉంది. ఇక అసలు విషయానికొస్తే గత అయిదేళ్ళగా గోస్తనీనదిలో బోటు షికారును నిలిపివేశారు. గత అయిదేళ్ళ క్రితం రాష్ట్రంలోని కృష్ణానదిలో పర్యాటకులతో జరిగిన బోటు ప్రమాదంలో చాలా మంది మృత్యువాత పడ్డారు. దీంతో అప్పటినుంచి రాష్ట్రంలో నదీ పర్యాటక ప్రాంతాల్లో బోటుషికారులను నిలిపివేశారు. ఇక అప్పటినుంచి ఇప్పటి వరకు తాటిపూడి గోస్తనీనదిలో బోటుషికారు మూలకు చేరింది. దీంతో గోస్తనీనదిలో బోటుషికారు లేకపోవడంతో పర్యాటకుల తాకిడి తగ్గిపోయింది. మళ్లి తాటిపూడి పర్యాటక కేంద్రానికి పర్యాటకుల తాకిడి పెరగాలంటే బోటుషికారు తప్పనిసరిగా ఉండాల్సిందే. మరి గోస్తనీనదిలో బోటుషికారు జరగాలంటే ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సిందే. ఏదీ ఏమైనా ప్రస్తుతం గోస్తనీనదిలో బోటుషికారు లేకపోవడంతో తాటిపూడి పర్యాటక కేంద్రం పర్యాటకులు లేక విలవిల లాడుతుంది.

## విశాఖ మాదవధారలో డైకిన్ కోస్టల్ కార్యాలయం ప్రారంభం



**విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

కోస్టల్ జిల్లాల వినియోగదారులకు తమ సేవలను మరింత విస్తృతం చేసే దిశగా డైకిన్ ఎయిర్ కండిషన్ సంస్థ తమ నూతన కార్యాలయాన్ని విశాఖ మాధవధారలో ప్రారంభించింది. ఈ సందర్భంగా కోస్టల్ జిల్లాల నూతన కార్యాలయాన్ని సంస్థ డైరెక్టర్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గోయల్ సంస్థ రీజనల్ డైరెక్టర్ ఎన్ కుటుంబరావు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల బ్రాంచ్ మేనేజర్ కె గణేష్‌రావుతో కలిసి ప్రారంభించారు. విశాఖ కేంద్రంగా కోస్టల్ ప్రాంతానికి కూడా తమ సేవల్ని విస్తరించేందకే ఈ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని అందుకోసం ఏపీలోని సిటీలో తమ సంస్థ అతి పెద్ద తయారీ సంస్థను ప్రారంభించిందన్నారు. తద్వారా 4వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. శ్రీసిటీలోని సంస్థను ఇందుకు వేదికగా ఉపయోగించుకుంటామని గోయల్ స్పష్టం చేశారు. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులోనూ డైకిన్ పలు ఒప్పందాలు చేసుకుందన్నారు. ఈకార్యక్రమంలో విశాఖ ప్రతినిధి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోర్టులో ఘనంగా 60వ జాతీయ మారీటైం దినోత్సవం



**విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

విశాఖ పోర్టు ఆధారిటీ ఆధ్వర్యంలో 60వ జాతీయ మారీటైం దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ ఏడాది అమృత్ కాల్ షిప్పింగ్ అనే థీమ్‌తో మారీటైం దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దూబే ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దేబే మాట్లాడుతూ మ్యారీటైం దినోత్సవం ప్రాసస్త్యాన్ని వివరించారు. గడచిన దశాబ్దంలో భారత నౌకాయాన అభివృద్ధి చెందిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు ఈసందర్భంగా మెరైన్ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన అధికారులకు ఉద్యోగాలకు ప్రశంసా పత్రాలు మెమెంటోస్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు చీఫ్ విజిలెన్స్ అధికారి పిఎస్ఎల్ స్వామి, పోర్టు విభాగాధిపతులు పాల్గొన్నారు.

## 9వ తేదీన వాల్తేరు సెమెట్రీలో క్రీస్తు పునరుత్థాన ఆరాధన
## సిద్ధమౌతున్న వాల్తేరు సెమెట్రీ

**జగదాంబ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



క్రీస్తు పునరుత్థాన పండుగను పురస్కరించుకుని ఆశీలుమెట్ట దరిలో గల వాల్తేరుసెమెట్రీలో ఈనెల 9వ తేదీ ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వాల్తేరు సెమెట్రీ అధ్యక్ష, కార్యదర్శులు జార్జిఛీడి, జి.మాత్యూపీటర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం ఆరు గంటల నుండి బిజెడ్ఎల్ క్వయర్‌చే ప్రత్యేక సంగీత కార్యక్రమం ఉంటుందని తెలిపారు. క్రైస్తవులు వారి వారి బంధువులు, ఆత్మీయుల సమాధులను సందర్శించుకుని ప్రార్ధనలు, ఆరాధన జరిపించుకోవచ్చని తెలిపారు. ప్రత్యేకంగా పాస్టర్లు వచ్చి బంధువులను విడిచిపోయిన వారి సమాధుల వద్ద ప్రార్ధనలు నిర్వహిస్తారని తెలిపారు. క్రీస్తు పునరుత్థాన పండుగను పురస్కరించుకుని వాల్తేరు సెమెట్రీలో సమాధుల వద్ద పేరుకుపోయిన చెత్తా,డెబ్రిస్‌లను,విరగగొట్టబడిన సమాధుల వ్యర్ధాలను ఆరునెలల పాటు శ్రమించి సుమారు ఏభై లారీలతో బయటికితరలించడం జరిగిందన్నారు.ప్రస్తుతం బరియల్‌గ్రౌండ్ స్థల సేకరణకోసం ప్రత్యేక ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం బరియల్‌గ్రౌండ్ బౌండరీవాల్‌పై దైవ వాక్యాలు, సున్నాలు వేయించడం, విద్యుద్దీపాలతో అలంకరణ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో వాల్తేరు సెమెట్రీ అధ్యక్షుడు జార్జీఛీడి, సెక్రటరీ జి.మాథ్యూపీటర్,కోశాధికారి థామస్‌పుల్లెట్ తదితరులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబునాయుడుకి బాబు జగజ్జీవన్‌రామ్ చిత్రపటం అందజేత



**జగదాంబ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

విశాఖ నగరంలో జరగిన టిడిపి జోన్-1 సమీక్ష సమావేశానికి హాజరైన టిడిపి జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర తెలుగు అధికార మహిళా ప్రతినిధి డా.ఈతలపాక సుజాత కలిసి భారత మాజీ ఉపప్రధాని డా.బాబూ జగజ్జీవన్‌రామ్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈశ్వరరావు, జి.సంధ్యారాణి, వంగలపూడి అనిత, ప్రతిభాభారతి పాల్గొన్నారు.

## కిరాణా సభ్యుల కోసం తన ఫ్లాగ్‌షిప్ ఓమ్నిఛానల్ క్యాంపెయిన్

**విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

ఫ్లిప్‌కార్డు హోల్‌సేల్ ఏప్రిల్ 3 నుంచి అన్ని ఫిప్ కార్డు హోల్‌సేల్ స్టోర్‌లు , ఫ్లిప్ కార్డు హోల్‌షేల్ ఆన్‌లైన్ ప్లాట్ ఫారమ్ మొబైల్ అప్లికేషన్‌లో వారం పాటు సేల్ ప్రత్యక్ష ప్రసారం అవుతోంది. స్టేపుల్స్ వ్యక్తిగత గృహసంరక్షణ, ఆహారం పానీయాలు ఇతర వాటితో ఆఫర్‌లను పొందుతారు. టూటేగా ఫాయిదే కా రికార్డ్ అనే ట్యాగ్‌లైన్‌తో రూ. 9,999వరకు హామీ ఇవ్వబడిన క్యాస్ బ్యాక్ ప్రతి కొనుగోలు పై వన్ గెట్ వన్ . క్యాంపెయిన్ అన్ని ఫ్లిప్ కార్డు హోల్‌సేల్ స్టోర్‌లు ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫారమ్, మొబైల్ అప్లికేషన్స్ పర్సనల్ హోమ్ కేర్, ఫుడ్, వంటి అనేక వర్గాలలో అద్భుతమైన డీల్ లను అందిస్తుంది. హోల్‌సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ఎన్ మాట్లాడుతూ కిరణాలు ఎంఎస్ఎం ఇ వృద్ధి శ్రేయస్సును పెంపొందించే స్థిరమైన వ్యాపారాన్నిమా ప్రధాన కర్తవ్యం గా భావిస్తా మన్నారు. విస్తృత ఉత్పత్తి ఎంపికను అందించడానికి వీలు కల్పిస్తోంది. దీనిలో వారు సమాచారంతో కూడిన వ్యాపార నిర్ణయాలు తీసుకోవడం లో సహాయపడుతుందన్నారు.

## భారత్ వికాష్ పరిషత్ ప్రగతికి కృషిచేద్దాం

**జగదాంబ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



భారత్ వికాష్ పరిషత్ జిల్లా కార్యవర్గాల రాష్ట్రకార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భారత్‌వికాస్‌పరిషత్ జాతీయస్థాయిసెక్రటరీ జనరల్ శ్రీశ్యామ్‌శర్మ హాజరై ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం బివిఎఫ్ సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ భారత్‌వికాస్ పరిషత్ ప్రగతికి జిల్లాస్థాయి నుండి జాతీయస్థాయి వరకు సభ్యులంతా కలిసి నిస్వార్ధంగా సేవలందించి కృషిచేయాలన్నారు. భారతదేశస్థాయిలో దేశభక్తికోసం విద్యార్ధులకుదేశభక్తినికల్గించడంకోసం జిల్లాస్థాయి నుండి జాతీయస్థాయి వరకు కృషిచేస్తున్న ఏకైక సంస్థ భారత్‌వికాస్‌పరిషత్ అని అన్నారు. భారతమాత ముద్దుబిడ్డలమైన మనమందరం కలిసి భారతదేశ ఔన్నత్యంకోసం పయనించాలని పేర్కొన్నారు. గౌరవ అతిధిగా జాతీయస్థాయి ప్రతినిధి రమేష్‌చంద్‌జైన్,ప్రత్యే ఆహ్వానితులుగా వంకాయల సన్యాసిరాజు ఎం.వివిసత్యనారాయణ, బివిపి రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, విశాఖజట్నంజిల్లా శాఖ అధ్యఒఉలు పంపాన వెంకటేశ్వరరావు,కార్యదర్శి పి.భాస్కరరావు, కోశాధికారి జివిస్వీ మాణిక్యాలరావు, విశాఖపట్నం నారీశాఖ అధ్యక్షురాలు వంకాయల సాయినిర్మల, బివిపి ప్రతినిధులుఎంఎస్ఎల్ శైలజ,సిహెచ్‌వి సత్యనారాయణ, పి.రంగనాధాచార్యులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యఅతిధి శ్రీశ్యామ్‌శర్మ సమక్షంలో భారత్‌వికాస్‌పరిషత్ విశాఖపట్నం ప్రాంత్‌శాఖ,విశాఖపట్నంశాఖ,విశాఖపట్నం నారీశాఖ, అనకాపల్లి శాఖల ప్రమాణస్వీకారం జరిగింది.

## సూపర్ క్వీన్ 2 ప్రారంభోత్సవం

**ఆరిలోవ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

జీవితంలో విజేతలై నిలిచి ప్రేక్షకుల మనసులో తమకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న పదిమంది నటీమణులతో సూపర్ క్వీన్ అనే రియాలటీ షో 2. ఈ నెల 9న మధ్యాహ్నం 12 గంటలకు టాలీవుడ్ నటి కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా జీ తెలుగులో ప్రారంభం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. సూపర్ క్వీన్2, ఏప్రిల్ 9 నుండి ప్రతి ఆదివారం ఉదయం 12 గంటకు, జీ తెలుగులో ప్రసాదం కానున్నాదన్నారు. సూపర్ క్వీన్2 రియాలిటీ షో మాత్రమే కాదు , మహిళా శక్తికి జరిగే పట్టాభిషేకమని వినోదభరితమైన టాస్క్, స్ఫూర్తివంతమైన ప్రదర్శనలతో షో ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగుతుందని జీవితంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని విజయపథంలో నిలిచిన పదిమంది మహిళల ప్రయాణం మరెందరో మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలవనుందన్నారు.

## ప్రముఖ దినపత్రికలో వచ్చిన వార్తకు పత్రికా ఖండన

**విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

ప్రముఖ దినపత్రికలో విశాఖ తూర్పు ఆడిషన్‌లో వచ్చిన మేయర్ ఛాంబర్‌లో రూ.25 కోట్ల పంచాయితీ అనే శీర్షికన వచ్చిన వార్తను జీవీఎంసీ కాంట్రాక్టర్స్ తీవ్రంగా ఖండిస్తున్నాము అని, మా ముఖ్య సమస్యలైన పెండింగు బిల్లులు గత నాలుగు సంవత్సరాలుగా చెల్లింపులు జరపని ఎస్‌డిఎఫ్ గ్రాంటు, జీజీఎంపిపై చేసిన పనులు ఇతర ముఖ్య సమస్యలు పైన మాత్రమే చర్చలు జరిగాయే తప్పా యే ఇతర విషయాలు చర్చలు జరపలేదు అందువలన తీవ్రంగా ఖండిస్తున్నాము. మీరు ఇలా సమావేశంలో లేని వార్తలను మేము ఏకగ్రీవంగా ముక్తకంఠంతో జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఖండిస్తున్నామని అధ్యక్షులు కార్యదర్శిలు కన్వీనర్లు జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఒక ప్రకటనలో తెలిపారు.



విశాఖ తూర్పు నియోజకవర్గంలోని మా నమ్మకం నువ్వే జగన్ అన్నా కార్యక్రమంలో విశేషంగా మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూర్పు నియోజవకర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, కార్పొరేటర్లు, మహిళా కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్న దృశ్యం (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## మానవత్వం చాటుకున్న కంచర్ల

**ఆరిలోవ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



స్థానిక 10వ వార్డు బిఎన్ఆర్ నగర్‌లో ఓ నిరుపేద వృద్ధురాలు గత కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందడంతో విషయం తెలుసుకున్న ఉపకార్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు

ఆ వృద్ధురాలి కుటుంబాన్ని పరమర్శించి పెద్దకర్మ కార్యక్రమం భోజనాలు మరియు ఆర్థికంగా సాయం అందించి అండగా నిలిచారు. బిఎన్ఆర్ సేవా సంఘం సభ్యులు, గ్రామపెద్దలు, గ్రామస్తులు కంచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ట్రస్ట్ సభ్యులు సుధీర్, నాగ, రాజు, శివ, నాని తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



**జగదాంబ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా జివిఎంసి 55వ వార్డు టిడిపి కార్యాలయంలో రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత బాబూజగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలువేసి జోహారులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈశ్వరరావు, జి.వీరుబాబు, ఎం.చలపతి, ఎం.తాతారావు, డి.వర, దేవి తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన మహానేత బాబు జగజ్జీవన్‌రామ్



**జగదాంబ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

భారతదేశంను గర్వించదగ్గ గొప్ప రాజకీయ నేత, దేశ మాజీ ఉపప్రధాని స్వర్గీయ డా.బాబుజగజ్జీవన్‌రావ్ అని పలువురు ప్రముఖులు కొనియాడారు. నగరంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వాగుపల్లి చిన్నారావు అధ్యక్షతన జరిగిన బాబు జగజ్జీవన్‌రామ్ 116వ జయంతిసభలో ముఖ్య అతిధిగా రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారతరాజ్యాంగాన్ని రూపొందిస్తే దాన్ని అమలు చేయించిన నేత డాక్టర్ బాబుజగజ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కార్మిక, కర్షక, బడుగుబలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి దశ,దిశ నిర్ధేశించిన మహానీయుడు బాబుజగజ్జీవన్‌రామ్ అని పేర్కొన్నారు.చిన్నతనంలోనే ఆయన అనేక కులపరమైన అవమానాలను ఎదుర్కొన్నారని ఆ తర్వాతకాలంలో ఈపరిస్థితులన్నీ మారాలని ఒకవైపున బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా పోరాడుతూనే మరోవైపు సాంఘికసమానత్వంకోసం ఎంతో కృషిచేసారన్నారు.కేంద్రకార్మిక శాఖ మంత్రిగా, రైల్వేశాఖ మంత్రిగామరెన్నో పదవులను అలంకరించి ఆ పదవులకు వన్నె తెచ్చారన్నారు. సామాజిక న్యాయసాధనకోసం ముందుకొచ్చిన రిజర్వేషన్లు అమలుకోసం ఆయన చూపిన చొరవ మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు, బొడ్డుకళ్యాణరావు, జె.వి.ప్రభాకరరావు, బార్ అసోసియేసన్ అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు, ప్రధానకార్యదర్శి పైలాశ్రీనివాసరావు, కర్రిఆదిబాబు, డా.తిగురుపల్లి బోసుబాబు,నమ్మిసన్నీయాదవ్, బూత్‌టక్కర్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.సురేష్‌కుమార్,పాయకరావుపేట ఎంపిపి కుంచేమధు, నాగకుమారి,శారద,శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొని బాబుజగజ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులర్పించి ప్రసంగించారు.

## 8, 9 తేదీలలో బిజినెస్ ఎక్స్‌పో నిర్వహణ

**విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

విశాఖపట్నంలోని గాదిరాజు ప్యాలెస్‌లో జరుగుతున్న బిజినెస్ ఎక్స్‌పోను మేము గర్విస్తున్నాము ఈ ఈవెంట్ అన్ని పరిమాణాలు పరిశ్రమల వ్యాపారాలను నెట్‌వర్క్‌కు తీసుకువస్తుంది. వారి ఉత్పత్తులు సేవలను ప్రదర్శిస్తుంది. పరిశ్రమ నిపుణుల నుంచి నేర్చుకుంటుంది. బిజినెస్ ఎక్స్‌పో మా అతిపెద్ద మరియు ఇంకా ఉత్తమ మైనదిగా ఉంటుందని వాగ్దానం చేసింది. 70మందికి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటారని నిర్ధారించారు హాజరైన వారికి స్థానిక మరియుజాతీయ వ్యాపారాల నుంచి ప్రతినిధలుతో సమావేశమయ్యే అవకాశం ఉంటుంది. తాజా పరిశ్రమ పోకడల గురించి తెలుసుకోవచ్చు విద్యా సెషన్‌లలో పాల్గొనవచ్చు. బిజినెస్ ఎక్స్‌పోను హోస్ట్ చేయడం మరియు వ్యాపారాలు కనెక్ట్ అవ్వడానికి వృద్ధి చెందడానికి మాకు చాలా ఆనందంగా ఉందని చైర్మన్ తమ్మన అమర్‌నాధ్ అన్నారు. సంబంధాలను ఏర్పరచుకోవడానికి ఆలోచనలను పంచుకోవడానికి ఒకరికొకరు మద్దతు ఇవ్వడానికి వ్యవస్థాపకులు స్టార్టప్ లు మరియు స్థాపించబడిన వ్యాపారాలను ఒకచోటు చేర్చడం మా లక్ష్యం. బిజినెస్ ఎక్స్‌పో కోసం రిజిస్ట్రేషన్ ఇప్పుడు తెరవబడింది. ప్రవేశం ఉచితం మాత్రమే అని ఒక ప్రకటనలో తెలిపారు.

## శిశుదశ నుండే వ్యాధి నిరోదక టీకాలుక్రమం
## తప్పకుండా వేయించాలి : ఎఎన్ఎమ్ డి.కృష్ణవేణి

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



గర్భిణీలకు పిట్సు రాకుండా ముందస్తుగా టిటి ఇంజక్షన్లతో బాటు శిశువులకు 42 రోజులు నుండే టీకాలను క్రమం తప్పకుండా వేయించుకోవాలని రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి సచివాలయ ఎఎన్ఎమ్ కృష్ణవేణి అన్నారు. బుధవారం దోనెలపాలెం గ్రామంలో శిశువులకు వ్యాధులకు గురికాకుండా చేసే మూడు దశల కార్యక్రమాల వివరాలను ఎఎన్ఎమ్ వివరించారు. శిశువు పుట్టిన 45 రోజులు తరువాత పోలియోరాకుండా చుక్కలు, ఇంజక్షన్, విరోచనాలు, న్యూమోనియా, డిప్తీరియా, కోరింత దగ్గు, ధనుర్వాతం, ఎప్పటైటిస్ బి, ఇన్‌ఫ్యూఎంజా వంటి టీకాలు తప్పని సరిగా 45రోజులు, 75 రోజులు, 105 రోజులకు వేయించుకోవాలన్నారు. ప్రసవ సమయంలో గర్భిణీలకు పిట్సు రాకుండా టిటి ఇంజక్షన్లను రెండు సార్లు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎఎన్ఎమ్ కృష్ణవేణి, ఆశవర్కరు కుంజం దేవి, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు..

## జగనన్న మా భవిష్యత్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అమర్నాధ్



**అనకాపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జగనన్న మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగన్.. కార్యక్రమానికి సంబం ధించిన పోస్టర్‌ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ బుధవారం అనకాపల్లి పార్టీకార్యాలయంలో విడుదల చేసారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ పార్టీశ్రేణులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపార్టీ కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, కసింకోట జడ్జిటిసి శ్రీధర్‌రాజు, కసింకోట ఎంపిపి కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు మండపాటి జానకీరామరాజు, కసింకోట మండల పార్టీ అధ్యఒఉడు గొల్లవెల్లి శ్రీనివాసరావు, పార్టీ అధికార ప్రతినిధి మళ్ళబుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జగజ్జీవన్‌రామ్ మహోన్నత నాయకుడు
### పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి అమర్‌నాధ్

**అనకాపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



మాజీ భారత ఉపప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్‌రమ్ దేశం గర్వించదగ్గ మహోన్నత నాయకుడని పరిశ్రమలు ,ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ నివాళులర్పించారు. జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా నగరంలోని నెహ్రూ చౌక్ దగ్గరలో గల జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దళితుల హక్కుల సాధనకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. గాంధీజితో స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న ఆయన దేశ మొదటి క్యాబినెట్లో మంత్రిగాపనిచేసారని, 1977 వరకుకేంద్రంలో అనేక శాఖల మంత్రిగా పనిచేశారన్నారు. 1979 వ సంవత్సరంలో దేశ ఉప ప్రధానిగా పనిచేశారన్నారు. జిల్లాకలెక్టర్ రవిపట్టణ్‌శెట్టి మాట్లాడుతూ బీహార్ వంటి వెనుకబడిన ప్రాంతం.ఎస్సీ అయిన జగజ్జీవన్‌రామ్ స్వయంకృషితో ఎదిగి కేంద్రంలోని అనేక ప్రముఖ శాఖలను నిర్వహించారన్నారు.దళితుల అణచివేత పై ఆయన పోరాం చేసారని చెప్పారు. ఆయన ఆశయాలను మనందరం ముందుకు తీసుకువెళ్ళాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జాయింట్‌కలెక్టర్ కల్పనాకుమారి, వీఆర్వో పి.వెంకటరమణ, ఆర్డీఒ చిన్నికృష్ణ, సాంఘిక సంక్షేమశాఖ డిడి అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో జాన్‌వెస్లీ జన్మదిన వేడుకలు
### మహిళలకు చీరలు, అన్నదానాలు

**జగదాంబ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



విశాఖ దక్షిణ నియోజకవర్గం 27వ వార్డులో వార్డు అధ్యక్షుడునీలాపు సర్వేశ్వర్‌రెడ్డి ఆద్వర్యంలో ఉదయం గ్రేస్‌వింగ్ చైల్డ్‌కేర్ సెంటర్‌లో పిల్లలకు అల్పాహారం పంపిణిచేసారు.అనంతరం ఏర్పాటుచేసిన సభలో మహిళలకు చీరలు పంపిణి చేసారు., అనంతరం క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ కేక్‌కట్‌చేసి అందరికి పంచిపెట్టారు.అనంతరం 38వవార్డు వన్‌టౌన్‌ఏరియాలోగల ఘోషా ఆసుపత్రిలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ సిటిసెక్రటరీ వల్లిశ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలింతలకు పండ్లు,బ్రెడ్,డ్రింక్‌లు పంపిణిచేసారు.35వ వార్డు అధ్యక్షుడువయస్సార్ కరాంకరగెస్‌పార్టీ అధ్యక్షుడు అలుపన కనకరెడ్డి ఆధ్వర్యంలో పాపాహోమ్‌లో వీధి బాలలకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేసారు. అనంతరం 33వావార్డు వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రండి గోపాలకృష్ణ , సిటి సెక్రటరీ బొడ్డేటి ప్రసాదు,క్లస్టర్ ఇన్‌చార్జి నీలకంఠం ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణిచేసారు. అనంతరం కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. 31వ వార్డు డాబాగార్డెన్స్ ప్రేమసమాజంలో వార్డు అధ్యక్షుడు రంధి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వృద్ధులకు, ప్రేమసమాజంలోని పిల్లలకు రాత్రి భోజనం ఏర్పాటు చేసారు.

## రాజవొమ్మంగిలో బాబూజగ్జీవన్‌రామ్ 115 జయంతి కార్యక్రమం



**రాజవొమ్మంగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఎమ్మార్పీయస్ కమ్యూనిటీ హాలు వద్ద ఎమ్మార్పీయస్ నాయకులు మోర్త బుజ్జిబాబు అధ్యక్షతన దళితుల ముద్దు బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బాబూజీగా ఆప్యాయతతో పిలువబడే బాబూజగ్జీవన్‌రామ్ 115 జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసారు. ఈసందర్భంగా ఐక్యపోరాట సమితి మండల అద్యక్షులు బుజ్జిబాబు మాట్లాడుతూ దళితనాయకుడు, సంఘసంస్కర్త, కేంద్రమంత్రి, ఉపరాష్ట్రపతి పదవితో బాటు నలభై ఏళ్ళపాటు వివిధమంత్రి పదవులను చేసారన్నారు. ఈకార్యక్రమంలో బొడపాటి కామరాజు, పిల్లి కిరణ్, పెద్దాడ నూకరాజు, అయినవల్లి యోహాన్, కండెల చిన్నఅప్పారావు, గండేపల్లి జీవరత్నం, అయినవల్లి కొండబాబు స్థానికులు పాల్గొన్నారు.

## దోనెలపాలెంలో అన్నదాన కార్యక్రమం

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దోనెలపాలెం గ్రామ రామాలయం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా అన్నదానాన్ని గ్రామస్థులు ఐక్యంగా చేసుకున్నారు. సీతారాములకు పూజలను చేసి నైవేద్యాలను పెట్టారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, చదల మల్లేశ్వరరావు, ఈకా మల్లేశ్వరరావు, కాటంరెడ్డి, గోము వెంకటరమణ గ్రామంలో ఉన్న మహిళలు, అందరూ పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.


CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

TO RENT

★ I, (LAXMAN SINGH) S/o (Balweer Singh) born on (17th September 1985) residing at (22-76-4/6 Dallivani pelam Pedagantyada Visakha patnam 530044), have changed my name to (LAKSHMAN SINGH) vide affidavit dated (03-04-2023) at (Gajuwaka)

(Ro.No.23-339)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## జగనన్న సంకల్పం విజయవంతం చేయాలి : సచివాలయ కన్వీనర్ పాణి శాంతారాం

గొలుగొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ వివరిస్తూ ఈనెల ఏడో తారీఖు నుంచి మొదలయ్యే నీవే మా నమ్మకం జగనన్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సచివాలయ కన్వీనర్ కోరుప్రోలు పాణి శాంతారాం అన్నారు. పాత మల్లం పేట సచివాలయం పరిధిలో మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు లెక్కలు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పనితీరును ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. అర్హత ఒకటే కొలమానంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఈ విషయం ఆయా లబ్ధిదారులకు వారి కుటుంబాలకు తెలిసేలా గృహ సారథులు, గ్రామ వాలంటీర్లు సంయుక్తంగా అలా అన్నారు. అలాగే ప్రస్తుతం రాజకీయ పరిణామాలు దృశ్య మరల జగనన్న వస్తే సంక్షేమం కొనసాగుతుందని తెలపాలన్నారు. గత ప్రభుత్వం లాగా జన్మభూమి కమిటీలు కావాలో, జగనన్న కావాలో తేల్చుకోవాలని ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం ఎంపీపీ గజ్జల మణికుమారి, జెడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, పంచాయితీ వైసిపి నాయకులు అల్లు సత్యనారాయణ, ఆదపు రెడ్డి పెంటయ్య నాయుడు, జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

గొలుగొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



మండలం ఏఎల్ పురం, కొత్తమల్లంపేట, పాత కృష్ణదేవిపేటలో బాబు జగజ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో డా.బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షురాలు రోజుల సుజాత, మండల అధ్యక్షులు గజ్జలపు మణి కుమారి, ఎస్సై నారాయణరావు, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ప్రకాశ రావు, డా.డి.సిహెచ్ రాజబాబు హాజరయ్యారు. బాబు జగ్జీవన్ రామ్, డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మణికుమారి, మాట్లాడుతూ ఆయన దేశానికి స్వాతంత్రం కోసం, అలాగే జాతి అభ్యున్నతి కోసం అలుపెరిగిన పోరాటం చేశారని, యువత ఆయన ఆశయాలు కోసం పనిచేయాలని తెలిపారు. ఎస్సై నారాయణరావు మాట్లాడుతూ ఆయన మహోన్నత వ్యక్తి అని, ఆయన ఆలోచన విధానాలు కోసం కృషి చేయాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ప్రకాష్ మాట్లాడుతూ దళితులంతా కలిసి జాతిపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. డిహెచ్పిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు డా.డి.సిహెచ్ రాజబాబు మాట్లాడుతూ ఈ దేశంలో పూజించాల్సింది ముగ్గురు త్రిమూర్తులని వారు జ్యోతిరావు పూలే, డా.బి.ఆర్ అంబేద్కర్, డా.బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు. ఇంకా అంబేద్కర్ ఇండియా మిషన్ (ఏఐఎం) మండల అధ్యక్షులు ఎన్.చిరంజీవి, ఏఐవైఎఫ్ నాయకులు వై.రాధా కృష్ణలు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఎంపీపీ మణికుమారి, ఎస్సై నారాయణ రావు, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు డా.డిసిహెచ్ రాజబాబులను సత్కరించారు. బాబు జగజ్జీవన్ రామ్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బాబు జగజ్జీవన్‌రావు విగ్రహావిష్కరణ

కోటవురట్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



కోటవురట్ల మండలం గ్రామ శివారు రాజగోపాలపురం గ్రామంలో బాబు జగజ్జీవన్ రావు జయంతి అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు బాబు జగజీవన్‌రావు విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, స్థానిక గ్రామ సర్పంచ్ పెన్నాడ నూకరత్నం, కోటవురట్ల మండలం జడ్పిటిసి సభ్యురాలు సిద్ధ బత్తుల ఉమాదేవి, కైలాసపట్నం గ్రామ ఎంపీటీసీ రమణ, గ్రామ ఉపసర్పంచ్ సిద్ధబత్తుల నాగేశ్వరరావు, పాయసంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంతర వెంకటలక్ష్మి, కోటవురట్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పెన్నడ అప్పలరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా డ్వామా పిడి చొరవతో జీకేవీధి-1 ఉపాధి హామీ పనుల సమస్య పరిష్కారం

### కథనాలకు స్పందించి ఒక్కరోజులోనే సమస్య పరిష్కారానికి చొరవ చూపిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఉపాధి హామీ పట్టాదారులు -రెండు రోజులలో పంచాయితీలో అన్ని గ్రామాలకు పనులు కల్పిస్తాం: ఏపీవో చల్లంగి రాంప్రసాద్

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

వార్త ప్రభావం



మండలంలో జీకేవిధి పంచాయితీ జీకేవీధి-1లో ఏడాదిపాటు ఉపాధి హామీ పనులు లేక జీవనం సాగించలేక పంచాయితీలో ప్రజలు తీవ్రంగా నష్టపోయి బ్రతుకు తెరువు కోసం ప్రైవేటీ కంపెనీల బాట పడుతున్న విషయం తెలిసిందే. అయితే అద్దరవిధి గ్రామస్తుల ఉపాధి హామీ పథకం కార్డులతో నిరసన చేపట్టడంతో నిన్నటి రోజున వార్తాపత్రికలో ఏడాదిగా ఉపాధి పనుల్లేవు జీవనం సాగేదెలా ప్రచురించిన కథనానికి సంబంధిత అధికారులు అల్లూరి సీతారామ రాజు జిల్లా డ్వామా పిడి రమేష్ రమన్ స్పందించి సమస్య పరిష్కారానికి విజయవాడ సిఆర్డి స్థాయి అధికారులతో సంప్రదింపులు జరిపి ఒక్కరోజులోనే సమస్య పరిష్కరించారు. జీకేవీధి-1 ఉపాధి హామీ పనుల సమస్య పరిష్కారం కావడంతో గ్రామ సర్పంచ్ సుభద్ర, ఉపాధి హామీ పట్టాదారులు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఓ రాంప్రసాద్ మాట్లాడుతూ రెండు రోజులలో పంచాయితీలో అన్ని గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం పనులు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

భీమునిపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం, రేఖవానిపాలెం గ్రామ పంచాయితీ నందు సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం వాటి ముఖ్యఉద్దేశాన్ని రేఖవాని పాలెం కన్వీనర్, గృహసారధులతో సమావేశం పెట్టి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ పేదబాబు, మండల ఇన్‌చార్జ్ కన్వీనర్ రఘునాధరెడ్డి, వైస్‌ఎంపీపీ బంగారు నాయుడు, మజ్జివలస సర్పంచ్, టి.నగరపాలెం, ఎంపీటీసీ మూలకుద్దు సర్పంచ్ రేఖవానిపాలెం ఉపసర్పంచ్ పి.గంగశ్రీను, వార్డు సభ్యులు పి.కొండమ్మ, ఎం.మహేష్ వర్మ, ఎ.అప్పలస్వామి, యు.సన్యాసమ్మ, ఎం.హరిశంకర్, నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

భీమునిపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



శ్రీ స్వామి వారి జన్మదినం ఉత్తరానక్షత్రంని పురస్కరించుకుని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం లక్ష్మీపురం గ్రామంలో ఉదయం 7గం.కు లక్ష్మీగణపతి పూజా, పుణ్యాహవచన, పరిషత్ పాయిచిత్తం, సర్వదేవతా మండపారాధన, శ్రీ అయ్యప్పస్వామి వారికి సుగంధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకములు జరిగాయి. తదనంతరం శ్రీ స్వామివారికి పుష్పాభిషేకం, అన్నాభిషేకం చేశారు. శాస్త్ర హోమం, ఉత్తరానక్షత్ర, హోమం, ఆయుష్ హోమం జరిగాయి. అయ్యప్ప స్వామి భక్తులు శరణు ఘోష చెప్పుకొంటూ, మంగళ వాయిద్యాలతో శ్రీ స్వామి వారిని ఊరేగింపుగా వించిరి. పూజాకార్యక్రమాలు అనంతరం శ్రీ స్వామివారు అన్నసమారాధన (మహనారాయణ సేవా) కార్యక్రమం జరిగాయి. ఈ కార్యక్రమం శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠం ధర్మకర్త గురుస్వామి డా.గాడు తాతినాయుడు ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ పెంట వెంకటరమణశర్మ, పట్నాల పవనకుమార్ శర్మ పూజాకార్యక్రమాలు అద్భుతంగా నిర్వహించారు. పీఠం గురుస్వాములు కనకల అప్పలరాజు, కరుభక్త రమణ, నీలాపు సూర్యనారాయణ, గుద్దాల కృష్ణ, సరగడ కృష్ణ, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బిఆర్ తాళ్లవలసలో మూడో విడత ఆసరా సంబరాలు

పద్మనాభం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం బిఆర్ తాళ్లవలస పంచాయితీలో మూడో విడత ఆసరా సంబరాల కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళలకు రుణమాఫీలో భాగంగా వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ఇప్పటివరకు రెండు విడదలగా రూ.21.98 కోట్లు నేరుగా సంఘాల ఖాతాలోకి జమ చేయడమైనదని మూడో విడతలో రూ.10.99 కోట్ల 1186 సంఘాలకు 12,575 మంది సభ్యులకు నేరుగా వారికి ఖాతాలకు జమ చేయడమైనదని ఈ విధంగా డ్వాక్రా మహిళలు లబ్ది పొందారని తెలిపారు. అంటే ఇప్పటివరకు రూ.32.97 కోట్లు లబ్ది పొందడం జరిగినదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. మిల్లెట్స్ పౌష్టికాహారం మహోత్సవంలో భాగంగా గ్రామైక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ రకాల మిల్లెట్స్‌తో తయారుచేసిన వంటకాలను ఎమ్మెల్యే పరిశీలించారు. పద్మనాభ ఎంపీపీ కే రాంబాబు జడ్పిటిసి ఎస్ గిరిబాబు వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షులు కే లక్ష్మణ్ మండలంలో ఉన్న అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు డిఆర్డిఏ పథక సంచాలకులు శోభారాణి ఏరియా కో-ఆర్డినేటర్ సత్యం నాయుడు పద్మనాభ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాధా పద్మనాభ మండల ఏపీఎం వి ప్రభాకర్ బ్యాంకు లింకేజ్ ఇన్‌చార్జ్ ఆదినారాయణ ఆరోగ్యం పోషణ కో-ఆర్డినేటర్ రేణుక గౌరీ. సీసీలు అని గ్రామాల వివోలు డ్వాక్రా మహిళలు పాలొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ జయంతి

భీమునిపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



సామాజిక న్యాయం కోసం కృషి చేసిన భారత మొదటి కెబినెట్ సభ్యుడు, మాజీ ఉప ప్రధాని, భారత రాజ్యాంగ సభ సభ్యుడు బాబు జగజీవన్ రామ్ చిర స్మరనీయుడని డైట్ ప్రిన్సిపాల్ యు.మాణిక్యం నాయుడు అన్నారు. డైట్ కళాశాలలో ఆయన జయంతిని ఘనంగా కొనియాడారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు, జాతీయ రాష్ట్రపతి అవార్డు గ్రహీత గొట్టెటి రవి మాట్లాడుతూ బీదలు, దళితులు సమస్యలను పార్లమెంటులో వినిపించి పరిష్కారాలు సాధించిన ధీరుడుని, 1935 సంవత్సరంలో ది ఇండియన్ డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్‌ను స్థాపించి, ఈ సంస్థ ద్వారా సమాజంలోని అణగారిన ప్రజలకు సమానత్వం, సంక్షేమాన్ని అందించడంపై దేశం దృష్టిని కేంద్రీకరించారని అన్నారు. నేటి నాయకులు ఆయన స్ఫూర్తిని స్వీకరించి రాజకీయరంగం నుండి సమాజ ఉన్నతికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.జి.ఎస్. నాగేస్వరరావు, ఎం.మహాలక్ష్మి, షేక్ అల్లా ఉద్దీన్, సి.ఎ. సోమయాజులు పాల్గొన్నారు.

## పెంటలో డా.బాబుజగజ్జీవన్ రావు జయంతి వేడుకలు

పద్మనాభం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పెంట గ్రామంలో ఏపీ ఎమ్మార్పీఎస్ ఉత్తరాంధ్ర నాయకులు దేవరపల్లి గణేష్ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముందుగా పెంట గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న డా.బాబు జగజీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఉత్తరాంధ్ర నాయకులు దేవరాపల్లి గణేష్ మాట్లాడుతూ డా.బాబు జగజీవన్ రావ్ 1908 సంవత్సరం ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని చాంద్వా గ్రామంలో డా.బాబు జగజీవన్ రావు జన్మించారని 1930లో హరిజన సేవా సంఘం స్థాపించి డా.బాబు జగజీవన్ రావు భారతదేశానికి మాజీ ఉప ప్రధానిగా సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కింతాడ దేవుడు మహిళా నాయకురాలు దేవరపల్లి రవణమ్మ మండల నాయకులు కొత్తల బంగారు రాజు ఎంఆర్పిఎస్ నాయకులు కే గురువులు కే దేవుడు చువేటి అచ్చియమ్మ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కును అందించిన అవంతి

భీమునిపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మధురవాడ జోన్ 6వ వార్డుకు చెందిన ముల్లేటి శ్రీనివాస్ రెండు కాళ్ళు అనారోగ్యంతో దెబ్బ తినడంతో సమస్య 6వ వార్డు కార్పోరేటర్ డా.ప్రియాంకకి చెప్పుకోవడంతో వైద్య ఖర్చులు నిమిత్తం సిఎం సహాయ నిదికి సిఫారస్ చేయగా అవంతి శ్రీనివాసరావు చొరవతో లక్ష రూపాయలు విడుదల చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా శ్రీనివాస్ తండ్రి ముల్లేటి అప్పలరాజుకి అందించారు.

## ఘనంగా డా.బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

భీమునిపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త




స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ నందు బుధవారం డా.బాబు జగజ్జీవన్ రామ్ జయంతి ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో జరిపారు. ఈ సందర్భంగా మండలి గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు. ఆయన చిత్రపటానికి పూల దండలతో అలంక రించారు. ఆదర్శ హిందీ ప్రేమ మండలి అధ్యక్షులు కెఎస్ఆర్ కృష్ణారావు ప్రసంగిస్తూ బాబు జగజ్జీవన్ రామ్ దళిత వర్గాలకే కాకుండా అందరికీ కూడా గొప్ప నాయకులు అన్నారు. జలగడుగుల మురళి, ఉపాధ్యాయులు అల్లా డ శ్రీనివాసరావు, ఇమంది వెంకట్రావు, కే టీవీ లక్ష్మి, జీరు లక్ష్మి పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ఐటి కళాశాలలో త్రీడి ప్రింటింగ్ వర్క్ షాప్

ఆనందపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



మండలంలో శొంఠ్యం నడింపల్లి సత్యనారాయణ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఏప్రిల్ 4 నుండి 6 తారీకు వరకు త్రీడీ ప్రింటింగ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డా.పిఎస్ఈ నవీన్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో త్రీడి ప్రింటింగ్‌కు మిలటరీ మెడికల్, ప్రజలకు అనేక విధంగా సహాయపడటంలో ముఖ్యమైన పాత్రను పోషిస్తూ అన్ని రకాల ఇండస్ట్రీస్‌లో ఆటోమేషన్, నూతన టెక్నాలజీలతో త్రీడీ ప్రింటింగ్ ఉన్నతమైన స్థాయిని పొందాయని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది విద్యార్థులు పాల్గొని ఆధునికరణమైన నైపుణ్యతను అభ్యసించుటకు కృషి చేస్తున్నారని శిక్షణ ఇస్తున్న ప్రకాష్ డైనోపి టిఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ డాక్టర్ ఎం రాజు బాహుబలేంద్రుడిని నేషనల్ ఇనిస్టూట్ టెక్నాలజీ పుదుచ్చేరి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా.రాజా మురుగదాస్ యాజమాన్యం ట్రెజరర్ కనకరాజు, సెక్రటరీ డాక్టర్ ఎస్ ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

## జగనన్న నీవే మా నమ్మకం పోస్టర్ ఆవిష్కరణ చేసిన అవంతి

భీమునిపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమంకి సంబంధించిన పోస్టర్‌ను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు వైసిపి శ్రేణులు ముద్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు, సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏను అడ్డుకున్న ఆదివాసీ జేఏసి నాయకులు

మోతుగూడెం/చింతూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



చింతూరు మండల పర్యటనలో ఎంఎల్ఏ ధనలక్ష్మికి ఆదివాసీలా జేఏసి రూపంలో నిరసన సెగ తగిలింది. బోయ వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో చేసిన తీర్మానంను నిరసిస్తూ ఆ తీర్మానాన్ని రద్దు చేయాలని కోరుతూ గత కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న ఆదివాసీలు ఎం.ఎల్.ఎ పర్యటనను అడ్డుకుని నిరసన తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేసేటప్పుడు ఆదివాసీ ఎంఎల్ఏగా ఎందుకు అడ్డుకోలేదని, ఆదివాసీల భవిష్యత్తును నాశనం చేస్తుంటే కళ్ళప్పగించి చూస్తున్నారా అని ప్రశ్నించారు. వెంటనే 52జిఓను రద్దు చేయించే విధంగా కృషి చెయలని కోరారు. ఆదివాసి జేఏసి నాయకులు సున్నం వెంకట రమణ జల్లి నరేష్, మడివి రాజు సురేష్ సంకురమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు : ఎమ్మెల్యే ధనలక్ష్మి

మోతుగూడెం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



జగన్ అన్నే మా భవిష్యత్తు అని ఎమ్మెల్యే ధనలక్ష్మి పేర్కొన్నారు. చింతూరు ఏర్పాటుచేసిన వైఎస్సార్ భరోసా కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలతో పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతుందని ఇచ్చిన వాగ్దానాల కంటే ఎక్కువ పథకాలు ప్రవేశపెట్టి, జగనన్న ఉన్నాడు అనే భరోసా కల్పించారని ఆమె అన్నారు. జగన్ అన్నే మా భవిష్యత్తు అనే పోస్టర్ని విడుదల చేశారు. ఎస్టీ కమిషన్ సభ్యులు చింపడం మురళి ఎంపీపీ వైసీపీ చిన్ని రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు వైఎస్సార్ ఆసరాతో చేయూత : ఎమ్మెల్యే

మోతుగూడెం/చింతూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



వైఎస్సార్ ఆసరతో పేద మహిళలకు చేయూత లభిస్తుందని ధనలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం చింతల్లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం రంపచోడవరం నియోజకవర్గంలో 4761 ఎస్ హెచ్.జిహెచ్‌లో ఉన్న 44098 మంది పేద మహిళలకు గాను 3వ విడతగా రూ.19 కోట్ల 83 లక్షలు వైఎస్సార్ ఆసరాగా అందించడం జరుగుతుందని, తద్వారా మొత్తం మూడు విడతలుగా కలిపి రంపచోడవరం నియోజక వర్గంలో రూ.59 కోట్ల 16 లక్షలు అందించారన్నారు. చింతూరు మండలంనకు సంబంధించి 460 ఎస్‌హెచ్‌జిఎస్‌లో ఉన్న 4312 మంది పేద మహిళలకు రూ.1 కోటి 71లక్షలు మూడవ విడతగా అందించడం జరిగిందని జగనన్న ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్ష పాత ప్రభుత్వం అని అన్న విధంగా మహిళా సాధికారతే ధ్యేయంగా స్వయం సహాయక సంఘాలలో ఉన్న పేద మహిళలకు ఆర్థిక పురోగతికై ఈ వైఎస్ఆర్ ఆసరా అందించడం జరిగుతుందని అన్నారు. చింతూరు మండలం ఎంపిపి జెడ్పీటీసీ, మండల కన్వీనర్, వైస్ ఎంపీపీలు ఎంపిటిసిలు సర్పంచ్‌లు వైస్ సర్పంచులు వార్డ్ నెంబర్లు సచివాలయం కన్వీనర్లు గృహ సారదలు వివిధ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు కో-ఆప్షన్ మెంబర్ సొసైటీ ప్రెసిడెంట్ వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అధికారులు పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలు పాల్గొన్నారు.

## ఘనంగా కాపు సంక్షేమ శాఖ వ్యవస్థాపకులు చేగుండి హరి రామ జోగయ్య జన్మదినం

చింతపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



తల్లిదండ్రులు లేని పిల్లలకు భోజనాలు సమకూర్చడం చాలా ఆనందంగా ఉందని చింతపల్లి కాపు సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షులు దూనబోయిన రమణ అన్నారు. బుధవారం కాపు సంక్షేమశాఖ వ్యవస్థాపకులు చేగొండి హరి రామయ్య జన్మదిన సందర్భంగా గ్రామంలో ఉన్న నల్లబెల్లి చారిటబుల్ ట్రస్ట్ భవన్ అనాధ పిల్లలతో కేకు కట్ చేసి భోజనాలు సమకూర్చారు. ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు మంచి సదుపాయాలతో ఇటువంటి వసతి గృహాన్ని ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంతంలో ఉన్న అనాధ పిల్లలుకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం నల్లబెల్లి చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యాన్ని పిల్లలకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కాపు సంక్షేమ శాఖ మండల అధ్యక్షులు గాజులు శ్రీను, ఉపాధ్యక్షులు దొండా శీను, తాటిపాకల రమేష్ నాగేశ్వరరావు, తాడి నూకరాజు, సిరిసిపల్లి పాపారావు, లోవరాజు, నెల్లూరు నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బోడపాటి సుబ్బలక్ష్మి ప్రమాణ స్వీకారం

నర్సీపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్మన్ పదవికి త్వరలో 11వ వార్డు కౌన్సిలర్ అయిన బోడపాటి సుబ్బలక్ష్మీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటి వరకు చైర్ పర్మన్‌గా ఉన్న గుడబండి ఆదిలక్ష్మి రెండేళ్ల కాలపరిమితి ముగియడంతో మంగళవారం రాజానామా చేశారు. ఈ మేరకు మరో రెండేళ్ల కాలపరిమితిపై చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అదే విధంగా వైస్ చైర్మన్‌గా 8వ వార్డు కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటి వరకు వైస్ చైర్మన్‌గా ఉన్న గొలుసు నరసింహమూర్తి కూడా రాజీనామా చేయడంతో వైస్ చైర్మన్‌గా కోనేటి రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం

నక్కపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో గ్రంథా లయాధికారి కె.జనార్దన్ ఆధ్వర్యంలో బుధవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, సంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ వారి సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎ.అప్పలరాజు, ఉపాధ్యాయులు సిహెచ్.సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన బిజెపి నాయకులు

నక్కపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



నక్కపల్లి మండలానికి చెందిన బిజెపి నాయకులు బుధవారం టిడిపిలో చేరారు. మండలంలోని డిఎల్ పురం గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర బీసీ నాయకుడు అల్లు తాసు, నక్కపల్లి పట్టణానికి చెందిన నున్న నూకేష్ లు కలిసి రాష్ట్ర బీసీ నాయకులు, బిజెపి పెద్దలు తాళ్ళ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో గుంటూరులో రాష్ట్ర మంత్రి కన్నా లక్ష్మీనారాయణల సమక్షంలో పార్టీలో చేరారు. టిడిపి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

## జిల్లా స్థాయిలో ఆర్ట్స్ గాలరీ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వినతి

చోడవరం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



చోడవరం చిత్ర కళానిలయం వ్యవస్థాపకులు, కార్యదర్శి డ్రాయింగ్ టీచర్ సూర్యనారాయణ ఫోరమ్ ఫర్ బెటర్ చోడవరం వ్యవస్థాపకులు ఆర్క్ ప్రసాద్ రిటైర్డ్ ఆర్‌జెడి తిరుపతిరావు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీని కలిసి చోడవరం కేంద్రంగా అనకాపల్లి జిల్లా స్థాయిలో ఆర్ట్స్ గాలరీ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని కేటాయించమని కోరారు. వెంటనే ఎమ్మెల్యే ధర్మశ్రీ 10 సెంట్లు సైట్‌ని కేటాయిం చమని తహశీల్దార్‌కి సిఫార్సు చేయడం, నిర్మాణానికి కూడా సహకారం అందిద్దామని, గాలరీలో యువతకు శిక్షణ ఇచ్చి చోడవరంకి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కసులమ్మ కూడా పాల్గొన్నారు. చోడవరం చిత్ర కళానిలయం ప్రోత్సాహానికి సహా యానికి ఎప్పుడు కృతజ్ఞతలతో వుంటుందని తెలిపారు.

## గవరవరం యాదవులకు న్యాయం చేయాలి : జిల్లా యాదవ సంక్షేమ సంఘం నాయకులు

చోడవరం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా, చోడవరం మండలం, గవరవరం గ్రామంలో ఈ నెల 1న యాదవులపై జరిగిన దాడిని ఏకగ్రీవంగా ఖండించారు. దాడికి నిరసనగా అత్యవసర సమావేశం స్థానిక చోడవరం పట్టణం లో గల శివాలయం వద్ద నిర్వహించారు. స్థానిక చోడవరం ఎంఆర్వోకి వినతి పత్రం బాధితుడు ఉప్పిలి నాగరాజుతో కలిసి అందజేశారు. స్థానిక చోడవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ కలిసి ప్రధాన బాధి తుడు వంకల అప్పల నాయుడు యాదవ్ (కానిస్టేబుల్) అన్ని విధాలుగా పూర్తి న్యాయం చేయాలని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల త్వరలో భారీ నిరసన ర్యాలీ కార్యక్రమం చేసి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, బాధితుడికి న్యాయం చేసే బాధ్యత తీసుకుం టామని చెప్పారు. ఈ సమావేశం చోడవరం నియోజకవర్గం యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు మొల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణి కాన బాబూరావు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సబ్బి శ్రీనివాసరావు, కరక సోము నాయుడు, మాజీ కో కన్వీనర్ పల్లా అర్జున్, చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొల్లి వెంకటరమణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌లు పంచదార్ల సూరిబాబు, గోకివాడ కోటేశ్వరరావు, భరణికాన నరసింహమూర్తి, రాష్ట్ర నాయకులు బొట్టా చిన్ని యాదవ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు బంధం వెంకట రమణ, జిల్లా బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కిల్లాడి అప్పలరాజు, జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అనకాపల్లి జిల్లా యువజన అధ్యక్షులు దేవర అప్పారావు జిల్లా నాయకులు వియ్యపు సింహాచలం, బోయిన బాను మూర్తి, పల్లా తాతారావు, పక్కుర్తి సత్యనారాయణ, పంచదార్ల కన్నారావు, మొల్లి నాగు, గుద్దేటి శ్రీను, సింగంపల్లి రమేష్, కొన ఈశ్వరరావు, కొండ్ర శ్రీను, వియ్యపు నాగరాజు, భరణీ కాన నూకరాజు, వియ్యపు ఎంపీటీసి, చోడవరం నియోజకవర్గం నుంచి యాదవ నాయకులు పాల్గొన్నారు.

## పాండ్రంగిలో జట్లమ్మ తల్లి అమ్మవారు దేవర సంబరాలు

పద్మనాభం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో వెలిసిన శ్రీ జట్లమ్మ తల్లి అమ్మవారు దేవర సంబరాలలో భాగంగా 8న ఉదయం 8 గంటలకు పాండ్రంగి గ్రామంలోని ఎన్నింటి వారి కల్లాలు దగ్గర నుండి ఊరేగింపుగా అమ్మవారి సినిమాలు పాండురంగ గ్రామంలోనికి తీసుకురావడం జరుగు తుందని జట్లమ్మ తల్లి అమ్మవారి ట్రస్ట్ చైర్మన్ ఆర్ఎస్ దేవుడు బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 23న ఉజిడి ఉత్సవం 24న రాత్రి 8:30 గంటలకు దేవర సంబరాలతో బయలుదేరి శ్రీ జట్లమ్మ తల్లి అమ్మవారి దేవర సంబరాలు గ్రామంలోకి వచ్చునని 2 మే మంగళవారం సాయంత్రం నాలుగున్నర గంటలకు అమ్మవారి సిరిమానోత్సవం జరుగుతుందని పండగ సమయాలలో అందరి మనసులను ఆ కట్టుకునే వివిధ సాంస్కృతి కార్యక్రమాలు శ్రీ సత్య హరిచంద్ర నాటకం జరుగుతాయని అమ్మవారి పండుగ ఘనంగా జరగాలని శ్రీ జట్లమ్మ తల్లి ఆలయ ట్రస్ట్ చైర్మన్ బాబు తెలిపారు.

## పద్మనాభం మండలం నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం.విజయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

పద్మనాభం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం.విజయ్ కుమార్ బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న పి.రాధ నూతన ఎంపీడీవో విజయ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు.



మండలంలోని ఉప్మాక శివాలయం వద్ద ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ ఆవరణలో అన్న సమారాధన జరిగిన దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

06-04Pg7exHMNWJQE:Layout 1 4/6/23 12:40 AM Page 1



# 100 సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్

## కూడేరు యువగళం సభలో నారా లోకేష్

**ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సైకో జగన్ పాలన పనైపోయిందని వచ్చేది మన సైకిల్ పాలనేనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర 61వ రోజు బుధవారం అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలంలో వేలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణుల మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా సాయంత్రం కూడేరు మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ సుదీర్ఘంగా ప్రసంగం చేశారు. యువగళం పాదయాత్ర ఈ దుర్మార్గపు వైసీపీ పాలకు అంతిమ యాత్రని భవిశత్తు మనదేనన్నారు. రాష్ట్రంలో గత 2019 ఎన్నికల్లో మీరు టీడీపీ ప్రభుత్వం రావాలనే కోరుకున్నారని కాని బ్యాడ్ లక్ తన్నే దున్నపోతు ప్రభుత్వం వచ్చిందని అయితే ఉరవకొండ నియోజకవర్గ ప్రజలు మాత్రం జగన్ ట్రాప్‌లో పడకుండా పయ్యావుల కేశవ్‌ను గెలిపించారని మీకు రుణపడి ఉంటానన్నారు. తాను చేపట్టిన యువగళం పాదయాత్రం 30 రోజులు పూర్తి అయ్యేసరికి జగన్‌కు జ్వరం వచ్చిందని, 61 రోజులు పూర్తి అయ్యేసరికి కాలినొప్పి వచ్చిందని ఇక 400 రోజులు అయ్యేసరికి ఫ్యాన్ మాడి మసైపోతోవడం ఖాయమన్నారు. సడన్‌గా జగన్‌కు కాలినొప్పి రావడానికి రెండు కారణాలున్నాయని మొక్క ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత సలహాదారుడు సజ్జలని ఇంటికి పిలిచి గట్టిగా తన్నాడం ఒక కారణమైతే పార్టీ ఓటమిని కొంత మంది వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు హైదరాబాద్‌లోని ఒక ఫార్మ్ హౌస్‌లో సెలబ్రేట్ చేసుకోగా అది తెలుసుకొని హాల్‌లోవున్న టేబుల్‌ని తన్నేతే కాలు నొప్పి వచ్చిందంటని ఎద్దేవా చేశారు. నేను టెర్రరిస్టుని కాదు వారియర్‌నని ముందే చెప్పానని అయినా జగన్ వినలేదని నన్ను అడ్డుకున్నాడని కేసులు పెట్టాడని ఇప్పుడు ప్రజలు జగన్‌కి టెర్రర్ అంటే ఏమిటో చూపిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు సంపూర్ణ మద్యనిషేదం అని



చెప్పిన జగన్ ఏకంగా మద్యం దుకాణాలు తెరిచి ప్రసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ లాంటి చెత్త లిక్కర్ తయారుచేసి కోట్లు గడిస్తున్నారని లిక్కర్ వ్యాపారంలో నెలకు 100 కోట్లు, ఇసుక వ్యాపారంలో మరో 100 కోట్లు సంపాదిస్తున్నాదన్నారని లోకేష్ ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు 8 సార్లు, ఆర్టీసీ చార్జీలు 3 సార్లు పెరిగాయని చెత్త పన్ను బాదుడే బాదుడని, పెట్రోల్, డీజిల్, నిత్యవసరాలు ధరలు విపరీతంగా పెరిగాయని త్వరలో వాలంటీర్ వాసు మీ ఇంటికి వచ్చి మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడని స్కాం మోహన్ వాలంటీర్ వాసును పంపి గోబెల్స్ ప్రచారం మోదలు పెట్టమన్నారని ఎద్దేవా విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది ఉద్యోగాల భర్తీకు నోటిఫికేషన్ ఇస్తామని జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరులో మూసివేసిన స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. వ్యవసాయ మోటార్లకు ఎవరైనా మీటర్లు పెట్టడానికి వస్తే వాటిని పగులగొట్టాలని టీడీపీ వెంట ఉంటుందని రైతులకు పిలుపునిచ్చారు. జగన్ 26వేల మంది బీసీలపై అక్రమ కేసులు పెట్టించారని తాము అధికారంలోకివచ్చాక బీసీల రక్షణకై ప్రత్యేక చట్టం తెస్తామన్నారు. దామాషా ప్రకారం ఉప కులాలకు నిధులు కేటాయిస్తామన్నారు. దళితులపై దమనకాండ కొనసాగుతోందన్న లోకేష్ దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్సులు ఇచ్చాడన్నారు. స్థానిక ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను పొగడ్తలతో ముంచెత్తిన లోకేష్ ఆయన మూడు తరాలకు వారధని మా తాత ఎన్టీఆర్ వద్ద రాజకీయ పాఠాలు, మా నాన్న చంద్రబాబులతో విజన్ తెలుసుకున్నారని ఇప్పుడు తన వెనకుండా నడిపిస్తున్నారని అన్నారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కుమారుడు వై.ప్రణయ్‌రెడ్డి భూ దందాలు, కబ్జాలు చేస్తున్నాడని కూడేరులో ఒక మహిళకు చెందిన భూమిని ఫేక్ ఆధార్ కార్డు సృష్టించి కొట్టేశాడని ఆమె కేసు పెడితే ఇతని అక్రమాలు బయటపడి జైలుకు కూడా వెళ్లి వచ్చాడన్నారు. ఉరవకొండ ప్రాంతానికి ఎంతో విశిష్టత ఉందని పెన్నహోబిళంలో శ్రీ లక్ష్మినరసింహస్వామి, బూదగవిలో శ్రీ సూర్యనారాయణస్వామి ఉన్న పుణ్యభూమని అద్భుతాలు సృష్టించే చేనేత కళాకారులు ఇక్కడే ఉన్నారని ఈ ప్రాంత విశిష్టతను ప్రస్తావించారు. చివరిగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చేయిఎత్తి చూపుతూ ఆయన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గెలుపు ఖాయం

తెలుగుదేశంతో పెట్టుకున్న జగన్‌ను చిత్తు చిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలుపుతారు పార్టీ ఎమ్మెల్యేలను జగన్ నిన్నటి వరకు హీనంగా చూశాడు. ఇప్పుడు వారికి గౌరవం ఇస్తాను అంటున్నాడు. మనకు గత ఎన్నికలలో 23 సీట్లు వస్తే ఇది దేవుడి స్క్రిప్ట్ అని హేళన చేశాడు. అందుకప దేవుడి ఆ స్క్రిప్ట్ తిరగరాశాడు. 23వ సంవత్సరం..23వ తేదీ. 23 ఓట్లతో మన ఎమ్మెల్సీ గెలిచారు. ఇదీ దేవుడి స్క్రిప్ట్ రాజకీయ పార్టీలపై కేసులు పెట్టడం శుక్రవారం వస్తే ప్రజల ఆస్తుల మీదకు ప్రొక్లైనర్లు పంపడం చేశాడు తప్పుడు పనులు చేసిన జగన్‌కు మొన్నటి ఎన్నికలు గుణపాఠం అని తెలిపారు. మొన్నటి వరకు 80 మంది ఎలమ్మెలను తీసేస్తానను అన్నాడు...ఇప్పుడు బాబ్బాబు అంటున్నాడు జగన్‌కు వెన్నులో వణుకు పుట్టిందిన్నారు. మనల్ని అవహేళన చేసిన వారికి మైండ్ బ్లాక్ అయ్యంది మొన్న జరిగిన ఎన్నికల్లో వచ్చిన తీర్పుకు కూడా జగన్ వక్రభాష్యం చెప్పాడు అని అన్నారు. ఓటమిని ఒప్పుకోడని మనస్తత్వం ఉన్న వ్యక్తి ఆయన అని అన్నారు. ప్రజలను బటన్ బ్యాచ్ అని జగన్ ప్రజలను అవమానించారు. ప్రజల డబ్బులు ప్రజలకు పంచి లబ్దిదారులను బటన్ బ్యాచ్ అని అన్నారు. బాదుడే బాదుడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంతో ప్రజల్లో చైతన్యం తెచ్చాం అని తెలిపారు. జగన్ ఇక ఏ ఎన్నికల్లో గెలవడు.. ప్రజా జీవితానికి జగన్ అనర్హుడు తెలుగుదేశం దేశంలో చక్రం తిప్పిన పార్టీ నాడు దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన ఘనత ఉన్న పార్టీ టిడిపి ఒక ప్రాంతీయ పార్టీ సాధించిన ఘనత అది తెలుగుదేశం పార్టీ లేకుండా చేయడం నీవల్ల కాదు నాయానా అని హెచ్చరించారు. ఒంటిమిట్ట శ్రీరాముడి పెళ్లికి ముఖ్యమంత్రి ఎందుకు వెళ్లలేదు? అని ప్రశ్నించారు. నాకు నచ్చిన నగరం విశాఖపట్నం నీతి నిజాయితీ ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్ర ఇప్పుడు ఆ ఉత్తరాంధ్ర ప్రజలే ఎన్నికల్లో కర్ర కాల్చి జగన్‌కు వాత పెట్టారు అని అన్నారు. హుద్‌హుద్ వచ్చినప్పుడు ఇక్కడే మాకం వేసి సాయం అందేలా చేశా. తిత్లీ వస్తే ఆ ప్రాంతం కోలుకున్న తరువాతనే అక్కడ నుంచి వెళ్లాను నాలుగేళ్లు అయ్యింది ఈ జగన్ ఉత్తరాంధ్రకు ఏం చేశాడు చెప్పగలడా? ఒక పని చేయని జగన్‌ను ఉత్తరాంధ్ర ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించాలి, వంశధార, నాగావళి అనుసంధానం పూర్తి అయ్యి ఉంటే ఈ మూడు జిల్లాల్లో నీటి ఎద్దడి లేకుండా ఉండేది అని వివరించారు. ఉత్తరాంధ్ర ఇరిగేషన్‌పై 1600 కోట్లు ఖర్చు పెడితే ఈ ప్రభుత్వం కనీసం 400 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. నాడు తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ ఇప్పుడు దేశంలో పర్ క్యాపిటా ఇన్ కంలో టాప్‌లో చేరింది. తెలంగాణ అలా ముందుకు వెళుతుంటే ఎపిలో మాత్రం అప్పుల్లో మునిగిపోయిందన్నారు. జగన్ ప్రభుత్వం ఎడ్యుకేషన్ వ్యవస్థను కూడా నాశనం చేసింది. రాష్ట్రానికే తమానికం అయిన గీతం విద్యాసంస్థను కూల్చడానికి జగన్ ప్రొక్లెయిన్ తీసుకుని వెళ్లాడు విశాఖలో ఐఐఎం పెట్టాం, ట్రైబల్ యూనివర్సిటీ కేటాయించాం కానీ ఈ సీఎం రంగులు వేసుకోవడం తప్ప ఏమి చేయడం లేదన్నారు. మనం నాటిన చెట్లకు రంగులువేసుకున్న చీప్ నేతలు వైసీపీ నేతలు రుషికొండకు గుండు కొట్టేశారు. ఈ వైసీపీ నేతలు రుషికొండ మనం వెళతాం అని ప్రభుత్వం భయపడుతుంది మనం వెళ్లకుండా అడ్డుపడుతుంది. నాడు భోగాపురం, విమాశ్రయం కోసం 97శాతం భూసేకరణ పూర్తి చేశాం నాలుగేళ్లు అయి య్యంది. నాడు విశాఖలో మెడ్ టెక్ జోన్ తీసుకువచ్చాం ఫ్రాంక్లిన్ టెంపులు టన్ కంపెనీ నీ తెస్తే దాన్ని ఈ ప్రభుత్వం తరిమేసింది. విశాఖ రాజధానిగా, ఐటీ హబ్‌గా చేయాలని ప్రయత్నం చేశాంఅని అన్నారు. విశాఖలో 5 ఏళ్లలో మూడు సార్లు సీఐఐ సదస్సులు పెట్టాం, 16 లక్షల కోట్ల పెట్టుబడులు ఒప్పందాలు చేసుకున్నాం. పోలవరం ముంపు బాధితులకు డబ్బులు ఇవ్వలేదు. మహేంద్ర తనయ ఆఫ్ షోర్ ప్రాజెక్టులను జగన్ పూర్తి చేయ్యలేదు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ద్వారా స్థానిక గిరుజనులకే ఉద్యోగాలు అనే ఉత్తర్వు ఇప్పుడు పోయింది. దీనిపై వచ్చిన న్యాయపరమైన సమస్యల్లో ప్రభుత్వం పోరాడ లేదు. నాడు గిరిజన ప్రాంతాల్లో బైక్ అంబులెన్స్‌లు కూడా పెట్టాం ఇప్పుడు అవన్నీ అందుబాటులో లేకుండా పోయాయి. దీంతో అడవిలోనే కాన్పులు జరగుతున్నాయి. రాష్ట్రంలో మద్యపాన నిషేదం చేస్తానని చెప్పిన జగన్ ఇప్పుడు ఏం చేస్తున్నాడు. రాష్ట్రంలో నాణ్యత లేని మద్యం నెంబర్ 2 మద్యం అమ్మకాలు జరగుతున్నాయి. జగన్ ది నోరా...లేక ...ఏమనాలి? వివేకా హత్య జరిగితే నారాసుర రక్త చరిత్ర అని మనపై ఆరోపణలు చేశాడు. ఇప్పుడు గూగుల్ టేకవుట్ ద్వారా మొత్తం బండారం బయట పడిందన్నారు. జిల్లాకు నెలకు రూ. 25 కోట్లు టార్గెట్ పెట్టి ఇసుకపై అవినీతికి పాల్పడుతున్నారు. బెదిరించి గన్ పెట్టి ప్రజల ఆస్తులను రాయించుకున్నారు. కార్తీకవనం ఏమయ్యింది. ప్రేమ సమాజం భూములు ఏమయ్యాయి. దసపల్లా భూములు ఏమయ్యి.... హైగ్రీవ భూమలు ఏమయ్యాయి.జగన్ రెడ్డి నీ బంధువు అనీల్ రెడ్డికి విశాఖలో ఏంపని...ఇక్కడ ఒవ్యక్తికి చెందిన 50 ఎకరాల భూమి కొట్టేశాడు. ధర్మాన ప్రసాదరావు బొత్స ఏం మాట్లాడుతారో అర్థం అవుతుందా మన దగ్గర కార్పొరేటర్‌గాపని చేసిన ఒకాయన ఏం మాట్లాడుతాడు పెట్టుబడులు అంటే కోడిగుడ్డు అంటారు. రాష్ట్రంలో నేడు గంజాయి కల్చర్ గన్ కల్చర్ వచ్చింది. అంటే మనం సిగ్గు పడాలి టిడిపి వెన్నెముక బిసిలు, ఆలాంటి బిసిలు ఉండే ప్రాంతం ఉత్తరాంధ్ర. రాష్ట్రంలో నిత్యావసరాలు పెరిగాయి. అన్ని పనులు పెరిగాయి విద్యుత్ చార్జీలు పదే పదే పెంచుతున్నారు. దీనిపై చేపట్టిన నిరసనలను విజయవంతం చేయండి పెట్రోల్ డీజిల్ ధరలు అన్ని రాష్ట్రాల కంటే ఎపీలోనే ఎక్కువ అని అన్నారు. ఆర్టీసీ రేట్లు ఇంటిపన్నులు పెంచారు. చెత్త మీద పన్ను వేసిన చెత్త ప్రభుత్వం ఈ జగన్ ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రంలో కొత్త తరహా మద్యం బ్రాండ్స్ వచ్చాయి. ఇవన్నీ ఏంటో తెలీదు నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ఆరోగ్యాలు నాశనం చేస్తున్నారు. రాష్ట్రంలో 10 లక్ష కోట్ల అప్పులు చేశారు. పన్నులు చేశారు. ఒక్క రోడ్డు వేయలేదు ఒక్క ప్రాజెక్టు కట్టలేదు ఒక్క పరిశ్రమ తేలేదు. మరి ఆ నిధులు అన్నీ ఏమాయ్య రోజుకు రూ. 475 కోట్ల అప్పులు చేస్తున్న ప్రభుత్వం ఈ జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలో జగన్ రాష్ట్రంలో నాలుగు ఇళ్లు కట్టాడు మనం కట్టిన టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు చేరేది ఎప్పుడు అని ప్రశ్నించారు. విశాఖలో జరిగిన పార్టీ జోన్ 1 సమావేశంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, పొలిట్ బ్యూరో సభ్యులు సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నియోజకవర్గం ఇంచార్జిలు ఈ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

# వినూత్న సంస్కరణలు

అడుగులు వేసో్తందన్నారు.ఇందుకు వీలుగా పీఏసీఎస్‌ల్లో క్రెడిట్ సేవలతో పాటుగా నాన్ క్రెడిట్ సేవలుకుడా విస్తరించాలన్నారు.పిఎసిఎస్ నెట్ వర్కును మరింతగా విస్తరించాలన్నారు.ఇందుకు అనుగుణంగా మార్గాన్వేషణ జరగాల్సి వుందన్నారు.కోపరేటివ్ వ్యవస్థలో చోటు చేసుకున్న అవినీతి,అలసత్వం వంటి పరిస్థితుల్లో పూర్తి మార్పును తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.గత ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం సహకార వ్యవస్థను బలహీన పర్చిందన్నారు.మన ప్రభుత్వం ఈ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తోంది.ఆప్కాబ్‌ను రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో పటిష్టం చేయాలన్నారు.లాభాలల్లో ఉన్న జిల్లా సహకార బ్యాంకులు అనుసరిస్తున్న విధానాలపై నష్టాల్లోవున్న డిసిసిబిలకు అవగాహన కలిగించాలన్నారు.రాష్ట్రంలో డిసిసిబి (జిల్లా కేంద్ర సహకారబ్యాంకుల) సమర్ధత పెరగాలన్నారు.మంచి యాజమాన్య పద్దతులు రావాలన్నారు.పీఏసీఎస్‌లలో నిర్దిష్ట సమయంలోగా కంప్యూటరీకరణ చేయాలన్నారు.మూడు నెలల్లో కంప్యూటీకరణకు ప్రణాళికను రూపొందించాలన్నారు, వచ్చే ఆర్ధిక సంవత్సరంలోగా స్థిరీకరణ చేయాలన్నారు.చక్కెర కర్మగారాల్లో ఇథనాల్ ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు.వ్యవసాయ ప్రతి ఆర్బీకే పరిధిలోను మల్టీపర్పస్ సెంటర్లు ఏర్పాటు కావాలనా న్నరు,వీటిలో గిడ్డంగులు,డ్రైయింగ్ యార్డులు,కోల్డురూమ్‌లు,పంటల స్థిరీకరణ కేంద్రాలు,ఇతర వ్యవసాయ పరికరాలు, సామాగ్రి ఉండాలన్నారు.పాలవెల్లువ కార్యక్రమం రైతాంగ ప్రయోజనానికి ఉద్దేశించిందన్నారు. వ్యవసాయంలో అంతర్భాగంగానే పాడిపరిశ్రమను గుర్తించాలన్నారు.సహకార బ్యాంకింగ్ రంగాల్లోను, సంఘాల్లోను పాతుకుని పోయిన అవినీతిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. సహకార వ్యవస్థను బలోపేతం చేసి,సమర్ధవంతంగా నడపడానికి యాజమాన్య విధానాల్లో ఎన్‌ఎబిసిఓఎన్‌ఎస్ సిఫార్సులకు అనుగుణంగా చర్యలను చేపడతామని తెలిపారు..ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల బోర్డుల్లో నిపుణులైన వారిని నియమించాలన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేయాలన్నారు.ఇందులో భాగంగా ప్రతి మూడు రైతు భరోసా కేం ద్రాలకు ఒక పిఎసిఎస్ ఉండేలా చూడాలన్నారు.వ్యవసాయం,బ్యాంకింగ్, ఆర్ధిక,అకౌంటెన్సీల్లో నిపుణులైన వారిని బోర్డుల్లోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సూచించారు.బోర్డుల్లో మూడింట ఒక వంతు మందిని డైరెక్టర్లుగా నియమించాలని సూచించారు.బోర్డులో సగం మంది ప్రతి రెండున్నర సంవత్సరాలకు విరమించేలా ఎపిపిఎస్ యాక్ట్‌కు సవరణ తీసుకుని రావాలన్నారు.పిఎసిఎస్‌ల్లో కుడా మూడింట ఒక వంతు మంది వృత్తినిపుణులును తీసుకుని రావాలన్నారు.తదనుగుణంగా వచ్చిన సిఫార్సులన్నింటిని ఆమోదిస్తున్నట్లు వెల్లడించారు.ఇందుకు అనుగుణంగా చట్ట సవరణకు అనుమతినిస్తున్నట్లు సిఎం జగన్ వెల్లడించారు.పిఎసిఎస్‌ల్లో క్రమం తప్పకుండా నిపుణులైన వారితో ఆడిటింగ్‌కు నిర్ణయం తీసుకున్నట్లు సిఎం జగన్ తెలిపారు.ఈ నివేదికల్లో వ్యత్యాసాలు కనిపిస్తే ఏం చేయాలన్న దానిపై కుడా కార్యచరణను చేపట్టాలన్నారు.డిసిసిబిల్లో మెరుగైన పనితీరు ఉండాలన్నారు.డిసిసిబిల నుంచి చక్కగా రుణాలను అందించాలన్నారు. రుణాలు ఎవ్వరికి ఇవ్వాలి,ఎలా ఇవ్వాలి అన్న అంశంపై నిర్దిష్ట విధానాలు ఉండాలన్నారు. వ్యవసాయం ,అనుబంధ రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలకు దను న్నగా నిలిచే విధంగా పలు మార్గదర్శకాలను అధికారుల సమాచారాన్ని అనుసరించి ఈ సమావేశంలో సీఎం జగన్ సూచించారు.సహకార బ్యాంకు మారె ్కట్ భాగస్వామ్యం చెప్పాలనా న్నరు.రైతు భరోసా కేంద్రాల కార్యక్రమాలకు ఆర్ధికంగా అండగా నిలిచేలా డిసిసిబిల రుణప్రణాళికలు తయారు చేయాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్ చేసే ఎంఎస్‌ఎంఈలకు దన్నుగా ఉండేలా రుణ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. డిసిసిబి బ్యాంకుల పట్ల ప్రజల్లో ఉన్న ప్రతికూల స్వభావం పోవాలన్నారు. విశ్వాసం,నమ్మకం కలిగించాలన్నారు. నాణ్యమైన సేవలు అందాలన్నారు. రుణాలు ఇవ్వడంలో మంచి ప్రమాణాలు పాటించాలన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే బాబు జగజ్జీవన్‌రామ్ ధ్యేయం

## - రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన డాక్టర్ బాబుజగజ్జీవన్‌రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత స్థానిక నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లోనూ, అంబేద్కర్ భవన్ రోడ్డులో ఉన్న జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి, అంబేద్కర్ భవన్ ఆవరణలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి సురేష్‌తో పాటు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి సురేష్ మాట్లాడుతూ అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ వంటి మహనీయుల స్ఫూర్తితో ఎస్సీ,ఎస్టీల సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని వివరించారు. దళిత క్రైస్తవులను ఎస్సీలలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు పార్లమెంటులో చర్చ జరిగేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తెలిపేలా వైసీపీ ఎంపీలు మాట్లాడతారని ఆయన చెప్పారు. ఎస్సీ,ఎస్టీల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. చర్మకారులకు పెన్షన్ కోసం సర్టిఫికేట్లు జారీలో తహశీల్దార్లు, ఇతర అధికారులు ఇబ్బంది పెట్టకుండా అర్హులకు న్యాయం జరిగేలా కలెక్టర్ చూడాలని ఆయన సూచించారు. జగజ్జీవన్ భవన్, దళిత సంఘాలు ఏకాభిప్రాయంతో కోరుతున్న ఒంగోలులో అంబేద్కర్- జగజ్జీవన్‌రామ్ పేరుతో ఆడిటోరియం నిర్మించేలా జిల్లా యంత్రాంగం అవసరమైన చర్యలు తీసుకోవాలని సురేష్ అన్నారు. దళితుల సాధికారిత, సామాజిక న్యాయం కోసం ప్రజా సంఘాలు ముందుకు రావడం అభినందనీయమని మంత్రి అన్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జగజ్జీవన్‌రామ్, అంబేద్కర్ వంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకుని ఎస్సీ,ఎస్టీలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. జగజ్జీవన్‌రామ్ 1978లో ఒంగోలు వచ్చినపేడ్పుడు తాను 14 ఏళ్ల వయస్సులో ఆయనను కలిశానని బాలినేని గుర్తు చేసుకున్నారు. జగజ్జీవన్‌రామ్ ఎంతో గొప్ప వ్యక్తిత్వం ఉన్న నాయకుడని కొనియాడారు. దళితులకు ఏ అవసరం వచ్చినా వ్యక్తిగతంగా తాను కూడా అండగా నిలుస్తానని ఆయన ప్రకటించారు. కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ సామాజిక అవరోధాలు ఎదురైనా చదువుకొని సామాజిక న్యాయం కోసం కృషి చేసి, దేశం గర్వించదగ్గ వ్యక్తులుగా, ప్రతిభాశీలులుగా ఎదిగిన అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ మన అందరికి ఆదర్శమని అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో ఉన్నత వ్యక్తులుగా ఎదిగేలా విద్యార్థులలో ఆకాంక్షలు పెంపొందించడానికి కెరీర్ గైడెన్స్, కాఫీ విత్ కలెక్టర్ వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఎస్సీ,ఎస్టీల సమస్యలను పరిష్కరించడానికి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక స్పందన కార్యక్రమాలు కూడా చేపట్టామన్నారు. వీరి సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ కల్పించిన రిజర్వేషన్లు, చట్టాల రూపకల్పనలో వారుచేసిన కృషి వల్లే చట్టసభలలో, రాజకీయాలలో మహిళలు రాణించగలుగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బ్రహ్మయ్య, పి.ఆనంద్, చప్పిడి వెంగళరావు, సృజన్, పాలడుగు రమేష్, బొంతా ఏసుదాసు, జే.ఆంజనేయులు, కత్తి కళ్యాణ్, చంద్రబోస్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్-మానిటరింగ్ కమిటీ సభ్యురాలు రమణమ్మ తదితరులు ప్రసంగించారు. ఈ జయంతి కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, రాష్ట్ర టైలర్ డవలప్‌మెంట్ కోఆపరేటీవ్ ఫెడరేషన్ చైర్‌పర్సన్ షేక్ సుభాన్‌బి, ఉడా చైర్‌పర్సన్ శింగరాజు మీనాకుమారి, మాజీ ఎమ్మెల్యే పి.ఆదెన్న, ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ రమాదేవి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, డీఆర్‌డీఏ పీడీ బాబురావు, మెప్మా పీడీ రవికుమార్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి జగన్నాధరావు, జిల్లా మైనార్టీ సంక్షేమ, దివ్యాంగుల సంక్షేమ అధికారి అర్చన, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిసిలకు రెండులక్షల కోట్ల బడ్జెట్ కేటాయించండి

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** కేంద్రంలో బిసిలకు రెండులక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని కేంద్ర ఆర్ధికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య కోరారు. ఈమేరకు బుధవారం ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించి 14 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆమెకు అందజేశారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిసిల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం బడ్జెట్ కేటాయించకుండా అన్యాయం చేస్తుందని ఈఏడాది కేంద్రబడ్జెట్ 45లక్షల 90వేలకోట్లు కేటాయిస్తే బిసిలకు 2వేలకోట్లు కేటాయించారని అది ఏమూలకు సరిపోతుందని ప్రశ్నించారు. మండల కమిషన్ సిఫార్సుల ప్రకారం కేంద్ర ఉద్యోగాలల్లో విద్యాసంస్థలల్లో రిజర్వేషన్ల అమలు చేయడం ప్రారంభించి 30ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు స్కాలర్‌షిప్‌లు ఫీజుల రియంబర్స్‌మెంట్ స్కీంలు ప్రారంభిచడం లేదన్నారు. రాజ్యాంగంలోని ప్రొవిజన్స్ ప్రకారం రాష్ట్రప్రభుత్వాలు అమలు చేసే విద్యార్థుల స్కాలర్‌షిప్ హాస్టల్ పథకాలకు కేంద్రపభుత్వం పూర్తి గ్రాంట్లు ఇవ్వాలని నిర్దేశిస్తుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయాలు, ఐఐటి, ఐఐఎంలో చదివే విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం లేదని మరోవైపు రిజర్వేషన్లకు క్రిమిలేయర్ విధించడంతో బిసి ఇబ్బంది పడుతున్నారని దాన్ని తొలగించేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరామన్నారు. ఈసందర్భంగా మంత్రి బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్,హాస్టల్ భవనాల నిర్మాణానికి గ్రాంట్లు, విద్యార్థులు చదువుకోవడానికి ప్రోత్సాహం ఇస్తామని అలాగే ఈసారి బిసిల బడ్జెట్ పెంచుతామని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్, వేముల రామకృష్ణ, కె.రాము, భాషయ్య తదితరులు ఉన్నారు.



న్యూఢిల్లీలో నిర్మలసీతారామన్‌తో సమావేశమైన ఆర్.కృష్ణయ్య,గుజ్జ కృష్ణ తదితరులు

# నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ల ముఠా అరెస్టు

## ముగ్గురు నిందితుల అరెస్టు,రూ.7.25లక్షల సొత్తు స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను తయారు చేసి వాహనదారులకు తక్కువ ధరకు అంటగడుతున్న ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 7.25లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మియాపూర్ పోలీసులు, ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా ఈ ముఠా ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 116 నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డిసిపి శిల్పావల్లి బుధవారం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా మర్పల్లికి చెందిన మహ్మద్ అన్వర్ షరీఫ్(28) నగరానికి వచ్చి మియాపూర్ న్యూహాఫీజ్‌పేట్ పరిధిలో నివాసం ఉంటున్నాడు. సులభంగా డబ్బు సంపాదించడం కోసం నకిలీ ఇన్సురెన్స్ సర్టిఫికెట్లు తయారు చేయాలని నిర్ణయించుకొని మియాపూర్‌లో అమైరా కమ్యూనికేషన్‌ను ఏర్పాటు చేశాడు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ప్రాంతంలో అటో డ్రైవర్‌గా పనిచేస్తున్న మిర్జా ఇలియాజ్ భేగ్(62), న్యూ హాఫీజ్‌పేట్‌కు చెందిన ఆటో డ్రైవర్ షేక్ జమీల్ హమ్మద్(46), హాఫీజ్‌పేట్‌కు చెందిన అజహార్‌లతో కలిసి నకిలీ సర్టిఫికేట్లను తయారు చేసి పలువురు వాహనదారులకు అందజేయసాగాడు. అన్వర్ షరీఫ్ ఒక్కో సర్టిఫికేట్‌ను 500నుంచి 1వెయ్యి రూపాయల వరకు తీసుకొని ఇలియాజ్ భేగ్, జమీల్ అహ్మద్, అజహార్‌లకు అందజేసేవాడు. వీరు వాహనదారులకు 2వేల నుంచి 2,500 రూపాయలు తీసుకొని అమ్మేవారు. కాగా పలు సందర్భాల్లో నకిలీ సర్టిఫికెట్లు తీసుకున్న వాహనదారుల కుటుంబ సభ్యులు సదరు సర్టిఫికెట్‌ను సక్రమమైనదిగా భావించి ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం తీసుకు వచ్చేవారు. ఈ విధంగా ప్రతి నెల పదుల సంఖ్యలో కేసులు బయటపడుతుండడంతో పోలీసులు దృష్టిసారించారు. దీంతో పోలీసులు అమైరా కమ్యూనికేషన్ మీద దాడి చేశారు. ఈదాడిలో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న అన్వర్ షరీఫ్‌తో పాటు వాటిని వాహనదారులకు అం దజేస్తున్న ఇలియాజ్ భేగ్, జమీల్ హమ్మద్‌లను అరెస్టు చేశారు. మరో నిందితుడు అజహార్ పరారీలో ఉన్నాడు. వీరివద్ద నుంచి 116 నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా విచారణలో నిందితులు 300 ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను విక్రయించినట్లు వెల్లడించారు. ఈ మేరకు నిందితుల వద్ద నుంచి 7.25లక్షల విలువైన నకిలీ సర్టిఫికెట్లతో పాటు రెండుకంప్యూటర్లు, ఓ ప్రింటర్, 4సెల్‌ఫోన్లు, 79వేల నగదును స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు.



నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న నకిలీ సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న డిసిపి శిల్పావల్లి

# డిజిపిపై ఎంఎల్‌ఏ రఘునందన్ రావు వ్యాఖ్యలను ఖండించిన ఐపిఎస్ అధికారుల సంఘం

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** డిజిపి అంజనీ కుమార్‌పై బిజెపి ఎంఎల్‌ఏ రఘునందన్ రావు అభ్యంతకరంగా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ఐపిఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మహిళా భద్రతా విభాగం డిఐజి సుమతి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గౌరవమైన ఎంఎల్‌ఏ పదవిలో వున్న రఘునందన్ రావు డిజిపి అంజనీ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఆమె తెలిపారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకునేది పోలీసులేనని ఆమె గుర్తు చేశారు. పోలీసులు చట్టం ప్రకారం తమ విధులను నిర్వరిస్తారని, ఎవరికో ఒకరికి అనుకూలంగా ఎన్నడూ వ్యవహరించరని డిఐజి సుమతి గుర్తు చేశారు. డిజిపిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంఎల్‌ఏ రఘునందన్ రావుపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు ఐపిఎస్ అధికారుల సంఘం లేఖ రాసింది. **పోలీసు అధికారుల సంఘం ఖండన:** ఇదిలావుండగా డిజిపి అంజనీ కుమార్‌పై బిజెపి ఎంఎల్‌ఏ రఘునందన్ రావు అభ్యంతకరంగా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పోలీసు అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ బాధ్యతాయుతమైన ఎంఎల్‌ఏ పదవిలో వున్న వ్యక్తి అంతే బాధ్యతగా వుండాలని, ఇతరులపై ముఖ్యంగా 24 గంటలు ప్రజల రక్షణకోసం పనిచేసే పోలీసులపై ఇష్టానుసారం మాట్లాడవద్దని ఆయన హితవు పలికారు.



# మెగా కపుల్ బేబీషవర్ సెలబ్రేషన్స్

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల .. ఈసమాజం బాగుండాలంటూ మాతృత్వం కోసం పిలుపునిచ్చే వ్యక్తుల్లో ఎపుడూ ముందుంటారనే సంగతి తెలిసిందే.. ఈ వారాంతంలో ఆమె తన భర్త గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్‌తో కలిసి దుబాయ్‌లో బేబీ షవర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి దగ్గరి స్నేహితులు, కుటుంబ సభ్యులు మాత్రమే పాల్గొన్నారు.. ఈ వేడుకలోరామ్‌చరణ్, ఉపాసన జంట చూడ ముచ్చటగా ఉంది.. ఉపాసనకు ఎల్లప్పుడూ మద్దతు అందించే ఆమె సోదరి అనుష్పాల కామినేనేని , సింధూరిరెడ్డి ఈ పార్టీని అద్భుతంగా నిర్వహించారు. ఇవి వారికి మరపురాని క్షణాలుగా చెప్పవచ్చు.. ఉపాసన అమ్మమ్మ ఈ వేడుకలో హుందాగా కన్పించి అందరి హృదయాలను దోచుకున్నారు. ఉపాసన, రామ్‌చరణ్‌తో కలిసి జరుపుకున్న ఈ వేడుకలకు సంబంధించిన మధుర జ్ఞాపకాలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇదిలా ఉండాగా, అపోలో హాస్పిటల్స్ సిఎస్‌ఆర్ వైస్ చైర్‌పర్సన్‌గా, యువర్ లైఫ్ వ్యవస్థాపకురాలిగా, దాతృత్వాని కొనసాగిస్తూనే సమాజంలో బాగుకోసం అచంచలమైన నిబద్ధతను చూపించారు. సమాజంలో సానుకూల ప్రభావాన్ని సృష్టించటానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. రామ్‌చరణ్, ఉపాసన కామినేనికొణిదెల జంట చాలా మందికి ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తున్నారు. త్వరలోనే తల్లిదండ్రులుగా మారబోతున్న వీరి కొత్త ప్రయాణం చాలా గొప్పగా ఉంటుందనటంలో సందేహం లేదు.

# ‘మ్యూజిక్ స్కూల్’ నుంచి లిరికల్ సాంగ్


ఓ అపార్ట్‌మెంట్‌లో కొందరు చిన్న పిల్లలు కలిసి ఫుట్‌బాల్ ఆడుకుంటూరు. అంతలో వారి దగ్గరికి వారి ఫ్రెండ్ వస్తుంది. ఈ మమ్మీలంతా ఎపుడూ చదువు చదువనే అంటుంటారు. పాట గీటా టైమ్ వేస్ట్ అంటారు.. అంటూ ఇప్పటి తల్లిదండ్రులు ఎలా ఆలోచిస్తున్నారనే విషయాన్ని పాట రూపంలో చక్కగా పాడింది ..అసలు ఆ అమ్మాయి ఎవరు? ఎపుడూ చదువుకోకుండా అప్పుడప్పుడు ఆటపాటలను నేర్చుకోవాలని ఎందుకు చెబుతుందనే విషయం తెలియాలంటే మే 12న తెలుగు,



హిందీ, తమిళ భాషల్లో రిలీజ్ అవుతున్న మ్యూజిక్ స్కూల్ సినిమాచూడాల్సిందే అంటున్నారు దర్శక,నిర్మాత పాపారావు బియ్యాల.. ఈసినిమాను హిందీలో పివిఆర్ ,తెలుగులో ఎస్వీసి బ్యానర్‌పై దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారు.. యామిని ఫిల్మ్స్ బ్యానర్‌పై షర్మన్ జోషి, శ్రియాశరన్, షాన్, సుహాసిని మూవీలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రల్లో రూపొందింది.. మ్యాస్ట్రో ఇళయ రాజా సంగీతం అందిస్తున్నారు.. పక్కా ప్రమోషనల్ ప్లానింగ్‌తో అందరినీ ఆకట్టుకుంటున్న ఈ మూవీనుంచి బుధవారం చదువే..చదువంతా.. అనే లిరికల్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది.. పాటలో ఇప్పటి విద్యావ్యవస్థ ఎలా ఉంది.. దాని వల్ల పిల్లలపై ఒత్తిడి ఎలా పెరిగిపోతుందనే విషయాలను చక్కగా చెప్పే ప్రయత్నం చేశారు.. ఇందులో మొత్తం 11 పాటలున్నాయి..




# ‘ఉస్తాద్ భగత్‌సింగ్’: షూటింగ్ స్టార్ట్



గబ్బర్‌సింగ్ వంటి బిగ్గెస్ట్‌బ్లాక్ బస్టర్ తర్వాత పవన్‌కల్యాణ్, దర్శకుడు హరీష్‌శంకర్ జోడీ ఇపుడు ఉస్తాద్ భగత్‌సింగ్ కోసం రెండోసారి చేతులు కలిపారు. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తు న్నారు. ఈసినిమాలో పవన్‌కల్యాణ్‌కు జోడీగా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రం గత డిసెంబర్‌లో పలువురు సినీప్రముఖుల పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే.. బుధవారం నుంచి ఈసినిమా చిత్రీకరణ మొదలైంది..ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ అనంద్ సాయి రూపొందించిన అద్భుతమైన పోలీసు స్టేషన్ సెట్‌లో మొదటి షెడ్యూల్ జరగనుం ది.. కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్న ఈ షెడ్యూల్‌లో పవన్‌కల్యాణ్ తోపాటు ఇతర ముఖ్యతారాగణం పాల్గొననుంది.. ఈచిత్రం కోసం అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీ తం అందిస్తున్నారు.. అశుతోష్ రాణా, నవాబ్‌షా, కేజీఎఫ్ అవినాష్ , గౌతమి, నర్రా శ్రీను, నాగమహేష్, టెంపర్ వంశీ నటిస్తు న్నారు.



# పౌరాణిక ప్రణయగాథ ‘శాకుంతలం’

అనిర్వచనీయమైన ప్రేమ, భావోద్వేగాల కలబోతగా రూపొందిన అజరామరమైన పౌరాణిక ప్రణయగాథగా రూపొందుతోంది ‘శాకుంతలం’మూవీ.. లేడీ కన్నులు, నెమలి నడక, సివంగి నడుము.. మనసుల పరిచయం కంటే మనుషుల పరిచయం గొప్పదా ఏం.. వంటి అద్భుతమైన సంభాషణలు, అంతకుమించి కళ్లు ఆనందంతో విప్పారే సన్నివేశాలు ఇవన్నీ కలబోసిన చిత్రమని ట్రైలర్‌ను చూస్తుంటే తెలుస్తోంది.. ప్రతి సన్నివేశాన్ని కుంచెతో బొమ్మ గీసినట్టు అద్భుతంగా తెరకెక్కించారు గుణశేఖర్.. మహాభారతంలోని అద్భుతమైన ప్రేమకథగా మనం చెప్పుకునే దుష్యంత, శకుంతల ప్రేమగాథను మహాకవి కాళిదాసు అభిజ్ఞానశాకుంతలం కావ్యంగా రాశారు. దీన్ని ఆధారంగా చేసుకుని సిల్వర్ స్క్రీన్‌పై గుణేశకర్ రూపొందించిన విజువల్ వండర్ శాకుంతలం... పాన్‌ఇండియా మూవీగా ఈచిత్రం ఏప్రిల్ 14న విడుదల కానుంది.. తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో భారీఎత్తున రిలీజ్ అవుతుంది.. ఇప్పటికే ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. అందరూ ఈసినిమాకోసం వెయిట్ చేస్తున్నారు.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. శకుంతలగా సమంత అందం, అమాయకత్వం,, కలగలిపిన నటన, దుష్యంత మహారాజుగా దేవ్ మోహన్ లుక్, వారి మధ్య ప్రేమ సన్నివేశాలు, భావోద్వేగ ప్రయాణం ఎంత హృద్యంగా ఉంటుందనేది ఈట్రైలర్‌లో మరోసారి చక్కగా చూపించారు.. అలాగే యాక్షన్ సన్నివేశాలు కూడ వావ్ అన్పించేలా ఉన్నాయి. దుర్వాస మహర్షి మహామునిగా మోహన్‌బాబు , చిన్ననాటి భరతుడి పాత్రలో అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ ఇలా ప్రతి అంశం ప్రేక్షకులను కట్టిపడేస్తుంది..శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్‌రాజు సమర్పణలో గుణటీం వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ పాన్‌ఇండియా చిత్రాన్ని విజువల్‌గానే కాకుండా మ్యూజికల్‌గా ఆడియెన్స్‌కు అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వటానికి సిద్ధమైంది..



# అసలు పుష్ప ఎక్కడ, ఆసక్తికరంగా...

పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా, దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన చిత్రం పుష్ప. పుష్ప సినిమా రికార్డుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. పుష్ప సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులపై చూపించిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. పుష్పరాజ్ అనే క్యారెక్టర్‌ను అద్భుతంగా డిజైన్ చేసి ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించారు దర్శకుడు సుకుమార్. పుష్పరాజ్ పాత్రలో అల్లు అర్జున్ నటించిన తీరు, డైలాగ్ డెలివరీ, వాయిస్ మాడ్యులేషన్, యాటిట్యూడ్ ఇవన్నీ తెలుగు ప్రేక్షకులతోపాటు ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ ఇచ్చాయి. ఇప్పటి వరకు తెలుగు, మలయాళ, ప్రేక్షకులకు మాత్రమే సుపరిచితమైన అల్లు అర్జున్ పుష్ప సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులందరికీ చేరువయ్యారు. ఈచిత్రం ఇంపాక్ట్ ఎలా ఉందంటే,, క్రికెటర్స్, రాజకీయ నేతలు సినిమాల్లోని డైలాగులు తమదైన శైలిలో చెబుతూ సోషల్‌మీడియాలో హల్‌చల్ చేశారు.. పుష్ప2 చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. ఈచిత్రం గ్లింప్స్‌ను రిసెంట్‌గా యూనిట్ విడుదల చేసింది.. ఈ గ్లింప్స్‌లో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. తిరుపతి జైలు నుంచి బుల్లెట్ గాయాలతో తప్పించుకున్న పుష్ప ..అని న్యూస్ విన్పిస్తుంది.. ఆ తర్వాత అసలు పుష్ప ఎక్కడ.. అని ఒక వాయిస్ ఓవర్ విన్పిస్తుంది.. 20 సెకర్ల నిడివిగల ఈ వీడియోను ఆసక్తికరంగా కట్ చేశారు.. ఈ గ్లింప్స్ పూర్తి వీడియోను ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ బర్త్‌డే కానుకగా ఏప్రిల్ 7న సాయంత్రం 4.05 గంటలకు రిలీజ్ చేయనున్నారు..

# అశోక్ గల్లా యాక్షన్ ప్యాక్డ్ అవతార్

‘హీరో’ మూవీతో సినీ అరంగేట్రం చేసి అందరినీ అలరించిన సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు , సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు యంగ్ హీరో అశోక్ గల్లా.. ప్రస్తుతం తన రెండవ ప్రాజెక్టు అశోక్ గల్లా2 చేస్తున్నారు. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించారు.. లలితాంబిక ప్రొడక్షన్ నెం1గా ఎన్నారై (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. కె.సాగర్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. అశోక్ గల్లా పుట్టినరోజు



సందర్భంగా మేకర్స్ శుభాకాంక్షలు తెలిపారు. అశోక్‌ని యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేసే గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ వీడియోలో రగ్గడ్‌గా , చివర్లో తన మీసాలతో మెలితిప్పినట్టు అశోక్ గల్లా కన్పించారు. దర్శకుడు అర్జున్ జంధ్యాల మాస్ డైరెక్టర్ బోయపాటికి శిష్యుడు.. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో బోయపాటి మార్క్ గమనించవచ్చు... టాప్ టెక్నీషియన్లు ఈసినిమాకు పనిచేస్తున్నారు.. ఇటీవల వచ్చిన ధమాకా చిత్రానికి బ్లాక్‌బస్టర్ సంగీతం అందించిన బీమ్స్ సినిరోలియో సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు.. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.

# ఏప్రిల్ 7న ‘మీటర్లు’ బ్లాస్ట్ అవుతాయి: కిరణ్ అబ్బవరం

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం మీటర్... నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైనర్‌మెంట్ నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. అతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈసంరద్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో కిరణ్‌అబ్బవరం మాట్లాడుతూ, ఈచిత్రం హై ఓల్టేజ్‌తో స్టార్ట్ అయ్యిందన్నారు. ఎక్కడా రాజీపడకుండా చెర్రీగారు నిర్మించారని అన్నారు. నవీన్‌గారికి, రవిగారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అతుల్య రవి చాలా బాగా పెర్ఫార్మ్ చేసిందన్నారు.. రమేష్ కూడ నన్ను చాలా డిఫరెంట్‌గా చూపించారన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులకు ఏది కావాలో అవన్నీ ఇందులో ఉంటాయన్నారు. సినిమా అవుట్ అండ్ అవుట్ మీటర్‌లో ఉంటుందన్నారు. సినిమా హై ఓల్టేజ్ ఎనర్జిటిక్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు. ఏప్రిల్ 7న మీటర్లు బ్లాస్ట్ అవుతాయన్నారు. ప్రముఖ




దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, ప్రతి దర్శకుడికి మంచి బ్యానర్ నుంచి రావాలన ఇకల ఉంటుందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్, నవీన్గఆరు, రవిగారు, చెర్రీగారు వెనుక ఉండటం రమేష్ అదృష్టం అన్నారు. కార్యక్రమంలో బుచ్చిబాబు సానా,నవీన్ యెర్నేని, నిర్మాత చెర్రీ, అతుల్య రవి, దర్శకుడు రమేష్‌కడూరి, సప్తగిరి, గోపీనాథ్‌రెడ్డి మాట్లాడారు.

# ‘ధూమ్ ధామ్ దుమారం’

జిఎల్‌బి సినిమా బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం ‘ధూమ్ ధామ్ దుమారం’.. ఈచిత్ర కథ ఒక మారుమూల గ్రామం నుంచి హైదరా బాద్ నగరానికి వచ్చిన ఒక యువకుడు తన వృత్తిపరంగా నాయీ బ్రాహ్మణుడు.. కటింగ్‌షాపు మెయింటెన్ చేస్తూ నగరంలో జరుగుతున్న ఒక మాఫియా వాళ్లతో అనుకోని సంఘటన వల్ల ఇరుక్కుంటాడు.. ఎగ్జి క్యూటివ్ ప్రొడ్యూసర్ రాజు.బి. యాదవ్ మాట్లాడుతూ, శ్రీ మల్లిఖార్జున స్వామి ఆశీస్సులతో కొమురవెల్లిలో ఈనెలలో టెంపుల్, ఇతర పరిసర ప్రాంతాల్లో ఫైట్, సీన్స్ ఫ్యామిలీ సెంటిమెంట్ సీన్స్ చిత్రీకరణ జరుపు తామని అన్నారు. మల్లిక్‌బాబు హీరోగా, ఇషాను హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇతర పాత్రల్లో రాజు.బి. యాదవ్, లక్ష్మీరావు



హైమావతి, ఎం.సుబ్బ రాజు, కెవస్ దేవి, నరసింహా, నవల్ కిశోర్ అగర్లా, మహేష్ గుడుగుంట్ల తదితరులు నటిస్తున్నారు.



## ఈ రోడ్డుకి మోక్షం ఎప్పుడో?

మందస, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మండలంలో రాణిగాం నుంచి ఎర్రముక్కాం వరకు సుమారు నాలుగు కిలోమీటర్లు ఉన్న ఈ రహదారిలో మందస మరియు సోంపేట మండలాల పరిధిలో సుమారు 16 గ్రామాల ప్రజలు రాకపోకల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలాస హరిపురం, సోంపేట వెళ్లే విద్యార్థులకు ఈ రహదారి శాపంగా మారిందని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే మరమ్మతు నిధులు మంజూరు చేయాలని పలు గ్రామాల పెద్దలు, యువకులు ప్రభాతవార్తతో మాట్లాడారు. దున్నవూరు, లోహరిబంద, సిరిమామిడి పంచాయతీ సర్పంచ్‌లు శేషగిరి, ఈశ్వరి, కృష్ణారావు ఈ రోడ్డు పరిస్థితిని జిల్లా చైర్‌పర్సన్ విజయమ్మ మరియు మంత్రి అప్పలరాజు దృష్టిలో పెట్టారని తెలిపారు.

## రైల్వేశాఖలో ఉద్యోగాల పేరిట మోసం చేసిన విశ్రాంత ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్

కొత్తూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

రైల్వేశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఒడిశా పర్లాఖిమిడికి చెందిన ఓ విశ్రాంత ఉద్యోగి భారీ మొత్తంలో మోసం చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై మురపాక గోవింద తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు మండలం గురండి గ్రామానికి చెందిన బోర దేవదాసు తన పిల్లల ఉద్యోగాల కోసం ఒడిశా రాష్ట్రంలోని గజపతి జిల్లా పర్లాఖిమిడి పట్టణంలోని రిటైర్డ్ ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ సుగ్గు సింహాచలం రైల్వేశాఖలో మీ పిల్లలకు కూడా ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి దఫాదఫాలుగా రూ.3,60,000 తీసుకుని నేటికీ తన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించలేదు సరికదా ఇచ్చిన అమౌంట్ కూడా తిరిగి వాపసు ఇవ్వలేదని బోర దేవదాసు కొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. అలాగే కొత్తూరు గ్రామానికి చెందిన దూలి రమేష్‌బాబు నుంచి రూ.1,50,000 లు కూడా ఉద్యోగం పేరిట వసూలు చేశాడు. కానీ ఇరువురికి ఉద్యోగాలు ఇప్పించలేక అడిగిన ప్రతిసారి ఏవో కుంటిసాకులు చెబుతూ ఫేక్‌డాక్యుమెంట్‌స ఇచ్చి తమకు మోసం చేసినట్లు బోర దేవదాసు ఫిర్యాదులో పేర్కొన్నాడు. కావున ఇదే విషయమై కొత్తూరు పోలీసులు సమగ్రమైన దర్యాప్తు చేసి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న కొత్తూరు ఎస్సై మురపాక గోవింద కేసు నమోదు చేసినట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

సంతబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, కేంద్ర మాజీ రక్షణమంత్రి, బడుగు వర్గాల ప్రతినిధి బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా జెడ్పీటిసి పాల వసంతరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నక్క భీమారావు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే సంతబొమ్మాళి మండలం, ఇజ్జువరం సర్వోదయ కళాశాలలో బుధవారం టెక్కలి కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పేడాడ పరమేశ్వరరావు,కోత మధుసూదనరావు, సూర్యనారాయణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

సోంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



సోంపేట పట్టణంలోని సంస్కారభారతి విద్యాసంస్థల ప్రాంగణంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించిన ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు. ఈ సందర్భంగా ఎంపీపీ నిమ్మన దాసు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, బీహార్‌కు చెందిన రాజకీయ నాయకుడని, 30 సంవత్సరాల పాటు వివిధ శాఖల్లో మంత్రిగా పని చేశారని మరియు ఉప ప్రధానిగా వ్యవహరించారని తెలిపారు. ఇండోపాక్ యుద్ధంలో భారతదేశానికి రక్షణ మంత్రిగా కూడా పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.కవిబాబు, ఎట వడగ పాపారావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ ఇన్నోవేషన్ ప్రోగ్రాం పూర్తి చేసిన డీజీపురం విద్యార్థులు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ మండలి, యూనిసెఫ్‌ల ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని సంతబొమ్మాళి మండలం డీజీపురం విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేశారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయులు తూట భాస్కరరావు నాయకత్వంలో ఎనిమిదో తరగతి విద్యార్థులు 38 మంది 8 బృందాలుగా ఏర్పడి ఈ కోర్సును పూర్తి చేసినందుకు ప్రశంసపత్రాలు పొందారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య బుధవారం విద్యార్థులకు ఈ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను, సమస్యా పరిష్కారశక్తిని, శాస్త్రీయ దృక్పథంను ఈ కార్యక్రమం ద్వారా పెంపొందించవచ్చని అన్నారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులు, వీరిని ఉత్సాహపర్చి కార్యక్రమానికి మెంటర్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయులు భాస్కరరావును ఆయన ప్రశంసించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో, ఉత్సాహంగా ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## వెన్నెలవలసలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఆమదాలవలస, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఎస్‌ఎల్‌సి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్‌ఫ్రీ 14448కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్ సవర గీత, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్‌ఎల్ సిబ్బంది సిహెచ్ వెంకటేష్ (చిన్ను), రామారావు నిర్వహించారు.



## పేదల దేవుడు జగన్

కంచిలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

నిరుపేదల దేవుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని జెడ్పీ వైస్‌చైర్మన్ పిరియా విజయ సాయిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం కంచిలి మండలంలో తారురోడ్డు శంకుస్థాపన చేశారు. ఎక్కల గ్రామం నుంచి బెల్లుపద గ్రామం వరకు తారురోడ్డుకు శంకుస్థాపన చేసి అనంతరం మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారని అన్నారు. ఎమ్మెల్సీ నర్తురామారావు మాట్లాడుతూ జగనన్న పాలనలో అతీతంగా అనేక సంక్షేమ పథకాలు అందజేశారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, ఇప్పిలి కృష్ణారావు, ఆర్‌బికె అధ్యక్షులు లద్దుకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

కంచిలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



కంచిలిలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కంచిలి రాధాకృష్ణ దేవాలయం వద్ద గురుస్వామి దుర్గారావు ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు నిర్వహించారు. శివాలయం వద్ద పోలయ్య,సంతోష్‌కుమార్, బుడారిలో స్వామి ఆధ్వర్యంలో పూజలు జరుపబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వందలాది మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## బాధితులకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుంది

సంతబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



తెలుగుదేశం నాయకుల దుర్మార్గపు చర్యలకు గురైన బాధిత కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. దండుగోపాలపురంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ ఇళ్లు తెలుగుదేశంపార్టీ వర్గీయులు సోమవారం రాత్రి కూల్చివేసిన విషయం తెల్సిందే. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్సీ బాధిత కుటుంబాలను పరామర్శించారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మాణాలు చేపడితే వాటిని టీడీపీ నాయకులు అండతో కూల్చేశారని దువ్వాడ ముందు బాధితులు విలపించారు. దీనిపై దువ్వాడ స్పందిస్తూ ఇదంతా టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు అండతో ఆ పార్టీ నాయకులు ఇటువంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడ్డారని వారిని శిక్షించే వరకు వదిలేది లేదన్నారు. ప్రభుత్వపరంగా మీకు న్యాయం జరిగే వరకు మీకు అండగా ఉంటామని దువ్వాడ భరోసా ఇచ్చారు. అలాగే డిఎస్పీ సిహెచ్.ప్రసాద్ డీజీపురం వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దువ్వాడ వాణి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపిపీ ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, కోత సతీష్, మాద్దు నాగభూషణం, వైసీపీ నాయకులు, పోలీసులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మండలంలోని 13 సచివాలయాలను బుధవారం పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డిశాంతి పర్యటించి మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వాలంటీర్లుతో మా భవిష్యత్తు నువ్వే జగనన్న అంటూ హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి గృహసారథులతో వెళ్లి సిఎం జగనన్న అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతుంది లేనిది తెలుసుకుని 2024 ఎన్నికల్లోనూ మళ్లీ సిఎంను ప్రజలు గెలిపించేలా ఓట్లు వేయించాలని కోరారు. మాటమీద నిలబడే వ్యక్తిగా జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ 99శాతం పథకాలు అతీతంగా నెరవేర్చారని ఎమ్మెల్యే శాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు డి.ఎ.సురేష్, సర్పంచ్ డి.సుందరమ్మ, ఎంపిటిసి బి.శ్రీను, హిరమండలం పంచాయతీ ఇన్‌చార్జ్ ఈశ ఎ.నర్సింగరావు, సర్పంచ్‌లు,వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో క్షయ రోగులకు పోషకాహార కిట్లు పంపిణీ

కొత్తూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లాశాఖ ఆధ్వర్యంలో జాతీయ క్షయ నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తూరు మండలం కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న క్షయవ్యాధి బాధితులకు బుధవారం పౌష్టికాహార కిట్లును పంపిణీ చేయడమైనది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావ, కుంచాడ సోమేశ్వరరావు, భాగ్యలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ శ్రీకాకుళం, డాక్టర్ జి.ప్రమీల ఏవన్ హాస్పిటల్, అఖిల మెమోరియల్ ట్రస్ట్ శ్రీకాకుళం దిసీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాకుళం వారి సౌజన్యంతో సమకూర్చిన ఆహారపు కిట్లును అతిథులు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమానికి జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు, ప్రముఖ వైద్య నిపుణులు ఎయిడ్స్, కుష్టివ్యాధి, టీబీ నివారణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు అధికారిణి డాక్టర్ ఎన్.అనూరాధలు హాజరయ్యారు. ఈ మేరకు జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు మాట్లాడుతూ దాతల సహకారంతో రోగులు కోలుకోవడానికి పోషక ఆహార కిట్లు అందిస్తున్నామని ఇతరులుకూడా సహకారం అందించి పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే డాక్టర్ అనురాధ మాట్లాడుతూ క్రమం తప్పకుండా రోగులు మందులు వాడాలని, శారీరక శ్రమ తగిన పోషకాహారం తీసుకుంటే సాధారణ ఆరోగ్యవంతుడిగా తయారవుతారని అన్నారు. వీరితో సహా మరికొంత మంది మాట్లాడుతూ ఆహారాన్ని తక్కువ మోతాదులో ఎక్కువసార్లు తీసుకోవాలన్నారు. తరచుగా పరిశుభ్రమైన నీరు, పండ్ల రసాలు, కొబ్బరినీళ్లు, మజ్జిగ వంటి ద్రవపదార్ధాలను ఎక్కువగా తీసుకోవాలని వివరించారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే సత్వరం చల్లని నీడ, గాలి తగిలే ప్రదేశానికి చేర్చి తడిగుడ్డతో శరీరాన్ని తుడవాలని, ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజ్ ద్రావణం లేదా ఓఆర్‌ఎస్ ద్రావణం తాగించాలని సూచించారు. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు తాగించవద్దని, చికిత్స కోసం వీలైనంత త్వరగా దగ్గరలోని ఆసుపత్రికి తరలించాలన్నారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, వృద్ధుల ఆరోగ్యంపట్ల మరింత శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు కొత్తూరు ఉపశాఖ చైర్మన్ పొగిరి రవి, జిల్లా రెడ్‌క్రాస్ సభ్యులు బి.చిన్మయిరావ్, కె.సత్యన్నారాయణ, బి.శ్రీధర్, ఎం.కళ్యాణ్, జి.పవన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం.శ్రీలక్ష్మి, డాక్టర్ ఎం.సందీప్‌కుమార్, టీబీ అధికారిణి డాక్టర్ సాయిగీత, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులను ఆదుకుకున్న భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్

కొత్తూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



మండల కే ంద్రమైన కొత్తూరుకు చెందిన కనపాకల సరోజిని భర్త కనపాకల రవి కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. భర్త మరణానంతరం పిల్లలైన బాలు ధనలక్ష్మిలను చదివిస్తూ జీవనం సాగిస్తున్న సరోజినికి అనుకోకుండా కళ్లు సరిగా కనిపించక అంధత్వంతో బాధ పడుతుంది. దీంతో సహా ఆమె తలలో చిన్న గాయం వలన అనేక రకాలైన అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న సరోజిని సమస్యలను తెలుసుకున్న భగత్‌సింగ్ ట్రస్ట్ సభ్యులు ఆమెను రాగోలు జెమ్స్ హాస్పిటల్‌లో జాయిన్ చేసి తమ వంతు సాయంగా బుధవారం ఆమెకు పదివేల రూపాయలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. ఆయన 116వ జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఉపప్రధానిగా ఎన్నో సేవలందించారని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు పేడాడ వెంకటరావు, సింగిపురం వినోద్, ఎంపీడీఓ నిశ్చల, మండల ఇంజనీరింగ్ అధికారి లతశ్రీ, మండల పరిషత్ సిబ్బంది తదితరులుపాల్గొన్నవారిలో ఉన్నార

## తాగునీటి గొట్టపుబావి ఏర్పాటు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



మండలంలోని చిట్టివలస పంచాయతీ చవితిపేట గ్రామంలోని బిసి పాతకాలనీలోతాగునీటి గొట్టపుబావిని సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తి బుధవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు ఈ బావి ద్వారా తాగునీరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.



## తాగునీటి సమస్య పరిష్కరిస్తా

కోటబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళిలోని 1, 2, 3 వార్డుల్లోని కరణాలవీధి, నాయీబ్రాహ్మణవీధిలో విద్యుత్ సమస్య వలన తలెత్తిన తాగునీటి సమస్య పరిష్కరిస్తామని సర్పంచ్ కాళ్ల సంజీవరావు ఆ ప్రాంతపు ప్రజలకు హామీ ఇచ్చారు. తాగునీటి సమస్యను పంచాయతీ దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన సర్పంచ్ బుధవారం ఆయా వార్డుల్లో పర్యటించారు. ఈ పర్యటనలో ఈయనతో పాటు వైసీపీ నాయకులు బోయిన కృష్ణారావు, వార్డు సభ్యులు డబ్బీరు ప్రదీప్, తదితరులు ఉన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సిరిపురం

పాతపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



పాతపట్నం కోర్టు కూడలిలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర ఇపంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిన్న వయస్సులో బాబు జగ్జీవన్‌రామ్ మొట్టమొదటిగా కేంద్ర కార్మికమంత్రిగా పని చేశారని అన్నారు. 1974లో భారతదేశంలో ఆహార సంక్షోభం ఏర్పడినప్పుడు ఆయన కేంద్ర వ్యవసాయ మంత్రిగా పని చేసి ఆహార కొరత నివారించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుదర్శన్, యజ్జల అప్పలస్వామి, కొరసవాడ సర్పంచ్ ఉమ, భాస్కరరావు, రవికుమార్, మెట్ట రామారావు, శ్రీను అప్పన్న, రమేష్, మెట్టరామారావు, గణపతి మాస్టర్, జ్యోతి, సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, లింగాల వెంకట కృష్ణారావు తదితర సిరిపురం మిత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ జయంతిలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



పాతపట్నం కోర్టు కూడలి వద్ద గల బాబు జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి బుధవారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడుగా, గొప్ప సంఘ సంస్కర్తగా సమతావాదిగా తన పరిపాలన దక్షణతో దేశానికి విశేష సేవలు అందించిన బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి ఎంతో ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సిహెచ్ సుదర్శనరావు, భాస్కరరావు, సోమేశ్వర మాస్టర్‌తో పాటు పాతపట్నం మండల పార్టీ అధ్యక్షులు సవిరిగాన ప్రదీప్, జిల్లా గిరిజన సంఘ నాయకులు గురాడి అప్పన్న, ఎజిపి గేదెల సూర్యం, కొరసవాడ సర్పంచ్ చక్కెర ఉమా, వైసీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, తూర్పుకాపు సంఘం నాయకులు టంకాల సుధాకర్, మజ్జి వరదరాజుతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్ పద్మావతి దాతృత్వం

పాతపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ సేవే ధ్యేయంగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. పాతపట్నం మేజర్ పంచాయతీలోని ఒకటవ సచివాలయం పరిధిలోని హరిజనవీధికి చెందిన నాగుల మోహనరావు(7) అనే బాలుడు విశాఖపట్నంలోని కెజిహెచ్ ఆసుపత్రిలో రక్తహీనత వ్యాధితో చికిత్స పొందుతున్నారు. సదరు విషయం తెలుసుకున్న పాతపట్నం 1 సచివాలయం వలంటీర్ సిహెచ్ పద్మావతి సహృదయంతో పాతపట్నం నుంచి విశాఖపట్నం హాస్పిటల్‌కు వెళ్లి అతనికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.10వేలు అందజేశారు. ఆసుపత్రి వద్దకు తెచ్చి అందించిన వలంటీర్ పద్మావతికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అధికారులకు బాలుడు తల్లిదండ్రులు నాగుల సుందరరావు, పార్వతి దంపతులు ధన్యవాదాలు తెలిపారు. వలంటీర్ పద్మావతికి పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అభినందనలు తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## గత ప్రభుత్వం కంటే జగనన్న ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు చారిత్రకం

ఆమదాలవలస, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే ముడిపడి ఉందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఈ నెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 14 రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన కోరారు. ఇందులో భాగంగా పార్టీ నియమించిన కన్వీనర్లు, గృహసారధులు ఒక మిషన్‌మోడ్‌లో బాధ్యతగా సుశిక్షితమైన సైనికుల్లా దిశా నిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షాలు వికృతి చేష్టలతో ముఖ్యమంత్రి చేపడుతున్న పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకుంటున్న తీరును ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని ఆయన సూచించారు. గత నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పట్ల ప్రజల్లో వారి మనసుల్లో దాగి ఉన్న దృక్పధాన్ని తెలుసుకోవాలని కోరారు. పార్టీ అందజేసిన ప్రచార సామాగ్రిని ఆయా గ్రామాల్లో జెసిఎస్ కన్వీనర్‌తో పార్టీ ముఖ్య క్యాడర్‌తో కలిసి పంపిణీ చేయాలన్నారు. సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులు, స్థానిక సర్పంచ్ మరియు ఎంపీటీసీ ఇతర పార్టీ నాయకులతో కలిసి ఏప్రిల్ 7వ తేదీ నుంచి సచివాలయాల పరిధిలో ఇంటింటికి జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమంను ప్రతి ఇంటి వద్ద సుమారు 15 నుంచి 20 నిమిషాలు పాటు గడపాలన్నారు. ప్రచార సందేశాన్ని వివరించి వారి మద్ధతు కోరాలన్నారు. గత ప్రభుత్వం కంటే మన ప్రభుత్వ పాలనలో ప్రజలకు మరింత మంచి జరుగుతుంది అనే కరపత్రాన్ని చదివి దానిని ఇంటి వారికి అందజేయాలన్నారు. ప్రజా మద్ధతు పుస్తకాలలో ఉన్న ప్రశ్నలను ఇంటివారిని అడిగి సమాధానాలను పూరించి ఆ ఇంట్లో వారికి రశీదు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ఇంటి యజమాని అనుమతితో వారి ఫోన్ మరియు ఇంటి డోర్‌పై మొబైల్ మరియు డోర్‌స్టిక్కర్ల్లను అతికించాలన్నారు. ప్రతి ఇంటి నివాసితులతో ఫోటో తీసుకుని మండల జెసిఎస్ వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేయాలన్నారు. గృహసారధులు ప్రతి ఇంటిని సందర్శించిన తర్వాత ప్రజా మద్ధతు పుస్తకాలలో వున్న రెండు రశీదుల్లో ఒకటి ఇంటి యజమానికి ఇవ్వగా మిగిలిన రశీదులు భద్రపర్చి వాటిని మండల ఇన్‌చార్జ్‌లైన మాకు అందజేయాలని అన్నారు. సచివాలయ కన్వీనర్లు మరియు గృహ సారధులు సందర్శించిన ఇళ్లపై మాకు రోజువారి నివేదిక అందజేయాలన్నారు. ఈ సందర్భంగా జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల కోఆర్డినేటర్లు అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, అత్తులూరి రవికాంత్, నాయకులు జెకె వెంకబాబు, పొన్నాడ చిన్నారావు, కూన రామకృష్ణ, సంపతిరావు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల పాలిట భవానమ్మ

కవిటి,ఏప్రెల్5ప్రభాతవార్త:



బాధితుల పాలిట భవానమ్మగా నిలుస్తుంది కవిటిమండలం వరకపంచాయితీకి చెందిన బెందు భవాని.ఈమేరకు బుధవారంనాడు కవిటిమండలం వరకపంచాయితీకి చెందిన వాలంటీరు భవానమ్మ అనార్యోగంతో విశాఖపట్నం మెడికేర్ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న(డయాలసిస్)ఎన్ని వెంకటేషంకు ప్రభుత్వం అందిస్తున్న పించనును సుదూరంలో ఆసుపత్రికి వెల్లి థంబ్ వేసి ప్రభుత్వ పించను అందించింది.సమాచారం తెలుసుకున్న సర్పంచ్ ప్రతినిధి శ్రీకాంత్‌పురియా భవానమ్మకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భముగా శ్రీకాంత్ పురియా మాట్లాడుతూ నేటి ప్రభుత్వం సేవే పరమార్ధం-నిజమైన లబ్ధిదారులకు పించను ఎక్కడ ఉన్నా ఏచోట అందించే ఘనత ముఖ్యమంత్రి జగనన్నకు సంబందిత వాలంటీర్లుకు చెందుతుందని అన్నారు

## స్వేచ్ఛావతి సంబరాల విజయవంతానికి సహకరించండి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి మహా సంబరాల నిర్వహణను విజయవంతం చేసేందుకు సహకరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ కోరింది. ఈ నెల 17 నుంచి మే 15 వరకు నెల రోజుల పాటు నిర్వహిస్తున్న సంబరాలను మీడియాపరంగా విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. ప్రతిరోజు ఉప్పలవీధి నుంచి అమ్మవారిని తీసుకు వెళ్లి తిరిగి చేర్చడం 15 రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు మొదటి రోజు అమ్మవారిని గ్రామానికి ఆహ్వానించడం, చివరిరోజు తిరిగి చేర్చడం వంటి కార్యక్రమాలు,రూట్ మ్యాప్ సంబంధిత వివరాలన్నీ ఎప్పటికప్పుడు పత్రికాముఖంగా ప్రజలకు తెలియజేయాలని, అన్ని వసతులు, మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ఎటువంటి సంఘటనలు జరిగినా కమిటీ దృష్టికి తీసుకు వస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మృతి చెందిన ఎఎస్సై కుటుంబానికి పోలీస్‌శాఖ సహాయం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



కవిటి పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్సైగా పని చేస్తూ ఇచ్ఛాపురంలో నివాసం ఉంటున్న బెండి వెంకట భాస్కరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బెల్లుపడ కోటేరు బంద సమీపంలో నివాసం ఉంటున్న ఆ కుటుంబానికి జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు జిల్లా సబ్‌పోలీస్‌స్టేషన్ తక్షణ సహాయం కింద లక్ష రూపాయలు డెత్ రిలీఫ్ ఫండ్ చెక్కును మృతుని భార్య భారతికి అందజేశారు. జిల్లా పోలీస్ అసోసియేషన్ సభ్యులు ఆర్.కృష్ణంనాయుడు, కె.భుజంగరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.రాధాకృష్ణ, మాజీ అధ్యక్షులు తెల్లి అప్పన్న, టౌన్ ఎస్సై కూన గోవిందరావు, హెచ్‌సి తెలుకల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు ఆక్రమణలపై సర్వే



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో ముస్లీం వక్ఫ్‌బోర్డు స్థలాల ఆక్రమణలపై సర్వే చేపట్టారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ కమిషనర్ మరియు ప్రత్యేకాధికారి ముస్లీం స్థలాలు, స్మశాన వాటికలను సర్వే చేశారు. సర్వేయర్లు శివ, హనుమంతులు సర్వే చేపట్టారు. ఆసుపత్రి రోడ్డు, పంజావీధి, కంద్రవీధి, సరిహద్దు తదితర ప్రాంతాల్లో సర్వే చేపట్టారు. వీరితో పాటు ఆడిట్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ సిద్ధిక్ షేక్, శ్రీకాకుళం అధ్యక్షులు రియాజ్‌ఖాన్, స్థానిక ముస్లీం నాయకులు జోహార్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘాలు బలోపేతం కావాలి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

రైతు సంఘాలు బలోపేతం కావాలని నియోజకవర్గ రైతు సంఘ అధ్యక్షులు జన్నెల ప్రసాద్ కోరారు. ఈ మేరకు సమావేశం నిర్వహించారు. రైతులకు ఆర్థిక సుస్థిరత చేకూర్చి వ్యవసాయాన్ని లాభదాయకంగా చేసేందుకు వ్యవసాయ రంగానికి ఆర్థిక, సాంఘిక పరిస్థితులను, సూచనలను అందజేసేందుకు పార్టీలకు అతీతంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పన కూర్మారెడ్డి, సుగ్గు ఛత్రపతిరెడ్డి, దక్కత విశ్వేశ్వరరెడ్డి, గిన్ని బాలరాజు, మంగి బాబూరావు, జోగల దిలీప్, చిరంజీవి, ఢిల్లీరావు, జగదీష్, సత్యన్నారాయణ, పురుషోత్తం, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.



# ధోనీ,యువీలకు ఎంసిసి లైఫ్‌టైమ్ సభ్యత్వం!

**న్యూఢిల్లీ:** భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ దోనీకి అరుదైన గౌరవం దక్కింది. క్రికెట్‌నిబంధనలు రూపొందించే మెల్‌బోర్న్ క్రికెట్‌క్లబ్(ఎంసిసి) ధోనీకి జీవితకాల సభ్యత్వం ఇచ్చింది. ఒక్క ధోనీకే కాకుండా భారత్‌నుంచి మరో నలుగురుక్రికెటర్లుకు ఈ గౌరవం దక్కింది. ఎంసిసి బుధవారం 19 మందికి ఈ జీవితకాల సభ్యత్వాన్ని ఇచ్చింది. ఇందులో ఎనిమిది టెస్టుదేశాలనుంచి మాజీ క్రికెటర్లకు అవకాశం లభించగా ఒక్కభారత్‌నుంచే ఐదుగురు ఉన్నారు. లండన్‌కేంద్రంగాపనిచేసే ఎంసిసి భారత్‌ఖుంచి దోనీతోపాటు యువరాజ్‌సింగ్, సురేశ్‌రైనా,మిథాలిరాజ్, జులన్‌గోస్వామిలకు ఈ లైఫ్‌టైమ్ సభ్యత్వం ఇచ్చింది. 2011 వన్డేప్రపంచకప్, 2007 టి20 ప్రపంచకప్‌లో కెప్టెన్‌గా భారత్ జట్టును ధోనీ విజేతగా నిలిపాడు. అలాగే ఈరెండు మెగాటోర్నీల్లో యువరాజ్‌సింగ్ మంచి ప్రదర్శన ఇచ్చాడు. ఇక సురేశ్‌రైనా 13 ఏళ్ల వన్డేకెరీర్‌లో 5500 పరుగులుచేసాడు. భారత మహిళా జట్టు కెప్టెన్‌గా సుదీర్ఘకాలం కొనసాగిన మిథాలిరాజ్ 211 ఇన్నింగ్స్‌లో 7805 పరుగులుచేసింది. మరోవైపు ఫాస్ట్‌బౌలర్ ఝులన్‌గోస్వామి వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఇప్పటికీ రికార్డుల్లో ఉంది. ఆమె 204 వన్డేల్లో 255 వికెట్లుతీసింది. ఈ ఇద్దరూ ప్రస్తుతం క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లకీ రిటైర్మెంట్‌ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌తోపాటు ఇంగ్లండ్‌నుంచి కూడా ఐదుగురు మాజీ ప్లేయర్లకి లైఫ్‌టైమ్ సభ్యత్వం గౌరవం లభించింది. ఆస్ట్రేలియా బంగ్లాదేశ్,న్యూజిలాండ్; పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌నుంచి కూడా మాజీ క్రికెటర్లు ఈ లిస్టులో ఉన్నారు.




# ఆరెంజ్‌క్యాప్ రేసులో తిలక్‌వర్మ!

**ముంబయి:** ఐపిఎల్ 2023 ఆరెంజ్‌క్యాప్ రేసులో తెలుగు క్రికెటర్ తిలక్‌వర్మ నిలిచాడు. గత మార్చి 31నుంచి ఐపిఎల్‌సీజన్‌మ్యాచ్‌లు జరుగుతుండగా ఇప్పటికే ఏడు మ్యాచ్‌లు ముగిసాయి. టోర్నీలోని పదిజట్లుకూడా కనీసం ఒక్కమ్యాచ్‌ని ఆడేసాయి. ఈరోజు రాజస్థాన్ రాయల్స్,పంజాబ్‌కింగ్స్ మధ్య గౌహతి వేదికగా 8వ మ్యాచ్ జరగబోతోంది. ఐపిఎల్ 2023లో ఇప్పటివరకూ అత్యధికపరుగులుచేసిన బ్యాటర్‌జాబితాలో చెన్నై సూపర్‌కింగ్స్



ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ 149 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. ఆతడు ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనే ఈపరుగులుచేయగా లక్నో సూపర్‌ఘెయింట్స్ ఓపెనర్ కైల్ మేయర్స్‌కూడా రెండు మ్యాచ్‌ల్లో 126 పరుగులుచేసి రెండోస్థానంలో ఉన్నాడు. ఇక ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ రెండుమ్యాచ్‌ల్లోకలిపి93 పరుగులుచేయగాముంబయి ఇండియన్స్ ఆడుతున్న తిలక్‌వర్మ ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలు ఆడిన ఒక్కమ్యాచ్‌లోనే 84,82 పరుగులతో టాప్5లో కొనసాగుతున్నారు. హైదరాబాదీ అయిన తిలక్‌వర్మ గత ఆదివారం రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో చివరివరకూ ఒంటరిపోరాటంచేసి ఆ84 పరుగులు చేసాడు. ఐపిఎల్‌లో ఈ 20 ఏళ్ల తిలక్‌కి ఇదే బెస్ట్ స్కోరు. మరోవైపు అదే మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీ 82 పరుగులుచేసాడు. 2021లోరుతురాజ్‌గైక్వాడ్ 635 పరుగులతో ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు.

# కెకెఆర్ జట్టుకు అయ్యర్‌ప్లేస్‌లో జేసన్‌రాయ్



**కోల్‌కత్తా:** వెన్నునొప్పితో బాధపడుతున్న కోల్‌కత్తా నైట్‌రైడర్స్ కెప్టెన్‌శ్రేయస్ అయ్యర్ త్వరలోనే శస్త్రచికిత్సకువెళుతున్నాడు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ టైటిల్ కప్‌నేపథ్యంలో సర్జరీనికూడా వాయిదావేసుకోవాలని భావించినా నొప్పి వేధిస్తుండటంతో అయ్యర్ మనసు శస్త్రచికిత్సకే వెళ్లింది. సర్జరీ జరిగితే కనీసం మూడునెలలపాటు అయ్యర్ ఆటకు దూరం కావాలి. ఆపరేషన్ లేకుంటే ఐపిఎల్ రెండో అర్థభాగంనుంచి అందుబాటులో ఉంటాడని భావించారు. కానీ సర్జరీ కారణంగ ఆమొత్తం ఐపిఎల్‌కు దూరం అయ్యాడు. దీనితో కోల్‌కత్తాఫ్రాంఛైజీ యాజమన్యాం అయ్యర్‌ఖు రీప్లేస్‌మెంట్‌ప్రకటించింది. ఇంగ్లండ్ స్టార్‌క్రికెటర్ జేసన్‌రాయ్‌ని అయ్యర్‌స్థానంలో తీసుకుంది. గత ఏడాది డిసెంబరులోజరిగిన వేలంలో 1.5 కోట్ల ధరతో వేలంలోకి వచ్చిన రాయ్‌ని ఫ్రాంచైజీలు కొనుగోలుచేయలేదు. పంజాబ్, గుజరాత్‌లు కూడా జేసన్‌రాయ్‌కోసం ప్రయత్నించాయి. దీనితో వారితోపోటీపడి కోల్‌కత్తా ఆతడిని 2.8 కోట్లకు దక్కించుకుంది. 2017,2018 సీజన్‌లలో ఆడిన రాయ్ 2021 సీజన్‌లో హైదరాబాద్‌కు ఆడాడు. ఆసీజన్‌లో ఐదు మ్యాచ్లఉ ఆడిన ఇంగ్లీష్‌క్రికెటర్ ఒక అర్ధశతకం కూడా చేసాడు. 150పరుగులుపూర్తి చేసాడు. 64 టి20ల్లో 137కిపైగాస్ట్రైక్‌రేట్‌తో 1522 పరుగులుచేసాడు.ప్రస్తుతం కెకెఆర్‌జట్టుకు నితీష్‌రాణా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అలాగే అయ్యర్‌కూడా ఎన్‌సిఎలో శిక్షణలో ఉన్నాడు. సీజన్‌లో కోల్‌కత్తా ఓటమితో ప్రారంభించింది. పంజాబ్‌తోజరిగిన మ్యాచ్‌లో ఓడిన కోల్‌కత్తా గురువారం రాయల్‌ఛాలెంజర్స్‌తో పోటీపడుతున్నది

# ముంబయి ఇండియన్స్‌కు ప్లేఆఫ్స్‌కూడా కష్టమే!

## జట్టులో చాలా లోపాలున్నాయ్: టామ్‌మూడీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌ను పరాజయంతో ప్రారంభించిన ముంబయి ఇండియన్స్ ఫైనల్‌కు చేరకుండానే ఇంటిదారిపడుతుందని హైదరాబాద్‌మాజీ కోచ్ టామ్ మూడీ అన్నాడు. ముంబయి ఇండియన్స్ జట్టులో చాలా లోపాలున్నాయని ఆ జట్టు ప్లే ఆఫ్స్‌చేరినా గొప్పేనని అన్నాడు. రాయల్‌ఛాలెంజర్స్ బెంగలూరుతో జరిగిన తొలిమ్యాచ్‌లో సమిష్టిగా విఫలమైన ముంబయి ఇండియన్స్ 7ఎనిమిది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. ఈ ఓటమిపై ఛానల్ ఇంటర్వ్యూలో టామ్‌మూడీ మాట్లాడుతూ ముంబయి ఇండియన్స్ ఆటతీరుపై విమర్శలు వచ్చాయి. ఈ తరహా ప్రదర్శననే కొనసాగిస్తే ఈసారి కూడా రోహిత్‌సేన ఫైనల్‌చేరదన్నాడు. ముంబయి జట్టు పేలవప్రదర్శన ఆందోళనకు గురిచేసే అంశం ఐపిఎల్‌ప్రారంభానికి ముందు కూడా ముంబై ఇండియన్స్‌పై ఇదే చెప్పానని అన్నాడు. ముంబయి ఇండియన్స్ కాంబినేషన్‌లో సమతుల్యత



లేదని జట్టులో మెరుగ్గా బౌలింగ్‌చేసే దేశీయ, అంతర్జాతీయ ఆటగాళ్లు కరువయ్యారని,ఇక విదేశీ ఆటగాళ్ల పరంగాకూడా వారికి కాంబినేషన్ సెట్‌కావడంలేదని టామ్‌మూడీ చెప్పాడు. 16ఏళ్ల లీగ్‌చరిత్రలో అత్యధికంగా ఐదుసార్లు టైటిల్‌గెలిచిన ముంబయి ఇండియన్స్ ఐపిఎల్ 2020 మెగా వేలం తర్వాత బలహీనంగా మారింది. కొత్తగా రెండు జట్లు రావడంతోముంబయి తయారుచేసుకున్న కోర్‌టీమ్ చెల్లాచెదురైంది. జట్టులో సీనియర్లు పేలవమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతుండటం విజయావకాశాలను దెబ్బతీస్తోందని టామ్‌మూడీ అన్నాడు.

# సాయికి మంచి భవిష్యత్తు ఉంది..

## జీటీ జట్టులో సాయిసుదర్శన్‌పై కెప్టెన్ హార్దిక్ పాండ్యా

**అహ్మదాబాద్:** ఢిల్లీకేపిటల్‌తోజరిగిన మ్యాచ్‌లో తన ఇన్నింగ్స్‌తో అందరి దృష్టిలో పడిన గుజరాత్ ఆటగాడు సాయిసుదర్శన్. టాప్ ఆర్డర్ విఫలం అయినా భారీ షాట్లు ఆడుతూ జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు. ఈ తమిళనాడు కుర్రాడు 48 బంతుల్లో అజేయంగా 62 పరుగులుచేసి తన సత్తాచూపించాడు. ఆతడి ఆటతీరును కెప్టెన్ హార్దిక్ పాండ్య మెచ్చుకున్నాడు. ఆతడు ఇలాగే ఆడితే టీమిండియాలోభాగమయ్యే అవకాశాలు ఉన్నాయని అంచనావేసాడు. సాయి చాలా అద్భుతంగా ఆడుతున్నాడు. ఆతడికి సహాయక సిబ్బందికి ఆక్రెడిట్ దక్కుతుంది.

ఆతడు గత 15 రోజుల్లోచేసిన బ్యాటింగ్‌ప్రదర్శన ఆతడి కష్టానికి ప్రతిఫలం. ఆతడు ఇలాగేముందుకెళితే నా అంచనా ప్రకారం మరో రెండేళ్లలోఫ్రాంఛైజీక్రికెట్‌లో గొప్పగా ఏదైనా చేసేస్తాడని టీమిండియాకూ ఎంపికయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని హార్దిక్ అన్నాడు. తొలిమ్యాచ్‌లో ఇంపాక్ట్‌ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు వచ్చిన సాయి చెన్నైపై ఛేదనలో 22 పరుగులుచేసాడు. ఇక రెండో మ్యాచ్‌లో అలవోకగా షాట్లు ఆడి తన సత్తా చూపించాడు. సుదర్శన్‌ను వేలంలో గుజరాత్‌కనీసంధర రూ.20 లక్షలకే సొంతంచేసుకుంది.

# పురుషుల టి20లో మహిళా అంపైర్!

**ఆక్లాండ్:** క్రికెట్‌లో ఇక మహిళా అంపైర్ల హవా మొదలయింది. మహిళాక్రికెట్‌మ్యాచ్‌లలో కూడా ఇప్పటివరకూ పురుష అంపైర్లే ఉంటున్నారు. కిమ్‌కాటన్ ఇపుడు పురుషుల క్రికెట్‌మ ఆ్యచ్‌ల్లో పూర్తిస్థాయి మహిళా అంపైర్‌గా ఆమెచరిత్ర సృష్టించారు. డ్యునెడిన్‌లో న్యూజిలాండ్ శ్రీలంకలమధ్య జరిగిన రెండో టి20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో ఆమె అరంగేట్రంచేసారు. తోటి ఫీల్డ్ అంపైర్ వేన్‌నైట్స్‌తోకలిసి గ్రౌండ్‌లో కనిపించారు. 48ఏళ్ల కిమ్‌కాటన్ న్యూజిలాండ్ దేశస్థురాలు. 2018నుంచి తన కెరీర్‌లో 54 టి20 ఇంటర్నేషనల్స్, 24 వన్డే ఇంటర్నేషనల్స్‌ల్లో టివి అంపైర్ ఫీల్డ్ అంపైర్‌గాపనిచేసినప్పటికీ అవన్నీ మహిళాక్రికెట్‌మ్యాచ్‌లే. తొలిసారిగా 2020 హామిల్టన్‌లో భారత్ కివీస్‌జట్లమధ్య జరిగిన పురుషులక్రికెట్‌మ్యాచ్‌లో ఆమె మొదటిసారి టివి



అంపైర్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఇపుడు తాజాగా కివీస్‌శ్రీలంకలమధ్య జరిగినరెండో టి20 ఇంటర్నేషనల్‌లో ఫీల్డ్ అంపైర్‌గా గ్రౌండ్‌లో అడుగుపెట్టారు. ఈమ్యాచ్‌లో కివీస్‌ఘనవిజయం సాధించింది. తొమ్మిది వికెట్ల తేడాతో శ్రీలంకను మట్టికరిపించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 19 ఓవర్లలో 141పరుగులకు ఆలౌట్ అయింది.

# వాణిజ్యం

# యుఎస్ బ్యాంకింగ్ సంక్షోభంపై జెపి మోర్గాన్ కలవరం

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లలో ఆర్థిక మందగమనం ఒకటి. 2008 తరహా మాంద్యం తప్పదని కొందరు విశ్లేషకులు చెబుతుండగా, భయపడాల్సిన పని లేదని మరి కొందరు ఆర్థికవేత్తలు అభయమిస్తున్నారు. కానీ ఆయా దేశాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి దివాళా తీయడం చూస్తుండే మాత్రం పరిస్థితి చేయిదాటిందని భావించకతప్పడం లేదు. ఈ నేపథ్యంలో జెపి మోర్గాన్ చేజ్ అండ్ కో సిఇఒ లేఖ మార్కెట్ వర్గాల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. జెపి మోర్గాన్ చేజ్‌అండ్‌కో సిఇఒ జామీ డిమోన్ వాటాదారులకు ఇటీవల ఒక లేఖ రాశారు. యుఎస్‌లో కొనసాగుతున్న బ్యాంకింగ్ సంక్షోభం, దాని దీర్ఘకాలిక ప్రభావాల గురించి అందులో ఆందోళన వ్యవస్థ చేశారు. 43 పేజీలతో కూడిన ఈ లేఖలో బ్యాంకుల పనితీరు, నియంత్రణ, భౌగోళిక రాజకీయాలతో సహా అనేక అంశాల గురించి ప్రస్తావించారు. ప్రస్తుత సంక్షోభం ఇంకా ముగియలేదని, రాబోయే సంవత్సరాల్లో దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కొన్నేళ్ల క్రితం మాదిరిగానే ఇప్పటికీ ఆర్థిక వ్యవస్థ ఒడుదుడుకులు ఎదుర్కొంటోందని డిమోన్ తెలిపారు. సిలికాన్ వ్యాలీ బ్యాంకు, క్రెడిట్ స్యూయిల వైఫల్యాలను




యుబిఎస్ ద్వారా గత నెలలో గట్టెక్కించిన తర్వాత బ్యాంకింగ్ రంగం కొత్త తరహా సంక్షోభంలోకి మళ్లిందన్నారు. ఇది 2008 తరహా మాంద్యం పెద్ద బ్యాంకులు, రుణదాతలు, బీమా సంస్థలను తీవ్రంగా నష్టపరిచినట్లు జెపి మోర్గాన్ చేజ్‌అండ్ కో సిఇఒ పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభంలో కొన్ని ఆర్థిక సంస్థలు, తక్కువ సమస్యలు మాత్రమే ఉన్నట్లు చెప్పారు. తద్వారా వీటిని పరిష్కరించడం అంత కష్టమేమీ కాదన్నారు. అయితే బ్యాంకులతో పోటీపడుతూ రుణాలు, క్రెడిట్ కార్డులు, జారీచేస్తున్న బ్యాంకింగేతర సంస్థల విషయంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఖాతాదారులకు అవసరమైనప్పుడు రుణాలు అందించడానికి వెనకడుగు వేయడాన్ని ప్రశ్నించారు.

# కార్పొరేట్ చరిత్రలోనే అతి పెద్ద సిండికేట్ రుణం

**ముంబై, ఏప్రిల్ 5:** దేశీయ అతిపెద్ద సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్, దాని అనుబంధ జియో ఇన్ఫోకామ్‌లు 5 బిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.41 వేల కోట్లు విదేశీ రుణాలను సేకరించింది. ఇది భారత కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద సిండికేట్ రుణమని వ్యాపార వర్గాలు వెల్లడించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ గత వారం 55 బ్యాంకుల నుంచి 3 బిలియన్ డాలర్లు అంటే 24,600 కోట్ల రూపాయల రుణాలను సేకరించగా, జియో 18 బ్యాంకుల నుంచి మరో 2 బిలి యన్ డాలర్లు అంటే 16,400 కోట్ల రూపాయల రుణాన్ని పొందింది. జియో తన రుణాల ద్వారా దేశంలో 5జి నెట్‌వర్క్



అభివృద్ధికి, మూలధన వ్యయం కోసం వాటిని ఉపయో గించనుంది. మరోవైపు రిలయన్స్ సంస్థ గత కొన్నేళ్ల నుంచి నిధుల సమీకరణ విషయంలో సిండికేటెడ్ రుణ మార్కెట్లో క్రియాశీలకంగా లేదు. ఈ క్రమంలోనే బడా కంపెనీకి రుణా లివ్వడానికి సిండికేట్ మార్కెట్ సానుకూలంగా ఉండడంతో మూలధన వ్యయం కోసం నిధులు సేకరించాలని రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం ఆర్ఐఎల్‌కు రుణాలిచ్చిన 55 విదేశీ బ్యాంకుల్లో బ్యాంకు ఆఫ్ అమెరికా, హెచ్ఎస్‌బిసి, సిటి, ఎస్ఎంబిసి వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలున్నాయి. వీటిలో సుమారు 20తైవాన్ బ్యాంకులున్నాయి. జియో కూడా 5జి వ్యాపారంలో మరింత వేగంగా విస్తరించేందుకు భారీస్థాయిలో ఖర్చు చేస్తోంది. అందుకే కొత్తగా తీసుకున్న రుణాల ద్వారా నెట్‌వర్క్ విస్తరణ, రిటైల్ వ్యాపార వృద్ధిని వాడనున్నట్లు పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.

# రూ.70వేలకు చేరువగా గోల్డ్!

**ముంబై, ఏప్రిల్ 5:** దేశీయ మార్కెట్లలో బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. ఈ క్రమంలో వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇటీవల క్రూడాయిల్ ధరలు పెరగడంతో ఒక్కసారిగా డాలర్ పుంజుకుంది. అలా డాలర్ బలపడడంతో బంగారం స్వల్పంగా తగ్గింది. అయితే మళ్లీ బంగారం ధరలు పెరుగుదలను ప్రారంభించాయి. పెరుగుతున్న ఆర్థిక ఒడుదుడుకుల మధ్య బంగారం ధరలు రికార్డుస్థాయిలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం గ్రాము ధర రూ.6,033గా ఉంది. అంటే 10 గ్రాముల ధర రూ.60వేల మార్కును దాటింది. అయితే యేడాది చివరి నాటికి 10 గ్రాముల గోల్డ్ ధర రూ.70వేలకు చేరుకోవచ్చని అంచనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల పోర్ట్‌ఫోలియోలో 5-10 శాతాన్ని బంగారం కోసం వెచ్చించాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతర్జాతీయంగా ఆర్థిక సంక్షోభంతో పాటు బ్యాంకులు కుప్పకూలడంతో ఇన్వెస్టర్లు తమ డబ్బును ప్రధానంగా బంగారం వైపు మళ్లిస్తున్నారు.



దీంతో అమెరికా ఆర్థికం సంక్షోభంలోకి జారుకుంటుందా లేదా అనే అంశాలతో సంబంధం లేకుండా బంగారానికి డిమాండ్ కొనసాగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో ఫెడ్ పాలసీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని వారు అంటున్నారు. గతంలోని పరిణామాలను గమనిస్తే వడ్డీరేట్ల పెంపు ఉన్నప్పుడు బంగారం ధరలు సవరణను చూశాయి. అలాగే రేట్ల పెంపు నిలిపివేత లేదా తగ్గించడం వంటి నిర్ణయాలను సెంట్రల్ బ్యాంకులు ప్రకటిస్తున్నప్పుడు గోల్డ్ ధరలు పెరుగుతూ వచ్చాయి. ఈ యేడాది కూడా అదే ధోరణి కొనసాగుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రధాన నగరాల్లో 10 గ్రాములకు 22 క్యారెట్ల బంగారం ధరలను పరిశీలించి నట్లయితే చెన్నైలో రూ.56,010, 24 క్యారెట్లు రూ.61,100, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.55,460, ముంబైలో 22 క్యారెట్లు రూ.55,310, 24 క్యారెట్లు రూ. 60.340, బెంగళూరులో 22 క్యారెట్లు రూ.55,360, 24 క్యారెట్లు రూ.60,390, హైదరాబాద్‌లో 22 క్యారెట్లు రూ.55,310, 24 క్యారెట్లు రూ.60,340, విజయవాడలో 22 క్యారెట్లు రూ.55,310, 24 క్యారెట్లు రూ.60,340, విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.55,310, 24 క్యారెట్లు 60,340 రూపాయలుగా ఉన్నాయి.

# సేవల రంగం వృద్ధి మందగమనం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ఈ యేడాది మార్చిలో సేవల రంగ సూచి వృద్ధి స్వల్పంగా తగ్గింది. ఫిబ్రవరిలో 12 యేళ్ల గరిష్టానికి చేరిన తర్వాత గత నెలలో ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ 57.8 పాయింట్లకు చేరింది. ఫిబ్రవరిలో ఇది 59.4 పాయింట్లుగా నమోదైంది. అయితే సానుకూల డిమాండ్‌తో పాటు కొత్త వ్యాపార ఆర్డర్లు, ఇన్‌పుట్ ఖర్చులున్నప్పటికీ, ఉత్పత్తి ఊపందుకోవడం సేవల పిఎంఐ బలమైన వృద్ధికి కారణమని ఎస్అండ్‌పి నివేదిక తెలిపింది. దానివల్ల వరుసగా 20వ నెలలో సేవల రంగం కీలకమైన 50 పాయింట్ల స్థాయి ఎగువనే ఉంది. పిఎంఐ సూచి 50 పాయింట్లకుపైన ఉంటే వృద్ధిగానూ, 50కి దిగువన నమోదైతే క్షీణతగానూ పరిగణిస్తారనే విషయం విదితమే. అంతర్జాతీయంగా భారత సేవలకు ఉన్న డిమాండ్ కారణంగా కొత్త




వ్యాపార ఆర్డర్లు కీలక మద్దతిచ్చాయని ఎస్అండ్‌పి గ్లోబల్ ఎకనమిక్స్ అసోసియేషన్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. ఇక సేవలరంగంలో ఉద్యోగాలు గత నెలలో నెమ్మదించాయి. నిర్వహణ సామర్థ్యాలపై ఒత్తిడి లేకపోవడం, వృద్ధి నమ్మదించడం వల్ల ఈ రంగంలో నియామక కార్యకలాపాలు తగ్గాయని డి లిమా పేర్కొన్నారు.

# కిరాణా వృద్ధికి అంబానీ కొత్త అస్త్రం..


**ముంబై, ఏప్రిల్ 5:** ఏ వ్యాపారమైనా విజయవంతంగా ముందుకు సాగాలంటే దానిని నడిపించే నాయకుడు సరైనవాడై ఉండాలి. ఈక్రమంలో ఇప్పటికే ఇషా అంబానీ నేతిలో వేగంగా ముందుకు సాగుతున్న రిలయన్స్ రిటైల్ వ్యాపార సామ్రాజ్యానికిదన్నుగా నిలిచేందుకు మరో ఆయుధం లాంటి నాయకుడిని ముఖేష్ అంబానీ జోడిస్తున్నారు. దేశంలో గుజరాత్‌కు చెందిన అమూల్ బ్రాండ్ పాల వ్యాపారంలో ఎంత ప్రసిద్ధి చెందిందో మనందరికీ తెలిసిందే. దీనిని రిటైల్‌చేస్తున్న గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్‌కి సారథ్యం వహించిన మాజీ ఎండి ఆర్ఎస్ సోధిని రిలయన్స్ రిటైల్ వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అంబానీ ఎంపిక చేసినట్లు సమాచారం. ఇషా అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ రిటైల్ కిరాణా వ్యాపారంలో పండ్లు, కూరగాయల విభాగంపై సోధీ ఎక్కువగా దృష్టిసారిస్తారని అంతర్గత సమా



చారం ప్రకారం తెలుస్తోంది. అమూల్ బ్రాండ్ విక్రయాలను పెంచడంలో ఆయన 41 యేళ్లు శ్రమించారు. రిలయన్స్ తన సొంత ఎఫ్ఎంసిజి ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకొస్తున్న తరుణంలో ఈ వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దీనికి ముందు శీతల పానీయాల వ్యాపారంలో కాంపాకోలాను అంబానీ సొంతం చేసుకుంది. ఈ వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఈ రంగంలో ప్రఖ్యాత వెటరన్ కోకాకోలా ఇండియా మాజీ చైర్మన్ టి కృష్ణకుమార్‌ను కంపెనీ రిలయన్స్ వెంటర్స్ లిమిటెడ్ కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నియమించుకుంది.

# రుణాల వ్యాపారంలోకి ఫోన్ పే!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** డిజిటల్ చెల్లింపుల రంగంలో సంచలనాలు సృష్టించిన ఫోన్ పే దానిని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు కొత్త వ్యాపారాలను ప్రారంభిస్తోంది. ఇప్పటికే యుపిఐ పేమెంట్స్ మార్కెట్లో గుర్తింపు పొందిన సంస్థ షాపింగ్ యాప్‌ను ప్రారంభించింది. ఇప్పుడు దేశీయ రుణాల వ్యాపార మార్కెట్లోకి అడుగుపెట్టేందుకు చూస్తోంది. వ్యాపార విస్తరణ ప్రణాళిల్లో భాగంగా కొత్త క్రెడిట్ మోడల్‌లను పరీక్షించడానికి నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయాలనే ఆలోచనలో కంపెనీ ఉన్నట్లు సిఇఒ వెల్లడించారు. డిజిటల్ లెండింగ్ విభాగంలో కంపెనీ రానున్న కాలంలో ప్రత్యర్థి పేటిఎంకు పోటీదారుగా నిలిచేందుకు ఈ నిర్ణయం దోహదపడనుంది. దీనికి ముందు కంపెనీ పిన్‌కోడ్ పేరుతో ఇ-కామర్స్ ఆటను ప్రారంభించింది. దేశంలోని డిజిటల్ లెండింగ్ విభాగంలో




అనేక మంది ప్లేయర్లు ఉన్నప్పటికీ, డిమాండ్ కూడా అదే స్థాయిలో అత్యధికంగా ఉందని కంపెనీ గుర్తించింది. డిజిటల్ రుణాల వ్యాపార ప్రయత్నాల కోసం కంపెనీ యేడాది ప్రారంభంలో ఒక బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. దేశంలో అత్యుత్తమ ఫిన్‌టెక్ స్టార్టప్ కంపెనీగా కొనసాగుతున్న ఫోన్ పే ప్రస్తుతం 12 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉంది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న డిజిటల్ చెల్లింపు సంస్థలు పేటిఎం, భారత్ పే వంటివి ఇప్పటికే కస్టమర్లకు రుణాలను అందిస్తూ వ్యాపారంలో ముందంజలో ఉన్నాయి. పైగా వీటి నుంచి భారీగా ఆదాయాన్ని పొందుతున్నాయి. అయితే ఇన్నాళ్లుగా ఈ విభాగంలో ఫోన్ పే అడుగుపెట్టకుండా దూరంగా ఉంది. లాభాల బాటలో ప్రయాణించాలని నిర్ణయించిన కంపెనీ రుణ వ్యాపారంలోకి అడుగుపెట్టేందుకు జెస్ట్‌మనీని కొనుగోలుచేసే ఆలోచనపై కసరత్తు చేస్తోంది. జెస్ట్‌మనీ ప్రస్తుతం దేశీయ మార్కెట్లో బై నౌ పే లేటర్ విభాగంలో వ్యాపారాన్ని నిర్వహిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.